# కొత్త సంవత్సరంలో కొత్తదనం యొక్క శుభాకాంక్షలు -1-1-86

సదా వరదాని, మహాదాని బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు నలువైపుల ఉన్న సర్వ స్నేహి సహయోగి మరియు శక్తిశాలి పిల్లల యొక్క అమృతవేళ నుండి మధురాతి మధురమైన మనస్సు యొక్క శ్రేష్ఠ సంకల్పం, స్నేహం యొక్క ప్రతిజ్ఞ, పరివర్తన యొక్క ప్రతిజ్ఞ, బాబా సమానంగా అవ్వాలనే ఉత్సాహ ఉల్లాసాల యొక్క ధృడ సంకల్పం అంటే అనేక ఆత్మిక రాగాలతో నిండిన మనస్సు యొక్క పాట మనోమిత్రుడైన బాబా దగ్గరకు చేరుకున్నాయి. మనోమిత్రుడు అందరి మధుర పాట విని శ్రేష్ఠ సంకల్పంతో చాలా సంతోషిస్తున్నారు. మనోమిత్రుడు తన యొక్క ఆత్మిక మిత్రులు, ఈశ్వరీయ స్నేహితులైన అందరి పాటలకు సమాధానం ఇస్తున్నారు - సదా ప్రతీ సంకల్పం, ప్రతీ సెకండు, ప్రతీ మాటలో పవిత్రంగా, ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉండే శుభాకాంక్షలు. సదా సహయోగమనే చేయి మనోమిత్రుల కార్యంలో సహయోగం యొక్క సంకల్పమనే చేతిలో చేయి ఉంది. నలువైపుల ఉన్న పిల్లల యొక్క సంకల్పం, ఉత్తరాలు, కార్డులు మరియు వెనువెంట స్మృతికి గుర్తుగా పంపిన కానుకలు అన్నీ బాబాకి చేరుకున్నాయి. బాప్‌దాదా సదా ప్రతీ బిడ్డ యొక్క బుద్ధిరూపి మస్తకంపై వరదానం యొక్క, సదా సఫలత యొక్క ఆశీర్వాద హస్తం కొత్త సంవత్సర శుభాకాంక్షల రూపంలో పిల్లలందరికీ ఇస్తున్నారు. కొత్త సంవత్సరంలో సదా ప్రతీ ప్రతిజ్ఞని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చే అనగా ప్రతీ అడుగులో తండ్రిని అనుసరించే విశేష స్మృతి స్వరూపమనే తిలకం సద్గురువు ఆజ్ఞాకారి పిల్లలందరికీ పెడుతున్నారు. ఈరోజు చిన్న- పెద్ద అందరి నోటి నుండి శుభాకాంక్షలనే మాట తరచుగా ఉంటూనే ఉంటుంది. అదేవిధంగా సదా కొత్తరాగం, సదా కొత్త సెకండు, సదా కొత్త సంకల్పం. అందువలన ప్రతి సెకను శుభాకాంక్షలు. సదా నవీనత యొక్క శుభాకాంక్షలు ఇవ్వబడతాయి. కొత్త వస్తువుకి లేదా కొత్త కార్యానికి శుభాకాంక్షలు తప్పకుండా ఇస్తారు. అంటే కొత్తదనానికి శుభాకాంక్షలు ఇవ్వబడతాయి. మీ కొరకు సదా కొత్తదనమే. సంగమయుగం యొక్క విశేషత ఇదే. సంగమయుగం యొక్క ప్రతీ కర్మ ఎగిరేకళలోకి తీసుకువెళ్ళేది. ఒక్క సెకండు ముందు ఏ స్థితి ఉందో, ఏ వేగం ఉందో రెండవసెకండు దాని కంటే చాలా ఉన్నతంగా అంటే ఎగిరేకళవైపు ఉండాలి. అందువలన ప్రతీ సెకను యొక్క స్థితి, వేగం ఉన్నతమైనది మరియు కొత్తది. కనుక మీ అందరికీ ప్రతి సెకను, ప్రతి సంకల్పంలో కొత్తదనం యొక్క శుభాకాంక్షలు. సంగమయుగమే శుభాకాంక్షల యుగం. సదా నోరు మధురంగా, జీవితం మధురంగా, సంబంధం మధురంగా అనుభవం చేసుకునే యుగం. బాప్‌దాదా కేవలం కొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలు ఇవ్వటంలేదు కానీ సంగమయుగం యొక్క ప్రతి సెకండు, ప్రతి సంకల్పం యొక్క శ్రేష్ఠ శుభాకాంక్షలు ఇస్తున్నారు. ప్రపంచంలో వారైతే ఈరోజు శుభాకాంక్షలు ఇచ్చుకుంటారు. మరునాడు సమాప్తి అయిపోతుంది. బాప్‌దాదా అయితే సదా శుభాకాంక్షలు ఇస్తూ ఉంటారు. కొత్తయుగానికి సమీపంగా వచ్చే శుభాకాంక్షలు ఇస్తారు. సంకల్పాల పాట చాలా మంచిగా విన్నారు. విని విని బాప్‌దాదా పాట యొక్క రాగంలో మరియు రహస్యంలో లీనం అయిపోయారు.

ఈరోజు వతనంలో గీతమాల (పాటల కార్యక్రమం) యొక్క ప్రోగ్రామ్ అమృతవేళ నుండి వింటున్నారు. అమృతవేళ కూడా దేశవిదేశాలలో ఎవరి లెక్కప్రకారం వారికి ఉంటుంది. అమృతవేళ

Created by Universal Document Converter

చెప్తున్నాను అని ప్రతీ బిడ్డ అనుకుంటారు. బాప్‌దాదా అయితే నిరంతరం వింటూనే ఉంటారు. ప్రతి ఒక్కరి పాట యొక్క పద్ధతి చాలా ప్రియంగా ఉంది. ఎవరి పాట వారిది. కానీ బాప్‌దాదాకి అందరి పాట ఇష్టమే. శుభాకాంక్షలు అయితే ఇచ్చేశారు. నోటితో చెప్పారు, మనస్సుతో ఇచ్చారు మరియు ప్రేమ యొక్క విధానం నిలుపుకుని శ్రేష్టసంకల్పంతో ఇచ్చారు. ఇప్పుడు ఇక ముందు ఏమి చేస్తారు? ఏవిధంగానైతే సేవ యొక్క 50 సం॥లు పూర్తి అవుతున్నాయో అదేవిధంగా సర్వశ్రేష్ట సంకల్పాలు లేదా ప్రతిజ్ఞ పూర్తి చేస్తారా లేక సంకల్పం వరకే ఉంచేస్తారా? ప్రతిజ్ఞలైతే ప్రతి సంవత్సరం చాలా మంచిమంచివి చేస్తుంటారు. ఈరోజుల్లో రోజురోజుకి చాలా మంచి గ్రీటింగ్‌కార్డులు ఎలా తయారు చేస్తున్నారో అదేవిధంగా ప్రతి సంవత్సరం శ్రేష్టసంకల్పాలు చేస్తున్నారు కానీ సంకల్పం మరియు స్వరూపం రెండూ సమానంగా ఉండాలి. ఇదే గొప్పతనం. ఈ గొప్పతనంలో చేసినవారే అర్జునులుగా అవుతారు. ఎవరు అవుతారు? మేము అవుతాము అని అందరు భావిస్తున్నారా! ఇతరులు అర్జునులు అవుతున్నారా లేక భీముడు అవుతున్నారా? ఇది చూడకూడదు. నేను మొదటి నెంబర్‌గా అంటే అర్జునుడుగా అవ్వాలి. "హే అర్జునా!" అనే మహిమ ఉంది. "హే భీమా!" అని మహిమ లేదు. అర్జునుని విశేషత సదా బిందువు యొక్క స్మృతి స్వరూపమై విజయీ అవ్వడం. ఈవిధంగా నష్టోమోహా స్మృతి స్వరూపంగా అయ్యేవారే అర్జునులు. సదా గీతాజ్ఞానం వినేవారు మరియు మననం చేసేవారు అర్జునులు. ఈవిధంగా విదేహిగా, అందరినీ జీవించి ఉన్నా కానీ చనిపోయినవారిగా భావించి బేహద్ వైరాగ్యవృత్తి కలిగిన అర్జునునిగా ఎవరవుతారు? అలా తయారవ్వాలా లేక కేవలం చెప్పాలా? కొత్త సంవత్సరం అని అంటున్నారు అంటే సదా ప్రతి సెకండులో కొత్తదనం. మనస్సులో, వాక్కులో, కర్మలో, సంబంధంలో కొత్తదనం తీసుకురావాలి. కొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలను సదా వెంట ఉంచుకోండి. ప్రతి సెకండు, ప్రతి సమయం స్థితి యొక్క శాతం ముందుకి వెళ్ళాలి. గమ్యం చేరడానికి ఎన్ని అడుగులు వేస్తూ ఉంటారో అంతగా ప్రతీ అడుగులో సమీపంగా వెళ్ళిపోతారు. అక్కడే ఆగిపోరు. అదేవిధంగా ప్రతి సెకండు లేక ప్రతి అడుగులో సమీపత మరియు సంపూర్ణతకి సమీపంగా వచ్చే లక్షణాలు స్వయానికి కూడా అనుభవం అవ్వాలి మరియు ఇతరులకి కూడా అనుభవం అవ్వాలి. దీనినే శాతాన్ని పెంచుకోవడం అని అంటారు. అంటే అడుగులు ముందుకి వేయాలి. శాతంలో నవీనత, వేగంలో నవీనత అని దీనినే అంటారు. కనుక ప్రతి సమయం కొత్తదనం తీసుకురండి. కొత్తగా ఏమి చేయాలని అందరు అడుగుతారు. మొదట స్వయంలో కొత్తదనం తీసుకురండి. అప్పుడు సేవలో స్వతహాగానే కొత్తదనం వస్తుంది. ఈరోజుల్లో ప్రజలు ప్రోగ్రామ్ యొక్క క్రొత్తదనం కోరుకోవటం లేదు. కొత్త ప్రభావాన్ని కోరుకుంటున్నారు. కనుక స్వయంలో నవీనత ద్వారా ప్రభావంలో నవీనత స్వతహాగానే వస్తుంది.

ఈ సంవత్సరం ప్రభావశాలిగా అయ్యే విశేషత చూపించండి. బ్రాహ్మణాత్మలు పరస్పరం ఎప్పుడైతే సంప్రదింపుల్లోకి వచ్చినప్పుడు సదా ప్రతి ఒక్కరిపట్ల మనస్సు యొక్క భావనని స్నేహిగా, సహయోగిగా మరియు కళ్యాణం యొక్క ప్రభావశాలిగా ఉండాలి. ప్రతి మాట ఎవరొకరికి ధైర్యాన్ని, ఉల్లాసాన్ని ఇచ్చే ప్రభావశాలిగా ఉండాలి. వ్యర్ధంగా ఉండకూడదు. సాధారణమాటల్లో అరగంట గడిపేస్తున్నారు. తర్వాత దీని ఫలితం ఏమి వచ్చిందని ఆలోచిస్తున్నారు. ఈవిధంగా చెడు లేకుండా, మంచి లేకుండా సాధారణమాటలు వీటిని కూడా ప్రభావశాలి మాటలు అనరు. అదేవిధంగా


Created by Universal Document Converter

ప్రతి కర్మ ఫలధాయకంగా ఉండాలి. స్వయం పట్ల అయినా లేదా ఇతరుల పట్ల అయినా పరస్పరంలో కూడా ప్రతి రూపంలో ఆత్మిక ప్రభావశాలి అవ్వండి. సేవలో కూడా ఆత్మిక ప్రభావశాలి అవ్వండి. శ్రమ మంచిగా చేస్తున్నారు. మనస్సుతో చేస్తున్నారు. ఇదయితే అందరు అంటున్నారు కానీ వీరు రాజయోగి ఫరిస్తాలు, ఆత్మీయత ఇక్కడే ఉంది. పరమాత్మ కార్యం ఇదే! ఈవిధంగా బాబాని ప్రత్యక్షం చేసే ప్రభావం వేయాలి. మంచి జీవితం, మంచికార్యం అని కూడా అంటున్నారు. కానీ, పరమాత్మ కార్యం, పరమాత్మ పిల్లలు ఇదే సంపన్న జీవితం, సంపూర్ణ జీవితం. ఈ ప్రభావం రావాలి. సేవలో మరింత ప్రభావశాలి అవ్వాలి. మేము కూడా మంచిగా అవ్వాలని అందరు అనాలి. ఈ అల వ్యాపింపచేయండి. మీరు చాలా మంచిగా అయ్యారు అంటున్నారు అంటే భక్తుల మాల తయారవుతుంది. కానీ, ఇప్పుడు విజయీమాల అంటే స్వర్గాధికారి అయ్యే మాల ముందు తయారు చేయండి. మొదటి జన్మలోనే 9 లక్షల మంది కావాలి. భక్తుల మాల చాలా పెద్దది. రాజ్యాధికారి, రాజ్యం చేసేవారు కాదు. రాజ్యంలోకి వచ్చే అధికారులు కూడా ఇప్పుడు కావాలి. కనుక ఇప్పుడు ఈవిధమైన అల వ్యాపింపచేయండి. మంచిది అనేవారు మంచిగా అవ్వాలి ఇలా మీ సంప్రదింపుల్లో ఉండేవారు కనీసం ప్రజల సంబంధంలోకి అయినా రావాలి. స్వర్గానికి అధికారిగా చేస్తారు కదా! ఈవిధంగా సేవలో ప్రభావశాలిగా అవ్వండి. ఈ సంవత్సరం ప్రభావశాలిగా అవ్వటం మరియు ప్రభావం ద్వారా బాబాని ప్రత్యక్షం చేసే విశేషత ద్వారా విశేషరూపంలో జరుపుకోండి. స్వయం ప్రభావితం కాకూడదు. కానీ బాబాపై ప్రభావితం చేయాలి. అర్ధమైందా!

ఇవన్నీ పరమాత్మ రూపాలు అని భక్తిలో అంటారు కానీ వారు వ్యతిరేక భావంతో అంటారు ! కానీ జ్ఞానం యొక్క ప్రభావం ద్వారా మీ అందరి రూపాల్లో బాబా యొక్క రూపాన్ని అనుభవం చేసుకోవాలి. ఎవరిని చూసినా కానీ పరమాత్మ స్వరూపంగా అనుభూతి చెందాలి. అప్పుడే కొత్తయుగం వస్తుంది. ఇప్పుడు మొదటి జన్మ యొక్క ప్రజలనే తయారు చేయలేదు. వెనుక వచ్చే ప్రజలు సహజంగానే తయారవుతారు. కానీ మొదటి జన్మ యొక్క ప్రజలు కావాలి. రాజు ఎంత శక్తిశాలిగా ఉంటారో అదేవిధంగా మొదటి ప్రజలు కూడా శక్తిశాలిగా ఉంటారు. కనుక సంకల్పమనే బీజాన్ని ఫలస్వరూపంలోకి తీసుకువస్తూ ఉండాలి. ప్రతిజ్ఞను సదా ప్రత్యక్షరూపంలోకి తీసుకు వస్తూ ఉండాలి. డబల్ విదేశీయులు ఏమి చేస్తారు? అన్నింటిలో రెండు విధాలైన ఫలితం చూపిస్తారు కదా! ప్రతి సెకండు యొక్క కొత్తదనం ద్వారా ప్రతి సెకండు బాబా యొక్క శుభాకాంక్షలు తీసుకుంటూ ఉండాలి.

సదా ప్రతి సంకల్పంలో కొత్తదనం యొక్క గొప్పతనం చూపించేవారికి, ప్రతి సమయం ఎగిరేకళను అనుభవం చేసుకునేవారికి, సదా ప్రభావశాలి అయ్యి బాబా యొక్క ప్రభావాన్ని ప్రత్యక్షం చేసేవారికి, ఆత్మలలో కొత్తజీవితం తయారుచేసుకునే కొత్త ప్రేరణ ఇచ్చేవారికి, కొత్తయుగానికి అధికారిగా తయారుచేసే శ్రేష్ఠ అల వ్యాపింప చేసేవారికి, ఈవిధమైన సదా వరదాని, మహాదాని ఆత్మలకు బాప్‌దాదా యొక్క సదా కొత్తదనం యొక్క సంకల్పంతో పాటు ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# సంగమయుగం జమ చేసుకునే యుగం ....6-1-86

త్రికాలదర్శి శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు పిల్లలందరి యొక్క మూడు కాలాల గురించి తెలిసిన త్రికాలదర్శి బాప్‌దాదా పిల్లలందరి యొక్క జమాఖాతాని చూస్తున్నారు. కల్పమంతటిలో శ్రేష్టఖాతా జమ చేసుకునే సమయం కేవలం సంగమయుగం మాత్రమే. ఇదయితే అందరికీ తెలుసు. చిన్న యుగం, చిన్న జీవితం. కానీ ఈ యుగం, ఈ జీవితం యొక్క విశేషత - ఇప్పుడే ఎంత జమ చేసుకోవాలంటే అంత జమ చేసుకోగలరు. ఈ సమయం యొక్క శ్రేష్టఖాతాను అనుసరించి పూజ్య పదవి కూడా పొందుతారు మరియు తిరిగి పూజ్యుల నుండి పూజారిగా కూడా అవుతారు. ఈ సమయం యొక్క శ్రేష్ట కర్మల యొక్క శ్రేష్ట జ్ఞానం యొక్క శ్రేష్ట సంబంధం యొక్క శ్రేష్ట శక్తుల యొక్క, శ్రేష్ట గుణాల యొక్క శ్రేష్టఖాతా అంతా ఇప్పుడే జమ చేసుకుంటున్నారు. ద్వాపరయుగం నుండి భక్తి యొక్క ఖాతా అల్పకాలికంగా ఇప్పుడిప్పుడే పొందుతారు. ఇప్పుడిప్పుడే పొందారు మరియు సమాప్తి అయిపోయింది. భక్తి ఖాతా అల్పకాలికమైనది ఇప్పుడిప్పుడే చేశారు మరియు ఇప్పుడిప్పుడే ఫలం పొందారు మరియు సమాప్తి అయిపోయింది. భక్తి యొక్క ఖాతా అల్పకాలికం ఎందుకంటే ఇప్పుడే సంపాదించారు ఇప్పుడే తినేశారు. జమ చేసుకున్న అవినాశి ఖాతా జన్మజన్మలకు వస్తుంది. ఆ అవినాశి ఖాతా జమ చేసుకునే సమయం ఇదే. అందువలన ఈ శ్రేష్ట సమయాన్ని పురుషోత్తమ సంగమయుగం లేదా ధర్మయుగం అని అంటారు. పరమాత్మ అవతరణా యుగం అని అంటారు. స్వయంగా తండ్రి ద్వారా శక్తులను పొందే యుగం కూడా ఇదే. ఈ యుగంలోనే బాబా విధాత మరియు వరదాత యొక్క పాత్ర అభినయిస్తారు. అందువలన ఈ యుగాన్ని వరదాని యుగం అని కూడా అంటారు. ఈ యుగంలో స్నేహం కారణంగా బాబా భోళా భండారి అవుతారు. ఆయన ఒకటికి కోటానుకోట్ల రెట్లు ఫలం ఇస్తారు. ఒకటికి కోటానుకోట్లు జమ అయ్యే విశేష భాగ్యం ఇప్పుడే లభిస్తుంది. ఇతర యుగాలలో ఎంత ఇస్తే అంత అనే లెక్క ఉంటుంది. తేడా ఉంది కదా! ఎందుకంటే ఇప్పుడు స్వయంగా తండ్రి వారసత్వం మరియు వరదానం రెండు రూపాలలో ప్రాప్తి ఇవ్వడానికి నిమిత్తమయ్యారు. భక్తిలో భావనకి ఫలం ఇప్పుడు వారసత్వం మరియు వరదానం యొక్క ఫలం. అందువలన ఈ సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని, ప్రాప్తులను తెలుసుకుని, జమాఖాతాని తెలుసుకుని త్రికాలదర్శి అయ్యి ప్రతి అడుగు వేస్తున్నారా? ఈ సమయం యొక్క ఒక్క సెకను సాధారణ సమయం కంటే ఎంత గొప్పదో లెక్క తెలుసా! సెకనులో ఎంత సంపాదించగలరో మరియు సెకండులో ఎంత పోగొట్టుకుంటున్నారో ఈ లెక్క బాగా తెలుసు కదా? సాధారణ రీతిలో కొంచెం సంపాదించుకుంటున్నారు, కొంచెం పోగొట్టుకుంటున్నారు. ఇలాంటి అమూల్య సమయాన్ని సమాప్తి చేసుకోవటం లేదు కదా? బ్రహ్మాకుమార్, బ్రహ్మాకుమారీగా అయితే అయ్యారు కానీ అవినాశి వారసత్వం మరియు విశేష వరదానాలకి అధికారిగా అయ్యారా? ఎందుకంటే ఈ సమయం యొక్క అధికారులే జన్మజన్మలకు అధికారిగా అవుతారు. ఈ సమయంలో ఏ స్వభావ సంస్కారానికి అయినా లేక ఏ సంబంధానికి అయినా ఆధీనం అయిపోయే ఆత్మ; జన్మజన్మలకు అధికారిగా అవ్వటానికి బదులు ప్రజాపదవికి అధికారిగా అవుతుంది. రాజ్యాధికారి అవ్వరు ప్రజాపదవికి అధికారి అవుతారు. రాజయోగి లేదా రాజ్యాధికారిగా అవ్వటానికి వచ్చారు


Created by Universal Document Converter

కానీ ఆధీనత సంస్కారం కారణంగా విధాతకి పిల్లలైనా కానీ రాజ్యాధికారిగా కాలేరు. అందువలన స్వ అధికారిగా ఎంత వరకు అయ్యాను అని పరిశీలించుకోండి. స్వ అధికారాన్ని పొందలేనివారు విశ్వరాజ్యాన్ని ఏవిధంగా పొందగలరు? విశ్వరాజ్యాధికారి అయ్యే చైతన్య ఉదాహరణ ఇప్పుడు స్వరాజ్యాధికారిగా అవ్వటం ద్వారా తయారు చేసుకుంటున్నారు. ఏ వస్తువుకైనా మొదట ఉదాహరణ తయారుచేస్తారు కదా! కనుక మొదట ఈ ఉదాహరణని చూడండి.

స్వ అధికారి అంటే సర్వ కర్మేంద్రియాలనే ప్రజలకి రాజు అవ్వాలి. ప్రజల రాజ్యమా లేక రాజుల రాజ్యమా? ప్రజల రాజ్యం అయితే  రాజు అనరు. ప్రజల రాజ్యంలో రాజవంశం సమాప్తి అయిపోతుంది. ఏ ఒక్క కర్మేంద్రియం మోసం చేసినా స్వరాజ్యాధికారి అనరు. సంపూర్ణంగా అయితే అంతిమంలో అవుతాం కనుక ఒకటి రెండు బలహీనతలు ఉంటూనే ఉంటాయి అని అనుకోకండి. చాలాకాలం యొక్క బలహీనత కూడా సమయానికి మోసం చేస్తుంది. చాలాకాలం నుండి ఆధీనం అయ్యే సంస్కారం అధికారిగా అవ్వనివ్వదు. అందువలన అధికారి అంటే స్వఅధికారి. అంతిమంలో సంపూర్ణం అయిపోతాము అనే ఈ మోసంలో ఉండిపోకూడదు. చాలాకాలం స్వ అధికారిగా అయ్యే సంస్కారం చాలా సమయం విశ్వరాజ్యాధికారిగా చేస్తుంది. కొద్ది సమయం స్వరాజ్యాధికారి అయిన వారు కొద్ది సమయానికే విశ్వరాజ్యాధికారి అవుతారు. ఎవరైతే ఇప్పుడు బాబా యొక్క ఆజ్ఞానుసారంగా బాబా యొక్క హృదయ సింహాసనాధికారి అవుతారో వారే రాజ్య సింహాసనాధికారిగా అవుతారు. బాబా సమానంగా అవ్వటం అంటే బాబా యొక్క హృదయ సింహాసనాధికారిగా అవ్వటం. ఏవిధంగా అయితే బ్రహ్మాబాబా సంపన్నంగా మరియు సమానంగా అయ్యారో అదేవిధంగా సంపూర్ణంగా మరియు సమానంగా అవ్వండి. రాజ్యసింహాసనాధికారి అవ్వండి. ఏ రకమైన నిర్లక్ష్యంలో మీ అధికారం యొక్క వారసత్వాన్ని లేదా వరదానాన్ని తక్కువ చేసుకోకండి.క్రొత్త సంవత్సరం ప్రారంభమైంది కనుక జమఖాతాను పరిశీలించుకోండి. పాతఖాతాను పరిశీలించుకోండి మరియు కొత్తఖాతా సమయంలో బాబా యొక్క వరదానాన్ని ఎక్కువలో ఎక్కువ జమ చేసుకోండి. కేవలం సంపాదించుకోవటం మరియు తినేయటం ఇలాంటి ఖాతా తయారుచేసుకోకండి. అమృతవేళ యోగం చేశారు జమ చేసుకున్నారు, క్లాస్‌లో చదువుకుని జమ చేసుకున్నారు మరలా రోజంతటిలో పరిస్థితులకి వశమై లేదా మాయా యుద్ధానికి వశమై లేదా మీ సంస్కారాలకి వశమై యుద్ధం చేస్తూ జమ చేసుకున్న వాటిని యుద్ధంలో ఖర్చుపెట్టేస్తున్నారు. అప్పుడు ఏమి ఫలితం వస్తుంది? సంపాదించుకున్నారు మరియు తినేశారు. ఏమి జమ అయ్యింది? అందువలన జమాఖాతాని పరిశీలించుకుని ముందుకి వెళ్తూ ఉండండి. చార్ట్‌లో కేవలం టిక్ పెట్టుకోవటం కాదు. క్లాస్ విన్నారా? విన్నాము. యోగం చేశారా? కానీ సమయప్రమాణంగా ఎంత శక్తిశాలి యోగం ఉండాలో అంత ఉందా అని పరిశీలించుకోండి. సమయం చాలా మంచిగా గడిపారు, చాలా ఆనందం వచ్చింది. దీని ద్వారా వర్తమానం తయారయ్యింది. కానీ వర్తమానంతో పాటు జమ కూడా చేసుకున్నారా? ఇంత శక్తిశాలి అనుభవం చేసుకున్నారా? నడుస్తున్నాము కదా అని కేవలం ఇది పరిశీలించుకోవటమే కాదు. ఎవరైనా ఏవిధంగా నడుస్తున్నారు అని అడిగితే చాలా మంచిగా నడుస్తున్నాము అంటారు. కానీ ఏ వేగంతో నడుస్తున్నారో పరిశీలించుకోండి. వేగం చీమలా ఉందా లేక రాకెట్‌లా ఉందా? ఈ సంవత్సరం అన్ని విషయాలలో శక్తిశాలిగా అయ్యే వేగాన్ని మరియు శాతాన్ని పరిశీలించుకోండి. ఎంత శాతంలో


Created by Universal Document Converter

జమ చేసుకుంటున్నారు? అయిదు రూపాయలు అయినా కానీ లేదా అయిదు వందలు అయినా కానీ జమ చేసుకున్నారు అనే అంటారు కానీ ఎంత జమ చేసుకున్నాం అని చూడండి. అర్ధమైందా ఏమి చేయాలో! గోల్డెన్‌జూబ్లీ దగ్గరపడుతుంది. ఈ సంవత్సరమంతా గోల్డెన్‌జూబ్లీయే; కనుక ప్రతి విషయంలో స్వర్ణిమయుగం అంటే సత్వప్రధాన స్థితి ఉందా లేక సతో అంటే వెండియుగం యొక్క స్థితి ఉందా? పురుషార్ధం కూడా సత్వప్రధాన స్వర్ణిమయుగానిది ఉండాలి. ఈవిధంగానే సేవ కూడా స్వర్ణిమంగా చేయాలి. కొంచెం కూడా పాత సంస్కారాల కల్తీ ఉండకూడదు. ఈరోజుల్లో వెండిపై బంగారుపూత వేస్తున్నారు కదా అలా ఉండకూడదు. అది బయటకి బంగారంగా ఉంటుంది కానీ లోపల ఏమి ఉంటుంది? కల్తీ అయినట్లే కదా. అదేవిధంగా సేవలో కూడా అభిమానం మరియు అవమానం అనే కల్తీ కలవకూడదు. దానినే స్వర్ణిమయుగం యొక్క సేవ అని అంటారు. స్వభావంలో కూడా ఈర్ష్య స్వయాన్ని రుజువు చేసుకోవటం మరియు మొండితనం ఉండకూడదు, ఇది కల్తీ. ఈ కల్తీని సమాప్తి చేసి స్వర్ణిమయుగం యొక్క స్వభావం కలిగినవారిగా అవ్వండి. సంస్కారంలో సదా ‘ అలాగే ’ అనే భావం ఉండాలి. ఎటువంటి సమయమో ఎలాంటి సేవయో ఆవిధంగా స్వయాన్ని మలుచుకోవాలి అంటే సత్యమైన బంగారంగా అవ్వాలి. నేను మలుచుకోవాలి అని అనుకోవాలి. ఇతరులు చేస్తే నేను చేస్తాను అని అంటే అది మొండితనం, సత్యమైన బంగారం కాదు. ఈ కల్తీని సమాప్తి చేసుకుని బంగారుయుగానికి చెందినవారిగా అవ్వండి. సంబంధంలో సదా ప్రతీ ఆత్మ పట్ల శుభభావన, కళ్యాణం యొక్క భావన ఉండాలి. స్నేహ భావన ఉండాలి. సహయోగ భావన ఉండాలి. ఎలాంటి భావస్వభావాలు కలిగిన ఆత్మలైనా కానీ మీ భావం శ్రేష్టంగా ఉండాలి. ఈ అన్ని విషయాలలో స్వపరివర్తన చేసుకోవటమే గోల్డెన్‌జూబ్లీ జరుపుకోవటం. అర్ధమైందా! కాల్చి కల్తీని సమాప్తి చేయాలి ఇదే గోల్డెన్‌జూబ్లీ జరుపుకోవటం. ఈ సంవత్సరం యొక్క ప్రారంభాన్ని స్వర్ణిమ స్థితితో చేయండి. వినే సమయంలో అందరు చేయాలనే అనుకుంటారు కానీ సమస్య వచ్చినప్పుడు ఇది చాలా కష్టమైన విషయం అని అనుకుంటారు. సమస్యా సమయమే స్వరాజ్యాధికారి స్థితిని చూపించే సమయం. యుద్ధ సమయంలోనే విజయీ అవ్వవలసి ఉంటుంది. పరీక్ష సమయమే మొదటి నెంబరు తీసుకునే సమయం. సమస్యా స్వరూపంగా అవ్వకండి, సమాధాన స్వరూపంగా అవ్వండి. ఈ సంవత్సరంలో ఏమి చేయాలో అర్ధమైందా? అప్పుడే గోల్డెన్‌జూబ్లీ సమాప్తి సంపన్నమయ్యే గోల్డెన్ జూబ్లీ అంటారు. ఇంకా ఏమి కొత్తదనం చేస్తారు? బాప్‌దాదా దగ్గరికి అందరి సంకల్పాలు చేరుకుంటాయి. కార్యక్రమంలో కూడా ఏమి కొత్తదనం చేస్తారు? స్వర్ణిమ ఆలోచనలు వినిపించే అంశం పెట్టుకున్నారు కదా! మిమ్మల్ని స్వర్ణిమంగా చేసే మరియు స్వర్ణిమ యుగాన్ని తీసుకువచ్చే స్వర్ణిమ సంకల్పాలు, స్వర్ణిమ ఆలోచనలు చేయాలి. ఈరోజు వతనంలో ఈ విషయం గురించి ఆత్మిక సంభాషణ జరిగింది. అది తర్వాత చెప్తాను. వారసత్వం మరియు వరదానం రెండు అధికారాలు పొందే భాగ్యవాన్ ఆత్మలందరికీ, సదా స్వరాజ్యాధికారి శ్రేష్టాత్మలకు, సదా స్వయాన్ని స్వర్ణిమయుగపు స్థితిలో స్థితులు చేసుకునే సత్యమైన బంగారంలాంటి పిల్లలకు, సదా స్వపరివర్తన యొక్క సంలగ్నత ద్వారా విశ్వపరివర్తనలో ముందుకి వెళ్ళే విశేష ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# భూమి యొక్క పవిత్ర నక్షత్రాలు .....8-1-86

జ్ఞాన సూర్యుడైన బాబా జ్ఞాన నక్షత్రాలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు జ్ఞాన సూర్యుడైన బాబా అనేక రకాల విశేషతలతో నిండిన తన యొక్క విశేష నక్షత్రాలను చూస్తున్నారు. ప్రతి ఒక్క సితార యొక్క విశేషత విశ్వాన్ని పరివర్తన చేసే వెలుగునిచ్చేది. ఈనాటి ప్రపంచంలో నక్షత్రాల పరిశోధన విశేషంగా చేస్తున్నారు. ఎందుకంటే నక్షత్రాల ప్రభావం భూమిపై పడుతుంది. విజ్ఞానం వారు ఆకాశ నక్షత్రాల యొక్క పరిశోధన చేస్తారు. బాప్‌దాదా తన యొక్క పవిత్ర నక్షత్రాల యొక్క విశేషతలు చూస్తున్నారు. ఆకాశంలోని నక్షత్రాలు అంత దూరం నుండి తమ యొక్క మంచి చెడుల ప్రభావం వేస్తున్నాయి. మరి పవిత్ర నక్షత్రాలైన మీరు విశ్వాన్ని పరివర్తన చేసే మరియు పవిత్రత, సుఖ, శాంతిమయ ప్రపంచాన్ని తయారుచేసే ప్రభావం ఎంత సహజంగా వేయవచ్చు. మీరు భూమిపై నక్షత్రాలు. అవి ఆకాశంలోని నక్షత్రాలు. భూమి యొక్క నక్షత్రాలు ఈ విశ్వాన్ని అలజడి నుంచి రక్షించి సుఖీ ప్రపంచాన్ని, బంగారు ప్రపంచాన్ని తయారుచేసేవి. ఈ సమయంలో ప్రకృతి మరియు వ్యక్తులు ఇద్దరు అలజడి కలిగించడానికి నిమిత్తమై ఉన్నారు. కానీ పురుషోత్తమ ఆత్మలైన మీరు విశ్వానికి సుఖం, శాంతి యొక్క ఊపిరి ఇవ్వడానికి నిమిత్తమయ్యారు. భూమిపై నక్షత్రాలు అయిన మీరు సర్వాత్మల యొక్క సర్వ ఆశలను పూర్తి చేసే ప్రాప్తి స్వరూప నక్షత్రాలు, నిరాశవాదులందరినీ ఆశావాదులుగా మార్చే శ్రేష్ఠ ఆశాసితారలు. కనుక మీ శ్రేష్ఠ ప్రభావాన్ని పరిశీలించుకోండి - శాంతి నక్షత్రం, పవిత్ర నక్షత్రం, సుఖస్వరూప నక్షత్రం, సదా సఫలతాసితార, సర్వ ఆశలు పూర్తి చేసే ఆశాసితార, సంతుష్టత యొక్క ప్రభావశాలి నక్షత్రం అయిన నా యొక్క మెరుపు లేదా ప్రకాశం ఎంత ప్రభావశాలిగా ఉంది! ఎంతవరకు ప్రభావాన్ని వేయగలుగుతున్నాను. ప్రభావం యొక్క వేగం ఎంత? ఆ నక్షత్రాల వేగాన్ని పరిశీలిస్తారు కదా అదేవిధంగా మీ ప్రభావం యొక్క వేగాన్ని మీకు మీరే పరిశీలించుకోండి. ఎందుకంటే ఇప్పుడు విశ్వంలో పవిత్ర నక్షత్రాలైన మీ అవసరం ఉంది. కనుక బాప్‌దాదా విభిన్న రకాల నక్షత్రాలను చూస్తున్నారు.

ఈ ఆత్మిక నక్షత్రాల యొక్క సమూహం ఎంత శ్రేష్ఠమైనది మరియు సుఖం కలిగించేది. ఈవిధంగా మిమ్మల్ని మీరు మెరిసే నక్షత్రాలుగా భావిస్తున్నారా? ఆ నక్షత్రాలను చూడాలని ఎంత కోరుకుంటారు! అదేవిధంగా పవిత్ర నక్షత్రాలైన మిమ్మల్ని చూడడానికి అందరు కోరికతో ఉంటారు, ఇలాంటి సమయం రానున్నది. ఈ శాంతి యొక్క ప్రభావం, సుఖం యొక్క ప్రభావం, అచంచలంగా చేసే ప్రభావం ఎక్కడి నుంచి వస్తుంది అని వెదుకుతారు, పరిశోధన చేస్తారు. ఇప్పుడయితే ప్రకృతి యొక్క పరిశోధనలో నిమగ్నమై ఉన్నారు. ఎప్పుడైతే ప్రకృతి యొక్క పరిశోధనతో అలసిపోతారో అప్పుడు ఈ ఆత్మిక పరిశోధన చేయాలనే సంకల్పం వస్తుంది. దానికి ముందు పవిత్ర నక్షత్రాలైన మీరు స్వయాన్ని సంపన్నం చేసుకోండి. ఏదో ఒక గుణాన్ని, శాంతిని లేదా శక్తి యొక్క విశేషతను మీలో నింపుకునే తయారీని విశేషంగా తీవ్రవేగంతో చేయండి. మీరు కూడా పరిశోధన చేయండి. అన్ని గుణాలు ఉండాలి కానీ తక్కువలో తక్కువ ఒక గుణం యొక్క విశేషతతో స్వయాన్ని విశేషంగా సంపన్నం చేసుకోండి. వైద్యులకు సాధారణ జబ్బుల జ్ఞానమంతా ఉంటుంది కానీ దాంతోపాటు ఏదోక దానిలో విశేష జ్ఞానం ఉంటుంది. ఆ విశేషత కారణంగా వారు


Created by Universal Document Converter

ప్రసిద్ధులవుతారు. అలాగే సర్వగుణ సంపన్నంగా అవ్వాలి అయినప్పటికీ ఒక విశేషతను విశేష రూపంలో అనుభవంలోకి తీసుకువస్తూ సేవలో ఉపయోగిస్తూ ముందుకి వెళ్ళండి. భక్తిలో కూడా ప్రతి ఒక దేవత యొక్క మహిమలో ప్రతి ఒక్కరి విశేషతకి వేరువేరుగా మహిమ చేయబడుతుంది. పూజ కూడా ఆ విశేషత అనుసారంగానే జరుగుతుంది. ఉదాహరణకి సరస్వతి దేవిని విశేషంగా విద్యాదేవిగా భావిస్తారు మరియు పూజిస్తారు. ఈమె శక్తిస్వరూపం కానీ విశేషంగా విద్యాదేవిగా చెప్తారు మరియు పూజిస్తారు. లక్ష్మిని ధనదేవిగా పూజిస్తారు. అదేవిధంగా మీలో కూడా సర్వ గుణాలు, సర్వశక్తులు ఉన్నప్పటికీ ఒక విశేషతలో విశేషంగా పరిశోధన చేసి స్వయాన్ని ప్రభావశాలిగా చేసుకోండి. ఈ సంవత్సరం ప్రతి గుణం, ప్రతి శక్తి యొక్క పరిశోధన చేయండి. ప్రతి గుణం యొక్క లోతులకి వెళ్ళండి.అలా లోతులకి వెళ్ళటం ద్వారా దాని యొక్క గొప్పతనాన్ని అనుభవం చేసుకోగలరు. స్మృతి యొక్క స్థితులను, పురుషార్థం యొక్క స్థితులను లోతుగా పరిశోధన చేయండి. గుహ్యతలోకి వెళ్ళండి. లోతైన అనుభవాలు చేసుకోండి. అనుభవాల సాగరపు లోతులకి వెళ్ళండి. కేవలం పైపై అలలలో తేలియాడే అనుభవిగా అవ్వటం సంపూర్ణమైన అనుభవం కాదు. మరింత అంతర్ముఖి అయ్యి గుహ్య అనుభవాల రత్నాలతో బుద్ధిని నిండుగా చేసుకోండి. ఎందుకంటే ప్రత్యక్షతా సమయం సమీపంగా వస్తుంది. సంపన్నంగా అవ్వండి, సంపూర్ణంగా అవ్వండి అప్పుడు సర్వాత్మల అజ్ఞానమనే పరదా తొలగిపోతుంది. మీ సంపూర్ణత యొక్క వెలుగుతో ఈ పరదా స్వతహాగానే తెరుచుకుంటుంది. అందువలన పరిశోధన చేయండి. సెర్చ్‌లైట్ అవ్వండి. అప్పుడే గోల్డెన్ జూబ్లీ జరుపుకున్నట్లు.

గోల్డెన్‌జూబ్లీ యొక్క విశేషత ఏమిటంటే ప్రతి ఒక్కరి ద్వారా అందరికీ ఇదే అనుభవం అవ్వాలి - దృష్టి ద్వారా కూడా బంగారపు శక్తులు అనుభవం అవ్వాలి. ఏవిధంగానైతే లైట్ కిరణాలు ఆత్మలకి బంగారంలా అయ్యే శక్తి ఇస్తున్నాయో అదేవిధంగా ప్రతి సంకల్పం, ప్రతి కర్మ బంగారంలా ఉండాలి. మీరు స్వర్ణిమంగా చేయడానికి నిమిత్తమయ్యారు. ఈ గోల్డెన్‌జూబ్లీ సంవత్సరం మిమ్మల్ని మీరు పారసనాథుడైన బాబా యొక్క పిల్లలు, మాస్టర్ పారసనాథులుగా భావించండి. లోహంతో సమానమైన ఆత్మనైనా కానీ పాదరసం సాంగత్యంతో లోహం కూడా బంగారం అయితుంది. ఇది లోహం అని ఆలోచించకండి, నేను పాదరసాన్ని అని భావించాలి. పాదరసం యొక్క పనియే లోహాన్ని కూడా బంగారంగా చేయడం. ఇదే లక్ష్యం మరియు లక్షణాలను సదా స్మృతిలో ఉంచుకోవాలి. అప్పుడే పవిత్ర నక్షత్రాల యొక్క ప్రభావం విశ్వం యొక్క దృష్టిలో వస్తుంది. ఇప్పుడైతే ఫలానా నక్షత్రం వస్తుంది అని అమాయకులు భయపడుతున్నారు. కానీ ఆ తర్వాత పవిత్ర నక్షత్రం వస్తుంది అని సంతోషపడతారు. నలువైపుల విశ్వంలో పవిత్ర సితారల యొక్క మెరుపు అనుభవం అవుతుంది. అందరి నోటి నుండి అదృష్ట నక్షత్రాలు సఫలతా నక్షత్రాలు వచ్చేశారు అని వస్తుంది. సుఖశాంతి నక్షత్రాలు వచ్చాయని అంటారు. ఇప్పుడైతే బైనాక్యులర్ ద్వారా (దూరంగా ఉండే వస్తువులని దగ్గరగా చేసే సాధనం) చూస్తున్నారు కదా! తర్వాత మూడవ నేత్రం లేదా దివ్యనేత్రం ద్వారా చూస్తారు, కానీ ఈ సంవత్సరం తయారు కావాలి. మంచిగా తయారవ్వాలి. ప్రోగ్రామ్‌లో ఏమి చేస్తారు? బాప్‌దాదా కూడా వతనంలో కూడా దృశ్యాన్ని ప్రత్యక్షం చేశారు, ఆ దృశ్యం ఏమిటి? కాన్ఫరెన్స్ (సమావేశపు) యొక్క వేదికపై ఉపన్యాసకులనే కూర్చోబెడతారు కదా! సమావేశపు వేదిక అనగా ఉపన్యాసకుల వేదిక. ఇలాంటి రూపురేఖలు

Created by Universal Document Converter

తయారు చేసుకుంటారు కదా? టాపిక్ (అంశం) మీద ఉపన్యాసం అయితే సదా చేస్తూనే ఉంటారు. మంచిగా కూడా చేస్తున్నారు. కానీ ఈ గోల్డెన్‌జూబ్లీలో ఉపన్యాసం యొక్క సమయం తక్కువగా మరియు ప్రభావం ఎక్కువగా ఉండాలి. ఆ సమయంలోనే భిన్నభిన్న ఉపన్యాసకులు తమ ప్రభావశాలి ఉపన్యాసాన్ని చెప్తారు. వారి యొక్క రూపురేఖ ఏవిధంగా ఉంటుంది. ఒకరోజు విశేషంగా అరగంట ఇలాంటి కార్యక్రమం పెట్టండి - ఎలా అయితే బయటవారు లేదా విశేష ఉపన్యాసం చెప్పేవారు చెప్పినా కానీ ఒకరోజు అరగంట వేదికపై రకరకాల వయసులవారిని అంటే ఒక చిన్న పిల్లవాడిని, ఒక కుమారిని, ఒక పవిత్ర జంటని, ప్రవృత్తిలో ఉండే ఒక జంటని, ఒక వృద్ధుడిని రకరకాల చంద్రుని వలె కూర్చోబెట్టాలి. వేదికపై లైటింగ్ కూడా సాధారణంగా ఉండాలి, బాగా కాంతిగా ఉండకూడదు మరియు ఒక్కొక్కరూ మూడు మూడు నిముషాలు వారి వారి విశేష స్వర్ణిమ వాక్యాలను చెప్పాలి - తమ జీవితాన్ని శ్రేష్ఠంగా తయారుచేసుకునేటందుకు వారికి లభించిన స్వర్ణిమ వాక్యం ఏమిటో వారు చెప్పాలి. చిన్న పిల్లలు అనగా కుమారి అయినా, కుమారుడు అయినా పిల్లల కోసం ఏమి స్వర్ణిమ వాక్యం చెప్పారు? కుమారి జీవితానికి ఏమి స్వర్ణిమ వాక్యం లభించింది? బాల బ్రహ్మచారి దంపతులకు ఏమి స్వర్ణిమ వాక్యం లభించింది? అదేవిధంగా ప్రవృత్తిలో ఉండే నిమిత్త ఆత్మలకు ఏమి స్వర్ణిమ వాక్యం లభించింది? వృద్ధులకు ఏమి లభించింది? ఇవన్నీ మూడు మూడు నిమిషాలు చెప్పాలి. కానీ ఆఖరున స్వర్ణిమ వాక్యాలు స్లోగన్ రూపంలో సభ అంతటిలో మరలా చెప్పాలి. మాట్లాడే అవకాశం ఎవరిదో వారిపై లైట్ పడేలా పెట్టాలి. అప్పుడు అందరి ధ్యాస వారివైపుకి స్వతహాగానే వెళ్తుంది. శాంతి యొక్క ప్రభావం ఉండాలి. ఏదైనా డ్రామా వేస్తుంటే ఎలాంటి దృశ్యం ఉంటుందో అలా ఉండాలి. ఉపన్యాసమే కానీ అది దృశ్యరూపంలో ఉండాలి. కానీ ఉపన్యాసం చిన్నదిగా ఉండాలి. మూడు నిముషాల కంటే ఎక్కువ మాట్లాడకూడదు. ముందుగానే తయారై ఉండాలి. ఒకరోజు ఈ ప్రోగ్రామ్ అరగంట చేయాలి. మరునాడు తిరిగి ఈవిధమైన రూపురేఖలతో భిన్నభిన్న వర్గాల వారి ప్రోగ్రామ్ ఉండాలి. అందులో డాక్టర్, వ్యాపారస్తులు, ఆఫీసర్‌లు ... ఇలా రకరకాల వర్గాల వారు ఒకొక్కరు మూడు మూడు నిమిషాలు మాట్లాడాలి. ఆఫీసర్‌గా విధులు చేస్తూ ఏ స్వర్ణిమ ధారణ వలన కార్యం సఫలం అవుతుందో చెప్పాలి. సఫలత గురించి ముఖ్య పాయింట్స్ చెప్పాలి. అవ్వటానికి అది ఉపన్యాసమే కానీ రూపురేఖ కొంచెం భిన్నంగా ఉండటం వలన ఈ ఈశ్వరీయ జ్ఞానం ఎంత విశాలమైనదో, మరియు ప్రతీ వర్గం వారి విశేషత ఏమిటో మూడు మూడు నిముషాలు అనుభవం వినిపించాలి. కేవలం అనుభవంగా వినిపించటమే కాదు, అనేకులకు అనుభవం చేయించేలా చెప్పాలి. వాతావరణం ఎంత శాంతిగా ఉండాలంటే వినేవారికి కూడా మాట్లాడే ధైర్యం ఉండకూడదు. ఎంత సమయం ఈ కార్యక్రమం జరుగుతుందో అంత సమయం ప్రతీ బ్రాహ్మణాత్మ ట్రాఫిక్ కంట్రోల్ పాట పెట్టినప్పుడు ఎలా అయితే శాంతి అయిపోతారో అదేవిధంగా ఈసారి ఈ సంవత్సరం ఈ హాలులో ఆది నుండి అంతిమం వరకు ప్రతీ బ్రాహ్మణాత్మ లక్ష్యం పెట్టుకోవాలి - నేను ఉపన్యాసం కాదు, వాతావరణాన్ని శక్తిశాలిగా తయారుచేసేటందుకు శాంతి యొక్క ఉపన్యాసం చెప్పాలని. నేను కూడా ఉపన్యాసకుడిని, ఇక్కడ కట్టుబడి ఉన్నాను అని అనుకోవాలి. శాంతి యొక్క భాష కూడా తక్కువైనదేమీ కాదు. బ్రాహ్మణుల యొక్క ఈ వాతావరణం ఇతరులను కూడా ఆ అనుభూతిలోకి తీసుకువస్తుంది. ఎంత వీలైతే అంత ఇతర కార్యవ్యవహారాలను ముగించుకుని బ్రాహ్మణులు అందరు వాయు


Created by Universal Document Converter

మండలాన్ని తయారుచేసే సహయోగం ఇవ్వాలి. ఎవరికైనా ఏదైనా పని ఉన్నట్లయితే కూడా ముందు కూర్చోకూడదు. ముందు అలజడి ఉండకూడదు. ఆ 3 గంటలు బట్టీ అనుకోండి. అప్పుడు చాలా బాగా ఉపన్యాసం చెప్పారు అని అనరు, చాలా బాగా అనుభవం అయ్యింది అని అంటారు. ఉపన్యాసంతో పాటు అనుభూతి కూడా అవ్వాలి కదా! ఏ బ్రాహ్మణాత్మ వచ్చినా సరే వారు మేము భట్టీకి వచ్చాము అని అనుకున్నట్లయితే శక్తిశాలి వాయుమండలం తయారవుతుంది. కాన్ఫరెన్స్ చూడడానికి రావటం కాదు, సహయోగి అవ్వటానికి రావాలి. ఈ రకంగా వాయుమండలాన్ని ఎంత శక్తిశాలిగా తయారుచేయాలంటే ఎంత అలజడిలో ఉన్న ఆత్మ వచ్చినా కానీ కొంచెం సమయం అయినా శాంతి మరియు శక్తిని అనుభూతి చెంది వెళ్ళాలి. సాంస్కృతిక కార్యక్రమాల సమయంలో నవ్వుకోవచ్చు ఆనందంగా ఉండవచ్చు కానీ కాన్ఫరెన్స్ సమయంలో శక్తిశాలి వాతావరణం ఉండాలి. అప్పుడు వచ్చిన ఇతరులు కూడా అలా మాట్లాడతారు. ఎలాంటి వాయుమండలం ఉంటుందో మాట్లాడడానికి వచ్చిన ఇతరులు కూడా ఆ వాయుమండలంలోకే వస్తారు. కనుక కొంచెం సమయంలో ఎక్కువ ఖజానా ఇచ్చే కార్యక్రమాన్ని తయారుచేయండి. క్లుప్తంగా ఉండాలి మరియు మధురంగా ఉండాలి. బ్రాహ్మణులైన మీరు నెమ్మదిగా మాట్లాడితే ఇతరులు కూడా నెమ్మదిగా మాట్లాడుతారు. మంచిది. ఇప్పుడు ఏమి చేస్తారు? స్వయాన్ని విశేష నక్షత్రంగా ప్రత్యక్షం చేసుకుంటారు కదా! కనుక ఈ గోల్డెన్‌జూబ్లీ యొక్క సంవత్సరాన్ని విశేషంగా స్వయాన్ని సంపన్నంగా మరియు సంపూర్ణంగా తయారుచేసుకునే సంవత్సరంగా జరుపుకోండి. అలజడిలోకి రాకండి, అలజడిలోకి తీసుకురాకండి. అలజడి చేయడానికి అయితే ప్రకృతి ఉంది. ప్రకృతి కూడా తన పని తాను చేస్తుంది. మీ పని మీరు చేయండి.

సదా పవిత్ర నక్షత్రంగా అయ్యి విశ్వాన్ని సుఖశాంతిమయంగా చేసేవారికి, మాస్టర్ పారసనాథులై బంగారు ప్రపంచాన్ని తయారు చేసేవారికి, అందరినీ బంగారంగా చేసేవారికి, సదా అనుభవాల సాగరపు అడుగున అనుభవాలనే రత్నాలను స్వయంలో జమ చేసుకునేవారికి, సెర్చ్‌లైట్ అయ్యి అజ్ఞానపు పరదా తొలగించేవారికి, బాబాని ప్రత్యక్షం చేసే విశేష నక్షత్రాలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణ జీవితం - సదా బేహద్ సంతోషాల జీవితం ......13-1-86

సదా అదృష్టవంతంగా, పవిత్రంగా, సంతోషంగా ఉండే పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క పవిత్రమైన మరియు సంతోష హంసల యొక్క సభ చూస్తున్నారు. అందరు పవిత్రంగా మరియు వెనువెంట సంతోషంగా కూడా ఉంటున్నారా? పవిత్రతకి ప్రత్యక్ష గుర్తు - సదా సంతోషం ప్రత్యక్ష రూపంలో కనిపిస్తుంది. ఒకవేళ సంతోషం లేదంటే తప్పకుండా ఏదొక అపవిత్రత అంటే సంకల్పం లేదా కర్మ యదార్ధంగా లేదు కనుకనే సంతోషం లేదు. కేవలం పంచవికారాలనే అపవిత్రత అనరు. కానీ సంపూర్ణాత్మలకు దేవాత్మగా అయ్యేవారికి అయదార్ధ, వ్యర్ధ, సాధారణ సంకల్పం, మాట లేదా కర్మని కూడా సంపూర్ణ పవిత్రత

Created by Universal Document Converter

అనరు. సంపూర్ణ స్థితికి సమీపంగా చేరుకుంటున్నారు. అందువలన వర్తమాన సమయం అనుసరించి వ్యర్థం మరియు సాధారణ కర్మ ఉండకూడదు. ఈ విషయంలో కూడా పరిశీలన మరియు పరివర్తన ఉండాలి. ఎంత సమర్థత మరియు శ్రేష్ట సంకల్పం, మాట మరియు కర్మ ఉంటుందో అంత సదా సంతోషం యొక్క మెరుపు, అదృష్టం యొక్క నషా అనుభవం అవుతుంది మరియు అనుభవం చేయిస్తారు. బాప్‌దాదా పిల్లలందరిలో ఈ రెండు విషయాలు పరిశీలన చేస్తున్నారు - ఎంతవరకు పవిత్రతను ధారణ చేసారు? ఇప్పటికీ కూడా వ్యర్థం మరియు సాధారణత ఎంతవరకు ఉంది? మరియు ఆత్మిక సంతోషం, అవినాశి సంతోషం, ఆంతరంగిక సంతోషం ఎంతవరకు ఉంటుంది? బ్రాహ్మణ పిల్లలందరి బ్రాహ్మణ జీవితం యొక్క లక్ష్యం - సదా సంతోషంగా ఉండటం. సంతోషకర జీవితాన్ని గడపడానికి బ్రాహ్మణులుగా అయ్యారు. పురుషార్థం యొక్క శ్రమ చేయడానికి, ఏదో ఒక అలజడిలో అలజడి అవ్వడానికి బ్రాహ్మణులుగా కాలేదు.

ఆత్మిక ఆంతరంగిక సంతోషం లేదా అతీంద్రియ సుఖం కల్పమంతటిలో ఏదైతే లభించదో అది పొందడానికి బ్రాహ్మణులుగా అయ్యారు. కానీ పరిశీలించుకోండి - సంతోషం ఏ సాధనం ఆధారంగా అయినా, హద్దు యొక్క ప్రాప్తి ఆధారంగా అయినా లేదా అల్పకాలిక సఫలత ఆధారంగా గాని, నమ్మకం లేదా గౌరవం ఆధారంగా, మనస్సు యొక్క హద్దు కోరికల ఆధారంగా అనగా వ్యక్తి, స్థానం, వైభవాలు లేదా మనస్సు యొక్క ఇష్టాల ఆధారంగా సంతోషం ఉండటంలేదు కదా. ఈ ఆధారాల వలన సంతోషం లభించడం - ఇది వాస్తవిక సంతోషం కాదు. అవినాశి సంతోషం కాదు. ఆధారం చలిస్తే సంతోషం కూడా చలిస్తుంది. ఇలాంటి సంతోషాలు పొందడానికి బ్రాహ్మణులుగా కాలేదు. అల్పకాలిక ప్రాప్తుల ద్వారా సంతోషం, ఇదయితే ప్రపంచం వారికి కూడా ఉంది. వారి స్లోగన్ కూడా ఇదే - తినండి! త్రాగండి! ఆనందంగా ఉండండి! కానీ ఆ అల్పకాలిక ఆధారం సమాప్తి అయిపోతే సంతోషం కూడా సమాప్తం అయిపోతుంది. అదేవిధంగా బ్రాహ్మణ జీవితంలో కూడా ఈ విషయాల ఆధారంగా సంతోషం ఉంటే ఇక తేడా ఏముంది? సంతోష సాగరుని పిల్లలయ్యారు కనుక ప్రతి సంకల్పంలో ప్రతి సెకను సంతోషం యొక్క అలలలో తేలియాడుతూ ఉండేవారు. సదా సంతోష భండారా. వీరినే సంతోష మరియు పవిత్రహంస అంటారు. బాప్‌దాదా చూస్తున్నారు - హద్దు యొక్క ఆధారం లేకుండా సదా ఆంతరంగికంగా సంతోషంలో ఉండాలని లక్ష్యం, కానీ ఆ లక్ష్యానికి బదులు హద్దులోని ప్రాప్తులనే చిన్నచిన్న సందులలో చిక్కుకుపోతున్న కారణంగా కొంతమంది పిల్లలు లక్ష్యం అంటే గమ్యం నుండి దూరం అయిపోతున్నారు. రాజమార్గం (హైవే) వదలి సందులలో ఇరుక్కుంటున్నారు. తమ లక్ష్యాన్ని మరియు సంతోషాన్ని వదిలి హద్దులోని ప్రాప్తుల వెనుక తగుల్కొంటున్నారు. ఈరోజు పేరు వచ్చింది లేదా పని పూర్తి అయ్యింది, కోరిక తీరింది కనుక సంతోషంగా ఉంటారు. మనస్సుకి ఇష్టమైనది లేదా చేసిన సంకల్పం ద్వారా ప్రాప్తి వస్తే చాలా సంతోషంగా ఉంటారు. కొద్దిగా అయినా లోటు వస్తే లక్ష్యం అక్కడే ఉండిపోతుంది. హద్దుయే లక్ష్యం అయిపోతుంది. బేహద్ అవినాశి సంతోషం నుండి తొలగిపోతున్నారు. కనుక బాప్‌దాదా పిల్లలని అడుగుతున్నారు - బ్రాహ్మణులుగా ఇందుకోసమే అయ్యారా? ఈ ఆత్మిక జీవితాన్ని అందుకే సొంతం చేసుకున్నారా? ఇలా అయితే సాధారణ జీవితం, దీనిని శ్రేష్టజీవితం అనరు. ఏ కర్మ అయినా చేయండి. ఎంత పెద్ద సేవ యొక్క పని అయినా కానీ ఏ సేవ అయితే ఆంతరంగిక సంతోషం, ఆత్మిక మజా,


Created by Universal Document Converter

బేహద్ ప్రాప్తి నుండి కిందకి తీసుకు వచ్చేస్తుందో అంటే హద్దులోకి తీసుకు వచ్చేస్తుందో ఈరోజు ఆనందం, రేపు అయోమయం. ఈరోజు సంతోషం, రేపు వ్యర్థ అలజడిలో పడేస్తుందో, సంతోషం నుండి వంచితం చేస్తుందో అలాంటి సేవని వదిలేయండి కానీ సంతోషాన్ని వదలకండి. సత్యమైన సేవ సదా బేహద్ స్థితి యొక్క బేహద్ సంతోషాన్ని అనుభవం చేయిస్తుంది. ఒకవేళ ఇలాంటి అనుభూతి లేదంటే అది కల్తీ సేవ. సత్యమైన సేవ కాదు. సదా ఈ లక్ష్యం పెట్టుకోండి, సేవ ద్వారా స్వ ఉన్నతి, సర్వప్రాప్తి, సంతుష్టత మరియు మహానత యొక్క అనుభూతి అయ్యిందా? ఎక్కడ సంతుష్టత యొక్క మహానత ఉంటుందో అక్కడ అవినాశి ప్రాప్తి యొక్క అనుభూతి ఉంటుంది. సేవ అంటే పూలతోటని పచ్చదనంగా చేయడం. సేవ అంటే పూలతోటని అనుభవం చేసుకోవటం కానీ ముళ్ళ అడవిలో చిక్కుకోవడం కాదు. అలజడి, అప్రాప్తి మనస్సు యొక్క అయోమయం మరియు అప్పుడప్పుడు ఆనందం, అప్పుడప్పుడు అయోమయం - ఇవే ముళ్ళు. ఈ ముళ్ళ నుండి తొలగిపోవడం అంటే బేహద్ సంతోషం యొక్క అనుభవం చేసుకోవటం. ఏమైనా కానీ హద్దు యొక్క ప్రాప్తిని త్యాగం చేయవలసి వచ్చినా కానీ కొన్ని విషయాలను వదలవలసి వచ్చినా కానీ, ఆ విషయాలను వదిలేయండి కానీ సంతోషాన్ని వదలకండి. దేని గురించి వచ్చారో ఆ లక్ష్యం నుండి తొలగిపోకండి. ఈ సూక్ష్మ పరిశీలన చేసుకోండి - సంతోషం ఉంది కానీ అల్పకాలిక ప్రాప్తి ఆధారంగా సంతోషంగా ఉండటం, దీనినే సంతోషంగా భావించటం లేదు కదా? ప్రక్కనున్న దృశ్యాలను చూసి వాటినే గమ్యంగా భావించడం లేదు కదా? ఎందుకంటే ప్రక్కనున్న దృశ్యాలు కూడా ఆకర్షితం చేసేవిగా ఉంటాయి. కానీ గమ్యానికి చేరుకోవటం అంటే అనంతమైన రాజ్యాధికారి అవ్వడం. గమ్యం నుండి తొలగిపోయేవారు విశ్వరాజ్యాధికారిగా కాలేరు. ఉన్నతమైన కుటుంబం (రాయల్ ఫ్యామిలీ)లోకి కూడా రాలేరు. అందువలన లక్ష్యాన్ని, గమ్యాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. మిమ్మల్ని మీరు అడగండి, నడుస్తూ, నడుస్తూ అక్కడక్కడ ఏదైనా హద్దు యొక్క సందుల్లో చిక్కుకోవటం లేదు కదా. అల్పకాలిక ప్రాప్తి యొక్క సంతోషం, సదాకాలిక అదృష్టం నుండి వంచితం చేయుటం లేదు కదా? కొంచెంలో సంతోషపడేవారు కాదు కదా? మిమ్మల్ని మీరు ఆవిధంగా సంతోష పరచుకోవటం లేదు కదా - ఏవిధంగా ఉన్నానో ఆవిధంగా మంచిగానే ఉన్నాను, సరిగ్గానే ఉన్నాను, సంతోషంగా ఉన్నాను అని. అవినాశి సంతోషానికి గుర్తు- వారికి ఇతరుల ద్వారా కూడా సంతోషం యొక్క ఆశీర్వాదాలు తప్పకుండా లభిస్తాయి. బాప్‌దాదా మరియు నిమిత్తమైన పెద్దవారి స్నేహం యొక్క ఆశీర్వాదాలు మరియు ఆంతరంగిక అలౌకిక సంతోషం యొక్క సముద్రపు అలల్లో తేలుతున్నట్లు అనుభవం చేసుకుంటారు. నేను మంచిగానే ఉన్నాను కానీ ఇతరులు నన్ను తెలుసుకోవటం లేదు. అని సోమరితనంతో ఆలోచించకూడదు. సూర్యుని వెలుగు దాగుతుందా? సత్యత యొక్క సువాసన ఎప్పుడూ తొలగిపోదు, దాయబడదు. అందువలన ఎప్పుడూ మోసపోకూడదు. ఇదే పాఠాన్ని గట్టిగా చేసుకోవాలి. మొదట మీ యొక్క బేహద్ అవినాశి సంతోషం ఆ తరువాతే మిగతా విషయాలు. బేహద్ సంతోషం అనేది సేవ యొక్క, సర్వుల స్నేహం యొక్క, సర్వుల ద్వారా అవినాశి గౌరవం పొందే శ్రేష్ఠ భాగ్యాన్ని స్వతహాగానే అనుభవం చేయిస్తుంది. ఎవరైతే సదా సంతోషంగా ఉంటారో వారే అదృష్టవంతులు. శ్రమ లేకుండా, కోరుకోకుండా, అడగకుండానే సర్వప్రాప్తులు సహజంగా లభిస్తాయి. ఈ పాఠం గట్టిగా చేసుకున్నారా?



Created by Universal Document Converter

బాప్‌దాదా చూస్తున్నారు - ఎందుకోసం వచ్చారు? ఎక్కడికి వెళ్ళాలి కానీ ఎక్కడికి వెళుతున్నారు? హద్దుని వదలి మరలా హద్దులోకే వెళ్తే బేహద్ అనుభవం ఎప్పుడు చేసుకుంటారు? బాప్‌దాదాకి కూడా పిల్లలపై స్నేహం ఉంటుంది. దాత, విధాత యొక్క పిల్లలు దు:ఖీ ఆత్మలపై దయ చూపించాలి. మీరయితే సుఖదాత యొక్క పిల్లలు, సుఖ స్వరూపులు. ఇప్పుడు ఏమి చేయాలో అర్థమైందా! బాప్‌దాదా ఈ సంవత్సరం మాటిమాటికి రకరకాల విషయాలపై ధ్యాస ఇప్పిస్తున్నారు. ఈ సంవత్సరం విశేషంగా స్వయంపై ధ్యాస ఉంచుకునేటందుకు సమయం ఇవ్వబడింది. ప్రపంచం వారు తినండి, త్రాగండి, మరియు ఆనందంతో ఉండండి అంటారు. కానీ బాప్‌దాదా చెప్తున్నారు - తినండి మరియు తినిపించండి! ఆనందంతో ఉండండి మరియు ఆనందంలోకి తీసుకురండి!

సదా అవినాశి బేహద్ సంతోషంలో ఉండేవారికి, ప్రతి కర్మలో అదృష్టవంతులుగా అనుభవం చేసుకునే వారికి సదా సర్వులకు సంతోష ఖజానాని పంచేవారికి, సదా సంతోషం యొక్క సువాసన వ్యాపింపచేసేవారికి, సదా సంతోషం ఉత్సాహం యొక్క అలలలో తేలియాడేవారికి, ఈవిధంగా సదా సంతోషం యొక్క మెరుపు మరియు నషాలో ఉండే వారికి, శ్రేష్ట లక్ష్యాన్ని పొందే శ్రేష్ట ఆత్మలకు, సదా పవిత్రంగా మరియు సంతోషంగా ఉండాలని.. బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## చౌక వ్యాపారం మరియు పొదుపు యొక్క ప్రణాళిక...... 15-1-86

రత్నాలవ్యాపారి అయిన బాబా పెద్ద వ్యాపారం చేసే వ్యాపారులైన తన పిల్లలను చూసి నవ్వుకుంటున్నారు. వ్యాపారం ఎంత పెద్దది మరియు వ్యాపారం చేసే వ్యాపారస్థులు ప్రపంచం వారితో పోలిస్తే ఎంత సాధారణమైనవారు, అమాయకులు. భగవంతునితో వ్యాపారం చేసే ఏ ఆత్మలు భాగ్యవంతులుగా అయ్యాయి? ఇది చూసి నవ్వుతున్నారు. ఒక జన్మలో చేసే ఇంత పెద్ద వ్యాపారం ద్వారా 21 జన్మలు సంపన్నం అవుతున్నారు. ఇచ్చేది ఏమిటి మరియు తీసుకునేది ఏమిటి? లెక్కలేనన్ని కోటానుకోట్ల సంపాదన లేదా కోటానుకోట్ల వ్యాపారం. ఎంత సహజంగా చేస్తున్నారు. వ్యాపారం చేయడంలో సమయం కూడా ఒక సెకనే పడుతుంది మరియు ఎంత చౌకగా వ్యాపారం చేశారు? ఒక సెకనులో మరియు ఒక్క మాటలో వ్యాపారం చేసేసారు. మనస్సుతో అంగీకరించారు " నా బాబా" అని, ఈ ఒక్క మాట ద్వారా ఇంత పెద్ద లెక్కలేనన్ని ఖజానాల వ్యాపారం చేస్తున్నారు. చౌక వ్యాపారం కదా! శ్రమ లేదు, ఖరీదైనది కాదు. సమయం కూడా అవసరం లేదు. ఎవరైనా హద్దులోని వ్యాపారం ఏదైనా చేయాలంటే ఎంత సమయం ఉపయోగించ వలసి ఉంటుంది. శ్రమ కూడా చేయాలి మరియు ఖర్చు కూడా రోజురోజుకి పెరిగిపోతుంది. ఆ వ్యాపారం ఎంత వరకు ఉంటుంది? ఒక జన్మకి కూడా గ్యారంటీ లేదు. ఇప్పుడు శ్రేష్ట వ్యాపారం చేసేశారు లేదా ఇప్పుడు చేయాలని అనుకుంటున్నారా? గట్టిగా వ్యాపారం చేసారు కదా! బాప్‌దాదా తన యొక్క వ్యాపారస్తులైన పిల్లలని చూస్తున్నారు. వ్యాపారస్తుల లిస్ట్‌లో ఎవరెవరు గొప్పవారు ఉన్నారో చూస్తున్నారు. ప్రపంచం వారు కూడా గొప్ప వ్యక్తుల లిస్ట్ తయారు చేస్తారు కదా! విశేష


Created by Universal Document Converter

డైరెక్టరీ కూడా తయారు చేస్తారు. బాబా యొక్క డైరెక్టరీలో ఎవరి పేరు ఉంది? ఎవరిపైన అయితే ప్రపంచం వారి దృష్టి ఉండదో వారే బాబాతో వ్యాపారం చేసారు. మరియు పరమాత్మ నయనసితారలుగా అయ్యారు, కంఠిరత్నాలుగా అయ్యారు. నిరాశ ఆత్మలను విశేషాత్మలుగా తయారు చేసారు. ఈ నషా సదా ఉంటుందా? పరమాత్మ డైరెక్టరీలో అందరికంటే ముఖ్యమైన వ్యక్తులం మనం! అందువలనే అమాయకుల భగవంతుడు అనే మహిమ ఉంది. భగవంతుడు చతురమైనవాడు కానీ ఆయనకు అమాయకులంటేనే ఇష్టం. ప్రపంచం యొక్క బాహ్యార్ముఖి చతురత (తెలివి) బాబాకి ఇష్టమనిపించదు. కలియుగంలో వారిదే రాజ్యం. ఇప్పుడప్పుడే లక్షాధికారి, ఇప్పుడిప్పుడే బికారి. కానీ మీరందరూ సదాకాలికంగా కోటానుకోట్లకు అధిపతిగా అవుతున్నారు. భయం యొక్క రాజ్యం లేదు, నిర్భయులు.

ఈనాటి ప్రపంచంలో ధనం కూడా ఉంది, భయం కూడా ఉంది. ఎంత ధనమో అంత భయంతో తింటారు మరియు భయంతోనే నిద్రపోతారు మరియు మీరు నిశ్చింత చక్రవర్తులు. నిర్భయులు. భయాన్ని కూడా భూతం అని అంటారు. మీరు ఆ భూతం నుంచి కూడా విడిపించుకుంటున్నారు. విడిపోయారు కదా! ఏదైనా భయం ఉందా? ఎక్కడ "నాది" అనేది ఉంటుందో అక్కడ భయం తప్పకుండా ఉంటుంది. "నా బాబా", కేవలం ఒక్క శివబాబాయే ఉంటే నిర్భయంగా చేస్తుంది. బాబా తప్ప ఏమైనా బంగారం, వజ్రాలు "నావి" అనుకుంటే భయం వస్తుంది. కనుక బ్రాహ్మణ జీవితంలో ఏ సూక్ష్మరూపంలో అయినా "నాది" అనే భావన మిగిలిపోలేదు కదా! సిల్వర్ జూబ్లీ, గోల్డెన్ జూబ్లీ జరుపుకుంటున్నారు కదా! వెండిని అయినా, బంగారాన్ని అయినా కాల్చి కల్తీని సమాప్తి చేస్తారు. సత్యమైన సిల్వర్ జూబ్లీ, గోల్డెన్ జూబ్లీ కదా! కనుక జూబ్లీ జరుపుకోవాలంటే సత్యమైన బంగారంగా సత్యమైన వెండిగా అవ్వవలసిందే! సిల్వర్ జూబ్లీ జరుపుకునే వారు సిల్వర్‌గా ఉండేవారు అని కాదు.

సంవత్సరాల లెక్క ప్రకారం సిల్వర్ జూబ్లీ అంటున్నారు. కానీ అందరు బంగారు యుగానికి అధికారులు, బంగారుయుగంలోని వారు. కనుక ఎంత సత్యమైన బంగారంగా అయ్యారో పరిశీలించుకోండి. వ్యాపారం అయితే చేసారు, సంపాదించారు మరియు తినేసారు అలా లేరు కదా! 21 వంశాలు సంపన్నంగా ఉండేలా సంపాదించుకున్నారా? మీ వంశావళి కూడా సంపన్నంగా ఉండాలి. కేవలం 21 జన్మలే కాదు కానీ ద్వాపరయుగంలో కూడా భక్తి ఆత్మగా ఉన్న కారణంగా ఏ లోటు ఉండదు. బాగా దాన పుణ్యాలు చేసేంత ధనం ద్వాపరయుగంలో కూడా ఉంటుంది. కలియుగ అంతిమంలో కూడా చూడండి. అంతిమ జన్మలో కూడా బికారిగా కాలేదు కదా! పప్పు, రొట్టె తినేవారిగా అయ్యారు కదా! నల్లధనం లేదు కానీ పప్పు రొట్టె అయితే ఉంది కదా! ఈ సమయం యొక్క సంపాదన లేక వ్యాపారం మొత్తం కల్పంలో అడుక్కునేవారిగా చేయదు. అంతిమంలో కూడా పప్పు రొట్టె తినే విధంగా జమ చేసుకున్నారు. ప్రణాళిక తయారుచేసుకోవడం వస్తుందా? జమ చేసుకోవడంలో తెలివైనవారు కదా! లేకపోతే 21 జన్మలు ఏమి చేస్తారు? సంపాదించుకునేవారిగా అవుతారా? లేక రాజ్యాధికారియై రాజ్యం చేస్తారా? ఉన్నతమైన కుటుంబం వారికి సంపాదించవలసిన అవసరమే ఉండదు. ప్రజలు అయితే సంపాదించుకోవాలి. దానిలో కూడా నెంబరు ఉంది. ధనవంత ప్రజలు మరియు సాధారణ ప్రజలు; బీదవారైతే ఉండరు. కానీ ఉన్నత కుటుంబంలో ఆత్మలు పురుషార్ధానికి ప్రాప్తిగా రాజ్యాన్ని పొందుతారు. జన్మజన్మలు ఉన్నత


Created by Universal Document Converter

కుటుంబానికి అధికారిగా అవుతారు. రాజ్యసింహాసనాధికారిగా ప్రతి జన్మలో అవ్వరు కానీ ప్రతీ జన్మలో ఉన్నత కుటుంబానికి అధికారిగా అవుతారు. కనుక ఏవిధంగా అవుతారు? ఇప్పుడు తయారు చేయండి. పొదుపు యొక్క స్కీమ్ తయారు చేయండి.

ఈరోజుల్లో వ్యర్థాన్ని మంచిగా చేస్తున్నారు, వ్యర్థాన్ని కూడా పొదుపు చేస్తున్నారు కనుక మీరందరు కూడా జమాఖాతాని సదా స్మృతిలో ఉంచుకోండి. సంకల్పశక్తి, వాక్కు శక్తి, కర్మ యొక్క శక్తి, సమయం యొక్క శక్తి ఏవిధంగా మరియు ఎక్కడ కార్యంలో ఉపయోగించాలో ప్రణాళిక తయారుచేయండి. ఈ శక్తులన్నీ వ్యర్థంగా పోయేవిధంగా ఉండకూడదు. సంకల్పం కూడా వ్యర్థంగా లేదా సాధారణంగా ఉంటే సాధారణత మరియు వ్యర్థం రెండూ పొదుపు కాదు కానీ పోగొట్టుకున్నారు. రోజంతటి మీ చార్ట్ తయారుచేసుకోండి. ఈ శక్తులను కార్యంలో ఉపయోగించి ఎంత పెంచుకున్నానని. ఎందుకంటే ఎంత కార్యంలో ఉపయోగిస్తారో అంతగా శక్తి పెరుగుతుంది. సంకల్ప శక్తి గురించి అందరికీ తెలుసు కానీ కార్యంలో ఉపయోగించడంలో నెంబరు అనుసారంగా ఉంటున్నారు. కొంతమంది కార్యంలో ఉపయోగించటం లేదు మరియు పాపకర్మలో పోగొట్టుకోవటం లేదు. కానీ సాధారణ దినచర్యలో సంపాదించుకోలేదు, పోగొట్టుకోలేదు అంటే జమ అవ్వలేదు కదా. సాధారణ సేవ యొక్క దినచర్య లేదా సాధారణ కుటుంబం యొక్క దినచర్య దీనిని పొదుపు ఖాతా లేదా జమా ఖాతా అనరు. శక్తిననుసరించి సేవ చేశాము, చదువుకున్నాము ... కేవలం ఇదే పరిశీలించుకోవటం కాదు. ఎవరికీ దు:ఖం ఇవ్వలేదు, ఏ తప్పు కర్మ చేయలేదు అని. దు:ఖం ఇవ్వలేదు సరే, సుఖం ఇచ్చారా? ఎంతగా మరియు ఎలా శక్తిశాలి సేవ చేయాలో అంత చేశారా? బాప్‌దాదా సదా సలహా ఇస్తున్నారు - నేను నాది అనేది త్యాగం చేయటమే సత్యమైన సేవ. ఆవిధమైన సేవ చేశారా? తప్పు మాటలు మాట్లాడలేదు కానీ నిరాశావాదులను ఆశావాదులుగా చేసే మాటలు మాట్లాడారా? ధైర్యహీనులను ధైర్యవంతులుగా చేశారా? ఎవరినైనా సంతోషం యొక్క ఉత్సాహ ఉల్లాసాలలోకి తీసుకువచ్చారా? ఇదే జమ చేసుకోవటం. అదేవిధంగా 2 గం॥లు, 4 గం॥లు గడిపోయాయి, ఇది జమ కాదు. అన్ని శక్తులను పొదుపు చేసి జమ చేసుకోండి. ఈ ప్రణాళిక తయారుచేయండి. ఈ సంవత్సరం ప్రణాళిక తయారుచేసుకుని కార్యం చేయండి. ప్రతి శక్తిని కార్యంలో ఎలా ఉపయోగించాలో ప్లాన్ తయారుచేయండి. విశ్వంలో ప్రతి ఆత్మకి ఏదొక ప్రాప్తిని ఇచ్చి వారు మీ గుణాలను మహిమ చేయాలి - ఈవిధంగా ఈశ్వరీయ బడ్జెట్ తయారుచేయండి. అందరికీ ఏదొకటి ఇవ్వాల్సిందే. ముక్తి అయినా, జీవన్ముక్తి అయినా ఇవ్వాలి. మనుష్యాత్మలనే కాక ప్రకృతిని కూడా పావనంగా చేసే సేవ చేస్తున్నారు. ఈశ్వరీయ బడ్జెట్ అంటే సర్వాత్మలు అనగా ప్రకృతి సహితంగా సుఖిగా శాంతిగా అయిపోవాలి. గవర్నమెంట్ వారు బడ్జెట్ తయారుచేస్తారు. ఇన్ని నీళ్ళు ఇస్తాము, ఇన్ని ఇళ్ళు ఇస్తాము, ఇంత కరెంట్ ఇస్తామని. మీరు ఏమి బడ్జెట్ తయారు చేస్తున్నారు. అందరికీ అనేక జన్మలకి ముక్తి జీవన్ముక్తి ఇవ్వాలి. బికారి స్థితి నుండి దు:ఖం అశాంతి నుండి ముక్తుల్ని చేయాలి. అర్ధకల్పం విశ్రాంతిగా ఉంటారు వారి ఆశ పూర్తి అవుతుంది. వారు ముక్తియే కావాలనుకుంటున్నారు కదా. తెలియదు కానీ అడుగుతారు కదా! కనుక స్వయం కోసం మరియు విశ్వం కోసం ఈశ్వరీయ బడ్జెట్ తయారుచేయండి. ఏమి చేయాలో అర్థమైందా! సిల్వర్ మరియు గోల్డెన్ జూబ్లీ రెండూ ఈ సంవత్సరంలోనే జరుపుకుంటున్నారు కదా కనుక ఈ సంవత్సరానికి గొప్పతనం ఉంది.

Created by Universal Document Converter

సదా శ్రేష్ట వ్యాపారం యొక్క స్మృతిలో ఉండేవారికి, సదా జమాఖాతా పెంచుకునేవారికి, సదా ప్రతీ శక్తిని కార్యంలో ఉపయోగించి వృద్ధి చేసుకునేవారికి, సదా సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని ఉన్నతంగా అయ్యే మరియు చేసే ఈవిధమైన శ్రేష్ట ధనవంతులు శ్రేష్ట తెలివైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మనసా-శక్తి మరియు నిర్భయతా-శక్తి....18-1-86

వృక్షపతి తండ్రి తన ఆది రత్నాలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు వృక్షపతి తన యొక్క కొత్తవృక్షానికి పునాదియైన పిల్లలను చూస్తున్నారు. వృక్షపతి తన వృక్షం యొక్క వేర్లను చూస్తున్నారు. వృక్షపతి యొక్క పాలనలో పాలింపబడిన శ్రేష్ట ఫల స్వరూప పిల్లలను చూస్తున్నారు. ఆదిదేవుడు తన ఆదిరత్నాలను చూస్తున్నారు. ప్రతి ఒక్క రత్నం యొక్క మహానత విశేషత ఎవరిది వారిది. కానీ అందరు కొత్త రచనకి నిమిత్తమైన విశేష ఆత్మలు. ఎందుకంటే బాబాని గ్రహించడంలో, బాబా కార్యంలో సహయోగి అవ్వటంలో నిమిత్తమయ్యారు మరియు అనేకమంది ముందు ఉదాహరణ అయ్యారు. ప్రపంచాన్ని చూడలేదు, కొత్త ప్రపంచాన్ని తయారుచేసేవారిని చూశారు. స్థిరమైన నిశ్చయం మరియు ధైర్యానికి రుజువుగా ప్రపంచం ముందు తయారై చూపించారు. అందువలన అందరు విశేష ఆత్మలు. విశేష ఆత్మలను విశేష రూపంలో సంఘటితంగా చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు మరియు ఆ పిల్లల మహిమ యొక్క పాటలు పాడుతున్నారు. బాబాని గ్రహించారు మరియు ఎవరు ఎలా ఉన్నా బాబా మిమ్మల్ని ఇష్టపడ్డారు. మనోభిరామునికి సత్యమైన మనస్సు గల పిల్లలే ఇష్టం. ప్రాపంచిక బుద్ధి లేకపోయినా కానీ బాబాకి ప్రాపంచిక బుద్ధి ఇష్టం కాదు, మనస్సు గలవారు ఇష్టం. తెలివి అయితే బాబా ఎంత ఇస్తున్నారంటే రచయితని తెలుసుకోవటం ద్వారా రచన యొక్క ఆది మధ్య అంత్య జ్ఞానం తెలిసిపోతాయి. అందువలన బాప్‌దాదాకి హృదయం అంటే ఇష్టం. సత్యమైన మరియు స్వచ్ఛమైన హృదయం ఆధారంగానే నెంబరు లభిస్తుంది. సేవ ఆధారంగా కాదు. సేవలో కూడా సత్యమైన మనస్సుతో చేశారా లేక కేవలం బుద్ధి ఆధారంగా చేశారా? మనస్సు యొక్క ధ్వని మనస్సు వరకు చేరుకుంటుంది. బుద్ధి యొక్క ధ్వని బుద్ధి వరకు చేరుకుంటుంది. ఈరోజు బాప్‌దాదా మనస్సు ఉన్న పిల్లల జాబితా చూస్తున్నారు. బుద్ధితో సేవ చేసేవారు పేరు సంపాదించుకుంటారు, మనస్సుతో చేసేవారు ఆశీర్వాదాలు సంపాదించుకుంటారు. రెండు మాలలు తయారవుతున్నాయి ఎందుకంటే ఈరోజు వతనంలో ఎడ్వాన్స్‌గా వెళ్ళిపోయిన ఆత్మలు ప్రత్యక్షమయ్యారు. ఆ విశేషాత్మలు ఆత్మిక సంభాషణ చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఏమి ఆత్మిక సంభాషణ జరిగి ఉంటుంది? మీరందరు కూడా విశేషాత్మలను ప్రత్యక్షం చేసుకున్నారు కదా! వతనంలో కూడా ఆత్మిక సంభాషణ నడుస్తుంది - సమయం మరియు సంపూర్ణత రెండింటిలో ఎంత తేడా ఉందని. ఎంతమంది తయారయ్యారని. నెంబరు ఎంత వరకు తయారయ్యింది లేక ఇప్పుడు తయారవ్వాలా? నెంబరు అనుసరించి అందరు వేదికపైకి వస్తున్నారు కదా! ఎడ్వాన్స్‌పార్టీ వారు అడుగుతున్నారు - ఇప్పుడు మేము మా పని చేస్తున్నాము కానీ మా సహయోగులు విశేషంగా ఏమి సహయోగం ఇస్తున్నారు? ఆ మాల


Created by Universal Document Converter

కూడా తయారుచేస్తున్నారు. ఏ మాల తయారుచేస్తున్నారు? కొత్త ప్రపంచం ప్రారంభించేవారు ఎక్కడెక్కడ ఎవరెవరు జన్మ తీసుకుంటారో అది నిశ్చితం అవుతుంది. వారికి కూడా తమ కార్యంలో సూక్ష్మ శక్తిశాలి మనస్సు యొక్క విశేష సహయోగం కావాలి. శక్తిశాలి స్థాపనకి నిమిత్తమైన ఆత్మలు ఎవరైతే ఉన్నారో వారు స్వయం పావనమే కానీ వ్యక్తుల వాయుమండలం మరియు ప్రకృతి తమోగుణమైనవి. అతి తమోగుణం మధ్యలో అల్ప సతోగుణి ఆత్మలు కమలపుష్ప సమానులు. అందువలన ఈరోజు ఆత్మిక సంభాషణ చేస్తూ మీ యొక్క అతిస్నేహి శ్రేష్ఠ ఆత్మలు నవ్వుతూ చెప్తున్నారు - మా సహయోగులకి ఇంత పెద్ద సేవ యొక్క స్మృతి ఉందా లేక సేవాకేంద్రాల్లోనే బిజీ అయిపోయారా లేదా జోన్‌లో బిజీ అయిపోయారా?

ప్రకృతి అంతటినీ పరివర్తన చేసే కార్యం ఉంది. తమోగుణ సంస్కారాలు గల ఆత్మలు ఏదో విధితో వినాశనం అయిపోతారు. కానీ అకాలమృత్యువులు, అకస్మాత్తు మృత్యువులు, సామూహిక మృత్యువులు. అప్పుడు ఆ ఆత్మల యొక్క తరంగాలు ఎంత తమోగుణిగా ఉంటాయి. వాటిని పరివర్తన చేయాలి మరియు స్వయాన్ని ఆ రక్తపు నదుల వాయుమండలం యొక్క తరంగాల నుండి రక్షణగా ఉంచుకోవాలి మరియు ఆ ఆత్మలకి సహయోగం ఇవ్వాలి. ఈ విశాల కార్యానికి తయారవుతున్నారా లేక ఎవరో వచ్చారు, వారికి జ్ఞానం చెప్పాము మరియు తిన్నాము దీనిలోనే సమయం వెళ్ళిపోవటం లేదు కదా ? అని అడుగుతున్నారు. ఈరోజు బాప్‌దాదా వారి సందేశం మీకు చెప్తున్నారు. ఇంత బేహద్ కార్యం చేయడానికి ఎవరు నిమిత్తం అవుతారు? ఆదిలో నిమిత్తం అయ్యారు కనుక అంతిమంలో కూడా పరివర్తన యొక్క బేహద్ కార్యానికి నిమిత్తమవ్వాలి కదా. అంతిమం ఎవరు చేశారో వారు అన్నీ చేసినట్లే అని సామాన్య నానుడి కూడా ఉంది కదా! గర్భమహల్ తయారుచేయాలి. అప్పుడు యోగబలం యొక్క కొత్త రచన ప్రారంభమవుతుంది. యోగబలం కొరకు మనసాశక్తి అవసరం. మీ రక్షణకి కూడా మనసాశక్తియే సాధనమవుతుంది. మనసాశక్తి ద్వారానే స్వయం యొక్క అంతిమం సుందరంగా అవ్వటానికి నిమిత్తమవుతుంది. లేకపోతే సాకార సహయోగాలన్నీ సమయానికి ప్రాప్తించవు కూడా. ఆ సమయంలో మనసాశక్తి అంటే శ్రేష్ఠ సంకల్పశక్తి మరియు ఒకనితోనే లైన్ స్పష్టంగా లేకపోతే మీ బలహీనతలు పశ్చాత్తాప రూపంలో భూతాల వలె అనుభవమవుతాయి. ఎందుకంటే బలహీనత స్మృతి రావటం వలన భయం ఒక భూతం వలె అనుభవం అవుతుంది. ఇప్పుడైతే ఎలాగో ఒకలా నడిపించేస్తున్నారు కానీ అంతిమంలో భయం అనుభవం అవుతుంది అందువలన ఇప్పటి నుండే బేహద్ సేవ కొరకు, స్వ రక్షణ కొరకు మనసాశక్తి మరియు నిర్భయతాశక్తిని జమ చేసుకోండి. అప్పుడే అంతిమం సుందరంగా ఉంటుంది. మరియు బేహద్ కార్యంలో సహయోగి అయ్యి బేహద్ విశ్వరాజ్యాధికారి అవుతారు. మీ తోడుగా ఉండేవారు ఇప్పుడు మీ సహయోగం కోసం ఎదురు చూస్తున్నారు. కార్యం వేర్వేరు అయినా పరివర్తనకి మాత్రం ఇద్దరు నిమిత్తులే. వారు తమ యొక్క ఫలితం వినిపిస్తున్నారు. ఎడ్వాన్స్ పార్టీ వారు కొంతమంది శ్రేష్ఠ ఆత్మలను ఆహ్వానించడానికి తయారుగా ఉన్నారు మరియు తయారవుతున్నారు. కొంతమంది తయారుచేయటంలో నిమగ్నమై ఉన్నారు. వారి సేవాసాధనం - మిత్రత మరియు సమీపసంబంధం. అందరు కలిసి జ్ఞానచర్చ చేయరు కానీ జ్ఞాని ఆత్మ యొక్క సంస్కారం ఉన్న కారణంగా పరస్పర శ్రేష్ఠ సంస్కారాలు, శ్రేష్ఠ తరంగాలు మరియు సదా పవిత్రత మరియు సంతోషవంత ముఖం ఒకరికొకరు ప్రేరణ ఇచ్చుకునే

Created by Universal Document Converter

కార్యం చేస్తున్నారు. వేర్వేరు కుటుంబాల్లో ఉన్నా కానీ ఏదొక సంబంధం లేదా స్నేహం ఆధారంగా పరస్పర సంప్రదింపుల్లోకి వచ్చినప్పుడు, ఆత్మ జ్ఞాన స్వరూపంగా ఉన్న కారణంగా వీరు మనవారు లేదా సమీపమైనవారు అనే అనుభవమవుతుంది. మనవారు అనే భావన ఆధారంగా ఒకరినొకరు గ్రహిస్తారు. ఇప్పుడు సమయం సమీపంగా వస్తుంది అందువలన ఎడ్వాన్స్ పార్టీ వారి కార్యం వేగంగా జరుగుతుంది. ఇలాంటి చర్చ వతనంలో జరుగుతుంది.

జగదాంబ పిల్లలందరికీ రెండు మధుర మాటలు చెప్తున్నారు; ఆ రెండు మాటల్లో అందరికీ స్మృతి ఇప్పించారు - సఫలతకి ఆధారం సదా సహనశక్తి మరియు ఇముడ్చుకునేశక్తి. ఈ విశేషతల ద్వారా సఫలత సదా సహజంగా మరియు శ్రేష్టంగా అనుభవమవుతుంది. ఇతరుల మాటలు కూడా చెప్పమంటారా? ఈరోజు అందరు కలిసి సంభాషించుకునే రోజు అందువలన అందరు తమ తమ అనుభవాలను చెప్తున్నారు. ఇంకా ఎవరిది వింటారు? (విశ్వకిషోర్ దాదా) ఈయన మామూలుగా కూడా తక్కువ మాట్లాడతారు, కానీ ఏమి మాట్లాడతారో అది శక్తిశాలిగా మాట్లాడతారు. ఆయన కూడా ఒక మాటలో అనుభవం అంతా చెప్పారు - ఏ కార్యంలోనైనా సఫలతకి ఆధారం స్థిరమైన నిశ్చయం మరియు సంపన్న నషా. నిశ్చయం స్థిరంగా ఉంటే స్వతహాగానే ఇతరులకి కూడా నషా అనుభవం అవుతుంది. అందువలనే నిశ్చయం మరియు నషా సఫలతకి ఆధారం. ఇది ఆయన అనుభవం. సాకార బాబాకి సదా నిశ్చయం మరియు నషా ఉండేది - నేను భవిష్యత్తులో విశ్వమహారాజు అవుతాను అని అలాగే విశ్వకిశోర్ దాదాకి కూడా నేను మొదట విశ్వమహారాజుకి రాజకుమారుడను అనే నషా వర్తమానంలో మరియు భవిష్యత్తులో కూడా స్థిరంగా ఉంది. కనుక సమానత అయ్యింది కదా! ఆయనతో కలిసి ఉన్నవారు ఇలా చూశారు కదా! దీదీ ఏమి చెప్పారు? దీదీ చాలా మంచిగా ఆత్మిక సంభాషణ చేశారు. ఆమె అంటున్నారు - మీరు అందరినీ సూచన ఇవ్వకుండానే ఎందుకు పిలిచేశారు అని. సెలవు తీసుకుని వస్తాము కదా! కానీ మీరు వారికి సెలవు ఇస్తారా? బాప్‌దాదా పిల్లలతో ఆత్మిక సంభాషణ చేస్తున్నారు - దేహ సహితంగా దేహ సంబంధాలు, దేహ సంస్కారాలు, అన్ని సంబంధాలు లౌకికంగా అయితే లేవు కానీ అలౌకికంగా ఉన్నాయి కదా! కనుక అలౌకిక సంబంధాల నుండి, దేహం నుండి, సంస్కారాల నుండి నష్టోమోహ అయ్యే పద్ధతి ఇది, ఇది డ్రామాలో నిర్ణయం అయ్యి ఉంది. విశ్వకిశోర్ దాదాకి మొదట కొద్దిగా తెలిసేది కానీ వెళ్ళిపోయే సమయంలో ఆయన కూడా మరిచిపోయారు. డ్రామాలో ఇది కూడా నష్టోమోహ అయ్యే విధి. నిర్ణయం అయినదే తిరిగి జరిగింది. ఎందుకంటే కొంచెం మీ శ్రమ మరియు కొంచెం బాబా డ్రామానుసారం కర్మబంధన నుండి ముక్తుల్ని చేయటంలో సహయోగం ఇస్తారు. ఎవరైతే చాలాకాలం నుండి సహయోగి పిల్లలు ఉన్నారో, ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు అనే ముఖ్య సబ్జక్టులో పాస్ అయ్యారో వారికి బాబా విశేషంగా ఆ సమయంలో తప్పకుండా సహయోగం ఇస్తారు. కొంతమంది అనుకుంటారు- వీరందరు కర్మాతీతంగా అయిపోయారు. కర్మాతీతస్థితి అంటే ఇదేనా? అని అనుకుంటారు కానీ ఆది నుండి సహయోగి అయిన పిల్లలకు అదనపు సహయోగం లభిస్తుంది. అందువలన మీ శ్రమ కూడా తక్కువగా కనిపిస్తుంది కానీ బాబా సహాయం ఆ సమయంలో అదనపు మార్కులను ఇచ్చి పాస్‌విత్‌ఆనర్ చేస్తుంది. కానీ అది గుప్తంగా ఉంటుంది అందువలనే ఇలా జరిగింది ఏమిటి అనే ప్రశ్న వస్తుంది. కానీ అది సహయోగానికి ఫలితం. అత్యవసర సమయంలో పనికొస్తుంది


Created by Universal Document Converter

అని అంటారు కదా! అలా ఎవరైతే మనస్సుతో సహయోగి అవుతారో వారికి అటువంటి సమయంలో అదనపు మార్కులు ఫలితంగా లభిస్తాయి. ఈ రహస్యం అర్థమైందా! అందువలన నష్టోమోహ యొక్క విధి ద్వారా, అదనపు మార్కుల బహుమతి ద్వారా సఫలత పొందేశారు. అర్థమైందా! చివర్లో ఏమయ్యింది అని అడుగుతారు కదా! కనుక ఈరోజు ఈ ఆత్మిక సంభాషణ వినిపిస్తున్నాను. దీదీ ఏమన్నారు? ఆమె అనుభవం అందరికీ తెలుసు కూడా. ఆమె ఇదే మాట చెప్తున్నారు - సదా బాబా మరియు దాదా యొక్క వ్రేలు పట్టుకోండి మరియు వ్రేలు ఇవ్వండి. బిడ్డగా అయ్యి వ్రేలు పట్టుకోండి లేదా తండ్రిగా చేసుకుని మీ వ్రేలుని బాబాకి ఇవ్వండి. రెండు రూపాలుగా వ్రేలు పట్టుకుని బాబా మీ వెంట ఉన్నట్లుగా అనుభవం చేసుకుని నడవాలి - ఇదే సఫలతకి ఆధారం. ఇదే ఆత్మిక సంబాషణ జరిగింది. ఆది రత్నాల సంఘటనలో దీదీ ఎలా మిస్ అవుతారు. అందువలన ఆమె కూడా ప్రత్యక్షమయ్యారు. ఇవీ ఎడ్వాన్స్‌పార్టీ విషయాలు, ఇక మీరు ఏమి చేస్తారు?

ఎడ్వాన్స్‌పార్టీ తన పని చేస్తుంది. మీరు ఎడ్వాన్స్‌బలం నింపండి. దాని ద్వారా పరివర్తనా కార్యం యొక్క కోర్స్ పూర్తయిపోవాలి. ఎందుకంటే మీరు పునాది, పునాది అయిన వారే బేహద్ సేవాధారియై బేహద్ బాబాని ప్రత్యక్షం చేస్తారు. ప్రత్యక్షత యొక్క నగాధా ఒకే పాటగా మ్రోగుతుంది - దొరికేసింది మరియు వచ్చేశారు అని. ఇప్పుడు ఇంకా చాలా పని ఉంది. పూర్తయిపోతుంది అని మీరు అనుకుంటున్నారు ఇప్పుడయితే వాణి ద్వారా మార్చే కార్యం నడుస్తుంది. కానీ ఇప్పుడు వృత్తి ద్వారా వృత్తి మారాలి, సంకల్పం ద్వారా సంకల్పం మారాలి. ఇప్పుడు ఈ పరిశోధన ఇంకా ప్రారంభించలేదు. కొంచెం కొంచెం చేస్తే ఏమవుతుంది? ఈ సూక్ష్మ సేవ స్వతహాగానే ఎన్నో బలహీనతలని తొలగిస్తుంది. ఇది ఎలా అవుతుందని కొంతమంది అనుకుంటున్నారు. ఎప్పుడైతే ఈ సేవలో బిజీగా ఉంటారో అప్పుడు స్వతహాగానే వాయుమండలం ఎలా తయారవుతుందంటే ఎవరి బలహీనతలు వారికే స్పష్టంగా అనుభవమౌతాయి మరియు ఆ వాయుమండలం కారణంగా స్వయమే సిగ్గుపడి పరివర్తన అవుతారు. చెప్పవలసిన అవసరం ఉండదు. ఇప్పటి వరకు చెప్పి చూశారు, ఇప్పుడు ఈ పద్ధతి తయారుచేయండి. జిజ్ఞాసువులు చాలామంది పెరగాలని చింత చేయకండి. సహయోగం కూడా పెరుగుతుంది, దీని గురించి కూడా చింత చేయకండి. అన్నీ లభిస్తాయి. ఇల్లు కూడా లభిస్తుంది ఆ చింత కూడా చేయకండి. అన్ని సిద్ధిస్తాయి, సిద్ధి స్వరూపంగా అయిపోతారు.

శక్తులు చాలామంది ఉన్నారు. ఆదిలో శక్తులే ఎక్కువగా నిమిత్తమయ్యారు. గోల్డెన్‌జూబ్లీలో కూడా ఎక్కువమంది శక్తులు ఉన్నారు. పాండవులు లెక్కించేటంత కొద్దిమందే ఉన్నారు. అయినప్పటికీ పాండవులే. మంచిది, ఆదిలో ధైర్యం పెట్టుకుని సహనం వహించి రుజువు చూపిన వారే ఈ ఆదిరత్నాలు. విఘ్న వినాశకులు అయ్యి, నిమిత్తంగా అయ్యి, నిమిత్తంగా తయారుచేసే కార్యంలో అమరులుగా ఉన్నారు. అందువలన బాప్‌దాదాకి కూడా అవినాశి, అమరభవ యొక్క వరదాని పిల్లలు సదా ప్రియం. ఈ ఆదిరత్నాలు స్థాపనలో, అవసర సమయంలో సహయోగులు. అందువలన ఇలా నిమిత్తమైన ఆత్మలకు, అవసర సమయంలో సహయోగులు అయిన ఆత్మలకు ఏ వేళలోనైనా కష్టం వస్తే బాప్‌దాదా కూడా దానికి బదులు ఇస్తారు. అందువలన మీరందరు ఎవరైతే ఆ సమయంలో నిమిత్తమయ్యారో దానికి ఈ అదనపు బహుమతి డ్రామాలో నిర్ణయించబడి ఉంది. కనుక మీరు అదనపు బహుమతికి అధికారులు. మాతలు బిందువు బిందువు ద్వారానే స్థాపనాకార్యం


Created by Universal Document Converter

ప్రారంభమైంది మరియు ఇప్పుడు సఫలతకి సమీపంగా చేరుకున్నారు. మాతలది మనస్సు యొక్క సంపాదన, వ్యాపార సంపాదన కాదు. స్నేహ బీజాన్ని నాటారు ఆ స్నేహ బీజం యొక్క ఫలం ఫలీభూతం అవుతూ ఉంది. పాండవులు కూడా తోడు ఉన్నారు, పాండవులు లేకుండా కూడా కార్యం నడవదు కానీ ఎక్కువ సంఖ్య శక్తులది. అందువలనే పంచపాండవులు అని రాశారు. అయినప్పటికీ కుటుంబాన్ని సంభాళిస్తూ అతీతంగా మరియు బాబాకి ప్రియంగా అయ్యి ధైర్యం మరియు ఉత్సాహం యొక్క రుజువు చూపారు అందువలన పాండవులు కూడా తక్కువ కాదు. శక్తులకి సర్వశక్తివంతుడు అయితే పాండవులకి పాండవపతి అని కూడా మహిమ ఉంది. అందువలన ఎలాగైతే నిమిత్తమయ్యారో ఆ నిమిత్త భావం స్మృతి ఉంచుకుని ముందుకి వెళ్తూ ఉండండి.

సదా పదమాపద భాగ్యానికి అధికారులకు, సదా సఫలత యొక్క అధికారి ఆత్మలకు, సదా స్వయాన్ని శ్రేష్ఠ ఆధారమూర్తిగా భావించి సర్వులను ఉద్ధరణ చేసేవారికి, శ్రేష్ఠ ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పురుషార్థం మరియు పరివర్తనకి స్వర్ణిమ అవకాశం లభించిన సంవత్సరం ..... 20-1-86

ఆది అనాది తండ్రి తన యొక్క ఆది పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు సమర్థ బాబా తన యొక్క సమర్థ పిల్లలని చూస్తున్నారు. ఈ సమర్థ ఆత్మలే అన్నింటికంటే ఉన్నతోన్నతమైన సమర్థకార్యం, అనగా విశ్వాన్ని కొత్తగా శ్రేష్ఠంగా తయారుచేసే ధృఢ సంకల్పం చేశారు. ప్రతి ఆత్మని శాంతిగా లేదా సుఖీగా చేసే సమర్థ కార్యం యొక్క సంకల్పం చేసారు మరియు ఈ శ్రేష్ఠ సంకల్పంతో పాటు ధృఢ నిశ్చయబుద్ధి అయ్యి కార్యాన్ని ప్రత్యక్షరూపంలోకి తీసుకువస్తున్నారు. సమర్థ పిల్లలందరి శ్రేష్ఠసంకల్పం ఒకటే - ఈ శ్రేష్ఠ కార్యం జరుగవలసిందే. దీనికంటే ఎక్కువ నిశ్చయం ఉంది. ఈ కార్యం జరిగే ఉంది అని. కేవలం కర్మ మరియు ఫలం, పురుషార్థం మరియు ప్రాలబ్దం, నిమిత్తం మరియు నిర్మానంగా కర్మలగుహ్యగతి అనుసారంగా నిమిత్తమై కార్యం చేస్తున్నారు. జరగటం అనేది నిశ్చితం కానీ కేవలం మీరు శ్రేష్ఠ భావన ద్వారా, భావనకి అవినాశి ఫలం పొందడానికి నిమిత్తమయ్యారు. ప్రపంచం యొక్క అజ్ఞానీ ఆత్మలు ఇదే అనుకుంటున్నారు - శాంతి ఉంటుందా? ఏమౌతుందో? ఎలా అవుతుందో? ఏ ఆశ కనిపించడం లేదు. నిజంగా ఉంటుందా అంటున్నారు కానీ మీరయితే ఉంటుంది ఏమిటి, తప్పకుండా ఉంటుంది అంటున్నారు. ఎందుకంటే కొత్త విషయం కాదు, అనేకసార్లు జరిగింది మరియు ఇప్పుడు కూడా జరగవలసే ఉంది. నిశ్చయబుద్ధి ఆత్మలకి జరగబోయేది ఖచ్చితంగా తెలుసు. ఇంత స్థిరమైన నిశ్చయం ఎందుకు ఉంది? ఎందుకంటే స్వపరివర్తన యొక్క ప్రత్యక్ష రుజువు మీకు తెలుసు. ఆ ప్రత్యక్ష రుజువు ముందు ఇక ఏ రుజువు అవసరం ఉండదు. వెనువెంట పరమాత్మ కార్యం సదా సఫలం అయ్యే తీరుతుంది. ఈ కార్యం ఆత్మలది లేదా గొప్ప ఆత్మలది లేదా ధర్మ ఆత్మలది కాదు. పరమాత్మ కార్యం కనుక తప్పకుండా సఫలం అవుతుంది. ఈవిధమైన నిశ్చయబుద్ధి ఆత్మలు భవిష్యత్తు తెలిసిన నిశ్చింత ఆత్మలు. ప్రపంచం వారు అడుగుతారు లేదా భయపడతారు -

Created by Universal Document Converter

వినాశనం అవుతుందా అని. కానీ మీరు కొత్త ప్రపంచం స్థాపన అవుతుంది అనే నిశ్చయంతో ఉంటారు. అసంభవానికి, సంభవానికి ఎంత తేడా! మీ ఎదురుగా సదా స్వర్ణిమ ప్రపంచం యొక్క స్వర్ణిమ సూర్యుడు ఉదయిస్తూ ఉంటారు కానీ వారి ఎదురుగా వినాశనం యొక్క హానికరదృశ్యాలు. ఇప్పుడు మీరందరూ సమయం సమీపంగా ఉన్న కారణంగా సదా సంతోషం యొక్క గజ్జెలు కుట్టుకుని నాట్యం చేస్తూ ఉన్నారు. ఈరోజు పాత ప్రపంచం ఉంది, రేపు స్వర్ణిమ ప్రపంచం వస్తుందని. ఈరోజు మరియు రేపు ఇంత సమీపానికి చేరుకున్నారు. ఈ సంవత్సరం "సంపూర్ణత మరియు సమానత" యొక్క సమీపతను అనుభవం చేసుకోవాలి. ఫరిస్తాలైన మిమ్మల్ని సంపూర్ణత విజయీమాల పట్టుకుని ఆహ్వానం చేస్తుంది. విజయీమాలకి అధికారిగా అయితే అవ్వాలి కదా! సంపూర్ణ బాబా మరియు సంపూర్ణ స్థితి రెండూ పిల్లలైన మిమ్మల్ని పిలుస్తున్నాయి - రండి శ్రేష్ఠ ఆత్మలూ రండి! సమానం పిల్లలూ రండి! సమర్ధ పిల్లలూ రండి! సమానంగా అయ్యి మీ స్వీట్‌హోమ్‌లో (మధురమైన ఇల్లు) విశ్రాంతి తీసుకోండి. బాప్‌దాదా విధాత, వరదాత అదేవిధంగా మీరు కూడా ఈ సంవత్సరం విశేషంగా బ్రాహ్మణ ఆత్మల పట్ల, సర్వ ఆత్మల పట్ల విధాత అవ్వండి. వరదాత అవ్వండి. ఫరిస్తా (దేవదూత) ఏమి చేస్తుంది? వరదాత అయ్యి వరదానం ఇస్తుంది. దేవత సదా ఇస్తుందే కానీ తీసుకోదు. లేవత (తీసుకునేవారు) అని అయితే అనరు కదా! కనుక వరదాత మరియు విధాత, ఫరిస్తా నుండి దేవత ..... ఇప్పుడు ఈ మహామంత్రం - మేము ఫరిస్తా నుండి దేవత అవుతాం అనే ఈ మంత్రాన్ని విశేష స్మృతి స్వరూపంగా చేస్కోండి. మన్మనాభవగా అయితే అయిపోయారు. ఇది ఆది మంత్రం. ఇప్పుడు ఈ సమర్ధ మంత్రాన్ని అనుభవంలోకి తీసుకురండి. "ఇది జరగాలి, ఇది కావాలి" ఈ రెండు విషయాలు తీసుకునేవారిగా చేస్తాయి. ఈ సంస్కారం కారణంగా దేవత అవ్వడంలో సమయం పడుతుంది. అందువలన ఈ సంస్కారాలని సమాప్తి చేయండి. బ్రహ్మ ఇంటి నుండి దేవత అయ్యి మొదట జన్మలో కొత్త జీవితం, కొత్త యుగం యొక్క మొదటి నెంబర్‌లోకి రండి. సంవత్సరం (తేదీ) కూడా 1-1-1 ఉంటుంది. ప్రకృతి కూడా మొదటి నెంబర్ సత్వప్రధానంగా ఉంటుంది. రాజ్యం కూడా మొదటి నెంబర్ రాజ్యం ఉంటుంది. మీ స్వర్ణిమ స్థితి కూడా మొదటి నెంబర్‌గా ఉంటుంది. రోజు యొక్క తేదా కూడా ఒకటి, ఒకటి, ఒకటి ద్వారా మారుతుంది. ఇప్పటి నుండి ఫరిస్తా నుండి దేవతగా అయ్యే చాలా కాలం యొక్క సంస్కారం కర్మలో ప్రత్యక్ష రూపంలో నింపుకోండి. ఎందుకంటే ఇప్పుడు చాలా కాలం ఏదైతే గడిచిపోయిందో అది చాలాకాలం యొక్క పరిధి నుండి సమాప్తి అయిపోయింది. ఆ తారీఖు యొక్క లెక్కపెట్టకండి!

వినాశనాన్ని అంతిమ సమయం అంటారు. ఆ సమయంలో చాలాకాలం యొక్క అవకాశం సమాప్తి అయిపోయి కొద్ది సమయం యొక్క అవకాశం కూడా సమాప్తి అయిపోతుంది. అందువలన బాప్‌దాదా చాలాకాలం యొక్క అవకాశం యొక్క సమాప్తి గురించి సైగ చేస్తున్నారు. కొద్ది సమయం పురుషార్థం, కొద్ది సమయం ప్రాలబ్ధం - ఇదే ఉంటుంది. కర్మలఖాతాలో ఇప్పుడు చాలాకాలం సమాప్తి అయ్యి కొద్ది సమయం లేక అల్పకాలిక సమయం ప్రారంభం అవుతూ ఉంది. అందువలనే ఈ సంవత్సరం పరివర్తన సమయం యొక్క సంవత్సరం. చాలా సమయం నుండి కొద్ది సమయంలోకి పరివర్తన కానున్నది. అందువలన ఈ సంవత్సరం యొక్క పురుషార్థంలో చాలాకాలం యొక్క ఖాతా ఎంత జమ చేసుకోవాలనుకుంటున్నారో అంత జమ చేసుకోండి. మేము

Created by Universal Document Converter

సోమరితనంగా అయ్యి నడుస్తున్నాము. ఈరోజు కాకపోతే రేపు మారతాము అని అనుకుని నన్ను నిందించకండి. కర్మల యొక్క గతి తెలుసుకోండి. జ్ఞానసాగరులై తీవ్రమైన వేగంతో ముందుకి వెళ్ళండి. 2000సం॥లు లెక్కయే పెట్టుకోకండి. పురుషార్థం యొక్క లెక్క వేరు మరియు సృష్టి పరివర్తన యొక్క లెక్క వేరు. ఇప్పుడు ఇంకా 15 సం॥లు ఉన్నాయి, 18 సం॥లు ఉన్నాయి అని ఆలోచించకండి. 99లో అవుతుంది. 88లో అవుతుంది ...... ఇలా ఆలోచిస్తూ ఉండకూడదు. మీ పురుషార్థం మరియు ప్రాలబ్దం యొక్క లెక్క తెలుసుకుని ఆ వేగంతో ముందుకి వెళ్ళండి. లేకపోతే చాలాకాలం యొక్క పాత సంస్కారాలు ఉండిపోతే ఆ చాలాకాలం యొక్క లెక్క ధర్మరాజుపురి యొక్క ఖాతాలో జమ అయిపోతుంది. కొంతమందికి చాలాకాలం యొక్క వ్యర్థం, అయదార్ధ కర్మ, వికర్మల ఖాతా ఇప్పుడు కూడా ఉంది. బాప్‌దాదాకి తెలుసు కానీ చెప్పడం లేదు. కొద్దిగా పరదా వేస్తున్నారు. కానీ వ్యర్థం మరియు అయదార్ధ ఖాతా ఇప్పుడు కూడా చాలా ఉంది. అందువలన ఈ సంవత్సరం అదనపు స్వర్ణిమ అవకాశం లభించిన సంవత్సరం. ఏ విధంగానైతే పురుషోత్తమ యుగమో అదేవిధంగా ఇది పురుషార్థం మరియు పరివర్తన యొక్క స్వర్ణిమ అవకాశం యొక్క సంవత్సరం. అందువలన విశేషంగా ధైర్యం మరియు సహాయం యొక్క విశేష వరదాని సంవత్సరాన్ని సాధారణ 50 సం॥ల వలె పోగొట్టుకోకూడదు. ఇప్పటివరకు బాబా స్నేహసాగరునిగా సర్వసంబంధాల స్నేహంలో, పిల్లల సోమరితనం, సాధారణ పురుషార్థం చూస్తూ, వింటూ కూడా వినకుండా మరియు చూడకుండా పిల్లలకి స్నేహం యొక్క అదనపు సహాయం ఇచ్చి అదనపు మార్కులు ఇచ్చి ముందుకి తీసుకువెళ్తున్నారు. సహాయం అందిస్తున్నారు. కానీ ఇప్పుడు సమయం పరివర్తన కానున్నది. అందువలన ఇప్పుడు కర్మల యొక్క గతిని మంచిగా అర్థం చేసుకుని సమయం యొక్క లాభం తీసుకోండి. చెప్పాను కదా - 18వ అధ్యాయం ప్రారంభం అయ్యింది. 18వ అధ్యాయం యొక్క విశేషత - ఇప్పుడు స్మృతిస్వరూపంగా అవ్వండి. ఇప్పుడే స్మృతి, ఇప్పుడే విస్మృతి కాదు. స్మృతిస్వరూపం అంటే చాలాకాలం స్మృతి సహజంగా మరియు స్వతహాగా ఉండాలి. ఇప్పుడు యుద్ధ సంస్కారాన్ని, శ్రమ యొక్క సంస్కారాన్ని, మనస్సు ద్వారా అయోమయం అయ్యే సంస్కారాన్ని సమాప్తి చేయండి. లేకపోతే ఇదే చాలా కాలం యొక్క సంస్కారం అయ్యి అంతిమస్థితిని అనుసరించి భవిష్య స్థితి పొందడానికి నిమిత్తం అయిపోతుంది. చెప్పాను కదా - ఇప్పుడు చాలాకాలం యొక్క పురుషార్థ సమయం సమాప్తి అయిపోతూ ఉంది మరియు చాలాకాలం యొక్క బలహీనతల లెక్క ప్రారంభం అవుతూ ఉంది. అర్థమైందా? అందువలన ఇది విశేషంగా పరివర్తన అయ్యే సమయం. ఇప్పుడు బాబా వరదాతగా ఉన్నారు ఆ తర్వాత లెక్కలఖాతా చూసేవారిగా అయిపోతారు. ఇప్పుడు కేవలం స్నేహం యొక్క లెక్కయే ఉంది. కనుక ఏమి చేయాలి? స్మృతి స్వరూపంగా అవ్వండి. స్మృతి స్వరూపం స్వతహాగానే నష్టోమోహులుగా చేస్తుంది. ఇప్పుడైతే మోహం యొక్క లిస్ట్ చాలా పెద్దదిగా ఉంది. స్వయం యొక్క కుటుంబంపై, దైవీపరివారం యొక్క కుటుంబంపై, సేవ యొక్క కుటుంబంపై, హద్దులోని ప్రాప్తుల యొక్క కుటుంబంపై, వీటన్నింటి నుండి నష్టోమోహులుగా అవ్వడం అంటే అతీతంగా అయ్యి ప్రియంగా అవ్వటం. "నాది" అంటే మోహం. దీనితో నష్టోమోహులు అవ్వండి. అప్పుడు చాలా సమయం యొక్క పురుషార్థానికి చాలాకాలం యొక్క ప్రాలబ్దానికి అధికారి అవుతారు. చాలా సమయం అంటే ఆది నుండి అంతిమం వరకు గల ప్రాలబ్దం యొక్క ఫలం. ఒక్కొక్క కుటుంబం యొక్క రహస్యం బాగా

Created by Universal Document Converter

తెలుసు మరియు ఉపన్యాసం కూడా మంచిగా చెప్పగలరు. కానీ నివృత్తి అంటే నష్టోమోహులుగా అవ్వాలి. అర్థమైందా? పాయింట్స్ (వాక్యాలు) అయితే మీ అందరి దగ్గర బాప్‌దాదా కంటే ఎక్కువ ఉన్నాయి. అందువలన పాయింట్స్ ఏమి చెప్పారు? పాయింట్స్ అయితే ఉన్నాయి. కానీ ఇప్పుడు పాయింట్‌గా (బిందువు) అవ్వండి.

సదా శ్రేష్ఠకర్మల ప్రాప్తి యొక్క విధానం తెలుసుకునే వారికి, సదా చాలాకాలం తీవ్రపురుషార్థం, శ్రేష్ఠ పురుషార్థం యొక్క శ్రేష్ఠ సంస్కారం కలిగిన వారికి, సదా స్వర్ణిమ యుగం యొక్క ఆది రత్నాలకు, సంగమయుగం యొక్క ఆదిరత్నాలకు, ఈ విధమైన ఆది దేవ సమాన పిల్లలకు, ఆది తండ్రి, అనాది తండ్రి యొక్క సదా ఆదిగా అయ్యే శ్రేష్ఠ వరదానులకు ప్రియస్మృతులు మరియు వెనువెంట సేవాధారి తండ్రి యొక్క నమస్తే.

## బాప్‌దాదా యొక్క ఆశ - సంపూర్ణంగా మరియు సంపన్నంగా అవ్వండి .... 22-1-86

వరదాత, దివ్యబుద్ధి దాత బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశేషంగా దూరదేశవాసీ, దూరదేశనివాసీ పిల్లలని కలుసుకోవడానికి వచ్చారు. ఇంత దూరం నుండి ఎంత సంలగ్నతతో వస్తున్నారు. బాప్‌దాదాకి పిల్లల యొక్క సంలగ్నత తెలుసు. ఒకవైపు మనస్సు యొక్క కలయిక యొక్క సంలగ్నత, రెండవవైపు బాబాని కలుసుకోవడానికి ధైర్యం కూడా చాలా ఉంది. అందువలన ధైర్యానికి ఫలం విశేషరూపంలో ఇవ్వడానికి ఇచ్చారు. విశేషంగా కలుసుకోవటానికి వచ్చారు. డబల్ విదేశీ పిల్లలందరి స్నేహ సంకల్పం, కలయిక యొక్క మనోఉల్లాసం ప్రతి సమయం బాప్‌దాదా చూస్తున్నారు మరియు వింటూ ఉంటారు. దూరంగా ఉన్నా కానీ స్నేహం కారణంగా సమీపంగా ఉన్నారు. బాప్‌దాదా ప్రతి సమయం చూస్తున్నారు - మొత్తం రాత్రంతా జాగరణ చేసి పిల్లలు దృష్టి మరియు వైబ్రేషన్స్ ద్వారా స్నేహం మరియు శక్తిని పొందుతున్నారని. ఈరోజు విశేషంగా మురళి చెప్పడానికి రాలేదు. మురళీలు చాలా విన్నారు. ఇప్పుడు బాప్‌దాదా ఈ సంవత్సరం విశేష ప్రత్యక్ష స్వరూపం, బాప్‌దాదా స్నేహం యొక్క ప్రమాణస్వరూపం, సంపూర్ణం మరియు సంపన్నంగా అయ్యే సమీపత యొక్క స్వరూపం, శ్రేష్ఠ సంకల్పం, శ్రేష్ఠ మాట, శ్రేష్ఠకర్మ, శ్రేష్ఠ సంబంధం మరియు సంప్రదింపులు ఇలాంటి శ్రేష్ఠ స్వరూపాన్ని చూడాలనుకుంటున్నారు. ఏదైతే విన్నారో, ఆ వినటం మరియు స్వరూపంగా అవ్వటం యొక్క సమానత చూడాలనుకుంటున్నారు. ప్రత్యక్ష పరివర్తన యొక్క శ్రేష్ఠ సమారోహం చూడాలనుకుంటున్నారు. ఈ సంవత్సరంలో సిల్వర్ మరియు గోల్డెన్ జూబ్లీ జరుపుకున్నారు మరియు జరుపుకుంటారు. కానీ బాప్‌దాదా సత్యమైన మచ్చలేని అమూల్య వజ్రాల హారాన్ని తయారుచేయాలనుకుంటున్నారు. ఈవిధంగా ఒక్కొక్క వజ్రం అమూల్యంగా మెరుస్తుంటే ఆ ప్రకాశం యొక్క కాంతి హద్దు వరకు కాదు, బేహద్ వరకు వెళ్ళాలి. బాప్‌దాదా పిల్లల యొక్క హద్దు యొక్క సంకల్పం, హద్దు యొక్క మాట, హద్దు యొక్క సేవలు, హద్దు యొక్క సంబంధాలు చాలా సమయం నుండి చూసారు కానీ ఇప్పుడు బేహద్ తండ్రి - బేహద్ సేవ యొక్క అవసరం


Created by Universal Document Converter

ఉంది. దాని ముందు ఈ దీపాల వెలుగు ఏమనిపిస్తుంది? ఇప్పుడు లైట్‌హౌస్ (ప్రకాశాన్ని ఇచ్చేవారిగా), మైట్‌హౌస్ (శక్తిని ఇచ్చేవారిగా) అవ్వాలి. బేహద్‌వైపు దృష్టి పెట్టుకోండి. బేహద్ దృష్టి తయారైతే సృష్టి పరివర్తన అవుతుంది. సృష్టి పరివర్తన అనే ఇంత పెద్ద కార్యం కొద్ది సమయంలో సంపన్నం చేయాలి. కనుక వేగము మరియు విధి కూడా బేహద్‌గా వేగంగా ఉండాలి.

మీ వృత్తి ద్వారా దేశవిదేశాల వాయుమండలంలో ఒకే మాట రావాలి - బేహద్ యజమాని విశ్వయజమాని, బేహద్ రాజ్యాధికారి, బేహద్ సత్యమైన సేవాధారి మా దేవాత్మలు వచ్చేశారని. ఇప్పుడు ఈ బేహద్ మాట దేశవిదేశాలలో వ్యాపించాలి. అప్పుడు సంపూర్ణత మరియు సమాప్తి సమీపంగా అనుభవం అవుతాయి. మంచిది.

శ్రేష్ఠభావన, శ్రేష్ఠకామన పూర్తి చేసే నలువైపుల పిల్లలకు, ఫరిస్తా నుండి దేవత అయ్యే ఆత్మలకు, సదా ఉన్నతస్థితిలో స్థితులయ్యే లైట్‌హౌస్, మైట్‌హౌస్ విశేష ఆత్మలకు, బాప్‌దాదా యొక్క సూక్ష్మ సైగలను అర్ధం చేసుకునే విశాలబుద్ధి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## గోల్డెన్ జూబ్లీ యొక్క గోల్డెన్ (స్వర్ణిమ) సంకల్పం ......16-2-86

భాగ్యవిధాత బాబా తన యొక్క భాగ్యవంతులైన పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు భాగ్యవిధాత బాబా తన యొక్క నలువైపుల ఉన్న కోటానుకోట్ల భాగ్యవంతులైన పిల్లలని చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ యొక్క మస్తకంలో మెరుస్తున్న భాగ్యసితార చూసి సంతోషిస్తున్నారు. తన పిల్లలందరు భాగ్యవంతులుగా ఉండే తండ్రి కల్పమంతటిలో ఎవరూ ఉండరు. నెంబర్‌వారీ భాగ్యవంతులు అయినప్పటికీ కూడా ఈనాటి ప్రపంచం ముందు శ్రేష్ఠ భాగ్యం యొక్క చివరి నెంబర్ భాగ్యవాన్ బిడ్డ కూడా చాలా శ్రేష్ఠమైనవారు. అందువలన బేహద్ బాప్‌దాదాకి కూడా తన పిల్లలందరి భాగ్యం గురించి గర్వంగా ఉంది. బాప్‌దాదా కూడా సదా ఓహో! నా యొక్క భాగ్యవంతులైన పిల్లలూ ఓహో! అనే సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉండే పిల్లలూ అంటూ ఇదే పాట పాడుతూ ఉంటారు. బాప్‌దాదా ఈరోజు విశేషంగా పిల్లలందరి స్నేహం మరియు ధైర్యం అనే రెండు విశేషతలకి శుభాకాంక్షలు ఇవ్వడానికి వచ్చారు.

ప్రతి ఒక్కరు శక్తిననుసరించి స్నేహానికి ఫలితం సేవలో చూపిస్తున్నారు. ఒకే సంలగ్నతతో ఒకే బాబాని ప్రత్యక్షం చేసే ధైర్యం ప్రత్యక్ష రూపంలో చూపించారు. తమ తమ కార్యాలు ఉత్సాహ ఉల్లాసాలతో సంపన్నం చేసారు. ఈ కార్యం యొక్క సంతోషం యొక్క శుభాకాంక్షలు బాప్‌దాదా ఇస్తున్నారు. దేశవిదేశాల నుండి సన్ముఖంలోకి వచ్చిన వారికి లేదా దూరంగా ఉన్నా కూడా తమ మనస్సు యొక్క శ్రేష్ఠ సంకల్పం ద్వారా, సేవ ద్వారా సహయోగి అయిన పిల్లలందరికీ బాప్‌దాదా 'సదా సఫలత భవ! సదా ప్రతి కార్యంలో సంపన్న భవ! సదా ప్రత్యక్ష ప్రమాణ భవ!' అనే వరదానాలు ఇస్తున్నారు. అందరూ స్వపరివర్తన యొక్క సేవలో ఇంకా ముందుకి వెళ్ళాలనే శుభ ఉత్సాహ ఉల్లాసాలతో చేసిన ప్రతిజ్ఞలు బాప్‌దాదా విన్నారు. వినిపించాను కదా - బాప్‌దాదా దగ్గర మీ సాకార ప్రపంచ టి.వి. కంటే అతీతమైన శక్తిశాలి టి.వి. ఉంది. మీరు కేవలం శరీర


Created by Universal Document Converter

అభినయం చూడగలరు కానీ బాప్‌దాదా మనస్సు యొక్క సంకల్పాలని కూడా చూడగలరు. పాత్ర అభినయించిన ప్రతీ ఒక్కరు సంకల్పసహితంగా, మనస్సు యొక్క గతి మరియు విధి, మరియు తనువు యొక్క గతి మరియు విధి చూసారు మరియు విన్నారు. ఏమి చూసి ఉంటారు? ఈరోజు శుభాకాంక్షలు ఇవ్వడానికి వచ్చాను అందువలన ఈరోజు వేరే విషయాలు చెప్పను. బాప్‌దాదాతో పాటు సేవా సహయోగి పిల్లలందరు ఒక విషయంలో చాలా సంతోషంతో చప్పట్లు కొట్టారు, చేతి చప్పట్లు కాదు. సంతోష చప్పట్లు కొట్టారు. మొత్తం సంగఠనలో సేవ ద్వారా ఇప్పుడిప్పుడే బాబాని ప్రత్యక్షం చేయాలని, ఇప్పుడిప్పుడే విశ్వంలో ధ్వని వ్యాపింపచేయాలని..... ఇవే ఉత్సాహ ఉల్లాసం యొక్క సంకల్పం అందరిలో ఉంది. ఉపన్యాసం చెప్పేవారిలో అయినా, వినేవారిలో అయినా, ఏదైనా స్థూలకార్యం చేసేవారిలో అయినా అందరిలో ఇదే సంకల్పం సంతోషరూపంలో బాగా ఉంది. అందువలన నలువైపుల సంతోషం యొక్క మెరుపు, బాబాని ప్రత్యక్షం చేయాలనే ఉల్లాసం, వాతావరణాన్ని సంతోషపు అలల్లోకి తీసుకువచ్చే విధంగా ఉంది. ఎక్కువమంది సంతోషం మరియు నిస్వార్థ స్నేహం యొక్క అనుభవం అనే ప్రసాదం తీసుకుని వెళ్ళారు. అందువలన బాప్‌దాదా కూడా పిల్లల సంతోషంలో సంతోషం అయిపోయారు. అర్థమైందా!

గోల్డెన్ జూబ్లీ కూడా జరుపుకున్నారు కదా! ఇప్పుడు ఇక ముందు ఏమి జరుపుకుంటారు? వజ్రతుల్యజూబ్లీ ఇక్కడే జరుపుకుంటారా లేక మీ రాజ్యంలో జరుపుకుంటారా? గోల్డెన్ జూబ్లీ ఎందుకు జరుపుకున్నారు? స్వర్ణిమ ప్రపంచం రావాలనే జరుపుకున్నారు కదా! ఈ గోల్డెన్ జూబ్లీలో ఏ గోల్డెన్ సంకల్పం చేసారు? ఇతరులకి అయితే చాలా స్వర్ణిమ సంకల్పాలు వినిపించారు, మంచిమంచివి వినిపించారు. మరి మీ కోసం ఏ విశేష స్వర్ణిమ సంకల్పం చేసారు? సంవత్సరమంతా ప్రతి సంకల్పం, ప్రతి సెకను స్వర్ణిమంగా ఉండాలి. ప్రపంచం వారైతే కేవలం గోల్డెన్ మార్నింగ్ (స్వర్ణిమ ఉదయం), గోల్డెన్ నైట్ (స్వర్ణిమ రాత్రి), గోల్డెన్ ఈవెనింగ్ (స్వర్ణిమ సాయంత్రం) అని అంటారు. కానీ శ్రేష్ట ఆత్మలైన మీ యొక్క ప్రతి సెకను స్వర్ణిమం. గోల్డెన్ సెకండు, కేవలం గోల్డెన్ మార్నింగ్ లేదా గోల్డెన్ నైట్ కాదు, ప్రతి సెకండు మీ రెండు కళ్ళలో స్వర్ణిమ ప్రపంచం మరియు స్వర్ణిమ ప్రకాశపు స్వీట్‌హోమ్ (పరంధామం) ఉండాలి. అది స్వర్ణిమ ప్రకాశం (పరంధామం), ఇది స్వర్ణిమ ప్రపంచం (సత్యయుగం) అలా అనుభవమవ్వాలి. గుర్తుంది కదా - ఆదిలో ఒక చిత్రం తయారుచేసేవారు. ఒక కంటిలో ముక్తి - రెండవ కంటిలో జీవన్ముక్తి. ఈ అనుభవం చేసుకోవడమే గోల్డెన్ జూబ్లీ యొక్క స్వర్ణిమ సంకల్పం. ఈ సంకల్పం అందరూ చేసారా లేక కేవలం దృశ్యాలు చూస్తూ సంతోషపడ్డారా? ఈ శ్రేష్ఠ కార్యానిదే గోల్డెన్ జూబ్లీ. కార్యానికి నిమిత్తమైన మీరందరూ కూడా కార్యం యొక్క సహయోగులు. కేవలం సాక్షి అయ్యి చూసేవారు కాదు, సహయోగులు, విశ్వ విద్యాలయం యొక్క గోల్డెన్ జూబ్లీ ఇది. ఒకరోజు యొక్క విద్యార్థి అయినా వారికి కూడా గోల్డెన్ జూబ్లీయే మరియు తయారైన జూబ్లీకి చేరుకున్నారు. తయారుచేసే శ్రమ వారిది మరియు జరుపుకునే సమయానికి మీరందరూ చేరుకున్నారు. కనుక అందరికీ బాప్‌దాదా కూడా గోల్డెన్ జూబ్లీ యొక్క శుభాకాంక్షలు చెప్తున్నారు. అందరూ ఈవిధంగా భావిస్తున్నారు కదా! కేవలం చూసేవారు కాదు కదా! తయారయ్యేవారా లేక చూసేవారా? చూడటం అయితే ప్రపంచంలో చాలా చూశారు. కానీ ఇక్కడ చూడటం అంటే తయారవ్వటం, వినటం అంటే తయారవ్వటం. కనుక ఏమి సంకల్పం చేసారు? ప్రతి సెకండు స్వర్ణిమంగా ఉండాలి. ప్రతి సంకల్పం స్వర్ణిమంగా


Created by Universal Document Converter

ఉండాలి. సదా ప్రతి ఆత్మపట్ల స్నేహం యొక్క సంతోషమనే స్వర్ణిమ పుష్పాల వర్షం కురిపించండి. ఈ స్నేహ వర్షం శత్రువుని కూడా మిత్రునిగా చేసేస్తుంది. ఎవరు మీకు గౌరవం ఇచ్చినా, ఇవ్వకపోయినా; అంగీకరించినా అంగీకరించకపోయినా కానీ మీరు సదా స్వమానంలో ఉంటూ ఇతరులకి స్నేహదృష్టి, స్నేహవృత్తి ద్వారా ఆత్మికగౌరవం ఇస్తూ వెళ్ళండి. వాళ్ళు అంగీకరించినా, అంగీకరించకపోయినా మీరు వారిని మీ మధురమైన అన్నయ్య, మధురమైన అక్కయ్యగా అంగీకరించి నడవండి. వారు అంగీకరించకపోయినా మీరు అంగీకరించగలరు కదా! వాళ్ళు రాళ్ళు విసిరినా మీరు రత్నాలు ఇవ్వండి. మీరు కూడా రాళ్ళు విసరకండి. ఎందుకంటే మీరు రత్నాల సాగరుడైన బాబా యొక్క పిల్లలు. రత్నాల ఖజానాకి యజమానులు. కోటానుకోటాను కోట్లకు అధిపతులు. వారు ఇచ్చినప్పుడే నేను ఇస్తాను అనుకునే బికారులు కాదు - ఇది అడుక్కునే సంస్కారం. దాత పిల్లలు ఎప్పుడూ తీసుకోవడానికి చేయి చాచరు. బుద్ధి ద్వారా అయినా కానీ - వీరు చేస్తే నేను చేస్తాను. వీరు స్నేహం ఇస్తే నేను స్నేహం ఇస్తాను, వారు గౌరవం ఇస్తే నేను గౌరవం ఇస్తాను ఇది కూడా చేయి చాచటం. ఇది కూడా రాయల్ బికారీ స్థితి. దీనిలో నిష్కామ యోగి అవ్వండి. అప్పుడే స్వర్ణిమ ప్రపంచం యొక్క సంతోషపు అల విశ్వానికి చేరుకుంటుంది. విజ్ఞానశక్తి విశ్వమంతటినీ సమాప్తి చేయగల శక్తిశాలి సామాగ్రి తయారుచేసింది. కొద్ది సమయంలో కార్యం సమాప్తి అయిపోతుంది. ఎలాగైతే విజ్ఞానశక్తి ఇలాంటి పరిశుద్ధ సామాగ్రి తయారుచేసిందో అదేవిధంగా జ్ఞానశక్తి కలిగిన మీరు ఇలాంటి శక్తిశాలి వృత్తి మరియు వాయుమండలాన్ని తయారుచేయండి. కొద్ది సమయంలోనే నలువైపుల సంతోషపు అల, సృష్టి యొక్క శ్రేష్ఠ భవిష్యత్తు యొక్క అల, చాలా త్వరత్వరగా వ్యాపించాలి. సగం ప్రపంచం, ఇప్పుడు సగం చనిపోయింది. భయమనే మృత్యుశయ్యపై నిద్రపోతూ ఉంది. వారికి సంతోషమనే ఆక్సిజన్ ఇవ్వండి. ఇదే గోల్డెన్ జూబ్లీ యొక్క గోల్డెన్ సంకల్పం సదా ఎదురుగా ఉండాలి. ఏమి చేయాలో అర్థమైందా! ఇప్పుడు విధానాన్ని వేగంగా చేసుకోండి. ఇప్పటి వరకు ఏదైతే చేసారో అది చాలా మంచిగా చేసారు. ఇప్పుడు ఇక ముందు ఇంకా మంచిగా చేస్తూ వెళ్ళండి.

డబల్ విదేశీయులకి చాలా ఉల్లాసం ఉంది. ఇప్పుడైతే డబల్ విదేశీయుల అవకాశ. చాలామంది చేరుకున్నారు కూడా! అర్థమైందా! ఇప్పుడు అందరికీ సంతోషం యొక్క ప్రసాదం తినిపించండి. మనస్సుకి సంతోషమే మిఠాయి కదా! కనుక మనస్సుకి సంతోషమైన మిఠాయి ఎక్కువ పంచిపెట్టండి! సేవాధారులు కూడా సంతోషంతో నాట్యం చేస్తున్నారు కదా! నాట్యం చేయటం ద్వారా అలసట సమాప్తి అయిపోతుంది. కనుక సేవ యొక్క లేక సంతోషం యొక్క నృత్యం అందరికీ కనిపించిందా? ఏమి చేసారు? నృత్యం చూపారు.

సర్వ శ్రేష్ఠ భాగ్యవంతులకి, విశేషాత్మలకు, ప్రతి సెకను, ప్రతి సంకల్పం స్వర్ణిమంగా చేసుకునే ఆజ్ఞాకారీ పిల్లలకు, సదా దాత యొక్క పిల్లలుగా అయ్యి జోలెను నింపుకునే సంపన్న పిల్లలకు, సదా విధాత మరియు వరదాత అయ్యి అందరికీ ముక్తి లేక జీవన్ముక్తి యొక్క ప్రాప్తి ఇచ్చేవారికి, సదా నిండుగా వుండే పిల్లలకు బాప్‌దాదా యొక్క స్వర్ణిమ స్నేహం యొక్క, స్వర్ణిమ సంతోష పుష్ప సహిత ప్రియస్మృతులు, శుభాకాంక్షలు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# నిరంతర సేవాధారి మరియు నిరంతర యోగి అవ్వండి .....18-2-86

జ్ఞాన సాగరుడైన శివబాబా తన యొక్క విశ్వకళ్యాణకారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు జ్ఞానసాగరుడైన బాబా తన యొక్క జ్ఞాన గంగలను చూస్తున్నారు. జ్ఞాన సాగరం నుండి వెలువడిన జ్ఞాన గంగలు ఏవిధంగా మరియు ఎక్కడెక్కడ పావనం చేస్తూ ఈ సమయంలో సాగరం మరియు గంగల యొక్క కలయిక జరుపుకుంటున్నారని. ఇది గంగ మరియు సాగరుని కలయిక, ఈ మేళాకి నలువైపుల ఉన్న గంగలు చేరుకున్నాయి. బాప్‌దాదా కూడా జ్ఞానగంగలను చూసి సంతోషిస్తున్నారు. ప్రతీ ఒక్క గంగకి ఈ ధృఢ నిశ్చయం మరియు నషా ఉంది - పతిత ప్రపంచాన్ని, పతిత ఆత్మలను పావనంగా తయారుచేయాల్సిందేనని. ఇదే నిశ్చయం మరియు నషాతో ప్రతీ ఒక్కరు సేవాక్షేత్రంలో ముందుకు వెళ్తూ ఉంటారు. పరివర్తనా కార్యం త్వరగా సంపన్నం అవ్వాలని మనస్సులో ఇదే ఉత్సాహం ఉంది. జ్ఞాన గంగలన్నీ జ్ఞాన సాగరుడైన బాబా సమానంగా విశ్వకళ్యాణి, వరదాని మరియు మహాదాని, దయాహృదయ ఆత్మలు. అందువలన ఆత్మల దు:ఖం, అశాంతి యొక్క ధ్వనిని అనుభవం చేసుకుని ఆత్మలను పరివర్తన చేసే సేవ వేగంగా చేయాలనే ఉత్సాహం పెరుగుతుంది. దు:ఖి ఆత్మల మనస్సు యొక్క పిలుపు విని దయ వస్తుంది కదా! స్నేహం కలుగుతుంది. అందరు సుఖి అవ్వాలనే సుఖం యొక్క కిరణాలు, శాంతి యొక్క కిరణాలు, శక్తి యొక్క కిరణాలు విశ్వానికి ఇవ్వడానికి నిమిత్తమయ్యారు. ఈరోజు ఆది నుండి ఇప్పటి వరకు జ్ఞాన గంగల యొక్క సేవ ఎంత వరకు పరివర్తన చేయడానికి నిమిత్తమయ్యారో బాబా చూస్తున్నారు. ఇప్పుడు కూడా కొద్ది సమయంలో అనేక ఆత్మలకి సేవ చేయాలి. 50 సంవత్సరాలలో దేశవిదేశాలలో సేవ యొక్క పునాది మంచిగా వేశారు. నలువైపుల సేవాస్థానాలు స్థాపన చేశారు. ధ్వనిని వ్యాపింపచేయడానికి రకరకాల సాధనాలు సమకూర్చారు. ఇవన్నీ కూడా మంచిగానే చేశారు. దేశవిదేశాలలో చెల్లాచెదురు అయిపోయిన పిల్లలను సంఘటనగా చేశారు మరియు చేస్తూ ఉన్నారు. ఇప్పుడిక ఏమి చేయాలి? ఎందుకంటే ఇప్పుడు విధి కూడా తెలిసిపోయింది. అనేకరకాల సాధనాలు కూడా సమకూర్చుకుంటున్నారు మరియు సమకూర్చుకున్నారు కూడా. స్వస్థితి, స్వ ఉన్నతిపై ధ్యాస పెడుతున్నారు మరియు ధ్యాస ఇప్పిస్తున్నారు. ఇప్పుడు ఇక ఏమి మిగిలి ఉంది? ఏవిధంగానైతే ఆదిలో ఆదిరత్నాలందరు ఉత్సాహ ఉల్లాసాలతో తనువు, మనస్సు, ధనం, సమయం, సంబంధం, రాత్రి పగలు బాబాకి అర్పణ చేశారు. ఈ సమర్పణ యొక్క ఉత్సాహ ఉల్లాసాల యొక్క ఫల స్వరూపంగా సేవలో శక్తిశాలి స్థితి యొక్క ప్రత్యక్ష రూపం చూపారు. సేవ ప్రారంభించిన క్రొత్తలో మరియు స్థాపన యొక్క ఆదిలో రెండు సమయాలలో ఇదే విశేషత చూశారు - ఆదిలో బ్రహ్మాబాబాని నడుస్తూ తిరుగుతూ సాధారణ రూపంలో చూశారా లేక శ్రీకృష్ణుని రూపంలో చూశారా? సాధారణ రూపం చూసినా కానీ కనిపించేది కాదు. ఈ అనుభవం చేసుకున్నారు కదా! వీరు దాదాయేనా అని అనుకునేవారు. నడుస్తూ తిరుగుతూ శ్రీకృష్ణుని అనుభవం చేసుకునేవారు. ఇలా చేశారు కదా! ఆదిలో బ్రహ్మాబాబాలో ఈ విశేషతయే చూశారు మరియు అనుభవం చేసుకున్నారు. సేవ యొక్క ఆదిలో ఎప్పుడు ఎక్కడికి వెళ్ళినా అందరు దేవతల వలె అనుభవం చేసుకున్నారు. దేవీలు వచ్చారు, అందరి నుండి ఇదే మాట వినబడేది. అందరి నోటి నుండి వీరు అలౌకిక వ్యక్తులు అనే మాట వచ్చేది. ఇలాగే అనుభవం


Created by Universal Document Converter

చేసుకున్నారు కదా! దేవతలు అనే ఈ భావనయే అందరినీ ఆకర్షించి సేవావృద్ధికి నిమిత్తమైంది. ఆదిలో కూడా అతీత స్థితి యొక్క విశేషత ఉండేది. సేవ యొక్క ఆదిలో కూడా అతీత స్థితి, దేవతా స్థితి యొక్క విశేషతలు ఉండేవి. ఇప్పుడు అంతిమంలో కూడా అదే మెరుపు మరియు శక్తి ప్రత్యక్ష రూపంలో అనుభవం చేసుకుంటారు. అప్పుడే ప్రత్యక్షత యొక్క నగాధా మ్రోగుతుంది. ఇప్పుడు కొంచెం సమయమే మిగిలి ఉంది. నిరంతర యోగి, నిరంతర సేవాధారి, నిరంతర సాక్షాత్కార స్వరూపం, నిరంతరం సాక్షాత్తు బాబా... ఈ విధి ద్వారా సిద్ధి పొందుతారు. గోల్డెన్ జూబ్లీ జరుపుకున్నారు అంటే స్వర్ణిమ ప్రపంచం యొక్క సాక్షాత్కార స్వరూపం వరకు చేరుకున్నారు. గోల్డెన్‌జూబ్లీ జరుపుకునే దృశ్యంలో కూర్చున్నవారు, చూసేవారు, అందరూ సాక్షాత్తు దేవతలుగా అనుభవం చేసుకున్నారు. ఇక ముందు కూడా ఇదే అనుభవం, సేవలో చేయిస్తూ ఉండాలి, ఇదే గోల్డెన్‌జూబ్లీ జరుపుకోవటం. గోల్డెన్‌జూబ్లీ జరుపుకున్నారా లేక చూశారా? మీ అందరి గోల్డెన్‌జూబ్లీ కూడా జరిగింది కదా లేక  కొందరిది సిల్వర్ జూబ్లీ, కొందరికి రాగి జూబ్లీ జరిగిందా? అందరిదీ గోల్డెన్ జూబ్లీయే. గోల్డెన్ జూబ్లీ జరుపుకోవటం అంటే నిరంతరం గోల్డెన్ స్థితి గలవారిగా అవ్వటం. ఇప్పుడు నడుస్తూ తిరుగుతూ నేను ఫరిస్తా నుండి దేవత అనే అనుభవంతో నడవండి. మీ యొక్క సమర్ధ ఈ స్థితి ద్వారా ఇతరులకి కూడా మీ ఫరిస్తా రూపం లేదా దేవీదేవతారూపమే కనిపిస్తుంది. గోల్డెన్‌జూబ్లీ జరుపుకోవటం అంటే ఇప్పుడు సమయాన్ని, సంకల్పాన్ని సేవలో అర్పణ చేయండి. ఇప్పుడు ఈ సమర్పణా సమారోహం జరుపుకోండి. స్వయం యొక్క చిన్న చిన్న విషయాల వెనుక, తనువు వెనుక, మనస్సు వెనుక, సాధనాలు వెనుక, సంబంధాలు నిలుపుకోవడంలో మీ సమయాన్ని, సంకల్పాలను ఉపయోగించకండి. సేవలో ఉపయోగించటం అంటే స్వ ఉన్నతి యొక్క బహుమతి స్వతహాగానే పొందటం. ఇప్పుడు మీ పట్ల సమయాన్ని ఉపయోగించడాన్ని పరివర్తన చేయండి. ఏవిధంగానైతే భక్తులు శ్వాసశ్వాసలో నామం జపించడానికి ప్రయత్నిస్తారో అదేవిధంగా శ్వాసశ్వాసలో సేవ యొక్క సంలగ్నత ఉండాలి. సేవలో నిమగ్నమై ఉండాలి. విధాత అవ్వండి, వరదాత అవ్వండి, నిరంతర మహాదాని అవ్వండి. నాలుగు గంటలు లేదా ఆరు గంటల సేవాధారి కాదు, ఇప్పుడు విశ్వకళ్యాణకారి వేదికపై ఉన్నారు. ప్రతీ సెకండు విశ్వకళ్యాణం కోసం సమర్పణ చేయండి. విశ్వకళ్యాణంలో స్వకళ్యాణం స్వతహాగానే ఇమిడి ఉంటుంది. ఎప్పుడైతే సంకల్పం, ప్రతి సెకండు సేవలో బిజీగా ఉంటారో, ఖాళీయే ఉండదో అప్పుడు మాయకి కూడా మీ దగ్గరకి వచ్చే ఖాళీయే ఉండదు. సమస్యలు సమాధాన రూపంలోకి పరివర్తన అయిపోతాయి. సమాధాన స్వరూప శ్రేష్ఠ ఆత్మల దగ్గరకి సమస్యలకు వచ్చే ధైర్యం ఉండదు. ఆదిలో సేవలో దేవతారూపం, శక్తిరూపం చూసిన కారణంగా పతిత దృష్టి గల ఆత్మలు కూడా పరివర్తన అయ్యి పావనంగా అవ్వాలనే జిజ్ఞాసువుగా తయారయ్యారు. ఏవిధంగానైతే పతితులు పరివర్తన అయిపోయి మీ ఎదురుగా వచ్చారో అదేవిధంగా సమస్య మీ ఎదురుగా వస్తూనే సమాధాన రూపంలోకి పరివర్తన అయిపోతుంది. ఇప్పుడు  మీ సంస్కారాల పరివర్తనలో సమయం ఉపయోగించకండి. విశ్వకళ్యాణం యొక్క శ్రేష్ఠ భావన ద్వారా శ్రేష్ఠ కామన యొక్క సంస్కారాన్ని ప్రత్యక్షం చేయండి. ఈ శ్రేష్ఠ సంస్కారం ముందు హద్దు యొక్క సంస్కారాలు స్వతహాగానే సమాప్తి అయిపోతాయి. ఇప్పుడు యుద్ధంలో సమయాన్ని పోగొట్టుకోకండి. విజయీ సంస్కారాన్ని ప్రత్యక్షం చేయండి. శత్రువు, విజయీ సంస్కారం ముందు స్వతహాగానే భస్మం అయిపోతుంది. అందువలన తనువు


Created by Universal Document Converter

మనస్సు ధనం నిరంతర సేవలో సమర్పితం చేయండి అని చెప్పాను. మనస్సు ద్వారానైనా, వాచా ద్వారానైనా, కర్మణా ద్వారా అయినా కానీ సేవ తప్ప మరే సమస్యలోకి వెళ్ళకండి. దానం ఇవ్వండి, వరదానం ఇవ్వండి అప్పుడు స్వయం యొక్క గ్రహణం సమాప్తి అయిపోతుంది. అవినాశి లంగరు వేయండి. ఎందుకంటే సమయం తక్కువగా ఉంది. ఆత్మలకి, వాయుమండలానికి, ప్రకృతికి, భూత ప్రేత ఆత్మలకి అందరికీ సేవ చేయాలి. ఆ భ్రమించే ఆత్మలకి కూడా గమ్యం చూపించాలి. ముక్తిధామానికి అయితే పంపాలి కదా! వారికి ఇల్లు ఇస్తారు కదా! అయితే ఇప్పుడు ఎంత సేవ చేయాలి? ఎంతమంది ఉన్నారు ఆత్మలు? ప్రతి ఆత్మకి ముక్తి లేదా జీవన్ముక్తి ఇవ్వాల్సిందే, అన్నింటినీ సేవలో ఉపయోగించండి. శ్రేష్ట ఫలాన్ని బాగా తినండి. శ్రమ యొక్క ఫలాన్ని తినకండి. సేవ యొక్క ఫలం శ్రమ నుండి విడిపించేది. బాప్‌దాదా ఫలితం చూశారు - చాలామంది పురుషార్థంలో తమ కోసం, సంస్కార పరివర్తన కోసం సమయం ఉపయోగిస్తున్నారు. 50 సంవత్సరాలు అయినా, 1 సంవత్సరం అయినా కానీ, 1 నెల అయినా కానీ ఆది నుండి ఇప్పటి వరకు పరివర్తన చేసుకోవలసిన సంస్కారం ముఖ్యంగా ఒకే రూపంలో ఉంటుంది. మరియు ఆ ముఖ్య సంస్కారమే రకరకాల రూపాల్లో  సమస్యగా వస్తుంటుంది. ఉదాహరణకి కొంతమందికి బుద్ధి అభిమానం యొక్క సంస్కారం, కొంతమందికి ఈర్ష్య భావం యొక్క సంస్కారం, కొంతమందికి బలహీనంగా అయ్యే సంస్కారం, కొంతమందికి ఇతరుల కంటే తెలివైనవారిగా భావించే సంస్కారం. అదే సంస్కారం ఆది నుండి ఇప్పటి వరకు భిన్న భిన్న రూపాలలో భిన్న భిన్న సమయాల్లో వస్తూ ఉంటుంది. 50 సంవత్సరాలు అయినా, 1 సంవత్సరం అయినా ఆ ముఖ్య సంస్కారమే అన్ని సమయాల్లో సమస్య రూపమై వస్తుంది. దానిలో చాలా సమయం, శక్తిని కూడా ఉపయోగించారు. ఇప్పుడు శక్తిశాలి సంస్కారం అనగా దాత - విధాత - వరదాత యొక్క సంస్కారాన్ని ప్రత్యక్షం చేయండి. ఈ గొప్ప సంస్కారం బలహీన సంస్కారాలను స్వతహాగానే సమాప్తి చేస్తుంది. ఇప్పుడు సంస్కారాన్ని చంపటానికి సమయాన్ని ఉపయోగించకండి. కానీ సేవా ఫలం ద్వారా,  ఆ ఫలం యొక్క శక్తి ద్వారా అవి స్వతహాగానే చనిపోతాయి. ఎప్పుడైతే మంచి స్థితిలో స్థితుల సేవలో బిజీగా అవుతామో అంతగా ఆ సేవ యొక్క సంతోషం ద్వారా ఆ సమయం వరకు ఉన్న సమస్యలు స్వతహాగానే  అణిగిపోతాయి. ఈ అనుభవం ఉంది కదా! ఎందుకంటే సమస్యల గురించి ఆలోచించే ఖాళీయే ఉండదు. ప్రతి సెకండు ప్రతి సంకల్పం సేవలో బిజీగా ఉంటే సమస్యలకు లంగరు వేయబడుతుంది. ఒడ్డుకి చేరుకుంటారు. మీరు ఇతరులకి మార్గం చూపడానికి, బాబా యొక్క ఖజానా ఇవ్వడానికి నిమిత్త సహాయకులు అవ్వండి. అప్పుడు బలహీనతలు స్వతహాగానే దూరమైపోతాయి. అర్థమైందా! ఇప్పుడు ఏమి చేయాలో! ఇప్పుడు బేహద్‌గా ఆలోచించండి. బేహద్ కార్యం కోసం ఆలోచించండి. దృష్టి ద్వారా అయినా, వృత్తి ద్వారా అయినా, వాచా ద్వారా అయినా, సాంగత్యం ద్వారా అయినా  తరంగాల ద్వారా అయినా అందరికీ ఇవ్వాల్సిందే. భక్తిలో కూడా ఏదైనా వస్తువు లోటుగా ఉంటే దానం చేయండి అని అంటారు. దానం చేస్తే ఆ ఇవ్వటమే తీసుకోవటం అవుతుంది. గోల్డెన్‌జూబ్లీ అంటే ఏమిటో అర్థమైందా? కేవలం జరుపుకున్నాము చాలు అని అనుకోకండి. సేవ యొక్క 50 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఇప్పుడు కొత్తగా మలుచుకోండి. చిన్నవారైనా పెద్దవారైనా ఒకరోజు వారైనా, 50 సంవత్సరాల వారైనా అందరు సమాధాన స్వరూపంగా అవ్వండి. అర్థమైందా! ఏమి చేయాలో! మామూలుగా కూడా

Created by Universal Document Converter

50సంవత్సరాల తర్వాత జీవితం పరివర్తన అయిపోతుంది కదా! గోల్డెన్ జూబ్లీ అంటే పరివర్తన అయ్యే జూబ్లీ, సంపన్నంగా అయ్యే జూబ్లీ.

సదా విశ్వకళ్యాణకారి, సమర్ధ స్మృతిలో ఉండేవారికి, సదా వరదాని, మహాదాని స్థితిలో స్థితులయ్యేవారికి, సదా స్వయం యొక్క సమస్యలకి, ఇతరుల కోసం సమాధాన స్వరూపంగా అయ్యి సహజంగా సమాప్తి చేసుకునేవారికి, ప్రతి సమయం, ప్రతి సంకల్పం సేవలో సమర్పణ చేసేవారికి ఈవిధమైన సత్యమైన బంగారంలా అయ్యే విశేషాత్మలకి బాబా సమానమైన శ్రేష్టాత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఎగిరేకళతో సర్వుల కళ్యాణం...... 20-2-86

సదా కళ్యాణకారి శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశేషంగా డబల్ విదేశీ పిల్లలకు డబల్ శుభాకాంక్షలు ఇవ్వడానికి వచ్చారు. దూరదేశంలో వేరేధర్మంలోకి వెళ్ళినా కానీ భారతదేశంలో సమీపంగా ఉన్న ఆత్మల కంటే త్వరగా బాబాని గ్రహించారు. బాబాని గ్రహించినందుకు అంటే మీ భాగ్యాన్ని పొందినందుకు శుభాకాంక్షలు మరియు ఎంత తీవ్రవేగంతో బాబాని గ్రహించారో అంతే వేగంతో స్వయాన్ని సేవలో ఉపయోగించాలి. కనుక సేవలో ముందుకి వెళ్ళిన దానికి మరో శుభాకాంక్షలు. సేవావృద్ధి తీవ్రంగా ఉంది మరియు ఇక ముందు కూడా డబల్ విదేశీ పిల్లలు విశేషకార్యం కోసం నిమిత్తం అవ్వాలి. భారతదేశానికి అయితే ఆదిరత్నాలు నిమిత్తమయ్యారు, ఆ విశేష ఆది ఆత్మలు స్థాపనాకార్యంలో చాలా గట్టి పునాది అయ్యి కార్యం యొక్క స్థాపన చేసారు మరియు డబల్ విదేశీ పిల్లలు నలువైపుల ధ్వని వ్యాపింపచేసే సేవ తీవ్రవేగంతో చేసారు మరియు చేస్తూ ఉంటారు. వస్తూనే జన్మిస్తూనే పిల్లలు జన్మతోనే చాలా త్వరగా సేవలో ముందుకి వెళ్తున్నందుకు బాప్‌దాదా విశేష శుభాకాంక్షలు ఇస్తున్నారు. కొద్ది సమయంలో భిన్నభిన్న దేశాలలో సేవని విస్తరింపచేసారు. అందువలన ధ్వని వ్యాపింపచేసే కార్యం సహజంగా వృద్ధి పొందుతుంది. మరియు సదా డబల్‌లైట్ అయ్యి డబల్ కిరీటధారి అయ్యే సంపూర్ణ అధికారాన్ని పొందే తీవ్రపురుషార్థం తప్పకుండా చేస్తారు. ఈరోజు విశేషంగా కలుసుకోవడానికి వచ్చారు. అందరి మనస్సులో సంతోష బాజాలు మ్రోగుతున్నాయి. ఇది బాప్‌దాదా చూస్తున్నారు. పిల్లల సంతోష రాగం, సంతోషం యొక్క పాట బాప్‌దాదాకి వినిపిస్తుంది. స్మృతి మరియు సేవలో సంలగ్నతతో ముందుకి వెళ్తున్నారు. స్మృతి కూడా ఉంది. సేవ కూడా ఉంది. కానీ ఇప్పుడు ఇంకా ఏమి కావాలి? రెండూ ఉన్నాయి కానీ రెండింటి సమానత ఉండాలి. ఈ సమానత స్వయానికి మరియు సేవలో కూడా బాబా యొక్క ఆశీర్వాదాలకు అనుభవీగా చేస్తుంది. సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు ఉంటున్నాయి. ఇప్పుడు స్మృతి మరియు సేవ యొక్క సమానత ఉండటం ద్వారా ఎక్కువ ధ్వని విశ్వంలో వ్యాపిస్తుంది. విస్తారం మంచిగా చేశారు. విస్తారం తర్వాత ఏమి చేస్తారు? విస్తారంతో పాటు ఇప్పుడు సేవ యొక్క సారంగా విశేష ఆత్మలను నిమిత్తం చేయాలి. ఆ విశేష ఆత్మలు భారతదేశం యొక్క విశేష ఆత్మలను మేల్కొలిపే విశేష సేవ చేయాలి. ఇప్పుడు భారతదేశంలో కూడా సేవ యొక్క రూపురేఖ సమయం అనుసరించి ముందుకి


Created by Universal Document Converter

వెళ్తుంది. నేతలు, ధర్మనేతలు వెనువెంట అభినేతలు కూడా సంప్రదింపుల్లోకి వస్తున్నారు. ఇక ఎవరు మిగిలారు? సంప్రదింపుల్లోకి అయితే వస్తున్నారు. నేతలు కూడా వస్తున్నారు కానీ విశేష రాజ్యనేతలు కూడా సమీప సంప్రదింపుల్లోకి వచ్చే సంకల్పం ఉత్పన్నం అవ్వాల్సిందే.

డబల్‌విదేశీ పిల్లందరు ఎగిరేకళలోకి వెళ్తున్నారు కదా! ఎక్కేకళలోని వారు కాదు కదా! ఎగిరేకళ ఉందా? ఎగిరేకళలోకి వెళ్ళటం అంటే అందరికీ కళ్యాణం జరగటం. ఎప్పుడైతే పిల్లలందరి స్థితి ఏకీరసంగా మరియు ఎగిరేకళలోకి వెళ్తుందో అప్పుడు పరివర్తనా కార్యం సంపన్నం అయిపోతుంది. ఇప్పుడు ఎగిరేకళ ఉంది కానీ దాంతోపాటు చాలా స్థితులు ఉన్నాయి అంటే అప్పుడప్పుడు చాలా మంచి స్థితి మరియు అప్పుడప్పుడు ఆ స్థితి కోసం పురుషార్థం చేసే స్థితి ఉంటుంది. సదా మరియు ఎక్కువగా ఎగిరేకళలో ఉండటం అంటే సమాప్తి అయిపోవటం. ఇప్పుడు పిల్లలందరికీ తెలుసు – ఎగిరేకళయే శ్రేష్ట స్థితియని. ఎగిరేకళయే కర్మాతీతస్థితిని పొందే స్థితి. ఎగిరేకళయే దేహంలో ఉంటూ దేహానికి అతీతంగా, సదా బాబా మరియు సేవ యొక్క ప్రియమైన స్థితిలో ఉండటం. ఎగిరేకళయే విధాత మరియు వరదాత స్థితి. ఎగిరేకళయే నడుస్తూ, తిరుగుతూ ఫరిస్తా లేదా దేవత రెండు రూపాల సాక్షాత్కారం చేయించే స్థితి. ఎగిరేకళ సర్వ ఆత్మలను బికారి స్థితి నుండి విడిపించి బాబా యొక్క వారసత్వానికి అధికారిగా చేసేది. ఆత్మలందరు అనుభవం చేసుకుంటారు – మా ఇష్టదేవీదేవతలు లేదా నిమిత్తమైన దేవతలందరు ఈ భూమిపై అవతరించారని. సత్యయుగంలో అయితే అందరు సద్గతిలో ఉంటారు కానీ ఈ సమయంలో ఆత్మలందరికీ సర్వ సద్గతి దాత అవ్వాలి. ఏ డ్రామా అయినా మొత్తం అయిపోయిన తర్వాత అంతిమంలో పాత్రధారులందరూ స్టేజీపైకి వస్తారు. ఇప్పుడు కల్పం యొక్క డ్రామా సమాప్తి అయ్యే సమయం వస్తుంది. కనుక విశ్వంలోని ఆత్మలందరికి కలలో అయినా, ఒక సెకను యొక్క మెరుపు ద్వారా అయినా, నలువైపులా ప్రత్యక్షత యొక్క ధ్వని ద్వారా అయినా ఇది తప్పకుండా సాక్షాత్కారం అవ్వాల్సిందే – ఈ డ్రామాలోని హీరో పాత్రధారులు వేదికపై ప్రత్యక్షం అయ్యారని, భూమి యొక్క నక్షత్రాలు భూమిపై ప్రత్యక్షం అయ్యారని. అందరు తమతమ ఇష్టదేవతలని పొంది చాలా సంతోషపడతారు, సహాయం లభిస్తుంది. డబల్ విదేశీయులు కూడా ఇష్టదేవీదేవతలలో ఉన్నారు కదా! లేక గోల్డెన్ జూబ్లీ వారా? మీరందరూ కూడా వారిలో ఉన్నారా లేక చూసేవారా? ఇప్పుడు గోల్డెన్ జూబ్లీ యొక్క దృశ్యం చూసారు. ఇది ఒక రమణీయ పాత్రలు అభినయించారు. కానీ అంతిమ దృశ్యంలో మీరు సాక్షాత్కారం చేయించే వారిగా ఉంటారా లేక చూసేవారిగా ఉంటారా? ఎలా ఉంటారు? హీరో పాత్రధారులు కదా! ఆ దృశ్యం ఏవిధంగా ఉంటుందో ఎదురుగా తెచ్చుకోండి. ఈ అంతిమ దృశ్యం కోసం ఇప్పటి నుండి త్రికాలదర్శి అయ్యి చూడండి! ఆ సుందర దృశ్యం ఎంత బావుంటుందో! మరియు మనం ఎంత సుందరంగా ఉంటామో అని! అలంకరించబడిన దివ్య గుణమూర్తి ఫరిస్తా నుండి దేవత అవ్వడానికి ఇప్పటినుండి సదా ఫరిస్తా స్వరూపం యొక్క స్థితిని అభ్యాసం చేస్తూ ముందుకి వెళ్తూ ఉండండి. నాలుగు విశేష సబ్జక్టులు – జ్ఞానమూర్తి, నిరంతర స్మృతిమూర్తి, సర్వ దివ్యగుణ మూర్తి అవ్వాలి. ఒక దివ్యగుణం లేకపోయినా 16 కళా సంపన్నులు అనరు. 16 కళలు, సర్వం మరియు సంపూర్ణం... ఈ మూడు మహిమలు ఉంది. సర్వగుణ సంపన్నులు, సంపూర్ణ నిర్వికారులు, 16 కళల సంపన్నులు అని అంటారు. కనుక ఈ మూడు విశేషతలు కావాలి. 16 కళలు అంటే సంపన్నంగా ఉండాలి, సంపూర్ణంగా


Created by Universal Document Converter

ఉండాలి, సర్వం (అన్నీ) ఉండాలి. కనుక ఇది పరిశీలించుకోండి. ఈ సంవత్సరం చాలాకాలం యొక్క ఖాతా జమ చేసుకునేది అని చెప్పాను కదా. ఆ తర్వాత చాలాకాలం యొక్క లెక్క సమాప్తి అయిపోతుంది, కొద్ది సమయం యొక్క లెక్క వచ్చేస్తుంది. కనుక చాలాకాలం పురుషార్థం యొక్క వరసలోకి రండి అప్పుడే చాలా కాలం రాజ్యభాగ్యాన్ని పొందటానికి అధికారులు అవుతారు. లేకపోతే చాలాకాలం యొక్క రాజ్యభాగ్యాన్ని పొందటానికి బదులు కొద్ది సమయం రాజ్యభాగ్యాన్ని పొందుతారు. రెండు, నాలుగు జన్మలు తక్కువైనా కానీ చాలాకాలంలోకి లెక్కరాదు. మొదటి జన్మలోకి రావాలి మరియు మొదటి ప్రకృతి యొక్క శ్రేష్ఠ సుఖం పొందాలి. ఒకటి - ఒకటి - ఒకటి ఉండాలి. అన్నింటిలో ఒకటే. దీనికొరకు ఏమి చేయాలి? సేవ కూడా మొదటి నెంబర్‌గా, స్థితి కూడా మొదటి నెంబర్‌గా ఉండాలి. అప్పుడే ఒకటి - ఒకటి - ఒకటిలోకి వస్తారు కదా! కనుక సత్యయుగం ఆదిలో వచ్చే మొదటి నెంబర్ ఆత్మతో పాత్ర అభినయించేవారు మొదటి జన్మలో పాత్ర అభినయించేవారు. కనుక సంవత్సరాన్ని కూడా మీరే ప్రారంభం చేస్తారు. మొదటి జన్మలోనివారే మొదటి తేదీ, మొదటి నెల, మొదటి సంవత్సరాన్ని ప్రారంభిస్తారు. కనుక డబల్ విదేశీయులు మొదటి నెంబర్‌లోకి వస్తారు కదా! ఫరిస్తా స్థితి అనే డ్రెస్ ధరించటం వస్తుంది కదా! ఇది మెరిసే డ్రెస్. స్మృతి మరియు స్వరూపంగా అవ్వాటమే ఫరిస్తా డ్రెస్ ధరించటం. మెరిసే వస్తువు దూరం నుండే ఆకర్షితం చేస్తుంది. కనుక ఈ ఫరిస్తా డ్రెస్ అంటే ఫరిస్తా స్వరూపం దూరదూరాల వరకు ఆత్మలను కూడా ఆకర్షితం చేస్తుంది.

సదా ఎగిరేకళ ద్వారా అందరి కళ్యాణం అనే స్థితిలో ఉండేవారికి, సదా స్వయాన్ని ఫరిస్తాగా అనుభవం చేసుకునేవారికి, సదా విశ్వం ముందు ఇష్టదేవత రూపంలో ప్రత్యక్షం అయ్యే దేవత్మలకు, సదా స్వయాన్ని విశేషాత్మగా భావించి ఇతరులకి కూడా విశేషత అనుభవం చేయించే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే .

## ఆత్మిక సేవ - నిస్వార్థ సేవ...... 22-2-86

సదా విశ్వకళ్యాణకారి శివబాబా తన సేవాధారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు సర్వాత్మల విశ్వ కళ్యాణకారి బాబా తన యొక్క సేవాధారి మరియు సేవకి సహయోగి అయిన పిల్లలను చూస్తున్నారు. ఆది నుండి బాప్‌దాదాతో పాటు వెనువెంట సేవాధారి పిల్లలుగా, సేవలో సహయోగి అయ్యారు మరియు అంతిమం వరకు బాప్‌దాదా గుప్తరూపంలో మరియు ప్రత్యక్షరూపంలో పిల్లలని సేవకి నిమిత్తం చేసారు. ఆదిలో బ్రహ్మాబాబా మరియు బ్రాహ్మణ పిల్లలు గుప్తరూపంలో సేవకి నిమిత్తం అయ్యారు. ఇప్పుడు సేవాధారి పిల్లలు అనగా శక్తి సేన మరియు పాండవసేన విశ్వమందు ప్రత్యక్ష రూపంలో కార్యం చేస్తున్నారు. సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాలు ఎక్కువమంది పిల్లలలో మంచిగా కనిపిస్తున్నాయి. సేవ యొక్క సంలగ్నత ఆది నుండి ఉంది మరియు అంతిమ వరకు ఉంటుంది. బ్రాహ్మణజీవితమే సేవాజీవితం. బ్రాహ్మణ ఆత్మలు సేవ లేకుండా జీవించలేరు. మాయ నుంచి రక్షించుకునే శ్రేష్ఠ సాధనం సేవయే. సేవ యోగయుక్తులుగా కూడా తయారుచేస్తుంది. కానీ ఎలాంటి సేవ? 1.కేవలం నోటి యొక్క సేవ


Created by Universal Document Converter

అనగా విన్నది వినిపించే సేవ, 2. మనస్సు ద్వారా నోటి యొక్క సేవ. విన్నటువంటి మధురమాటల స్వరూపంగా అయ్యి ఆ స్వరూపం ద్వారా సేవ, ఇది నిస్వార్ధ సేవ. త్యాగం, తపస్సు యొక్క స్వరూపం ద్వారా సేవ. హద్దులోని కోరికలకు అతీతమైన నిష్కామ సేవ. దీనినే ఈశ్వరీయ సేవ, ఆత్మిక సేవ అని అంటారు. కేవలం నోటి ద్వారా చెప్పే సేవ అంటే స్వయాన్ని సంతోషం చేసుకునే సేవ. మనస్సు మరియు నోటి ద్వారా చేసే సేవ సర్వులని సంతోషం చేసే సేవ. మనస్సు ద్వారా అంటే మన్మనాభవ స్థితిలో స్థితులై నోటిమాటతో సేవ చేయటం.

బాప్‌దాదా ఈరోజు తన యొక్క కుడిభుజాలైన సేవాధారులు మరియు ఎడమ భుజాలైన సేవాధారులు ఇద్దరినీ చూస్తున్నారు. ఇద్దరు సేవాధారులే కానీ కుడి మరియు ఎడమలో తేడా ఉంది. కుడి భుజాలు - సదా నిష్కామ సేవాధారులు. ఎడమ భుజాలు ఏదో ఒకహద్దు యొక్క ఈ జన్మలో సేవాఫలితాన్ని తినాలనే కోరికతో సేవకి నిమిత్తం అవుతారు. వారు గుప్త సేవాధారులు మరియు వీరు పేరుకే సేవాధారులు. ఇప్పుడిప్పుడే సేవ చేసారు, చాలా బావుంది, చాలా బాగా చేశారు ఇలా ఇప్పుడిప్పుడే పేరు వస్తుంది. కానీ ఇప్పుడే చేసారు ఇప్పుడే తినేసారు. జమాఖాతా లేదు. గుప్త సేవాధారి అంటే నిష్కామ సేవాధారి. గుప్త సేవాధారులు సఫలత యొక్క సంతోషంలో సదా నిండుగా ఉంటారు. కొంతమంది పిల్లలకి సంకల్పం వస్తుంది - మేము సేవ చేస్తున్నాము కానీ పేరు రావటం లేదు మరియు ఎవరైతే పేరుకి సేవాధారులై ఆర్భాటంగా సేవ చేస్తారో వారి పేరు ఎక్కువ పైకి వస్తుందని. కానీ ఇలా కాదు. ఎవరైతే నిష్కామిగా ఉంటారో వారు అవినాశి పేరు సంపాదించుకుంటారు. వారి మనస్సు యొక్క ధ్వని, ఇతరుల మనస్సు వరకు చేరుకుంటుంది. దాగి ఉండదు. వారి ముఖంలో, మూర్తిలో సత్యమైన సేవాధారి యొక్క మెరుపు తప్పకుండా కనిపిస్తుంది. ఒకవేళ ఎవరైనా పేరుకి సేవాధారులై ఇక్కడ పేరు సంపాదించుకుంటే; వారు చేసారు మరియు తిన్నారు మరియు తిని సమాప్తి చేసేసుకున్నారు, వారి భవిష్యత్తు శ్రేష్టంగా ఉండదు. అవినాశిగాఉండదు. అందువలన బాప్‌దాదా దగ్గర సేవాధారులందరి రికార్డ్ అంతా ఉంది. సేవ చేస్తూ వెళ్ళండి. పేరు రావాలనే సంకల్పం చేయకండి. జమ అవ్వాలి అని అనుకోండి. అవినాశి ఫలానికి అధికారి అవ్వండి. అవినాశి వారసత్వం కోసం వచ్చారు. సేవాఫలం తినేస్తే అది వినాశి, ఇక అవినాశి వారసత్వం యొక్క అధికారం తక్కువైపోతుంది. అందువలన సదా వినాశి కోరికల నుండి ముక్తులై నిష్కామ సేవాధారి, కుడిభుజాలై సేవలో ముందుకి వెళ్ళండి. గుప్తసేవకి చాలా గొప్పతనం ఉంటుంది. ఆ ఆత్మ సదా స్వయంలో నిండుగా ఉంటుంది. నిశ్చింతా చక్రవర్తిగా ఉంటుంది. పేరుప్రతిష్టల చింత ఉండదు. దాంట్లో నిశ్చింత చక్రవర్తిగా ఉంటారు, సదా స్వమానం యొక్క అధికారిగా ఉంటారు. హద్దులోని గౌరవం యొక్క సింహాసనాధికారిగా కాదు. స్వమానం యొక్క సింహాసనాధికారిగా, అవినాశి సింహాసనాధికారిగా ఉంటారు. స్థిరమైన అచంచల ప్రాప్తి యొక్క సింహాసనాధికారిగా ఉంటారు, వీరినే విశ్వ కళ్యాణకారి సేవాధారి అంటారు. ఎప్పుడు కూడా సాధారణ సంకల్పాల కారణంగా విశ్వ సేవాకార్యంలో సఫలత పొందటంలో వెనుకకి వెళ్ళకండి. త్యాగం మరియు తపస్సు ద్వారా సదా సఫలత పొంది ముందుకి వెళ్తూ ఉండండి. అర్ధమైందా.

సేవాధారి అని ఎవరిని అంటారు? అందరు సేవాధారులేనా? సేవ, స్థితిని అలజడి చేస్తే అది సేవ కాదు. కొంతమంది అనుకుంటున్నారు - సేవలో చాలా అలజడులు ఉంటాయి అని.

Created by Universal Document Converter

విఘ్నాలు కూడా సేవలోనే వస్తాయి మరియు నిర్విఘ్నంగా కూడా సేవయే చేస్తుంది. కానీ ఏ సేవ అయితే విఘ్నరూపం అవుతుందో అది సేవ కాదు, దానిని సత్యమైన సేవ అనరు. పేరుకి మాత్రమే సేవ. సత్యమైన సేవ సత్యమైన వజ్రం. ఎలాగైతే సత్యమైన వజ్రం యొక్క మెరుపు దాగదో అదేవిధంగా సత్యమైన సేవాధారి సత్యమైన వజ్రం. అసత్య వజ్రాలకు ఎంత మెరుపు ఉన్నా కానీ విలువ దేనికి ఉంటుంది? సత్యమైన దానికే విలువ ఉంటుంది కదా, అసత్యమైన దానికి ఉండదు. సత్యమైన సేవాధారులు అమూల్యరత్నాలు. సత్యమైన సేవాధారుల విలువ అనేక జన్మలు ఉంటుంది. నామమాత్రపు సేవకి అల్పకాలిక మెరుపు యొక్క ఆర్భాటం ఉంటుంది. అందువలన సదా సేవాధారియై సేవ ద్వారా విశ్వకళ్యాణం చేస్తూ నడవండి. అర్ధమైందా! సేవ యొక్క గొప్పతనం ఏమిటో? ఎవరూ తక్కువ కాదు. ప్రతి ఒక్క సేవాధారి తమతమ విశేషతతో విశేషసేవాధారులు. మిమ్మల్ని మీరు తక్కువగా కూడా భావించకండి మరియు సేవ చేసి పేరు యొక్క కోరిక కూడా పెట్టుకోకండి. సేవని విశ్వకళ్యాణానికి అర్పణ చేయండి. భక్తిలో కూడా గుప్తదాని పుణ్య ఆత్మలు ఉంటారు వారుకూడా ఏది చేసినా అందరి కళ్యాణం కోసం అని సంకల్పం చేస్తారు. నా కోసం ఉండాలి, నాకు ఫలం లభించాలి అనుకోరు. అందరికీ ఫలం లభించాలి అనుకుంటారు. అందరి సేవలో అర్పణ చేస్తారు. ఎప్పుడూ కూడా నాది అనే కోరిక పెట్టుకోరు. అదేవిధంగా సర్వుల కోసం సేవ చేయండి. సర్వుల కళ్యాణం అనే బ్యాంక్‌లో జమ చేసుకుంటూ వెళ్ళండి. కనుక అందరు ఏవిధంగా అవుతారు? - నిష్కామ సేవాధారి. ఇప్పుడు ఎవరూ మిమ్మల్ని అడగకపోతే 2500 సం॥లు మిమ్మల్ని అడుగుతారు. ఒక జన్మకి ఎవరైనా అడగటం మరియు 2500 సం॥లు అడగటం; ఏది ఎక్కువ? అదే ఎక్కువ కదా! హద్దు యొక్క సంకల్పాలకి అతీతమై బేహద్ సేవాధారియై హృదయసింహాసనాధికారిగా, నిశ్చింతాచక్రవర్తి అయ్యి సంగమయుగం యొక్క సంతోషాలను, ఆనందాలను పొందుతూ ఉండండి. ఎప్పుడైనా ఏ సేవ అయినా ఉదాశీనం చేసిందంటే అది సేవ కాదు అని భావించండి. అయోమయం చేసేది, అలజడి చేసేది సేవ కాదు. సేవ అంటే ఎగిరింప చేసేది. సేవ నిశ్చింత చక్రవర్తిగా చేసేది. అలాంటి సేవాధారులే కదా? నిశ్చింతాచక్రవర్తులు. అలాంటి వారి వెనుక సఫలతయే స్వయంగా వస్తుంది, సఫలత వెనుక వారు పరుగుపెట్టరు. సఫలత వారు వెనుకే ఉంటుంది. బేహద్ సేవ యొక్క ప్లాన్ తయారుచేస్తున్నారు కదా! బేహద్ స్థితి ద్వారా బేహద్ సేవ సహజంగా సఫలమవుతుంది.

(డబల్ విదేశీ సోదరి, సోదరులు ఒక ప్లాన్ తయారుచేసారు. దానిలో ఆత్మలందరి నుండి కొన్ని నిమిషాలు శాంతి యొక్క దానం తీసుకోవాలని)

ఇది కూడా విశ్వానికి మహాదాని అయ్యే మంచి ప్లాన్ తయారు చేసారు కదా! కొద్ది సమయం అయినా శాంతి సంస్కారాన్ని కష్టంతో అయినా, స్నేహంతో అయినా నింపుకుంటారు కదా! కార్యక్రమం అనుసారంగా చేసినా కానీ ఆత్మలో శాంతి సంస్కారం అయితే వస్తే ఆ శాంతి స్వధర్మం అయ్యింది కదా! శాంతిసాగరుని పిల్లలు అయితే అయ్యారు, శాంతిధామ నివాసి కూడా అయ్యారు.కార్యక్రమం కారణంగా అది వచ్చినా కానీ ఆ శాంతిశక్తి వారిని ఆకర్షితం చేస్తుంది. ఒకసారి అయినా తీయటి పంచదార రుచి చూస్తే మరలా తినినా తినకపోయినా కానీ ఆ రసం అయితే మాటిమాటికీ ఆకర్షిస్తుంది కదా! అదేవిధంగా శాంతి కూడా మధుర తేనెలాంటిది. శాంతి యొక్క ఈ సంస్కారం కూడా స్వతహాగానే స్మృతి వస్తూ ఉంటుంది. అందువలన నెమ్మది


Created by Universal Document Converter

నెమ్మదిగా ఆత్మలలో శాంతి యొక్క జాగృతి రావాలి. మీరందరూ శాంతిదానమిచ్చి వారిని కూడా దానీగా చేస్తున్నారు. ఏరకంగానైనా ఆత్మలు శాంతిని అనుభవం చేసుకోవాలని మీ అందరి శుభ సంకల్పం. విశ్వశాంతి కూడా ఆత్మికశాంతిపై ఆధారపడి ఉంటుంది కదా! ప్రకృతి కూడా పురుషుని ఆధారంగా నడుస్తుంది. ఆత్మలకి శాంతి స్మృతి వచ్చినప్పుడే ప్రకృతి కూడా శాంతి అవుతుంది, వారు ఏ రకంగా చేసినా కానీ అశాంతి నుండి అయితే దూరమయ్యారు కదా! మరియు ఆ ఒక్క నిమిషం యొక్క శాంతి కూడా వారిని చాలాసమయానికి ఆకర్షితం చేస్తుంది. కనుక మంచి ప్లాన్ తయారుచేసారు. కొంచెం ఆక్సిజన్ ఇచ్చి శాంతి అనే శ్వాసని నడిపించే సాధనం ఇది. మానవజీవితానికి శాంతియే శ్వాస కానీ నేడు మూర్చితం అయిపోయారు. అశాంతిలోస్పృహ తప్పిపోయారు. ఈ సాధనం ఆక్సిజన్ వంటిది. దీని ద్వారా కొద్దిగా శ్వాసఆడటం ప్రారంభమవుతుంది. కొంతమంది శ్వాస ఆక్సిజన్ ద్వారా నడుస్తూ నడుస్తూ అలా నడిచిపోతుంది. కనుక అందరు ఉత్సాహ ఉల్లాసాలతో మొదట స్వయం మొత్తం సమయం శాంతిగృహం వలె శాంతినివ్వాలి. మీ శాంతి సంకల్పం ద్వారా వారికి కూడా సంకల్పం వస్తుంది. ఏ విధితో చేసినా కానీ మీ శాంతి వైబ్రేషన్స్ వారిని సత్యమైన విధి వైపుకి తీసుకువస్తాయి. నిరాశ ఆత్మలకి కొంచెం ఆశ యొక్క మెరుపు చూపించే సాధనం ఇది. ఎంతవరకు వీలైతే అంతవరకు మీ సంప్రదింపుల్లోకి వచ్చిన వారందరికీ రెండు మాటల్లో ఆత్మిక శాంతి, మనశ్శాంతి యొక్క పరిచయం ఇచ్చే ప్రయత్నం తప్పక చేయాలి. ఎందుకంటే ప్రతి ఒక్కరు తమ పేరుని నమోదు చేయించుకుంటారు కదా! ఉత్తరాల ద్వారా అయినా వారు సంబంధంలోకి వస్తారు కదా! జాబితాలోకి అయితే వస్తారు కదా! కనుక ఎంత వీలైతే అంత శాంతి యొక్క అర్థం ఏమిటో రెండు మాటల్లో స్పష్టం చేయడానికి ప్రయత్నించాలి. ఒక నిమిషంలో కూడా ఆత్మలో జాగృతి వస్తుంది. అర్థమైందా! ప్లాన్ మీ అందరికీ ఇష్టమే కదా! ఇంకొకరు అయితే పని నుండి తప్పించుకుంటారు, మీరయితే పని చేస్తారు. శాంతి దూతలు కనుక నలువైపుల శాంతి దూతల ధ్వని వ్యాపిస్తుంది మరియు శాంతిఫరిస్తాలు ప్రత్యక్షం అవుతారు. కానీ శాంతి అనే మాట ముందు మరోమాట కలపాలి అది విశ్వానికి సంబంధించినదిగా ఉండాలి మరియు వినగానే అది అతీతం అనిపించాలి,శాంతియాత్ర లేదా శాంతి అనే మాట ప్రపంచం వారు కూడా వాడుతున్నారు. దీని గురించి పరస్పరం ఆలోచించుకోండి, కనిపెట్టండి. తక్కువలో తక్కువ ఎంత సమయం ఈ కార్యక్రమం నడుస్తుందో అంత సమయం ఏది ఏమైనా కానీ స్వయం అశాంతి కాకూడదు, అశాంతి చేయకూడదు. శాంతిని వదలకూడదు. మొదట బ్రాహ్మణులు ఈ కంకణం కట్టుకుంటారు కదా! మొదట బ్రాహ్మణులు కంకణం కట్టుకొన్నప్పుడే ఇతరులకు కూడా కట్టగలరు. గోల్డెన్ జూబ్లీలో అందరు ఏమి సంకల్పం చేసారు? మేము సమస్య స్వరూపంగా అవ్వము, ఇదే సంకల్పం చేసారు కదా! దీనిపై మాటిమాటికీ అండర్‌లైన్ చేసుకుంటూ ఉండాలి.సమస్యగా అయ్యి మేము సమస్యా స్వరూపంగా అవ్వము అని అనరు కదా! ఈ కంకణం కట్టుకోవటం ఇష్టమే కదా! మొదట స్వయం, ఆ తర్వాత విశ్వం. స్వయం యొక్క ప్రభావం విశ్వంపై పడుతుంది. మంచిది.

సదా విశ్వకళ్యాణకారియై విశ్వ సేవకి నిమిత్తమయ్యే సేవాధారి శ్రేష్టఆత్మలకు, సదా సఫలత యొక్క జన్మ అధికారాన్ని పొందే విశేష ఆత్మలకు, సదా స్వ స్వరూపం ద్వారా సర్వులకి స్వరూపాన్ని స్మృతి ఇప్పించే సమీప ఆత్మలకు, సదా బేహద్ సేవాధారి అయ్యి ఎగిరేకళలో ఎగిరే వారికి, డబల్ లైట్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# మధువనంలో 50 మంది విదేశీ సోదరీసోదరుల యొక్క సమర్పణా సమారోహం సందర్భంగా అవ్యక్తబాప్‌దాదా యొక్క మహావాక్యాలు...... 25-2-86

ఈరోజు బాప్‌దాదా విశేషంగా శ్రేష్ఠ రోజు యొక్క విశేష స్నేహపూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈరోజు ఏ సమారోహం జరుపుకున్నారు? బాహ్య దృశ్యం సుందరంగానే ఉంది కానీ అందరి ఉత్సాహ ఉల్లాసాలు మరియు దృఢ సంకల్పం యొక్క, మనస్సు యొక్క ధ్వని మనోభిరాముడైన బాబాకి చేరుకుంది. ఈరోజుని విశేషంగా ఉత్సాహఉల్లాసాలతో నిండిన దృఢసంకల్ప సమారోహం అని అంటారు. ఎప్పటి నుండి అయితే బాబావారిగా అయ్యారో అప్పటి నుండి సంబంధం ఉంది మరియు ఉంటుంది. కానీ ఈ విశేషరోజుని విశేష రూపంగా జరుపుకున్నారు కనుక దృఢసంకల్పం చేశారా? ఏది ఏమైనా కానీ మాయా తుఫానులు వచ్చినా, ప్రజల ద్వారా రకరకాల విఘ్నాలు వచ్చినా, ప్రకృతి అలజడి దృశాలు చూపించినా, లౌకిక మరియు అలౌకిక సంబంధాలలో ఏరకమైన పరిస్థితులు వచ్చినా, మనస్సులో సంకల్పాలు తుఫాను మాదిరిగా వేగంగా వచ్చినా - ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు. ఒకే బలం, ఒకే నమ్మకం.... ఈ దృఢ సంకల్పం చేసారా? రెండు వేదికలపై కూర్చున్నారా? లేక ఒకే వేదికపై కూర్చున్నారా? 1. స్థూల వేదిక 2. దృఢ సంకల్పం అంటే దృఢత అనే వేదిక. కనుక రెండు వేదికలపై కూర్చున్నారు కదా! చాలా సుందరమైన హారాన్ని కూడా ధరించారు. కేవలం ఈ హారం ధరించారా లేక సఫలత అనే హారం కూడా ధరించారా? సఫలత మీ కంఠహారం. దృఢతయే సఫలతకి ఆధారం. ఈ స్థూలహారంతో పాటు సఫలత హారం కూడా ధరించారు. బాబా రెండు దృశ్యాలు చూస్తున్నారు. కేవలం సాకార రూపం యొక్క దృశ్యం చూడటం లేదు. కానీ సాకార దృశ్యంతో పాటు వెనువెంట ఆత్మిక స్థితి. మనస్సు యొక్క దృఢసంకల్పం మరియు సఫలత యొక్క శ్రేష్టమాల ఈ రెండు చూస్తున్నారు. రెండు మాలలు, రెండు వేదికలు చూస్తున్నారు. అందరు దృఢ సంకల్పం చేసారు. చాలా మంచిది. ఏది ఏమైనా కానీ సంబంధం నిలుపుకోవాలి. పరమాత్మ ప్రేమను సదా నిలుపుకుంటూ సఫలత పొందాలి. సఫలత మీ కంఠహారం అనేది నిశ్చితం. ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు - ఇదే దృఢసంకల్పం. ఎప్పుడైతే ఒకరే ఉంటారో అప్పుడు ఏకీరస స్థితి సహజంగా మరియు స్వతహాగా ఉంటుంది. సర్వసంబంధాలు అవినాశి త్రాడు కట్టబడింది కదా! ఒకవేళ ఒక సంబంధం తక్కువైనా కానీ అలజడి అవుతుంది. అందువలన సర్వ సంబంధాల త్రాడు కట్టబడి ఉంది. సంబంధం జోడించారు. సంకల్పం చేశారు. సర్వ సంబంధాలు ఉన్నాయా లేక ముఖ్య మూడు సంబంధాలేనా? సర్వ సంబంధాలు జోడిస్తే సర్వప్రాప్తులు లభిస్తాయి. సర్వ సంబంధాలు లేకపోతే ఏదొక ప్రాప్తి యొక్క లోటు ఉండిపోతుంది. అందరి సమారోహం అయ్యింది కదా! దృఢసంకల్పం చేయటం ద్వారా ఇక ముందు పురుషార్థంలో కూడా విశేష సహాయం లభిస్తుంది. ఈ విధి కూడా విశేషంగా ఉత్సాహ, ఉల్లాసాలని పెంచుతుంది. బాప్‌దాదా కూడా పిల్లలందరికీ దృఢ సంకల్ప సమారోహం యొక్క శుభాకాంక్షలు చెప్తున్నారు మరియు సదా అవినాశి భవ! అమరభవ! అనే వరదానాలు ఇస్తున్నారు. ఈరోజు ఆసియా గ్రూప్ కూర్చుని ఉన్నారు. ఆసియా యొక్క విశేషత ఏమిటి? విదేశీ సేవ యొక్క మొదటి గ్రూప్ జపాన్‌కు వచ్చింది. ఇది విశేషత కదా! సాకార బాబా యొక్క ప్రేరణ



Created by Universal Document Converter

ప్రకారం విశేషంగా విదేశీ సేవ యొక్క ఆహ్వానం మరియు ప్రారంభం జపాన్ నుండి అయ్యింది. కనుక స్థాపనలో ఆసియా మొదటి నెంబర్ కదా! మొదటి విదేశీ ఆహ్వానం. ఇతర ధర్మంలోని ఆత్మలు ఆహ్వానించి పిలవటం అనేది ఆసియా నుండే మొదలైంది. మరి ఆసియా ఎంత అదృష్టవంతమైనది మరియు మరియు రెండవ విశేషత - అన్నింటికంటే భారతదేశానికి ఆసియా సమీపమైనది. సమీపంగా ఉండేవారిని గారాభమైనవారు ఉంటారు. అక్కడ బాబాకి గారాభమైన పిల్లలు దాగి ఉన్నారు. ప్రతి స్థానం నుండి ఎంత మంచి మంచి రత్నాలు వచ్చారు. సంఖ్య తక్కువే కానీ విశేష ఆత్మలు(క్వాలిటీ). శ్రమ యొక్క ఫలితం మంచిగాఉంది. ఈవిధంగా నెమ్మదినెమ్మదిగా ఇప్పుడు సంఖ్య పెరుగుతుంది. అందరూ స్నేహీలు! అందరూ ప్రియమైనవారే! అందరు ఒకరికంటే ఒకరు ఎక్కువ స్నేహి. బ్రాహ్మణ పరివారం యొక్క విశేషత ఇదే. ప్రతి ఒక్కరు ఇదే అనుభవం చేసుకుంటారు - అందరికంటే నాకే ఎక్కువ స్నేహం మరియు బాబాకి కూడా నేనంటే చాలా స్నేహం, నన్నే బాబా ముందుకి తీసుకువెళ్తూ ఉంటారు అని అంటారు. అందువలనే భక్తిమార్గం వారు చాలా మంచిగా ఒక చిత్రాన్ని అర్థసహితంగా తయారుచేసారు. ప్రతి ఒక్క గోపికతో గోపీవల్లభుని చూపించారు. కేవలం ఒక్క రాధతో లేదా 8 మంది పట్టపురాణీలతోనే కాదు. ప్రతి ఒక్క గోపికతో గోపీవల్లభుని చూపించారు. దిల్వాడామందిరానికి వెళ్తారు కదా అప్పుడు ఇది నా చిత్రం, ఇది నా గది అని అనుకుంటారు కదా! అలాగే మహానృత్యమండలిలో కూడా మీ అందరి చిత్రం ఉంటుంది. దీనిని మహానృత్యం అని అంటారు ఈ మహానృత్యానికి చాలా గొప్ప మహిమ ఉంది. బాప్‌దాదాకి ప్రతి ఒక్కరిపై ఒకరికంటే ఒకరిపై ఎక్కువ ప్రేమ ఉంది. బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డ యొక్క శ్రేష్టభాగ్యాన్ని చూసి సంతోషిస్తున్నారు. ఎవరైనా కానీ కోట్లలో కొద్దిమందిలోని వారు. కోటానుకోట్ల భాగ్యవంతులు. ప్రపంచంలో ఉన్న కోట్లమంది లెక్కతో చూస్తే కొద్దిమందే కదా! జపాన్ ఎంత పెద్దది, కానీ బాబా పిల్లలు ఎంతమంది? అంటే కోట్లలో కొద్దిమందే అయ్యారు కదా! బాప్‌దాదా ప్రతి ఒక్కరి విశేషత, భాగ్యం చూస్తున్నారు. కోట్లలో కొద్దిమందే గారాభమైనవారు. బాబాకి అందరు విశేష ఆత్మలే! బాబా కొందరిని సాధారణంగా, కొందరిని విశేషంగా చూడరు. అందరు విశేషమే. ఇటువైపు ఎక్కువ వృద్ధి అవ్వాలి. ఎందుకంటే ఈవైపు డబల్ సేవ విశేషంగా ఉంది. 1.అనేకమైన ధర్మాలు మరియు ఇటువైపు సింధ్ నుండి వచ్చిన ఆత్మలు కూడా చాలామంది ఉన్నారు. వారికి చాలా మంచిగా సేవ చేయవచ్చు. వారిని సమీపంగా తీసుకువస్తే వారి సహయోగం ద్వారా మిగతా ధర్మాలవారి వరకు సహజంగా వెళ్ళవచ్చు. డబల్ సేవ ద్వారా డబల్‌వృద్ధి చేయవచ్చు. వారిలో మంచి రూపంలోనైనా లేదా వ్యతిరేక రూపంలోనైనా బీజం పడి ఉంది. పరిచయం ఉన్న కారణంగా సహజంగా సంబంధంలోకి వస్తారు. చాలా సేవ చేయవచ్చు. ఎందుకంటే సర్వాత్మలు మీ పరివారమే. బ్రాహ్మణులు అన్ని ధర్మాలల్లోకి చెదిరిపోయారు. బ్రాహ్మణులు లేని ధర్మం ఏదీ లేదు. మీరందరు అన్ని ధర్మాల నుండి వెలువడి వచ్చారు. బ్రాహ్మణ పరివారం మీ స్వంతవారిగా అనిపిస్తున్నారు కదా! ఏదో కర్మలఖాతా వలన వెళ్ళారు మరలా మీ పరివారానికి చేరుకున్నారు. ఏదోవిధంగా వచ్చి మీ సేవాభాగ్యం తీసుకోవడానికి నిమిత్తం అయ్యారు. ఇది తక్కువ భాగ్యం కాదు, చాలా శ్రేష్ట భాగ్యం. చాలా గొప్ప పుణ్యాత్ములుగా అవుతున్నారు. మహాదానులు, మహాన్ సేవాధారుల లిస్ట్‌లోకి వచ్చారు. కనుక నిమిత్తంగా అవ్వటం కూడా ఒక విశేషమైన బహుమతి. డబల్ విదేశీయులకి ఈ బహుమతి లభిస్తుంది. కొద్దిగా అనుభవం చేసుకున్నారు వెంటనే సెంటర్


Created by Universal Document Converter

స్థాపన చేయడానికి నిమిత్తమైపోయారు. చివర్లో వచ్చినా వేగంగా వెళ్ళటం ఇది కూడా విశేష బహుమతి. సేవ చేయడం ద్వారా ఎక్కువమందికి ఇదే స్మృతి ఉంటుంది - నిమిత్తంగా అయిన మేము ఏది చేస్తామో ఎలా నడుస్తామో అది చూసి ఇతరులు చేస్తారని. ఈరకంగా ధ్యాస రెండురెట్లు అయిపోతుంది. రెండురెట్లు ధ్యాసతో రెండురెట్లు సహాయం లభిస్తుంది. అర్ధమైందా? డబల్ విదేశీయులకి డబల్ సహాయం లభిస్తుంది. ఇప్పుడు అన్నివైపుల భూమి మంచిగా అయిపోయింది. దున్నిన తర్వాత భూమి మంచిగా అవుతుంది కదా! అప్పుడు ఫలాలు కూడా మంచిగా మరియు సహజంగా వస్తాయి. మంచిది. ఆసియా యొక్క పెద్ద మైక్ యొక్క ధ్వని భారతదేశానికి త్వరగా వ్యాపిస్తుంది. అందువలన ఇలాంటి మైక్‌ని తయారుచేయండి.

## ఆత్మికసేన - కల్పకల్పము విజయాలు...... 27-2-86

అవ్యక్త బాప్‌దాదా ఆఫ్రికా గ్రూప్‌తో మాట్లాడుతున్నారు :-

ఆత్మిక శక్తి సేన, పాండవసేన, ఆత్మిక సేన సదా విజయం యొక్క నిశ్చయం మరియు నషాలో ఉంటున్నారు కదా! ఇతర ఏ సేన అయినా యుద్ధం చేస్తుంటే విజయానికి గ్యారంటీ ఉండదు. విజయం నిశ్చితం అనే నిశ్చయం ఉండదు. కానీ ఆత్మిక సేన, శక్తి సేన అయిన మీరు - మేము కేవలం ఇప్పుడే విజయీలం కాదు, కల్పకల్పం విజయీ ఆత్మలం అనే నిశ్చయం యొక్క నషాలో ఉంటారు. కల్పపూర్వపు మీ విజయానికి స్మృతిచిహ్నా కథలను భక్తిమార్గంలో వింటూ వచ్చారు. పాండవుల విజయం యొక్క కథను ఇప్పుడు కూడా వింటున్నారు మరియు మీ విజయం యొక్క చిత్రాలను ఇప్పుడు కూడా చూస్తున్నారు. భక్తిలో కేవలం అహింసకి బదులు హింసారూపంలో చూపించేశారు. ఆత్మిక సేనకి బదులు శారీరక సేనని చూపించారు. మీ విజయం యొక్క మహిమని ఇప్పుడు కూడా భక్తుల ద్వారా విని సంతోషిస్తున్నారు. ప్రభు ప్రీతిబుద్ధి విజయంతి - విపరీత బుద్ధి వినశ్యంతి అనే మహిమ కూడా ఉంది. కల్పపూర్వపు మీ మహిమ ఎంత ప్రసిద్ధమైనది! విజయం నిశ్చితం అయిపోయిన కారణంగా నిశ్చయబుద్ధి విజయీ ఆత్మలు. కనుకనే మాలని కూడా విజయీ మాల అని అంటారు. కనుక నిశ్చయం మరియు నషా రెండూ ఉన్నాయి కదా! ఒకవేళ ఎవరైనా అడిగితే నిశ్చయంతో చెప్తారు విజయం లభించే ఉందని. విజయం లభిస్తుందో లేదో తెలియదు అనే సంకల్పం స్వప్నంలో కూడా రాలేదు. విజయం లభించే ఉంది. గత కల్పం తెలుసు మరియు భవిష్యత్తు కూడా తెలుసు. త్రికాలదర్శియై ఆ నషాతోనే చెప్తున్నారు. అందరు పక్కా కదా! ఒకవేళ ఎవరైనా ఇంకోసారి ఆలోచించండి, చూడండి అని అంటే ఏమంటారు? అనేకసార్లు చూశాము, ఏదైనా కొత్త విషయం అయితే చూడాలి, ఆలోచించాలి కానీ ఇదయితే అనేకసార్లు జరిగింది, ఇప్పుడు తిరిగి జరుగుతుందని చెప్తారు కదా! ఇలాంటి నిశ్చయబుద్ధి జ్ఞాని యోగి ఆత్మలు కదా!

ఈరోజు ఆఫ్రికా గ్రూపు వారి అవకాశం. ఇప్పుడు అయితే అందరు మధువన నివాసీయులే; శాశ్వత చిరునామా అయితే మధువనం కదా! అది సేవాస్థానం, సేవాస్థానం మీ ఆఫీస్, మధువనం మీ ఇల్లు. సేవ కోసం ఆఫ్రికా, ఉత్తరప్రదేశ్ ...ఇలా నలువైపులకి వెళ్ళారు. ధర్మం మార్చుకున్నారు,


Created by Universal Document Converter

దేశం మార్చుకున్నారు కానీ సేవ కొరకే వెళ్ళారు. ఏ ఇల్లు స్మృతి వస్తుంది? మధువనమా లేక పరంధామమా? సేవాస్థానంలో సేవ చేస్తూ కూడా సదా మధువనం మరియు మురళి ఇవే స్మృతి ఉంటాయి కదా! ఆఫ్రికాకి కూడా సేవార్థమే వెళ్ళారు కదా? సేవ జ్ఞానగంగలుగా చేసింది. జ్ఞానగంగలలో జ్ఞానస్నానం చేసి ఈరోజుకి ఎంతమంది పావనంగా అయ్యారు. పిల్లలు అనేక స్థానాలలో సేవ చేయటం చూసి బాప్‌దాదా అనుకుంటున్నారు - సేవ కోసం ఎలాంటి స్థానాలకి వెళ్ళి నిర్భయులై చాలా సంలగ్నతతో ఉన్నారు. ఆఫ్రికా ప్రజల వాతావరణం, వారి ఆహారవిహారాలు ఎలా ఉంటాయి, అయినప్పటికీ సేవ కారణంగా ఉన్నారు. సేవ ద్వారా బలం లభిస్తూ ఉంటుంది. ఎప్పుడూ భయపడటం లేదు కదా. అధికారిక ఆహ్వానం అనేది మొదట ఇక్కడి నుండే లభించింది. విదేశీ సేవ కోసం ఆహ్వానం లభించటం వలన ఇలాంటి దేశాల్లోకి వచ్చారు. ఆహ్వానాల ద్వారా సేవ అనేది ఇక్కడి నుండే ప్రారంభమైంది, ఇదే పునాది. సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాల ప్రత్యక్షఫలం ఇక్కడి పిల్లలే చూపించారు. ఆ నిమిత్తమైనవారు బలిహారం అవ్వటం ద్వారా దాగి ఉన్న ఎంతమంది రత్నాలు వెలువడ్డారు. ఇప్పుడైతే చాలా వృద్ధి అయిపోయింది. వారు దాగిపోయారు మరియు మీరు ప్రత్యక్షం అయిపోయారు. ఆహ్వానం కారణంగా మొదటి నెంబరు వచ్చింది. కనుక ఆఫ్రికా వారిని బాప్‌దాదా అవకాశం తీసుకునేవారు అని అంటారు. ఆ స్థానంలో అవకాశాలు ఉంటాయి కానీ వాతావరణం అశుద్ధంగా ఉంటుంది. అశుద్ధ వాతావరణంలో వృద్ధి అవుతున్నారు. అందువలనే అవకాశం తీసుకునేవారు అని అంటున్నాను.

శక్తిసేన మరియు పాండవసేన ఇద్దరూ శక్తిశాలియే. ఎక్కువమంది భారతీయులు కానీ భారతదేశానికి దూరం అయిపోయారు అయినప్పటికీ కూడా మీ అధికారాన్ని వదల్లేరు కదా! అక్కడ కూడా బాబా యొక్క పరిచయం లభించింది. బాబా వారిగా అయిపోయారు. నైరోబీలో అయితే శ్రమ ఏమీ లేదు. తప్పిపోయిన వారు సహజంగానే బాబా దగ్గరకి చేరుకున్నారు. గుజరాత్ వారికి విశేషమైన సంస్కారం ఇది. అందరు కలిసి గర్బా నృత్యం చేస్తారు. ఇది వారి విధానం. ఒంటరిగా చేయరు అందరు కలిసి చేస్తారు చిన్నవారైనా, లావుగా ఉన్నవారైనా అందరు కలిసి గర్బా నృత్యం తప్పక చేస్తారు. ఇది సంఘటనకి గుర్తు. సేవలో కూడా గుజరాత్ వారు సంఘటనగా ఉంటారు. ఒకరు వస్తే పదిమందిని తీసుకువస్తారు. వారిలో ఈ సంఘటన విధానం బావుంది. అందువలన త్వరగా వృద్ధి జరుగుతుంది. సేవ యొక్క వృద్ధి మరియు విస్తారం కూడా అవుతుంది. ఇలాంటి స్థానాలలో శాంతిశక్తిని ఇవ్వాలి, భయానికి బదులు సంతోషం ఇవ్వాలి - ఇదే శ్రేష్ఠ సేవ. అటువంటి స్థానాలలో ఇది అవసరం. విశ్వకళ్యాణకారులు కనుక విశ్వంలో నలువైపుల సేవ పెరుగుతుంది మరియు నిమిత్తంగా అవ్వాల్సిందే. ఏ మూల అయినా మిగిలిపోతే నిందిస్తారు. మంచిది, ధైర్యం ఉన్న పిల్లలకి బాబా సహాయం చేస్తారు. సహయోగులు కూడా అక్కడి నుండే వచ్చి సేవ చేస్తున్నారు. ఇది కూడా సహయోగం అయ్యింది కదా! స్వయం మేల్కోవటం చాలా మంచిది. మేల్కొని మరలా మేల్కొల్పటానికి నిమిత్తమయ్యారు ఇది డబల్ లాభం కదా! చాలామంది సహయోగులు అక్కడివారే. ఈ విశేషత చాలా బావుంది. విదేశీసేవలో అయితే ఎక్కువమంది అక్కడి నుండే వచ్చి అక్కడి సేవకే నిమిత్తమవుతారు. విదేశీయులు భారతదేశానికి సహయోగులను ఇవ్వలేదు కానీ భారతదేశంవారు విదేశానికి ఇచ్చారు. భారతదేశం కూడా చాలా పెద్దది. వేర్వేరు జోన్స్ ఉన్నాయి. భారతదేశాన్నే స్వర్గంగా చేయాలి. విదేశాలైతే విహారస్థానాలుగా అయిపోతాయి.


Created by Universal Document Converter

అందరు ఎవరెడీ కదా! ఈరోజు ఎవరిని ఎక్కడికి పంపించినా కానీ ఎవరెడీ కదా! ధైర్యం పెట్టుకుంటే సహాయం కూడా లభిస్తుంది. తప్పకుండా ఎవరెడీగా ఉండాలి. అలాంటి సమయం వచ్చినప్పుడు తప్పకుండా ఆజ్ఞ ఇవ్వవలసే ఉంటుంది. బాబా ద్వారా ఆజ్ఞ లభించి తీరుతుంది. కానీ ఎప్పుడు ఆజ్ఞ ఇస్తారో ఆ తేదీ చెప్పరు. తేదీ చెప్తే అందరు మొదటి నెంబరులో పాస్ అయిపోతారు. ఆ తేదీకి అకస్మాత్తు అనే ఒకే ఒక ప్రశ్న వస్తుంది. ఎవరెడీయేనా? ఇక్కడే ఉండిపోండి అంటే ఇల్లుపిల్లలు జ్ఞాపకం వస్తారా? సుఖసాధనాలైతే అక్కడ ఉన్నాయి కానీ స్వర్గం అయితే ఇక్కడే తయారవ్వాలి. కనుక సదా ఎవరెడీగా ఉండాలి. ఇదే బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత. మీ బుద్ధి లైన్ స్పష్టంగా ఉండాలి. సేవ కొరకు నిమిత్తమాత్రంగా బాబా స్థానం ఇచ్చారు. కనుక నిమిత్తంగా అయ్యి సేవలో ఉపస్థితులై ఉండాలి. ఆ తర్వాత బాబా ఆజ్ఞ లభిస్తే ఏదీ ఆలోచించుకునే అవసరం ఉండకూడదు. ఆజ్ఞ ప్రకారం మంచిగా సేవ చేస్తున్నారు. అందువలన అతీతులు మరియు బాబాకి ప్రియులు. ఆఫ్రికా వారు మంచిగా వృద్ధి చేశారు. వి.ఐ.పి. సేవ కూడా మంచిగా జరుగుతుంది. ప్రభుత్వంతో కూడా మంచి సంబంధం ఉంది. అన్ని రకాల వర్గాల ఆత్మలని ఏదో ఒక సమయంలో సంప్రదింపుల్లోకి తీసుకువస్తున్నారు. ఇది కూడా విశేషత. ఈరోజు సంప్రదింపుల్లోకి వచ్చిన వారు రేపు సంబంధంలోకి వస్తారు. వారిని మేల్కొల్పుతూ ఉండాలి. లేకపోతే కొద్దిగా కళ్ళు తెరిచి మరలా నిద్రపోతారు. కుంభకర్ణులు కదా! నిద్ర యొక్క నషా ఉంటే చాలు, తినటం త్రాగటం కూడా మర్చిపోతారు. ఇలాంటి వారే కుంభకర్ణులు. అలాగే అని అంటారు, తర్వాత వస్తాము, అది చేస్తాము, ఇది చేస్తాం అంటారు మరలా అడిగితే మర్చిపోయాము అంటారు. అందువలన మాటిమాటికీ మేల్కొల్పవలసి ఉంటుంది. గుజరాతీయులు బాబావారిగా అవ్వడంలో మరియు తనువు మనస్సు ధనాలు మరియు స్వయాన్ని సేవలో ఉపయోగించడంలో మంచి నెంబరు తీసుకున్నారు. సహజంగానే సహయోగి అయిపోతారు. ఇది కూడా భాగ్యం. గుజరాతీయుల సంఖ్య కూడా ఎక్కువ ఉంది. బాబావారిగా అయ్యే లాటరీ ఏమీ తక్కువైనది కాదు.

ప్రతీ చోట ఎవరొకరు బాబా యొక్క తప్పిపోయిన రత్నాలు ఉన్నారు. ఎక్కడ పాదం పెట్టినా ఎవరొకరు వస్తారు. నిశ్చింతగా నిర్భయంగా అయ్యి సేవలో సంలగ్నతతో ముందుకి వెళ్తున్నారు కనుక కోటానుకోట్ల సహాయం కూడా లభిస్తుంది. ఉన్నతమైనవారి నుండి పిలుపు కూడా ఇక్కడి నుండే ప్రారంభమైంది. వారికి సేవాఖాతా జమ అయ్యింది కదా! అలా జమ అయిన ఖాతా వారిని ఏదొక సమయంలో ఆకర్షించి తీసుకువస్తుంది. అందరు మొదటి నెంబర్ తీవ్రపురుషార్థులు అవకాశం తీసుకునేవారు కదా! సంబంధం నిలుపుకోవటంలో మొదటి నెంబరు, సేవలో ఉదాహరణగా అవ్వటంలో మొదటి నెంబరు, ఇక అన్నింటిలను మొదటి నెంబర్ అవ్వాల్సిందే. అందరి ధైర్యాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అనేక ఆత్మలకి బాబా సహాయాన్ని ఇప్పించడానికి నిమిత్తమయ్యారు. మంచి పరివారంలోని పరివారం. పరివారాన్ని చూసి బాబా పుష్పగుచ్ఛం అంటారు. ఈ విశేషత కూడా మంచిది. వాస్తవానికి అయితే అన్నీ బ్రాహ్మణుల స్థానాలే. ఎవరైనా నైరోబీ వెళ్ళినా, ఎక్కడికి వెళ్ళినా మా సెంటర్, బాబా సెంటర్ అని అంటారు. మా పరివారం అంటారు. ఎంత అదృష్టవంతులు అయిపోయారు. బాప్‌దాదా ప్రతీ రత్నాన్ని చూసి సంతోషిస్తారు. ఏ స్థానానికి చెందిన వారైనా కానీ బాబాకి పిల్లలే. అందువలన ప్రతీ బ్రాహ్మణాత్మలు అతి ప్రియమైనవారు. విశేషమైనవారు. ఒకరికంటే ఒకరు ప్రియంగా అనిపిస్తారు. మంచిది.


Created by Universal Document Converter

# పవిత్ర హంస యొక్క బుద్ధి, వృత్తి, దృష్టి మరియు మాటలు ....1-3-86

పతితపావనుడైన బాబా తన యొక్క హోలీహంస పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా పవిత్రహంసల యొక్క సభని చూస్తున్నారు. ఇది సాధారణ సభ కాదు. కానీ ఆత్మిక పవిత్ర హంసల సభ. బాప్‌దాదా ప్రతి ఒక్క పవిత్ర హంసని చూస్తున్నారు - అందరు ఎంత వరకు పవిత్ర హంసలుగా అయ్యారని. హంస యొక్క విశేషత మీకు బాగా తెలుసు! అన్నింటికంటే మొదట హంస బుద్ధి అంటే సదా ప్రతి ఆత్మ పట్ల శ్రేష్టంగా మరియు శుభంగా ఆలోచించేవారు. పవిత్ర హంస అంటే రాళ్ళు మరియు రత్నాలని మంచిగా పరిశీలించేవారు మరియు రత్నాలను ధారణ చేసేవారు. మొదట ప్రతీ ఆత్మ యొక్క భావాన్ని పరిశీలించేవారు మరియు ఆ తర్వాత ధారణ చేసేవారు. ఎప్పుడూ కూడా బుద్ధిలో ఏ ఆత్మ పట్ల అశుభ లేదా సాధారణ భావం ధారణ చేసేవారు కాదు. సదా శుభ భావం మరియు శుభ భావన ధారణ చేయాలి. భావం తెలుసుకోవటం ద్వారా ఎప్పుడూ ఎవరి యొక్క సాధారణ స్వభావం లేదా వ్యర్ధ స్వభావం యొక్క ప్రభావం పడదు. శుభ భావం మరియు శుభ భావన దీనినే భావస్వభావం అని అంటారు. ఏదైతే వ్యర్ధం ఉందో దానిని మార్చుకోవాలి. బాప్‌దాదా ఈవిధంగా హంసబుద్ధిగా ఎంతవరుకు అయ్యారని చూస్తున్నారు. అదేవిధంగా హంస వృత్తి అంటే సదా ప్రతి ఆత్మ పట్ల శ్రేష్ట కళ్యాణవృత్తి ఉండాలి. ప్రతి ఆత్మ యొక్క అకళ్యాణ విషయాలు చూస్తూ వింటూ కూడా అకళ్యాణాన్ని కళ్యాణ వృత్తి ద్వారా మార్చుకోవాలి. దీనినే పవిత్ర హంస వృత్తి అని అంటారు. మీ కళ్యాణ వృత్తి ద్వారా ఇతరులను కూడా మార్చగలరు. వారి అకళ్యాణ వృత్తిని మీ కళ్యాణ వృత్తి ద్వారా మార్చటమే పవిత్ర హంస యొక్క కర్తవ్యం. అదేవిధంగా దృష్టిలో సదా ప్రతీ ఆత్మ పట్ల శ్రేష్ట శుద్ధ స్నేహ దృష్టి ఉండాలి. వారు ఏవిధంగా ఉన్నా కానీ మీ వైపు నుండి అందరి పట్ల ఆత్మిక స్నేహదృష్టిని ధారణ చేయాలి. దీనినే పవిత్ర హంస యొక్క దృష్టి అంటారు. అదేవిధంగా మాట గురించి కూడా ఇంతకు ముందు చెప్పాను కదా! చెడు మాటలు అనేవి వేరేవిషయం, బ్రాహ్మణులకి అవి అయితే మారిపోయాయి. కానీ వ్యర్ధ మాటలను కూడా పవిత్ర హంస యొక్క మాటలు అని అనరు. ఎవరి నోటి నుండి వ్యర్ధ మాటలు రావో వారినే పవిత్రహంసముఖి అని అంటారు. నోరు కూడా పవిత్రహంస నోరు వలె అవ్వాలి. పవిత్రహంస యొక్క బుద్ధి, వృత్తి, దృష్టి మరియు మాటలు ఇవి ఎప్పుడైతే పవిత్రంగా అంటే శ్రేష్టంగా అయిపోతాయో అప్పుడు సదా పవిత్రహంస యొక్క స్థితి ప్రత్యక్ష ప్రభావం కనిపిస్తుంది. కనుక అందరు పరిశీలించుకోండి - ఎంతవరకు పవిత్ర హంసగా నడుస్తూ తిరుగుతూ ఉన్నానని. ఎందుకంటే స్వ ఉన్నతి యొక్క సమయం ఎక్కువ లేదు. అందువలన మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి మరియు పరివర్తన చేస్కోండి.

ఈ సమయం యొక్క పరివర్తనే చాలాకాలం స్వర్ణిమ ప్రపంచానికి అధికారిగా అవుతారు. ఈ సైగ బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చేశారు. అందరికీ స్వయంపై రెండురెట్లు ధ్యాస ఉంది. కొద్ది సమయం ధ్యాస ఉంది కానీ చాలాకాలం యొక్క ధ్యాసకి ఫలస్వరూపంగా శ్రేష్ట ప్రాప్తి లభిస్తుంది. కనుక మిగిలి ఉన్న ఈ కొద్ది సమయం చాలా అమూల్యమైనది.కేవలం ఏదైతే బాబా చెప్పారో అది ధారణ చేయాలి శ్రమ కూడా లేదు. మరియు ధారణ చేయటం ద్వారా స్వతహాగానే ప్రత్యక్షంలోకి వస్తుంది. పవిత్ర హంస యొక్క పనియే ధారణ చేయటం. ఇలాంటి పవిత్ర హంసల



Created by Universal Document Converter

సభ కదా ఇది. జ్ఞాన స్వరూపులు అయిపోయారు. వ్యర్థం మరియు సాధారణత గురించి బాగా తెలుసు. తెలిసిన తర్వాత స్వతహాగానే కర్మలోకి వస్తుంది కదా. మామూలుగా కూడా సాధారణ భాషలో అంటారు కదా - ఇప్పుడు నాకు అర్థమయ్యిందని. అప్పుడిక చేయకుండా ఉండలేరు కనుక మొదట సాధారణం లేదా వ్యర్థం ఏమిటి అని పరిశీలించుకోండి. ఎప్పుడైనా కానీ వ్యర్థాన్ని లేదా సాధారణతని శ్రేష్టంగా భావించటం లేదు కదా! అందువలన మొదట ముఖ్యమైనది - పవిత్ర హంస యొక్క బుద్ధి. దీని ద్వారా స్వతహాగానే పరిశీలించే బుద్ధి వస్తుంది. ఎందుకంటే వ్యర్థ సంకల్పాలు లేదా వ్యర్థంగా సమయం ఎందుకు పోతుందంటే ఇది సత్యమా లేక అసత్యమా అనే పరిశీలించలేనప్పుడు. వ్యర్థాన్ని లేదా అసత్యాన్ని సత్యంగా భావిస్తున్నారు. అప్పుడు సమయం ఎక్కువగా వ్యర్థం అయిపోతుంది. అది వ్యర్థం కానీ నేను సమర్థాన్ని సత్యాన్ని ఆలోచిస్తున్నాను అని అనుకుంటారు. నేను ఏదైతే చెప్పానో అదే సత్యం అంటారు. దీనిలో పరిశీలనా శక్తి లేని కారణంగా మనోశక్తి, సమయశక్తి, వాక్కు శక్తి అన్నీ వ్యర్థంగా పోతున్నాయి. మరియు ఇతరుల నుండి శ్రమ తీసుకున్న బరువు కూడా పెరుగుతుంది. కారణం ఏమిటి? ఎందుకంటే పవిత్ర హంస బుద్ధిగా అవ్వలేదు. కనుక బాప్‌దాదా పవిత్ర హంసలకి మరలా ఇదే సైగ చేస్తున్నారు - తప్పుకి తప్పు చేయకండి, ఇది తప్పు అని ఆలోచించకండి, తప్పుని ఎలా సరి చేయాలో ఆలోచించండి. దీనినే కళ్యాణం యొక్క భావన అని అంటారు. శ్రేష్ట భావం శుభ భావన ద్వారా మీ వ్యర్థ భావస్వభావాలుగ మరియు ఇతరుల భావస్వభావాలను పరివర్తన చేయటంలో విజయం పొందుతారు. అర్థమైందా! మొదట స్వయంపై విజయం ఆ తర్వాత సర్వులపై విజయం, ఆ తర్వాత ప్రకృతిపై విజయీ అవుతారు. ఈ మూడు విజయాలు మిమ్మల్ని విజయీమాలలో మణులుగా చేస్తాయి. ప్రకృతి అనే మాటలో; వాయుమండలం, తరంగాలు లేదా ప్రకృతి యొక్క స్థూల సమస్యలు అన్నీ వస్తాయి. కనుక మూడింటిపై విజయీ అయ్యారా? దీని ఆధారంగానే విజయీమాలలో మీ నెంబరు చూసుకోగలరు. అందువలన వైజయంతీ మాల అని పేరు పెట్టబడింది అయితే అందరు విజయీలేనా? మంచిది.

ఈరోజు ఆస్ట్రేలియా వారి అవకాశం. ఆస్ట్రేలియా వారికి మధువనం నుండి కూడా స్వర్ణిమ అవకాశధారులు అయ్యే అవకాశం లభిస్తుంది. ఎందుకంటే అందరినీ ముందు పెట్టే అవకాశం ఇస్తున్నారు. ఇది విశేషత. ఇతరులకి ముందు ఉండే అవకాశం ఇవ్వటం అంటే మీరు అవకాశదారులు అవ్వటం. అవకాశం ఇచ్చే వారిని మరియు అవకాశం తీసుకునేవారిని ఇద్దరినీ కూడా చాన్సలర్ అనే అంటారు. బాప్‌దాదా సదా ప్రతీ బిడ్డ యొక్క విశేషతనే చూస్తారు మరియు వర్ణన చేస్తారు. ఆస్ట్రేలియాలో పాండవులకి సేవాఅవకాశం విశేషంగా లభించింది. ఎక్కువ సేవాకేంద్రాలను పాండవులే నడిపిస్తారు. శక్తులు పాండవులకి అవకాశం ఇచ్చారు. ముందు ఉంచేవారు ఎప్పుడూ ముందే ఉంటారు. ఇది కూడా శక్తుల యొక్క విశాలత. కానీ పాండవులు తమని తాము నిమిత్తంగా భావించి ముందుకి వెళ్తున్నారు కదా! సేవలో నిమిత్తభావమే సేవా సఫలతకి ఆధారం. బాప్‌దాదా మూడు మాటలు చెప్తారు కదా! సాకార బాబా ద్వారా కూడా అంతిమంలో మూడు మాటలు చెప్పారు - నిరాకారి నిర్వికారి మరియు నిరహంకారి. నిమిత్త భావం ద్వారా ఈ మూడు విశేషతలు స్వతహాగానే వస్తాయి. నిమిత్త భావం లేకపోతే ఈ మూడు విశేషతల అనుభవం అవ్వవు. నిమిత్తభావం అనేది అనేక రకాల నాది - నేను అనే భావాలను


Created by Universal Document Converter

స్వతహాగానే సమాప్తి చేసేస్తుంది. నాది నేను అనేది ఉండదు. ఈ లోపం కారణంగానే స్థితిలో అలజడి వస్తుంది. సేవలో కూడా శ్రమ చేయవలసి వస్తుంది. మరియు మీ ఎగిరేకళ యొక్క స్థితిలో కూడా శ్రమించవలసి ఉంటుంది. నిమిత్తం అంటే నిమిత్తంగా చేసినవారు సదా స్మృతిలో ఉండాలి. కనుక ఈ విశేషత ద్వారా సదా సేవను వృద్ధి చేస్తూ ముందుకి వెళ్తున్నారు కదా! సేవ విస్తారం అవ్వటం కూడా సేవా సఫలతకి గుర్తు. ఇప్పుడు అచంచలల స్థిరమైన స్థితి యొక్క అనుభవీ అయిపోయారు? అర్ధమైందా? ఆస్ట్రేలియా అంటే కొంచెం అదనం. అది ఇతరులలో లేదు. ఇంటి నుండే ఉద్ధరణ ప్రారంభించాలి అనే కార్యాన్ని మంచిగా చేశారు. కుమారీ కుమారులకు మంచి కళ్యాణం జరుగుతుంది. ఈ జీవితంలో మీ జీవితం గురించి శ్రేష్ఠ నిర్ణయం తీసుకోవాలి. మీ జీవితం తయారుచేసుకుంటే సదా శ్రేష్ఠంగా అయిపోయినట్లే. తప్పుడు మెట్లు ఎక్కడం నుండి రక్షించబడ్డారు. బాప్‌దాదా సంతోషిస్తారు, ఒక దీపం నుండి అనేక దీపాలు వెలిగి దీపాలహారాన్ని తయారుచేస్తున్నారు. ఉత్సాహ ఉల్లాసాలు మంచిగా ఉన్నాయి. సేవలో బిజీగా ఉండటం ద్వారా మంచిగా ఉన్నతి చేసుకుంటున్నారు. 1. నిమిత్త భావం గురించి చెప్పాను. 2. ఎవరైతే సేవకి నిమిత్తం అవుతారో వారి స్వ ఉన్నతి మరియు సేవా ఉన్నతి కొరకు ఒక విశేష స్లోగన్ రక్షణకి సాధనం - నిమిత్తమైన మేము ఏది చేస్తామో మమ్మల్ని చూసి అందరూ అదే చేస్తారు. ఎందుకంటే సేవకి నిమిత్తమవ్వటం అంటే వేదికపైకి రావటం. పాత్రధారి వేదికపైకి వచ్చినప్పుడు ఎంత ధ్యాసతో ఉంటారు! అలాగే సేవకి నిమిత్తమవ్వటం అంటే వేదికపై పాత్ర అభినయించటం. వేదిక వైపు అందరి దృష్టి ఉంటుంది. ఎవరు ఎంత హీరో పాత్రధారిగా ఉంటారో వారిపై ఎక్కువమంది దృష్టి ఉంటుంది. కనుక ఈ స్లోగన్ రక్షణకి సాధనం. దీని ద్వారా స్వతహాగానే ఎగిరేకళని అనుభవం చేసుకుంటారు. సేవాకేంద్రంలో ఉంటున్నా, ఎక్కడ ఉండి సేవ చేస్తున్నా అందరూ సేవాధారులే. కొంతమంది తమ నిమిత్త స్థానాలలో ఉంటూ సేవకి అవకాశం తీసుకుంటారు. వారు కూడా సేవా వేదికపై ఉన్నారు. మీ సమయాన్ని సేవకి తప్ప వ్యర్థంగా పోగొట్టుకోకూడదు. సేవకి కూడా ఎంతో ఖాతా జమ అవుతుంది. సత్యమైన మనస్సుతో సేవ చేసేవారు తమ ఖాతాని చాలా మంచిగా జమ చేసుకుంటున్నారు. బాప్‌దాదా దగ్గర ప్రతీ బిడ్డ యొక్క ఆది నుండి అంతిమం వరకు గల ఖాతా ఉంటుంది. మరియు స్వతహాగానే దానిలో జమ అయిపోతూ ఉంటుంది. ఒకొక్కరి ఖాతా వ్రాయనక్కర్లేదు. లెక్కలఖాతా వ్రాసే వారి దగ్గర చాలా ఫైల్స్ ఉంటాయి. కానీ బాప్‌దాదా దగ్గర స్థూల ఫైల్స్ ఉండవు. ఒక సెకనులో ప్రతీ ఒక్కరి ఆది నుండి ఇప్పటి వరకు రిజిష్టర్ ప్రత్యక్షం అయిపోతుంది. స్వతహాగానే జమ అయిపోతూ ఉంటుంది. మమ్మల్ని ఎవరూ చూడటం లేదు, ఎవరికీ తెలియదు అని ఎప్పుడూ అనుకోకండి. బాప్‌దాదా దగ్గర అయితే ఎవరు ఏవిధంగా ఉన్నారో, ఎంత చేస్తున్నారో మరియు ఏ స్థితితో చేస్తున్నారో అన్నీ జమ అయిపోతాయి. ఫైల్ లేదు కానీ అదే ఫైనల్. ఆస్ట్రేలియాలో శక్తులు బాబావారిగా అవ్వటంలో, బాబాని గ్రహించి బాబాతో స్నేహం నిలుపుకోవటంలో ధైర్యం మంచిగా చూపించారు. అలజడి అనే పొరపాటు జరుగుతుంది కానీ అది కొన్ని స్థానాల వలన లేదా పూర్తిగా పాత జీవితం యొక్క సంస్కారం వలన అలజడి వస్తుంది. దానిని కూడా దాటి స్నేహ బంధనలో ముందుకి వెళ్తూ ఉన్నారు అందువలన బాప్‌దాదా శక్తుల యొక్క ధైర్యానికి శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఒకే బలం ఒకే నమ్మకం ముందుకి తీసుకువెళ్తుంది. శక్తుల యొక్క ధైర్యం మరియు పాండవుల సేవా ఉల్లాసం రెండు రెక్కలు గట్టిగా

Created by Universal Document Converter

అయిపోయాయి. సేవాక్షేత్రంలో పాండవులు కూడా మహావీరులై ముందుకు వెళ్తున్నారు. అలజడులను దాటటంలో తెలివైనవారు. అందరి చిత్రాలు అవే. దీనికి గుర్తుగానే పాండవులని లావుగా, ఎత్తుగా, బలంగా ఉన్నట్లు చూపిస్తారు. ఎందుకంటే స్థితి ఆవిధంగా ఉన్నతంగా గట్టిగా ఉంది. అందువలననే పాండవులని ఉన్నతంగా బలమైనవారిగా చూపించారు. ఆస్ట్రేలియా వారు చాలా దయాహృదయులు కూడా. భ్రమించే ఆత్మలపై దయాహృదయులై సేవలో ముందుకు వెళ్తున్నారు. వారు ఎప్పుడూ సేవ లేకుండా ఉండరు. బాప్‌దాదా పిల్లలు ముందుకి వెళ్ళే విశేషత గురించి సదా సంతోషిస్తారు. ప్రతీ బిడ్డ యొక్క ఉత్సాహ ఉల్లాసాల గురించి బాప్‌దాదాకి సంతోషంగా ఉంటుంది. ప్రతీ ఒక్కరు శ్రేష్ఠ లక్ష్యంతో ఎలా ముందుకి వెళ్తున్నారో మరియు తీసుకువెళ్తున్నారో అని సంతోషిస్తున్నారు. బాప్‌దాదా సదా విశేషతనే చూస్తారు. ప్రతీ ఒక్కరు ఒకరికంటే ఒకరు ప్రియమనిపిస్తారు. మీరు కూడా ఒకరినొకరు ఈ శ్రేష్ఠవిధితో చూస్తున్నారు కదా! ఎవరిని చూసినా కానీ ఒకరి కంటే ఒకరు ప్రియంగా అనిపించాలి. ఎందుకంటే తప్పిపోయి 5 వేల సంవత్సరాల తరువాత మరలా కలుసుకున్నారంటే ఎంత ప్రియమనిపిస్తారు! బాబాపై ప్రేమకి గుర్తు - బ్రాహ్మణాత్మలు అందరు ప్రియంగా అనిపించటం. ప్రతీ ఒక్క బ్రాహ్మణాత్మ ప్రియంగా అనిపించటం అంటే బాబాపై ప్రేమ ఉన్నట్లు. మాలలో ఒకరికొకరి సంబంధంలోకి బ్రాహ్మణులే వస్తారు కదా. బాబా అయితే విశ్రాంతిగా చూస్తూ ఉంటారు. కనుక బాబాపై ప్రేమ యొక్క గుర్తుని సదా అనుభవం చేసుకోండి. అందరూ బాబాకి ప్రియం అయితే మాకు కూడా ప్రియమే. మంచిది!

## సర్వ శ్రేష్ఠ క్రొత్త రచనకు పునాది - నిస్వార్థ స్నేహం ...4-3-86

సర్వ స్నేహి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన శ్రేష్ఠాత్మల రచన చూసి సంతోషిస్తున్నారు. ఈ శ్రేష్ఠ లేదా క్రొత్త రచన విశ్వమంతటిలో సర్వశ్రేష్ఠమైనది మరియు చాలా ప్రియమైనది ఎందుకంటే ఇది పవిత్ర ఆత్మల యొక్క రచన. పవిత్రాత్మ అయిన కారణంగా ఇప్పుడు బాప్‌దాదాకి ప్రియమైనవారు మరియు మీ రాజ్యంలో అందరికి ప్రియమైనవారిగా అవుతారు. ద్వాపరయుగంలో భక్తులకి ప్రియమైన దేవాత్మలుగా అవుతారు. ఈ సమయంలో పరమాత్మకి ప్రియమైన బ్రాహ్మణాత్మలు మరియు సత్య, త్రేతాయుగాల్లో రాజ్యాధికారి, పరమ శ్రేష్ఠ దైవీ ఆత్మలు మరియు ద్వాపరయుగం నుండి ఇప్పుడు కలియుగం వరకు పూజ్య ఆత్మలుగా అవుతున్నారు. మూడింటిలో శ్రేష్ఠమైనది ఈ సమయంలో పరమాత్మకి ప్రియమైన బ్రాహ్మణుల నుండి ఫరిస్తా ఆత్మలుగా అవ్వటం. ఈ సమయం యొక్క శ్రేష్ఠత కారణంగానే కల్పమంతా శ్రేష్ఠంగా ఉంటున్నారు. ఈ అంతిమ జన్మలో కూడా శ్రేష్ఠ ఆత్మలైన మిమ్మల్ని భక్తులు ఎంతగా ఆహ్వానం చేస్తున్నారో చూస్తున్నారు. ఎంత ప్రేమతో పిలుస్తున్నారు. జడచిత్రాలని తెలిసినప్పటికీ కూడా శ్రేష్ఠాత్మలైన మీకు భావన ద్వారా పూజ చేస్తున్నారు, నైవేధ్యం పెడుతున్నారు, హారతి ఇస్తున్నారు. డబల్ విదేశీయులు మా చిత్రాలకు పూజ జరుగుతుందని భావిస్తున్నారా? భారతదేశంలోనే బాబా యొక్క కర్తవ్యం నడిచింది అందువలనే బాబాతో పాటు మీ చిత్రం కూడా భారతదేశంలోనే ఉంది. మందిరాలు కూడా ఎక్కువగా భారతదేశంలోనే


Created by Universal Document Converter

తయారుచేస్తారు. మేమే పూజ్యాత్మలం అనే సంతోషం ఉంటుంది కదా! సేవ కొరకు నలువైపుల విశ్వంలో అనేక చోట్లకి వెళ్ళారు. కొంతమంది అమెరికా, కొంతమంది ఆఫ్రికా వెళ్ళారు కానీ ఎందువలన వెళ్ళారు? ఈ సమయంలో సేవ యొక్క సంస్కారం, స్నేహం యొక్క సంస్కారం ఉంది. సేవ యొక్క విశేషతయే స్నేహం. ఎప్పటి వరకు అయితే జ్ఞానంతో పాటు ఆత్మిక స్నేహం యొక్క అనుభూతి ఉండదో అంతవరకు జ్ఞానం ఎవరూ వినరు.

డబల్ విదేశీయులైన మీరందరు బాబావారిగా అయ్యారంటే మీ అందరి పునాది ఏమిటి? బాబా యొక్క స్నేహం, పరివారం యొక్క స్నేహం, మనస్పూర్వకమైన స్నేహం, నిస్వార్ధ స్నేహం. ఈ స్నేహమే శ్రేష్ఠ ఆత్మగా తయారుచేసింది కనుక సేవ యొక్క మొదటి సఫలతా స్వరూపం స్నేహం. స్నేహంతో బాబా వారిగా అయిపోతే ఏ జ్ఞానం యొక్క వాక్యం అయినా సహజంగా, స్పష్టంగా తెలుస్తుంది. ఎవరైతే స్నేహంలో ఉండరో వారు కేవలం జ్ఞానాన్ని ధారణ చేసి ముందుకి వెళ్ళటంలో సమయం తీసుకుంటారు మరియు శ్రమ పడతారు కూడా. ఎందుకంటే వారి ఆలోచనలు ఎందుకు? ఏమిటి? ఎలా? అనే వాటిలో ఉంటాయి. స్నేహంలో లవలీనం అయిపోతే బాబా యొక్క ప్రతీ మాట స్నేహంగా అనిపిస్తుంది. ప్రశ్నలు సమాప్తి అయిపోతాయి. బాబా స్నేహం యొక్క ఆకర్షణ కారణంగా ప్రశ్న వేసినా అది అర్ధం చేసుకోవడానికి వేస్తారు. ఎవరైతే ప్రేమలో లీనమైపోతారో ఎవరిపై ప్రేమ ఉంటుందో వారు ఏమి మాట్లాడినా వారికి ఆ ప్రేమయే కనిపిస్తుంది కనుక సేవకి ముఖ్య ఆధారం స్నేహం. బాబా కూడా సదా పిల్లలని స్నేహంతో జ్ఞాపకం చేస్తారు. స్నేహంతో పిలుస్తున్నారు. స్నేహంతోనే సర్వ సమస్యలు దాటిస్తున్నారు. కనుక ఈశ్వరీయ జన్మ యొక్క, బ్రాహ్మణ జన్మ యొక్క పునాదియే స్నేహం. స్నేహం పునాదిగా ఉన్న వారికి ఎప్పుడు కూడా ఏ విషయం కష్టంగా అనిపించదు. స్నేహం కారణంగా ఉత్సాహ, ఉల్లాసాలలో ఉంటారు. బాబా శ్రీమతం ఏదైతే ఉందో అది మనం చేయాలి. చూస్తాము, చేస్తాము అంటే ఇది స్నేహి ఆత్మల లక్షణం కాదు. బాబా నాకోసం చెప్పారు, నేను చేయాలి ఇది స్నేహి, ప్రేయసి ఆత్మల స్థితి. స్నేహి ఆత్మలు అలజడితో ఉండరు. సదా బాబా మరియు నేను... మూడవవారు ఎవరూ లేరు. ఎలాగైతే బాబా ఉన్నతోన్నతమైనవారో అదేవిధంగా స్నేహి ఆత్మలు కూడా విశాల హృదయంతో ఉంటారు. చిన్న హృదయం ఉన్నవారు చిన్న చిన్న విషయాలలో అయోమయం అయిపోతారు. చిన్న విషయం కూడా పెద్దదిగా అయిపోతుంది. విశాల హృదయం ఉన్నవారికి పెద్ద విషయం చిన్నది అయిపోతుంది. డబల్ విదేశీయులందరు విశాల హృదయం ఉన్నవారు కదా! బాప్‌దాదా డబల్ విదేశీ పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఎంతో దూరదూరాల నుండి దీపపు పురుగులు దీపానికి బలి అయ్యేటందుకు చేరుకున్నాయి.పక్కా దీపపు పురుగులు.


Created by Universal Document Converter

# శివరాత్రి రోజున అవ్యక్త బాప్‌దాదా యొక్క మధుర మహావాక్యాలు..... 7-3-86

భోళానాధుడైన (అమాయకుడైన) శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు జ్ఞానదాత, భాగ్యవిధాత, సర్వశక్తుల యొక్క వరదాత, సర్వఖజానాలతో నిండుగా చేసే భోళానాధుడైన బాబా తన యొక్క అతి స్నేహి, సదా సహయోగి, సమీప పిల్లలని కలుసుకోవటానికి వచ్చారు. ఈ కలయికయే సదాకాలికంగా పండుగ జరుపుకోవడానికి స్మృతిచిహ్నం అయ్యింది. రకరకాల పేర్లతో అనేక సమయాలలో పండుగలు జరుపుతున్నారు. ఇవన్నీ ఈ సమయంలో బాబా మరియు పిల్లల యొక్క మధురమైన కలయిక, ఉత్సాహంతో నిండిన కలయికకు గుర్తుగానే భవిష్యత్తులో పండుగరూపంలో తయారవుతుంది. ఈ సమయంలో శ్రేష్టాత్మలైన మీరు ప్రతిరోజు, ప్రతి సెకను సదా సంతోషంలో ఉండే సెకనులు లేక సమయం. ఈ చిన్న సంగమయుగం యొక్క అలౌకిక జీవితం, అలౌకిక ప్రాప్తులు, అలౌకిక అనుభవాలు ద్వాపరయుగం నుండి భక్తులు రకరకాల పేర్లతో స్మృతిచిహ్నంగా తయారుచేసారు. మీ ఒక జన్మ యొక్క ఈ జీవితం 63 జన్మలకి స్మృతి సాధనంగా అవుతుంది. మీరు ఇంత గొప్ప ఆత్మలు! ఈ సమయంలో అన్నింటికంటే అద్భుతమైన విషయం ఏమిటంటే- ప్రత్యక్షంగా కూడా జరుపుకుంటున్నారు మరియు నిమిత్తంగా ఆ స్మృతి చిహ్నాన్ని కూడా జరుపుకుంటున్నారు. చైతన్య స్థితి మరియు చిత్రం కూడా వెనువెంటే ఉంటుంది.

5000 సం॥ల క్రితం ప్రతి ఒక్కరు ఏమేమి పొందారు? ఎలా అయ్యారు? ఏవిధంగా అయ్యారు? ఇలా మీ ఈ 5000 సం॥ల పూర్తి స్మృతిచిహ్న చిత్రం మరియు జీవత పత్రం అందరు స్పష్టంగా తెలుసుకున్నారా? వింటున్నారు మరియు మా జీవితం యొక్క కథలే వర్ణన చేస్తున్నారు, మహిమ చేస్తున్నారు, పూజ చేస్తున్నారు అని చూసి సంతోష పడుతున్నారా? డబుల్ విదేశీయులు మీ స్మృతిచిహ్న చిత్రం చూసుకున్నారు కదా! చిత్రాలను చూసి ఇది నా చిత్రం అని అనుభవం చేసుకుంటున్నారా? స్వతహా మీ చిత్రాన్ని అయితే తయారు చేయలేరు. అందువలన భావనాపూర్వకంగా ఏదైతే ప్రేరణ వచ్చిందో అది చిత్రంలా తయారుచేసారు. ఈరోజు మీరు కూడా శివరాత్రి జరుపుకుంటున్నారు. ప్రత్యక్షంగా శివజయంతి అయితే రోజూ జరుపుకుంటూనే ఉంటారు ఎందుకంటే సంగమయుగమే అవతరణ యుగం, శ్రేష్టకర్తవ్యం,శ్రేష్ట చరిత్రను తయారు చేసుకునే చేసే యుగం కానీ బేహద్ యుగం మధ్యలో ఈ స్మృతిచిహ్నం రోజు కూడా జరుపుకుంటున్నారు. మీరందరు జరుపుకోవటం అంటే కలయిక జరుపుకోవటం మరియు వారు జరుపుకోవటం అంటే ఆహ్వానం చేయటం. వారిది పిలుపు మరియు మీది పొందటం. వారు రమ్మని పిలుస్తున్నారు మరియు మీరు వచ్చేసారు, లభించారు అని అంటున్నారు. స్మృతిచిహ్నం మరియు ప్రత్యక్షం రెండింటిలో ఎంత తేడా ఉంది? రాత్రికి పగలకు ఉన్నంత తేడా ఉంది. వాస్తవానికి ఇది భోళానాధుడైన బాబా యొక్క రోజు. భోళానాధుడు అనగా లెక్క లేకుండా లెక్కలేనంత ఇచ్చేవారు ఎంత చేసుకుంటే అంతే పొందుతారు,ఎవరు చేసుకుంటే వారు పొందుతారు అనే ఈ లెక్క ఉంది కానీ బాబాని భోళానాధుడు అని ఎందుకు అంటారు? ఎందుకంటే ఈ సమయంలో ఇవ్వటంలో ఇంత మరియు అంత అని లెక్క చెప్పటం లేదు. ఒకటికి కోటాను కోట్లు

Created by Universal Document Converter

పొందే లెక్క. కనుక లెక్కలేనంత అయ్యింది కదా! ఎక్కడ ఒకటి, ఎక్కడ కోట్లు. కోట్లు అనేదే చివరి పదం కనుకనే కోట్లు అని చెప్తున్నారు. లెక్కలేనంత ఖజానా ఇచ్చే భోళాబండారీ రోజుని ఈ రోజు స్మృతిచిహ్నంగా జరుపుకుంటున్నారు. మీకు ఎంత ఖజానా లభించిందంటే ఇప్పుడు అయితే నిండుగానే ఉన్నారు కానీ 21 జన్మలు, 21 తరాలు నిండుగా ఉంటారు.

ఇన్ని జన్మలకు గ్యారంటీ ఎవరు ఇవ్వలేరు. ఎవరు ఎంత పెద్ద దాత అయినా కానీ అనేక జన్మలు నిండు బండారీగా ఉండే గ్యారంటీ ఇవ్వలేరు. కనుక బాబా భోళానాధుడే కదా? జ్ఞానసాగరుడు అయినప్పటికీ భోళాగా అవుతున్నారు ....అందువలనే భోళానాధుడు అని అంటారు. అలాగే లెక్కలుపెట్టటంలో ఒక్కొక్క సంకల్పం యొక్క లెక్క తెలుసు తెలిసిప్పటికీ కూడా ఇవ్వటంలో భోళానాధుడుగానే ఉంటారు. మరి మీరందరు భోళానాథ్ బాబాకి భోళా పిల్లలు కదా! ఒక వైపు భోళానాధుడు అంటున్నారు మరియు రెండవ వైపు నిండు బండారీ అని అంటారు. స్మృతిచిహ్నం కూడా ఎంత మంచిగా తయారుచేస్తున్నారు! జరువుకునే వారికి తెలియదు కానీ మీరు తెలుసుకుంటున్నారు. సంగమయుగం యొక్క చదువులో ముఖ్యంగా నాలుగు సబ్జక్టులు ఉన్నాయి, ఈ నాలుగు సబ్జక్టులకే స్మృతి దినోత్సవం జరుపుతున్నారు.ఎలా జరుపుతున్నారు? మొదట కూడా చెప్పాను కదా – విశేషంగా ఈ రోజు బిందువు మరియు బిందువులకి కూడా మహత్వం ఉంటుంది. బిందువు అంటే ఈ సమయంలో స్మృతి అంటే యోగం యొక్క సబ్జక్ట్‌కి గుర్తు. యోగంలో బిందు స్థితిలోనే స్థితులవుతున్నారు కదా! బిందువు యోగానికి గుర్తు మరియు బిందువులు – జ్ఞానం యొక్క రకరకాల బిందువులకు గుర్తు. జ్ఞానం యొక్క సబ్జక్ట్‌కి గుర్తుగా బిందువుల రూపంలో చూపించారు. ధారణకి గుర్తుగా ఈరోజు విశేషంగా వ్రతం పెట్టుకుంటారు. ధారణలో కూడా మీరు ధృడ సంకల్పం చేస్తున్నారు. సహనశీలంగా లేక అంతర్ముఖీగా తప్పకుండా అయ్యి చూపిస్తాము అనే వ్రతం పెట్టుకుంటున్నారు. ఈ వ్రతం ధారణ చేస్తున్నారు కదా! ఈ వ్రతం ధారణకి గుర్తు మరియు సేవకి గుర్తు జాగరణ. ఎవరిని మేల్కొల్పడానికి సేవ చేస్తున్నారు? అజ్ఞాన నిద్రనుండి మేల్కొల్పాలి, జాగరణ చేయించాలి, జాగృతి ఇప్పించాలి – ఇదే మీ సేవ. కనుక ఈ జాగరణ సేవకి గుర్తు. నాలుగు సబ్జక్టులు వచ్చాయి కదా! కానీ వారు స్థూలరూపంలో రూపు రేఖను మార్చేసారు. గుహ్య రహస్యాలను ధారణ చేసే దివ్యబుద్ధి లేదు. భక్తుల బుద్ధి లోతైన బుద్ధిగా ఉండదు. భక్తుల బుద్ధిని బాప్‌దాదా స్థూలబుద్ధి అంటారు. బ్రహ్మాబాబా యొక్క మాట విన్నారు కదా! భక్తుల బుద్ధి లోతైన దానిని గ్రహించలేదు అందువలన స్థూలరూపం, సాధారణ రూపం ఇచ్చారు. అయినప్పటికీ భక్తులను చూసి బాబా సంతోషపడతారు ఎందుకు? మోసం నుంచి రక్షించుకున్నారు కదా! మోసపోవడం కంటే భక్తులుగా అవ్వటం మంచిదే! సత్యమైన భక్తులు మోసపోరు. వారు సదా భావన కలిగినవారిగా ఉంటారు మరియు సదా సత్యమైన భక్తుల గుర్తు – వారు ఏ సంకల్పం చేస్తారో దానిలో దృఢత ఉంటుంది. అందువలన భక్తులంటే కూడా బాబాకి స్నేహం.మీ స్మృతిచిహ్నం ద్వాపరయుగం నుండి నడుస్తూ వస్తుంది మరియు ఈరోజు ఏవిధంగానైతే మీరు సంగమయుగంలో మాటిమాటికి సమర్పణ సమారోహం జరుపుకుంటున్నారు. వేర్వేరుగా కూడా జరుపుకుంటున్నారు. అయితే వారు స్వయం సమర్పణ అవ్వటం లేదు కానీ మేకని బలి చేస్తున్నారు. బాప్‌దాదా నవ్వుతూ చెప్తున్నారు – నేను, నాది సమర్పణ చేయడమే బలి అవ్వటం. ఇలా సమర్పణ అయ్యి సంపూర్ణంగా అవ్వండి, బాబా సమానంగా అవ్వండి. బ్రహ్మాబాబా

Created by Universal Document Converter

మొదట ఏమి అడుగు వేశారు? నేను మరియు నాది అనే సమర్పణా సమారోహం జరుపుకున్నారు. ఏవిషయంలో అయినా "నేను" అనే మాటకు బదులు సాధారణ భాషలో కూడా "బాబా" అనే మాట వినిపించేది. నేను అనే మాట వచ్చేది కాదు.

నేను చేస్తున్నాను అనేవారు కాదు,బాబా చేయిస్తున్నారు, బాబా నడిపిస్తున్నారు అనేవారు. నేను చెప్తున్నాను అనేవారు కాదు. బాబా చెప్తున్నారు అనేవారు. హద్దులో వ్యక్తి, వైభవంతో తగుల్పాటే నాది అనే భావన. ఈ నాది మరియు నేను అనేది సమర్పణ చేయటమే బలి అవ్వటం. బలి అవ్వటం అంటే మహాబలి అవ్వటం. ఇదే సమర్పణకు గుర్తు. భక్తులు చాలా మంచిగా తయారుచేసారు కదా! భక్తులకి మీరు మనస్సుతో శుభాష్ చెప్తున్నారు కదా! వారు మీ భక్తులే కదా! వీరు మా భక్తులే అనే భావన వస్తుందా లేక బాప్‌దాదా భక్తులు అని భావిస్తున్నారా? బాబా భక్తులు కూడా మరియు మీ భక్తులు కూడా. మా రాజ్యం రానున్నది అని అంటారు కదా! సింహాసనంపై అయితే లక్ష్మీ,నారాయణులు ఒకరే కూర్చుంటారు. ఒకే సమయంలో ఒకే సింహాసనం ఉంటుంది కదా! కానీ మీరందరు ఏమంటారు? అర్ధకల్పం మా రాజ్యం ఉంది అని అంటారు కదా! లక్ష్మీ,నారాయణుల రాజ్యం అని అనరు కదా! మా రాజ్యం అని అంటారు కదా! అదేవిధంగా బాబా భక్తులు మీ భక్తులు కూడా! మనం ఏమి చేస్తున్నాము మరియు మన భక్తులు ఏమి చేస్తున్నారు అని సాక్షిగా అయ్యి చూస్తే చాలా మజా వస్తుంది. ప్రత్యక్షస్థితి ఏమిటి మరియు స్మృతిచిహ్నం ఏమిటి! అని. ఏదో ఒక రూపంలో భారతదేశంలో లేక ప్రతీ దేశంలో ఉత్సాహం యొక్క అల వ్యాపింప చేయడానికి పండుగలు తయారుచేసారు ఈ విషయంలో బాప్‌దాదా భక్తులను చూసి సంతోష పడుతున్నారు. రెండు రోజులైనా లేక ఒకరోజు అయినా కానీ ఉత్సాహం యొక్క అల వ్యాపిస్తుంది కదా! అందువలనే పండగ అని అంటారు. అల్పకాలికంగా అయినా విశేషరూపంలో బాబా వైపు ఎక్కువ మందికి ధ్యాస వెళ్తుంది కదా! శివరాత్రి యొక్క మహత్యం విన్నారు కదా! ఇది రోజు యొక్క మహత్యం కానీ మీరు ఏమి చేయాలి? విశేషమైన రోజు విశేషంగా ఏమి చేస్తారు? జెండా ఎగురవేస్తారు. పిక్‌నిక్ చేసుకుంటారు, పాటలు పాడతారు, నాట్యం చేస్తారు.అంతే, ఇదే చేస్తారా! జరుపుకోవటం మంచిదే! మజా చేసుకోవడానికే వచ్చారు. ఈ రోజుల్లో వ్రతం కూడా తీసుకుంటున్నారు, మరలా వదిలి పెట్టేస్తున్నారు. భక్తిలో కొంతమంది సదాకాలికంగా వ్రతం పెట్టుకుంటారు. కొద్దిమందిలో ధైర్యం లేక ఒక నెల, ఒక రోజు, కొద్ది సమయం వ్రతం పెట్టుకుంటారు, మరలా వదిలేస్తారు. మీరైతే ఈవిధంగా చేయటంలేదు కదా! మధువనంలో అయితే భూమిపై పాదం లేదు, విదేశాలలోకి వెళ్ళినప్పుడు భూమిపైకి వస్తారా? లేక పైనే ఉంటారా? సదా పై నుండి క్రిందికి వచ్చి కర్మ చేస్తారా లేక క్రిందే ఉండి కర్మ చేస్తారా? పైన ఉండటం అంటే ఉన్నతస్థితిలో ఉండటం, ఉన్నతమైనస్థితిలో స్థితులై ఏదైనా సాధారణ కర్మ చేయటం అంటే క్రిందకి రావటం కానీ సాధారణ కర్మ చేస్తూ కూడా స్థితి పైన అంటే చాలా ఉన్నతంగా ఉండాలి. బాబా సాధారణ తనువు ఆధారంగా తీసుకుంటారు కదా! సాధారణ కర్మే చేస్తారు, మీరు ఎలా మాట్లాడతారో అలాగే మాట్లాడుతారు,అలాగే నడుస్తారు. తనువు కూడా సాధారణమైనదే,కర్మ కూడా సాధారనమైనదే కానీ సాధారణ కర్మ చేస్తూ కూడా స్థితి ఉన్నతంగా ఉంటుంది అలాగే మనస్థితి కూడా సదా ఉన్నతంగా ఉండాలి. ఈరోజుని అవతరణ రోజు అంటారు కదా! అదేవిధంగా రోజూ అమృతవేళ నిద్రతో కాదు శాంతిధామం నుండి కర్మ చేయడానికి


Created by Universal Document Converter

అవతరించాను అనే సంకల్పం చేయండి మరియు రాత్రి కర్మ అయిపోయిన తర్వాత శాంతిధామం వెళ్ళిపోండి. అవతారం శ్రేష్ట కర్మ చేయడానికే అవతరిస్తుంది. దీనిని జన్మ అనరు, అవతరణ అంటారు. ఉన్నతస్థితి నుండి క్రిందకి రావటం - ఇదే అవతరణ. ఈ విధమైన స్థితిలో ఉంటూ కర్మ చేయడం ద్వారా సాధారణ కర్మ కూడా అలౌకిక కర్మలోకి మారిపోతుంది. ఇతరులు కూడా భోజనం తింటున్నారు మరియు మీరు కూడా భోజనం తింటున్నారు కానీ వారు భోజనం తింటున్నాము అంటారు మీరు బ్రహ్మాభోజనం తింటున్నాము అంటారు. తేడా ఉంది కదా! మీరు నడుస్తున్నారు. కానీ మీరు ఫరిస్తా నడవడిక నడుస్తున్నారు. డబల్‌లైట్ స్థితిలో నడుస్తున్నారు. కనుక అలౌకిక నడవడిక, అలౌకిక కర్మ అయ్యింది కదా! కనుక కేవలం ఈ రోజే అవతరణ రోజు కాదు కానీ సంగమయుగమే అవతరణ రోజు.

ఈరోజు నలువైపుల నుండి బాప్‌దాదాతో పాటు వెనువెంట అందరికి శుభాకాంక్షలు వస్తున్నాయి. బాప్‌దాదా పిల్లలందరికీ శుభాకాంక్షలకు బదులుగా లెక్కలేనన్ని శుభాకాంక్షలు ఇస్తున్నారు. పిల్లలందరికీ మొదట బాబాని గ్రహించే విశేషతకి శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాబా వారాసత్వానికి అధికారి అయ్యే శుభాకాంక్షలు, సదా శ్రేష్ట వజ్రతుల్య బ్రాహ్మణ జీవితం యొక్క శుభాకాంక్షలు, సదా బాబా సమానంగా అలసిపోని, బేహద్ సేవాధారి అయ్యే శుభాకాంక్షలు. సదా బాబా సమానంగా ఫరిస్తా నుండి దేవతగా అయ్యే దృఢ సంకల్పం మరియు శ్రేష్ట కర్మకి శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ విధంగా చాలా ఉన్నాయి. ప్రతి అడుగులో శుభాకాంక్షలు. ప్రతి ఘడియకి శుభాకాంక్షలు. ప్రతి సంకల్పానికి శుభాకాంక్షలు. మీరు బాప్‌దాదాకి శుభాకాంక్షలు ఇస్తున్నారు కానీ బాప్‌దాదా మొదట 'మీరు' అంటున్నారు. ఒకవేళ పిల్లలు లేకపోతే తండ్రి అని ఎవరిని అంటారు? పిల్లలే తండ్రిని తండ్రి అంటారు. అందువలనే మొదట పిల్లలకు శుభాకాంక్షలు. అప్పుడు బాబా అంటారు, నేను తండ్రిని అని శుభాకాంక్షలు స్వీకరిస్తారు. మీరు పుట్టినరోజున "హేపీ బర్త్ డే టూ యూ".... అని పాట పాడతారు కదా! బాప్‌దాదా కూడా "హేపీ బర్త్‌డే టూ యూ".... అని చెప్తున్నారు. పిల్లలు బాబాకి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు, బాబా పిల్లలకి ఇచ్చారు. ఇలా శుభాకాంక్షలతోనే పాలింపబడుతున్నారు. మీ అందరి పాలన ఏమిటి? బాబా యొక్క మరియు పరివారం యొక్క శుభాకాంక్షలతోనే పాలింపబడుతున్నారు. శుభాకాంక్షలతోనే నాట్యం చేస్తున్నారు, పాడుతున్నారు, పాలింపబడుతున్నారు, ఎగురుతున్నారు. ఈ పాలన చాలా అద్భుతమైనది. ఒకరికొకరు ప్రతి సెకను ఏమి ఇచ్చుకుంటున్నారు? శుభాకాంక్షలు ఇదే పాలన యొక్క విధి. ఎవరు ఏవిధంగా ఉన్నా అది బాప్‌దాదాకి కూడా తెలుసు. మరియు మీకు కూడా తెలుసు కానీ అందరు నెంబర్‌వారీగా ఉంటారు. ఒకవేళ నెంబర్‌వారీగా కాకపోతే సత్యయుగంలో తక్కువలో తక్కువ లక్షన్నర సింహాసనాలు తయారుచేయాలి. అందువలనే నెంబర్‌వారీ గానే ఉండాలి. ఇప్పుడు లక్షన్నర వరకు సంఖ్య చేరుకుంది కదా! కనుక ఇన్ని సింహాసనాలు తయారుచేయాల్సి ఉంటుంది కానీ ఒక్కరే తయారవ్వాలి. మిగిలినవారు సహయోగులుగా, ఉన్నత కుటుంబీకులుగా అవుతారు. ముఖ్యంగా విశ్వమహారాజు ఒక్కరే అవుతారు కదా! తోడుగా రాజ్యం చేసేవారిని లక్ష్మీ,నారాయణులు అనరు. నెంబర్ కూడా మారిపోయింది. మొదటి నెంబర్ వారు మొదట లక్ష్మీనారాయణులు మరలా రెండవ నెంబర్ లక్ష్మీ,నారాయణులు మారిపోతారు కదా! ఉన్నత కుటుంబం వారు మరియు రాజ్య సహయోగులు వీరు పెరుగుతారు. ఉన్నత కుటుంబీకులని


Created by Universal Document Converter

కూడా రాజ్యాధికారి అంటారు కదా! నెంబర్‌వారీగా ఉండాలి కానీ ఎప్పుడైనా ఎవరినైనా మీరు అసత్యంగా భావిస్తే, వారు మంచి కర్మ చేయటం లేదు అని అనిపిస్తే అసత్యాన్ని సత్యంగా చేసే సిద్ధి చేసే విధి లేక యథార్థకర్మ చేయనివారికి యథార్థకర్మ నేర్పించే విధి - వారికి ఎప్పుడూ మీరు అసత్యం అని స్పష్టంగా చెప్పకూడదు.ఇలా చెప్పటం ద్వారా వారు ఎప్పుడూ మారరు. అగ్నిని ఆర్పడానికి అగ్ని వెలిగించరు. చల్లని నీరు వేస్తారు. అందువలన వారికి మొదటే మీరు అసత్యం, అసత్యం అని చెప్తే వారు ఇంకా బలహీనమైపోతారు. మొదట వారికి మంచిది, మంచిది అని చెప్తూ ఉంటే సహనం వస్తుంది.మొదట నీరు వేయండి, తర్వాత అగ్ని ఎందుకు అంటుకుందో చెప్పండి. మొదటే మీరు ఇలా ఉన్నారు, ఇలా చేసారు, ఇలా చేసారు అని చెప్పకండి. మొదట చల్లని నీరు వేయండి. తర్వాత వారే అగ్ని వెలగడానికి కారణం ఏమిటి? అగ్ని ఆర్పడానికి సాధనం ఏమిటి? అనేది అనుభవం చేసుకుంటారు. ఒకవేళ చెడ్డవారిని మీరు చెడ్డవారు అని చెప్పడం అంటే అగ్నిపై నూనె వేసినట్లు. అందువలన చాలా మంచిది, చాలా మంచిది అంటూ తర్వాత వారికి ఏది చెప్పినా వినే, ధారణ చేసే ధైర్యం వస్తుంది. అందువలన చాలా మంచిది, చాలా మంచిది ఇవే శుభాకాంక్షలు. బాప్‌దాదా కూడా ఎప్పుడూ ఎవ్వరికీ మీరు అసత్యం అని చెప్పరు, సత్యం ఏమిటి, అసత్యం ఏమిటి అనేది మురళీలో చెప్తారు. కానీ ఒకవేళ ఎవరైనా ఎదురుగా వచ్చి నేను అసత్యమా అని అడిగితే మీరు చాలా సత్యం అని చెప్తారు. ఎందుకంటే ఆ సమయంలో వారికి ధైర్యం ఉండదు. రోగి చనిపోతున్నప్పుడు చివరి శ్వాసలో అయినా వైద్యుడిని నేను చనిపోతున్నానా అని అడిగితే చనిపోతున్నావు అని చెప్పరు. ఎందుకంటే ఆ సమయంలో ధైర్యం ఉండదు. ఎవరి మనస్సు అయినా బలహీనంగా ఉంటే ఒకవేళ మీరు ఆ సమయంలో అలాంటి విషయాలు చెప్తే గుండె ఆగిపోతుంది అంటే పురుషార్థంలో పరివర్తన చేసుకునే శక్తి రాదు. సంగమయుగం అంటేనే శుభాకాంక్షలతో వృద్ధి పొందే యుగం. ఈ శుభాకాంక్షలే శ్రేష్టపాలన. అందువలన మీ శుభాకాంక్షల పాలనకి స్మృతిచిహ్నంగానే దేవీ - దేవతల రోజుని పండుగరోజు అంటారు. దీపావళి వచ్చినా, శివరాత్రి వచ్చినా ఈరోజు పండుగ అని అంటారు. ఏ రోజు ఉత్సవం వచ్చినా దానిని పండుగ అంటారు. మీ విశాలహృదయానికి గుర్తుగానే వారు ఆ రోజుని పండుగ రోజు అని అంటారు. ఒకరి కొకరు శుభాకాంక్షలు ఇచ్చుకోవడమే విశాలహృదయం. అర్థమైందా! అలా అని అసత్యాన్ని అసత్యంగా భావించకుండా ఉండటం కాదు, కానీ ధైర్యం పెట్టుకోండి, సలహా ఇవ్వండి కానీ సమయాన్ని చూడాలి కదా! చనిపోతున్న వారిని మీరు చనిపోండి, చనిపోండి .... అంటే ఏమౌతుంది? సమయాన్ని చూడండి మరియు వారి ధైర్యాన్ని చూడండి. చాలా మంచిది, చాలా మంచిది అనటం ద్వారా ధైర్యం వస్తుంది. కానీ మనస్సుతో చెప్పండి! బయటికి చేప్తే వారు నాకే ఇలా చెప్తున్నారు అనుకుంటారు. ఇది భావనా విషయం. మనస్సులో దయాభావం ఉంటే వారికి కూడా దయాభావంగా అనిపిస్తుం అందువలన సదా శుభాకాంక్షలు ఇస్తూ ఉండండి, శుబాకాంక్షలు తీసుకుంటూ ఉండండి.ఈ శుభాకాంక్షలే వరదానం. ఈ రోజు శివుని ఖజానా నిండుగా ఉంటుందని మహిమ చేస్తారు. ఇది కేవలం బాబా మహిమయే కాదు మీ మహిమ కూడా! సదా బండారా నిండుగా ఉండాలి. దాత పిల్లలు దాతగా ఇస్తూ వెళ్ళండి. భక్తులు అంటే తీసుకునేవారు మరియు మీరు ఇచ్చే దేవత అని చెప్పాను కదా దాత అంటే ఇచ్చేవారు. ఎవరికైనా ఏదైనా ఇచ్చి అప్పుడు వారి నుండి ఏదైనా తీసుకున్నా వారికి ఫీలింగ్ రాదు, అప్పుడు


Created by Universal Document Converter

వారు దేనినైనా అంగీకరిస్తారు కానీ మొదట వారికి ఇవ్వండి. ధైర్యం ఇవ్వండి. ఉత్సాహం ఇప్పించండి, సంతోషాన్ని ఇప్పించండి అప్పుడు వారు ఏది అంగీకరించమన్నా అది అంగీకరిస్తారు. అర్థమైందా! రోజూ పండుగ జరుపుకుంటూ ఉండండి. రోజూ బాబాతో కలయిక జరుపుకోవడమే పండుగ జరుపుకోవటం. మంచిది.

నలువైపుల ఉన్న పిల్లలకు, సంగమయుగం యొక్క ప్రతి రోజు అవతరణ దినోత్సవం యొక్క అవినాశి శుభాకాంక్షలు. సదా బాబా సమానంగా దాత మరియు వరదాత అయ్యి ప్రతి ఆత్మని నిండుగా చేసేవారికి, మాస్టర్ భోళానాథ్ పిల్లలకు, సదా స్మృతిలో ఉంటూ ప్రతి కర్మను స్మృతిచిహ్నంగా చేసుకునే పిల్లలకు సదా స్వ ఉన్నతి మరియు సేవ యొక్క ఉన్నతిలో ఉత్సాహ, ఉల్లాసాలతో ముందుకి వెళ్ళే శ్రేష్ట పిల్లలకు, విశేషంగా ఈరోజు స్మృతిచిహ్నం అయిన శివజయంతి నుండి బ్రహ్మణ జయంతి, వజ్రతుల్య జయంతి, సదా సర్వులను సుఖీగా, సంపన్నంగా చేసే జయంతి యొక్క శుభాకాంక్షలు మరియు ప్రియస్మృతులు మరియు నమస్తే.

## నిశ్చింత చక్రవర్తులుగా అయ్యే యుక్తి..... 10-3-86

చింత నుండి ముక్తి చేసే శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా నిశ్చింతా చక్రవర్తుల యొక్క సభ చూస్తున్నారు. ఈ రాజ్యసభ మొత్తం కల్పంలో విచిత్ర సభ. చక్రవర్తులు చాలామంది ఉన్నారు, కానీ నిశ్చింత చక్రవర్తుల ఈ విచిత్ర సభ ఈ సంగమయుగంలోనే ఉంటుంది. ఈ నిశ్చింత చక్రవర్తుల సభ సత్యయుగీ రాజ్య సభ కంటే కూడా శ్రేష్టమైనది. ఎందుకంటే అక్కడ చింత మరియు సంతోషం రెండింటి తేడా యొక్క జ్ఞానం ప్రత్యక్షంగా ఉండదు. చింత అనే మాటే తెలియదు. కానీ ఇప్పుడు మొత్తం ప్రపంచం ఏదో ఒక చింతతో ఉంది. ఉదయం లేస్తూనే స్వయం కుటుంబం యొక్క , కార్య వ్యవహారాల యొక్క, మిత్ర సంబంధీకుల యొక్క ఇలా ఏదో చింత ఉంటుంది కానీ మీరందరు అమృతవేళ నుండి నిశ్చింత చక్రవర్తులుగా అయ్యి రోజు ప్రారంభిస్తున్నారు మరియు నిశ్చింత చక్రవర్తులుగా అయ్యి ప్రతి కార్యం చేస్తున్నారు. నిశ్చింత చక్రవర్తిగా అయ్యి విశ్రాంతిగా నిద్రపోవటంలేదు. ఈవిధమైన నిశ్చింతా చక్రవర్తి అయ్యారు. ఈ విధంగా అయ్యారా లేక ఏదైనా చింత ఉందా? బాబాకి బాధ్యత ఇచ్చేసారు అంటే నిశ్చింతా చక్రవర్తి అయిపోయారు. ఈ బాధ్యత నాది అనుకుంటే చింత ఉంటుంది. బాధ్యత బాబాది, నేను నిమిత్త సేవాధారిని, నేను నిమిత్త కర్మ యోగిని, చేసి చేయించేవాడు బాబా, నేను నిమిత్తంగా చేస్తున్నాను. ఒకవేళ ఈ స్మృతి ప్రతి సమయం స్వతహాగా ఉంటే సదా నిశ్చింత చక్రవర్తులుగా ఉంటారు.ఒకవేళ పొరపాటుగా అయినా ఏదో ఒక వ్యర్థభావం యొక్క బరువు మీ పై పెట్టుకుంటే కిరీటానికి బదులు చింత యొక్క అనేక తట్టలు మీ తల పైకి వచ్చేస్తాయి. లేకపోతే సదా లైట్ కిరీటధారిగా, నిశ్చింత చక్రవర్తులుగా ఉంటారు. బాబా మరియు నేను తప్ప మూడవవారు లేరు. ఈ అనుభవం సహజంగా నిశ్చింతాచక్రవర్తిగా చేస్తుంది. కనుక కిరీటధారిగా ఉన్నారా లేక తట్ట పెట్టుకునేవారిగా ఉన్నారా? తట్ట ఎత్తడంలో మరియు కిరీటం ధరించడంలో ఎంత తేడా ఉంటుంది. ఒక కిరీటధారిని ఎదురుగా పెట్టుకోండి మరియు బరువు యొక్క తట్టని పెట్టుకున్న


Created by Universal Document Converter

ఒకరిని ఎదురుగా పెట్టుకోండి. ఏది ఇష్టమనిపిస్తుంది? కిరీటమా లేక తట్టా? బాబా వచ్చి అనేక జన్మల బరువు యొక్క తట్టని దించి తేలికగా చేస్తున్నారు. కనుక నిశ్చింత చక్రవర్తులు అంటే సదా డబల్‌లైట్‌గా ఉండేవారు. ఎప్పటివరకు చక్రవర్తులుగా కారో అప్పటివరకు ఈ కర్మేంద్రియాలు కూడా మీ వశంలో ఉండవు. రాజా అవుతున్నారు అప్పుడే మాయను, కర్మేంద్రియాలను, ప్రకృతిని జయిస్తారు. కనుక రాజ్య సభలో కూర్చున్నారు కదా!

ఈరోజు యూరప్ వారి టర్న్. యూరప్ వారు మంచిగా విస్తారం చేసారు. యూరప్ వారు తమ ఇరుగు, పొరుగు దేశాలకు కూడా కళ్యాణం చేయడానికి మంచిపద్ధతి తయారుచేసారు. బాబా ఎలాగైతే కళ్యాణ కారియో అదేవిధంగా పిల్లలు కూడా బాబా సమానంగా కళ్యాణం యొక్క భావన ఉంచుకునేవారు. ఇప్పుడు ఎవరినైనా చూస్తే వీరు కూడా బాబా పిల్లలుగా అవ్వాలని దయ వస్తుంది కదా! బాప్‌దాదా స్థాపన సమయం నుండి విదేశీ పిల్లలని ఏదో ఒక రూపం ద్వారా జ్ఞాపకం చేస్తున్నారు. బాప్‌దాదా స్మృతి ద్వారా సమయానికి నలువైపుల పిల్లలు బాబా దగ్గరికి చేరుకున్నారు కానీ బాప్‌దాదా చాలా సమయం నుంచి ఆహ్వానం చేసారు. ఆహ్వానం కారణంగానే మీరందరు అయస్కాంతానికి ఆకర్షితం అయినట్లు వచ్చారు. మేము బాబా వారిగా ఎలా అయ్యామో తెలియటం లేదు అని అనిపిస్తుంది కదా! బాబా వారిగా అయిపోయారు ఇది మంచిగానే అనిపిస్తుంది, కానీ ఏమి అయ్యాము? ఎలా అయ్యాము? ఎక్కడినుండి వచ్చి ఎక్కడికి చేరుకున్నాము అని ఎప్పుడైనా కూర్చుని ఆలోచిస్తే విచిత్రం అనిపిస్తుంది కదా! డ్రామాలో నిర్ణయించబడి పోయింది. డ్రామా యొక్క నిర్ణయమే అందరినీ మూలమూల నుండి ఒక పరివారంలోకి తీసుకువచ్చింది. ఇప్పుడు ఈ పరివారమే మనదిగా అనిపిస్తున్న కారణంగా చాలా ప్రియమనిపిస్తుంది. బాబా ప్రియాతి ప్రియమైనవారు కనుక మీరందరు కూడా ప్రియంగా అయ్యారు కదా! మీరు కూడా తక్కువ కాదు. మీరందరు కూడా బాప్‌దాదా యొక్క సాంగత్యం యొక్క రంగులో చాలా ప్రియంగా అయ్యారా! ఎవ్వరిని చూసినా ఒకరికంటే ఒకరు ఎక్కువగా ప్రియంగా అనిపిస్తారు. ప్రతి ఒక్కరి ముఖంలో ఆత్మీయత యొక్క ప్రభావం కనిపిస్తుంది. విదేశీయులకి శృంగారం (మేకప్) చేసుకోవటం ఇష్టం. ఇది ఫరిస్తాస్థితి యొక్క శృంగారం చేసుకునే స్థానం. ఈ శృంగారం ఎలాంటిదంటే దేవదూతగా చేస్తుంది. శృంగారం చేసిన తర్వాత ఎవరు ఎలా ఉన్నా మారిపోతారు కదా! శృంగారం ద్వారా చాలా సుందరంగా కనిపిస్తారు. కనుక ఇక్కడ కూడా అందరూ మెరుస్తూ ఉండే ఫరిస్తాగా కనిపిస్తున్నారు. ఎందుకంటే ఆత్మిక శృంగారం చేసుకున్నారు. ఆ శృంగారంలో నష్టం కూడా ఉంటుంది. దీనిలో ఏ నష్టం ఉండదు. కనుక అందరూ మెరుస్తూ ఉండే సర్వులకి స్నేహీ ఆత్మలే కదా! ఇక్కడ స్నేహం లేకుండా ఇంకేది లేదు. లేస్తూనే స్నేహంతో శుభోదయం చెప్తున్నారు, తింటున్నా స్నేహంతో బ్రహ్మాభోజనం తింటున్నారు, నడుస్తున్నా స్నేహంతో బాబా చేతిలో చేయి వేసి నడుస్తున్నారు. విదేశీయులకు చేతిలో చేయి వేసి నడవటం ఇష్టం కదా! బాప్‌దాదా కూడా చెప్తున్నారు-సదా బాబా చేతికి చేయి ఇచ్చి నడవండి, ఒంటరిగా నడవకండి.ఒంటరిగా నడిస్తే అప్పుడప్పుడు బోర్ అనిస్తుంది మరియు అప్పుడప్పుడు ఎవరో ఒకరి దృష్టి కూడా పడుతుంది. బాబా వెంట నడిస్తే 1. ఎప్పుడూ మాయా దృష్టి పడదు మరియు 2. వెంట ఉన్న కారణంగా సదా సంతోషంతో, ఆనందంతో తింటూ, నడుస్తూ ఆనందంలో ఉంటున్నారు. సహయోగి అంటే అందరికీ ఇష్టమే కదా! లేక ఇంకా ఎవరైనా కావాలా! ఇక ఎవరి తోడు అవసరం లేదు కదా!

Created by Universal Document Converter

అప్పుడప్పుడు మనస్సుని సంతోష పెట్టడానికి ఎవరైనా కావాలా? మోసం చేసే సంబంధాలనుంచి తొలగించుకున్నారు.వాటిలో మోసం కూడా ఉంది మరియు దు:ఖం కూడా ఉంది. ఇప్పుడు ఏ విధమైన సంబంధంలోకి వచ్చారంటే ఈ సంబంధంలో ఇక్కడ దు:ఖం లేదు, మోసం లేదు. రక్షించబడ్డారు.మీరు సదా కాలికంగా రక్షించబడ్డారు. ఈ విధంగా గట్టిగా ఉన్నారా!ఎవరు కచ్చాగా లేరు కదా! మరలా అక్కడికి వెళ్ళాలి ఏమి చేయము? ఏవిధంగా చేయము? మాయ వచ్చేసింది అని ఉత్తరం వ్రాసేవిధంగా ఉండకూడదు.

యూరప్‌వారు విశేషంగా ఏమి అద్భుతం చేసారు? బాప్‌దాదా సదా చూస్తున్నారు- బాబా ప్రతి సంవత్సరం బాబా ముందుకి పుష్పగుచ్ఛం తీసుకురండి అనే మాట ఏదైతే చెప్పారో ఆ మాటను ప్రత్యక్షంలోకి తీసుకురావడానికి అందరు మంచిగా ధ్యాస పెట్టారు. ఈ ఉత్సాహం సదా ఉండాలి మరియు ఇప్పుడు కూడా మరియు ప్రతి సంవత్సరం క్రొత్త క్రొత్త విడిపోయిన బాబా పిల్లలు తమ ఇంటికి,తమ వరివారంలోకి చేరుకున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు. యూరప్‌వారు ఈ లక్ష్యం పెట్టుకుని మంచిగా వృద్ధి చేసారు. బాబా యొక్క మహావాక్యాలను, ఆజ్ఞని పాలన చేసేవారిని ఆజ్ఞాకారి అంటారు. ఎవరైతే ఆజ్ఞాకారి పిల్లలు ఉంటారో వారిపై విశేషంగా బాబా యొక్క ఆశీర్వాదాలు సదా ఉంటాయి. ఆజ్ఞాకారి పిల్లలు స్వతహాగానే ఆశీర్వాదాలకి పాత్రులుగా ఉంటారు. అర్థమైందా! కొన్ని సంవత్సరాల ముందు కొద్దిమంది ఉండేవారు కానీ ప్రతి సంవత్సరం వృద్ధి పొందుతూ పెద్ద పరివారంగా అయ్యింది. ఒకటి నుండి రెండు, రెండు నుండి మూడు ఇప్పుడు ఎన్ని సేవాకేంద్రాలు అయ్యాయి. యూరప్ పెద్దది కానీ అన్నింటి సంబంధం యూరప్‌తోనే ఉంది. ఎందుకంటే ఇదే విదేశం యొక్క పునాది. ఎన్ని శాఖలు వచ్చినా, వృక్షం ఎంత విస్తారం అయినా కానీ పునాదితోనే సంబంధం ఉంటుంది. ఒకవేళ పునాదితో సంబంధం లేకపోతే విస్తారాన్ని, వృద్ధిని ఎలా పొందుతారు. లండన్‌లో విశేషమైన విలువైన రత్నాలు నిమిత్తం అయ్యారు. ఎందుకంటే పునాది కదా! అందరి సంబంధం, సలహా సహజంగా లభిస్తే పురుషార్ధం మరియు సేవ రెండింటిలో సహజం అవుతుంది. బాప్‌దాదా అయితే ఉన్నారు. బాప్‌దాదా లేకుండా ఒక సెకను కూడా నడవటంలేదు ఇలా కంబైండ్‌గా ఉన్నారు. అయినప్పటికీ సాకార రూపంలో సేవ యొక్క సాధానాలలో, సేవా ప్రోగ్రామ్స్ యొక్క పద్ధతులలో మరియు వెనువెంట స్వ ఉన్నతి కొరకు ఎవరికైనా ఎవరో ఒకరి సలహా కావాలి కనుక సంబంధం పెట్టుకున్నారు. ఇది కూడా నిమిత్త మాధ్యమం.దీని ద్వారా సహజంగానే పరిష్కారం లభిస్తుంది. కొన్నిసార్లు మాయా తుఫానులు ఎలా వస్తాయంటే బుద్ధి స్పష్టంగా లేని కారణంగా బాప్‌దాదా యొక్క శక్తిని, సలహాని గ్రహించలేరు. అటువంటి సమయం కొరకు సాకార మధ్యమాన్ని నిమిత్తంగా చేసుకున్నారు. వారినే మీరు దాదీలు, దీదీలు అంటారు. వీరు నిమిత్తులు. దీని ద్వారా సమయం వ్యర్ధం అవ్వదు.బాప్‌దాదాకి తెలుసు, ధైర్యం ఉన్నవారు. అక్కడినుండే వచ్చి అక్కడి సేవకే నిమిత్తం అయ్యారు. ఇంటి నుంచే ఉద్ధరణ ప్రారంభించాలి అనే పాఠాన్ని మంచిగా గట్టిగా చేసుకున్నారు. అక్కడి సేవకి నిమిత్తం అయ్యి వృద్ధి చేయటమనేది చాలా మంచిది. కళ్యాణ భావనతో ముందుకు వెళ్తే ఎక్కడ దృఢసంకల్పం ఉంటుందో అక్కడ సఫలత ఉంటుంది. ఏది ఏమైనా కానీ సేవలో సఫలత పొందాల్సిందే-ఈ శ్రేష్ఠ సంకల్పమే ఈరోజు ప్రత్యక్ష ఫలాన్ని ఇచ్చింది. ఈ శ్రేష్ఠ పరివారాన్ని చూసి విశేషంగా సంతోషమనిపిస్తుంది మరియు విశేషంగా పాండవులే టీచర్స్. శక్తులు సదా సహాయకారులే.


Created by Universal Document Converter

పాండవుల ద్వారా సదా సేవలో విశేష వృద్ధి యొక్క ప్రత్యక్షఫలం లభిస్తుంది. సేవ ద్వారా కంటే ఎక్కువగా సేవాకేంద్రం యొక్క మెరుపు, సేవాకేంద్రం యొక్క వెలుగు శక్తుల ద్వారానే వస్తుంది. శక్తుల పాత్ర శక్తులది, పాండవుల పాత్ర పాండవులది. ఎవరి పాత్ర వారిది. అందువలన ఇద్దరూ అవసరమే. ఏ సేవాకేంద్రంలో శక్తులు ఉండరో, పాండవులు ఉండరో అది శక్తిశాలిగా ఉండదు. అందువలన ఇద్దరు తప్పనిసరి. ఇప్పుడు మీరు మేల్కొంటే ఒకరు, ఇద్దరు నుండి అనేకులు మేల్కొంటూ ఉంటారు. శ్రమ మరియు సమయం పట్టింది కానీ మంచి వృద్ధి పొందుతున్నారు. దృఢ సంకల్పం ఎప్పుడు సఫలం కాకుండా ఉండదు. ఈ ప్రత్యక్ష ఋజువు చూస్తున్నారు. ఇక్కడ జరగనే జరుగదు అని కొద్దిగా అయినా బలహీనం అయితే మీ యొక్క బలహీన సంకల్పం సేవలో కూడా తేడాని తీసుకు వస్తుంది. ధృఢత యొక్క నీటికి ఫలం త్వరగా వస్తుంది. ధృఢతయే సఫలత తీసుకువస్తుంది.

## కరేబియన్ గ్రూప్‌తో బాప్‌దాదా యొక్క మహావాక్యాలు .....13-3-86

అవ్యక్తమూర్తి శివబాబా తన యొక్క ఆధారమూర్తి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

బాప్‌దాదా తన యొక్క ఆధారమూర్తి మరియు ఉద్ధారమూర్తి పిల్లలని చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ విశ్వాన్ని శ్రేష్టంగా, సంపన్నంగా చేసే ఆధారమూర్తులు. ఈరోజుల్లో విశ్వం ఆధారమూర్తి, శ్రేష్ట ఆత్మలను రకరకాల రూపాల ద్వారా రకరకాల విధి ద్వారా పిలుస్తున్నారు, స్మృతి చేస్తున్నారు. కనుక ఈ విధంగా సర్వ దు:ఖీ, అశాంతి ఆత్మలకి తోడు ఇచ్చేవారు, సుఖ,శాంతి యొక్క మార్గం చెప్పేటటువంటి, జ్ఞాన నేత్రం లేని వారికి దివ్యనేత్రం ఇచ్చేటటువంటి, భ్రమించే ఆత్మలకి గమ్యం చూపించే, అప్రాప్తి ఆత్మలకి ప్రాప్తి యొక్క అనుభూతి చేయించి ఉద్ధరణ చేసే శ్రేష్టాత్మలు మీరు. విశ్వం నలువైపుల ఏదో ఒక రూపంలో అలజడిలో ఉంది. అక్కడక్కడ ధనం కారణంగా అలజడి, అక్కడక్కడ మానసిక భయం అలజడి, అక్కడక్కడ తమ జీవితం ద్వారా అసంతుష్టత యొక్క అలజడి, అక్కడక్కడ ప్రకృతి యొక్క తమోప్రధాన వాతావరణం కారణంగా అలజడి, నలువైపుల ప్రపంచం అలజడితో ఉంది. అటువంటి సమయంలో అచంచల, అఢోల్ ఆత్మలైన మీరు విశ్వం యొక్క ఒక మూలలో ఉన్నారు. ప్రపంచంవారు భయానికి వశమై ఉన్నారు మరియు మీరు సదా సంతోషంతో నాట్యం చేస్తూ, పాడుతూ ఉంటున్నారు. ప్రపంచంలో ఆత్మలు అల్పకాలిక సంతోషం కొరకు నాట్యం చేయడం, పాడటం మరియు అనేక సాధనాలు తమ సొంతం చేసుకుంటున్నారు కానీ ఆ అల్పకాలిక సాధనాలు ఇంకా చింత అనే చితి వైపుకి తీసుకువెళ్తున్నాయి. ఇటువంటి ఆత్మలకి ఇప్పుడు శ్రేష్ట అవినాశి ప్రాప్తుల అనుభూతి యొక్క ఆధారం కావాలి. అన్ని ఆధారాలు చూసారు, అన్ని అనుభవం చేసుకున్నారు కానీ అందరి మనస్సు నుండి దీని కంటే ఇంకా ఏదో కావాలి అనే మాట వస్తుంది. ఈ సాధనాలు, ఈ విధులు ప్రాప్తిని అనుభూతి చేయించేవి కాదు. ఇంకా క్రొత్తవి కావాలి, ఇంకా కావాలి అని కోరుకుంటున్నారు. అందరి మనస్సు యొక్క మాట ఇదే. ఇప్పుడు ఏవైతే అల్పకాలిక తోడు లభిస్తున్నాయో అవన్నీ గడ్డి పరకతో సమానమైనవి. వాస్తవిక తోడు కోసం భ్రమిస్తున్నారు. అల్పకాలిక ఆధారాలను, అల్పకాలిక

Created by Universal Document Converter

ప్రాప్తులను, విధులను ఇప్పుడు చూసి, చూసి అలసిపోయారు. ఇప్పుడు ఈవిధమైన ఆత్మలకి యదార్ధమైన తోడు, వాస్తవిక తోడు, అవినాశి తోడు చెప్పేవారు ఎవరు? మీరే కదా!

ప్రపంచంవారితో చూస్తే మీరందరు చాలా తక్కువ మంది కానీ కల్పపూర్వ స్మృతిచిహ్నంలో కూడా 100 మంది ముందు పంచపాండవులనే చూపించారు. అన్నింటికంటే పెద్ద అధికారం మీ వెంట ఉంది.విజ్ఞానం యొక్క అధికారం, శాస్త్రాల యొక్క అధికారం, ధర్మనీతి యొక్క అధికారం,రాజనీతి యొక్క అధికారం ఈ అన్ని అధికారాలు కలిగినవారు తమ అధికారంతో ప్రపంచాన్ని పరివర్తన చేయడానికి ప్రయత్నం చేసారు. కానీ మీ అందరి దగ్గర ఏ అధికారం ఉంది? అన్నింటికంటే ఉన్నతమైన పరమాత్మ అనుభూతి యొక్క అధికారం ఉంది. అనుభవం యొక్క అధికారంతో ఎవరినైనా శ్రేష్టంగా మరియు సహజంగా పరివర్తన చేయగల్గుతున్నారా? కనుక మీ అందరి దగ్గర ఇదే విశేషమైన అధికారం ఉంది అందువలనే నిశ్చయంతో, నషాతో, నిశ్చింత భావంతో సహజమార్గం, యధార్ధమార్గం ఒకటే అని చెప్తున్నారు. ఒకని ద్వారానే లభిస్తుంది మరియు అందరినీ ఒకటిగా చేస్తుంది. ఈ సందేశం అందరికీ ఇస్తున్నారు కదా! అందువలన ఈరోజు బాప్‌దాదా ఆధారమూర్తి, ఉద్ధారమూర్తి పిల్లలని చూస్తున్నారు. చూడండి! బాప్‌దాదాతో పాటు ఎవరు నిమిత్తం అయ్యారు? విశ్వానికి ఆధారం ఎవరు అయ్యారు? సాధారణంగా ఉన్నారు. ఎవరైతే ప్రపంచం వారి దృష్టిలో ఉంటారో వారు బాబా దృష్టిలో ఉండరు మరియు ఎవరైతే బాబా దృష్టిలో ఉంటారో వారు ప్రపంచం వారి దృష్టిలో ఉండరు. మిమ్మల్ని చూసి వీరేంటి! అని మొదట నవ్వుతారు కానీ ప్రపంచంవారు చేసేది బాబా చేయరు.ప్రపంచం వారికి గొప్పవారు కావాలి మరియు ప్రపంచం వారు ఎవరి పేరుని సమాప్తి చేసేసారో బాబా వారి పేరు పైకి తీసుకువస్తారు. అసంభవాన్ని సంభవం చేయటం, సాధారణమైన వారిని గొప్పవారిగా చేయటం, నిర్బలమైనవారిని బలవంతులుగా చేయటం, ప్రపంచంవారి లెక్కలో చదువులేని వారిని జ్ఞానసాగరులుగా చేయడం ఇదే బాబా యొక్క పాత్ర. అందువలన బాప్‌దాదా పిల్లల యొక్క సభని చూసి అందరికంటే శ్రేష్ట భాగ్యం పొందడానికి ఈ ప్రియమైన పిల్లలే నిమిత్తం అయ్యారు అని నవ్వుకుంటూ ఉంటారు. ఇప్పుడు ప్రపంచం వారి దృష్టి కూడా నెమ్మది నెమ్మదిగా అన్నివైపుల నుండి తొలగి ఒకే వైపు వస్తుంది. ఇప్పుడు మేము చేయలేనిది బాబా గుప్తరూపంలో చేయిస్తున్నారు అని భావిస్తున్నారు. ఇప్పుడు కుంభమేళాలో ఏమి చూసారు? ఇదే చూసారు కదా! అందరు ఏ విధంగా స్నేహ దృష్టితో చూస్తున్నారో అది నెమ్మది నెమ్మదిగా ప్రత్యక్షం అవ్వవలసిందే! ధర్మనేతలు మరియు వైజ్ఞానికులు మరియు రాజకీయవేత్తలు విశేషంగా ఇప్పుడు ఈ మూడు అధికారాలు ఉన్నాయి. ఇప్పుడు ఈ ముగ్గురు సాధారణ రూపంలో పరమాత్మ మెరుపు చూడడానికి శ్రేష్ట ఆశతో సమీపంగా వస్తున్నారు. ఇప్పుడు తెర లోపల చూస్తున్నారు, ఇప్పుడు తెర ఇంకా తెరుచుకోలేదు. తెర లో నుంచి చూస్తున్న కారణంగా ఇప్పుడు చింతలో ఉన్నారు. చింత అనే తెరలో ఉన్నారు. ఇదేనా లేక ఇంకా ఏదైనా ఉందా? అని. అయినప్పటికీ దృష్టి వచ్చింది. ఇప్పుడు తెర కూడా తొలగిపోతుంది. అనేకరకాలైన తెరలు ఉన్నాయి. తమ అధికారి స్థితి యొక్క గద్దె లేక కుర్చీ యొక్క తెర కూడా చాలా పెద్దది. ఇప్పుడు ఈ పరదా నుండి తొలగడానికి కొద్దిగా సమయం పడుతుంది కానీ కళ్ళు తెరిచారు కదా! కుంభకర్ణులు ఇప్పుడు కొద్దిగా మేల్కొన్నారు కదా! బాప్‌దాదా విశ్వం యొక్క సర్వాత్మలను అంటే పిల్లలను తండ్రి యొక్క వారసత్వానికి అధికారిగా తప్పకుండా


Created by Universal Document Converter

చేస్తారు. ఎలా ఉన్నా కానీ పిల్లలే! పిల్లలకు ముక్తి, జీవన్ముక్తి రెండు వారసత్వాలు లభిస్తాయి. వారసత్వం ఇవ్వడానికే బాబా వచ్చారు. తెలివ తక్కువవారు కదా! వారి దోషమేమీ లేదు కనుకనే మీ అందరికీ కూడా దయ వస్తుంది కదా! దయ కూడా వస్తుంది, ఉత్సాహం కూడా వస్తుంది. ఏదోకవిధంగా బాబా వారసత్వాన్ని సర్వ ఆత్మలు తీసుకుంటున్నారు అని! మంచిది. ఈరోజు కరేబియన్ గ్రూప్ అందరు బాప్‌దాదాకి చాలా గారాభమైనవారు. ప్రతి ఒక్క స్థానం విశేషత బాప్‌దాదా ముందు సదా ప్రత్యక్షంగా ఉంటుంది అలాగే బాప్‌దాదా దగ్గర ప్రతి పిల్లవాడి యొక్క లెక్కలఖాతా కూడా ఉంటుంది. కానీ బాప్‌దాదాకి పిల్లలందరినీ చూసి సంతోషంగా ఉంటుంది, ఏ విషయంలో? పిల్లలందరు తమ,తమ శక్తిననుసరించి సదా సేవ యొక్క ఉల్లాసంలో సదా ఉంటున్నారు. సేవ - బ్రాహ్మణ జీవితం యొక్క వృత్తిగా అయిపోయింది.సేవ లేకుండా ఈ బ్రాహ్మణ జీవితం ఖాళీగా అనిపిస్తుంది. సేవలో బిజీగా ఉండే ఉత్సాహం చూసి బాప్‌దాదా విశేషంగా సంతోషిస్తున్నారు. కరేబియన్ విశేషత ఏమిటి? సదా కరీబ్ అంటే సమీపంగా ఉండేవారు. బాప్‌దాదా స్థూలంగా చూడటం లేదు. శరీరంతో ఎంత దూరంగా ఉన్నా కానీ మనస్సు ద్వారా సమీపంగా ఉన్నారు కదా! శరీరంతో ఎంత దూరంగా ఉంటారో అంత విశేషంగా బాబా తోడుని అనుభవం చేసుకునే లిఫ్ట్ లభిస్తుంది. ఎందుకంటే బాబాకి సదా నలువైపుల ఉన్న పిల్లలపై దృష్టి ఉంటుంది. తన దృష్టిలో ఇముద్చుకుంటారు. దృష్టిలో ఇమిడిఉన్నవారు ఎక్కడ ఉంటారు? దూరంగా ఉంటారా? సమీపంగా ఉంటారా? కనుక అందరు సమీపరత్నాలు. ఎవరు దూరం కాదు. దగ్గరగా ఉండేవారు మరియు ప్రియమైన వారు కూడా. ఒకవేళ సమీపంగా లేకపోతే ఉత్సాహ ఉల్లాసాలు రావు. సదా బాబా యొక్క తోడు శక్తిశాలిగా చేసి ముందుకి తీసుకువెళ్తుంది.

మిమ్మల్ని అందరినీ చూసి అందరు సంతోషిస్తున్నారు. ఎంతో ధైర్యం పెట్టుకుని సేవ యొక్క వృద్ధిని పొందుతున్నారు అని. బాప్‌దాదాకి తెలుసు - అందరికీ ఒకే సంకల్పం- అందరికంటే పెద్ద మాల మేమే తయారుచేయాలి అని. ఎవరు, ఎక్కడ దాగి ఉన్నా ఆ మణులని కలిపి మాల తయారుచేసి బాబా ఎదురుగా తీసుకు వస్తాము అనే సంకల్పంతో ఉన్నారు. సంవత్సరమంతా ఇప్పుడు అటువంటి పుష్ప గుచ్ఛాన్ని లేక మాలని బాబా ముందుకి తీసుకువెళ్ళాలి అనే ఉత్సాహం ఉంటుంది. ఈ సంవత్సరం బాప్‌దాదా విదేశీ సేవా కేంద్రాల వృద్ధి యొక్క ఫలితం మంచిగా చూస్తున్నారు. ప్రతి ఒక్కరు ఏదో ఒక విధమైన చిన్న పుష్ప గుచ్ఛమైనా, పెద్ద పుష్పగుచ్ఛమైనా కానీ ప్రత్యక్ష ఫల రూపంలో తీసుకువచ్చారు. కనుక బాప్‌దాదా కూడా తన కల్పపూర్వం యొక్క స్నేహీ పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ప్రేమతో శ్రమ చేసారు. ప్రేమతో చేసే శ్రమ, శ్రమగా అనిపించదు. అన్నివైపుల నుండి మంచి గ్రూప్ వచ్చింది. సదా సేవలో అలసిపోని వారిగా అయ్యి ముందుకు వెళ్తున్నారు కనుక బాప్‌దాదాకి ఈ విషయం మంచిగా అనిపిస్తుంది. ఈ సేవా సఫలత యొక్క విశేషత ఏమిటంటే- సేవలో ఎప్పుడు కూడా బలహీనం కాకూడదు. ఈరోజు కొద్దిగా వచ్చినా రేపు ఎక్కువ సఫలత వస్తుంది, ఇది నిశ్చయం అయిపోయింది. ఎక్కడ బాబా యొక్క పరిచయం లభిస్తుందో, ఎక్కడ బాబా పిల్లలు నిమిత్తమయ్యారో అక్కడ బాబా పిల్లలు దాగి ఉన్నారు కనుక సమయం అనుసరించి తమ అధికారం తీసుకోవడానికి బాబా దగ్గరికి చేరుకుంటున్నారు మరియు చేరుకుంటూ ఉంటారు. అందరు సంతోషంతో నాట్యం చేసేవారు. సదా సంతోషంగా ఉండేవారు. అవినాశి బాబా మరియు అవినాశి పిల్లలు కనుక ప్రాప్తి కూడా అవినాశిగా ఉంటుంది. సంతోషం


Created by Universal Document Converter

కూడా అవినాశి. సదా సంతోషంగా ఉండేవారు సదా శ్రేష్టాతి శ్రేష్టమైనవారు. మంచి సమాప్తి అయిపోతే ఇక వ్యర్థమే ఉంటుంది. బాబా వారిగా అవ్వటం అంటే సదా కాలికంగా అవినాశి ఖజానాకు అధికారిగా అవ్వటం. కనుక అధికార జీవితం - శ్రేష్ట జీవితం కదా!

కరేబియన్‌లో విశేషాత్మల ద్వారా సేవకి పునాది పడింది. గవర్నమెంట్ సేవకి పునాది అయితే గయానాలో జరిగింది. గవర్నమెంట్ వరకు రాజయోగ విశేషత యొక్క ధ్వని అందటం ఇది కూడా విశేషతయే. గవర్నమెంట్ కూడా మూడు నిమిషాలు కొరకు శాంతి యొక్క ప్రయత్నం చేస్తున్నారు కదా! గవర్నమెంట్ వారు సమీపంగా వచ్చేటటువంటి అవకాశం ఇక్కడ నుంచే ప్రారంభమైంది మరియు ఇప్పుడు కూడా మంచి ఫలితం వస్తుంది. కరేబియన్ వారు సేవలో విశేషంగా వి.ఐ.పి.లను కూడా తయారు చేసారు. ఆ ఒక్కరి ద్వారా అనేకులకి సేవ జరుగుతుంది. ఇది కూడా విశేషత కదా! ఆహ్వానం కూడా విధిపూర్వకంగా వి.ఐ.పి రూపంలోనే లభించింది దీనికి మొదట కరేబియన్ గ్రూప్ నిమిత్తం అయ్యింది. ఈరోజు నలువైపుల ఉదాహరణగా అయ్యి అనేకులకు ఉత్సాహం ఇచ్చే సేవలో నిమగ్నం అయ్యింది. ఈ ఫలం కూడా అందరికి లభిస్తుంది కదా! ఇప్పుడు కూడా గవర్నమెంట్ సంబంధంలో ఉంది. ఇది కూడా సమీపంగా సంబంధంలోకి రావడానికి ఒక విధి. ఈ విధి ద్వారా కొద్దిగా జ్ఞానం యొక్క సంబంధంలోకి రావటం ద్వారా అతీత సేవ అని అనుభవం చేయించగలుగుతారు. ఏ మీటింగ్‌లో అయినా ఏ సమయంలో సేవకి నిమిత్తమైనా లౌకిక విషయాలు చెప్పేటప్పుడు అయినా కానీ లౌకిక విషయాలలో కూడా ఆ మాటలు ద్వారా అతీతస్థితి, మరియు ప్రేమ కూడా అనుభవం అవ్వాలి. అందరిలో ఉంటూ తమ అతీతం మరియు ప్రియమైన స్థితిని చూపించడానికి ఇది కూడా ఒక అవకాశం. అందువలన ఈ విధిలో మరింత ధ్యాస పెట్టుకుని సేవను శ్రేష్ఠంగా చేయండి. ఇది కూడా గయానా వాళ్ళకు అవకాశం లభించింది. ఆది నుండి సేవా అవకాశం యొక్క లాటరీ లభించింది. అన్ని స్థానాలు చాలా మంచిగా వృద్ధి అయ్యాయి. ఇప్పుడు ఇంకొక విశేషత చూపించండి అది ఏమిటంటే- అక్కడ పేరు కలిగిన పండితులని తయారుచేయండి. ట్రినీడాడ్, గయానాలో చాలా మంది పండితులు ఉన్నారు. తర్వాత వారు కూడా సమీపం అయిపోయారు. భారతదేశం యొక్క చరిత్రను అంగీకరించేవారే కదా! ఇప్పుడు పండితుల గ్రూప్ తయారవుతుంది అలాగే తర్వాత ఇక్కడ పండితుల గ్రూప్ తయారుచేయండి. ఎలాగైతే ఇప్పుడు హరిద్వార్‌లో సాధువుల సంఘటన తయారవుతుందో అలాగే ఇక్కడ నుండి పండితుల గ్రూప్ తయారుచేయండి. స్నేహం ద్వారా వారిని మీ వారిగా చేసుకోగలరు. మొదట స్నేహంతో వారిని సమీపంగా తీసుకురండి. హరిద్వార్‌లో కూడా స్నేహం ద్వారానే ఫలితం వచ్చింది. స్నేహం మధువనం వరకు చేరుస్తుంది. మధువనం వరకు వస్తే జ్ఞానం వరకు కూడా వస్తారు. ఎక్కడికి వెళ్తారు? ఇప్పుడు ఇది చేసి చూపించండి.

యూరప్ వారు ఏమి చేస్తారు? సంఖ్యలో చిన్నది అనటం లేదు. సంఖ్య ఎంత అయినా కానీ లక్షణాలు మంచిగా ఉంటే మొదటి నెంబర్ ఆత్మలు. ఏవరైతే ఎవరిని తీసుకురాలేదు, వారిని మీరు తీసుకువస్తారు దీనిలో పెద్ద విషయమేమి లేదు. "ధైర్యం ఉన్న పిల్లలకు బాబా సహాయం చేస్తారు". ధైర్యం ఉన్న పిల్లలకి మొత్తం పరివారం యొక్క, బాప్‌దాదా యొక్క సహాయం లభిస్తుంది. అందువలన ఏదీ పెద్ద విషయం కాదు. ఏది కావాలంటే అది చేస్తారు. చివరికి అందరూ రావల్సింది ఒకే గమ్యానికి. కొందరు ఇప్పుడు రావాలి. కొంతమంది కొంచెం వెనుక వస్తారు. కానీ రావలసిందే.

Created by Universal Document Converter

ఎంత సంతోషంగా ఉన్నా కానీ ఏదో ఒక ప్రాప్తి యొక్క కోరిక ఉంటుంది కదా! వాతావరణం మంచిగా ఉంది కనుక దీని గురించి అలజడి అవ్వకండి, ఎప్పటి వరకు జ్ఞానం లభించదో అప్పటి వరకు కోరికలు పూర్తి కావు. ఒక కోరిక తర్వాత ఇంకో కోరిక వస్తుంది. కోరిక సదా సంతుష్టత యొక్క అనుభవం చేయించదు. వారికి దు:ఖం లేకపోయినా కానీ వారికి ఈశ్వరీయ నిస్వార్ధ స్నేహం అంటే ఏమిటి? స్నేహీ జీవితం ఎలా ఉంటుంది? ఆత్మిక స్నేహం, పరమాత్మ స్నేహం ఇలా అనుభవం చేయిస్తూ ఈ  విధి ద్వారా సమీపంగా తీసుకురండి. ఎంత స్నేహి అయినా నిస్వార్ధ స్నేహం ఎక్కడా లేదు. సత్యమైన స్నేహం లేదు. సత్యమైన స్నేహం, పరివారం యొక్క స్నేహం అందరికీ కావాలి. ఇలాంటి ఈశ్వరీయ పరివారం ఎక్కడికైనా, ఎవరికైనా లభిస్తుందా? ఏ విషయం యొక్క అప్రాప్తి అనుభవంతో ఉన్నారో ఆ ప్రాప్తి యొక్క ఆకర్షణతో వారికి చెప్పండి. మంచిది.

అందరు విశేషాత్మలు. ఒకవేళ విశేషత లేకపోతే బ్రాహ్మణాత్మగా కాలేరు. విశేషతయే బ్రాహ్మణజీవితం ఇప్పించింది. అన్నింటికంటే విశేషత ఇదే- కోట్లలో కొద్దిమందిలో కొద్దిమంది మీరు. ఎవరి విశేషత వారిదే! మొత్తం రోజంతా బాబా మరియు బాబా సేవ - ఇదే సంలగ్నత ఉంటుంది కదా! లౌకికకార్యం నిమిత్తమాత్రంగా చేయాల్సిందే కానీ మనస్సులో స్మృతి మరియు సేవ యొక్క సంలగ్నత ఉండాలి. మంచిది.

## ఆత్మిక డ్రిల్ (వ్యాయామం).......16-3-86

ధ్వని ప్రపంచానికి అతీతంగా తీసుకువెళ్ళే బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

బాప్‌దాదా పిల్లలందరి యొక్క మధురమైన శాంతి స్థితిని చూస్తున్నారు. ఒక సెకనులో శాంతి స్థితిలో స్థితులవ్వడం - ఈ అభ్యాసం ఎంత వరకు చేసారు అని. ఈ స్థితిలో ఎప్పుడు కావాలంటే అప్పుడు స్థితులౌతున్నారా లేక సమయం పడుతుందా? ఎందుకంటే అనాది స్వరూపం మధురమైన శాంతి, ఆది స్వరూపం మాటలలోకి రావటం కానీ అనాది, అవినాశి సంస్కారం-శాంతి కనుక మీ అనాది సంస్కారం, అనాది స్వరూపం, అనాది స్వభావాన్ని  తెలుసుకుని ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆ స్థితిలో స్థితులవుతున్నారా? 84 జన్మల నుంచి మాటలలోకి వస్తున్నారు అందువలన ఎక్కువ మాటలలోకి వచ్చే అభ్యాసం అయిపోయింది. కానీ అనాది స్వరూపం  మరియు మరలా ఈ చక్రం పూర్తయిపోయిన కారణంగా తిరిగి శాంతిధామానికి వెళ్ళాలి. ఇప్పుడు ఇంటికి వెళ్ళే సమయం సమీపంగా ఉంది. ఇప్పుడు ఆది, మధ్య, అంత్యం మూడు కాలాల పాత్ర సమాప్తి చేసి అనాది స్వరూపం, అనాది స్థితిలో స్థితులయ్యే సమయం. అందువలన ఈ సమయంలో ఈ అభ్యాసం ఎక్కువ అవసరం. మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. కర్మేంద్రియాలపై విజయం పొందానా అని. మాటలలోకి రాకూడదు అని అనుకుంటుంటే ఈ నోటి మాటలు మిమ్మల్ని ఆకర్షించటం లేదు కదా?  దీనినే ఆత్మిక వ్యాయామం అంటారు.

ఏవిధంగా అయితే వర్తమాన సమయం అనుసరించి శరీరం కొరకు సర్వ జబ్బులకి పత్యం వ్యాయామం నేర్పిస్తున్నారో అదేవిధంగా ఈ సమయంలో ఆత్మను శక్తిశాలిగా చేసుకోవడానికి


Created by Universal Document Converter

ఈ ఆత్మిక వ్యాయామం యొక్క అభ్యాసం కావాలి. నలువైపుల ఎటువంటి వాతావరణం ఉన్నా, అలజడి ఉన్నా కానీ మాటల్లో ఉంటూ మాటలకి అతీతమయ్యే స్థితి యొక్క అభ్యాసం ఇప్పుడు చాలా సమయం నుండి కావాలి. శాంతి వాతావరణంలో శాంతి స్థితి తయారు చేసుకోవటం ఇదేమీ గొప్ప విషయం కాదు. అశాంతి మధ్య మీరు శాంతిగా ఉండాలి. ఈ అభ్యాసం కావాలి. ఈ అభ్యాసం తెలుసు కదా! మీ బలహీనతల అలజడి ఉన్నా, సంస్కారాల అలజడి ఉన్నా, వ్యర్థ సంకల్పాల అలజడి ఉన్నా, ఈ అలజడుల సమయంలో స్వయాన్ని అచంచలంగా చేసుకుంటున్నారా లేక సమయం పడుతుందా? ఎందుకంటే సమయం పట్టడం ఇది ఎప్పుడో అప్పుడు మోసం చేస్తుంది. అంతిమ సమయంలో ఎక్కువ సమయం లభించదు. అంతిమ ఫలితం యొక్క పేపర్ కొన్ని సెకనులు మరియు నిమిషాలే ఉంటుంది. కానీ నలువైపుల అలజడి వాతావరణంలో అచంచలంగా ఉండటంలోనే నెంబర్ లభిస్తుంది. ఒకవేళ చాలా కాలం అలజడి స్థితి నుండి అచంచలంగా అవ్వడంలో సమయం పట్టే అభ్యాసం ఉంటే అంతిమ సమయంలో ఏమి ఫలితం వస్తుంది? అందువలన ఈ ఆత్మిక వ్యాయామం యొక్క అభ్యాసం చేయండి. మనస్సుని ఎక్కడ ఎంత సమయం స్థితులు చేయాలంటే అంత సమయం స్థితులు చేయండి. అంతిమ పేపర్ చాలా సహజం. ముందుగానే ఈ పేపర్ వస్తుందని చెప్తున్నారు. కానీ చాలా కొద్ది సమయంలో నెంబర్ లభిస్తుంది. స్థితి కూడా శక్తిశాలీగా ఉండాలి.

దేహం, దేహ సంబంధాలు, దేహ సంస్కారాలు, వ్యక్తి లేక వైభవం, వాయుమండలం అన్ని ఉంటూ ఆకర్షితం చేయకూడదు. దీనినే నష్టోమోహా సమర్ధ స్వరూపం అంటారు. ఈ విధమైన అభ్యాసం ఉందా? ప్రజలు అరుస్తూ ఉంటారు మరియు మీరు అచంచలంగా ఉండాలి. ప్రకృతి, మాయ అన్నీ అంతిమ దావా వేయడానికి తమ వైపు ఆకర్షితం చేయడానికి ప్రయత్నం చేసినా కానీ మీరు అతీతంగా మరియు బాబాకి ప్రియంగా అయ్యే స్థితిలో లవలీనం అయ్యి ఉండండి. దీనినే చూస్తూ కూడా చూడకపోవటం, వింటూ కూడా వినకపోవటం అని అంటారు. ఈ విధమైన అభ్యాసం ఉండాలి. దీనినే మధురమైన శాంత స్వరూప స్థితి అంటారు. అయినప్పటికీ బాప్‌దాదా సమయం ఇస్తున్నారు. ఒకవేళ ఏదైనా లోపం ఉన్నా ఇప్పుడు కూడా నింపుకోవచ్చు ఎందుకంటే చాలాకాలం యొక్క లెక్క వినిపించారు కదా! ఇప్పుడు కొద్దిగా అవకాశం ఉంది. అందువలన ఈ అభ్యాసం పై పూర్తి ధ్యాస పెట్టుకోండి. పాస్ విత్ ఆనర్ అవ్వటం లేక పాస్ అవ్వటం అనేది ఈ అభ్యాసం పైనే ఆధారపడి ఉంటుంది. ఈ విధమైన అభ్యాసం ఉందా? సమయం యొక్క గంట మ్రోగిన తర్వాత తయారవుతారా లేక ఇప్పుడే తయారవ్వాలని ఆలోచిస్తున్నారా? ఈ అభ్యాసం కారణంగానే విశేషమైన అష్టరత్నాల మాల చిన్నది తయారయ్యింది. చాలా కొద్ది సమయం ఉంది. ఒక సెకనులో ముక్తి, జీవన్ముక్తికి యొక్క వారసత్వం తీసుకోవడానికి అందరికీ అధికారం ఉంది అని మీరు అందరికీ చెప్తారు కదా! అలాగే అంతిమ సమయంలో కూడా నెంబర్ కూడా కొద్ది సమయంలోనే లభిస్తుంది. కానీ కొద్దిగా కూడా అలజడి ఉండకూడదు. బిందువు అనగానే బిందురూపంలో స్థితులవ్వాలి. బిందువు చలించదు. ఈవిధంగా కాదు, ఆ సమయంలో నేను ఆత్మను..... నేను ఆత్మను అని అభ్యాసం చేస్తే అది నడవదు. ఎందుకంటే నలువైపుల యుద్ధం ఉంటుంది. అంతిమంలో అన్నీ అంతిమ ప్రయత్నం చేస్తాయి. ప్రకృతిలో, మాయలో ఎంత శక్తి ఉంటే అంత ప్రయత్నం చేస్తాయి. వాటికి కూడా అంతిమ ప్రయత్నం మరియు మీకు కూడా

Created by Universal Document Converter

అంతిమ కర్మాతీత, కర్మబంధన ముక్తి స్థితి ఉంటుంది. రెండు వైపుల చాలా శక్తిశాలి దృశ్యాలు ఉంటాయి. అది కూడా ఫుల్ ఫోర్స్‌తో, ఇది కూడా ఫుల్ ఫోర్సుతో ఉంటుంది. కానీ సెకనులో విజయం అప్పుడే విజయం యొక్క నగాధా మ్రోగుతుంది. అంతిమ పేపర్ ఏమిటో అర్థమైందా? అందరు ఇదే శుభ సంకల్పం పెట్టుకుంటున్నారు మరియు పెట్టుకోవాలి కూడా, మొదటి నెంబర్‌లోకి రావాలని. అన్నింటిలో నలవైపుల అన్ని విషయాలలో విజయం పొందితే మొదటి నెంబర్‌లోకి వస్తారు. ఒకవేళ ఒక విషయంలో వ్యర్థసంకల్పాలు, వ్యర్థంగా సమయం పోతే నెంబర్ వెనుకకి వెళ్ళిపోతుంది అందువలన అన్నీ పరిశీలించుకోండి. నలువైపుల పరిశీలించుకోండి. డబల్ విదేశీయులు అన్నింటిలో తీవ్రంగా వెళ్ళాలనుకుంటున్నారు కదా! అందువలన తీవ్ర పురుషార్థం లేక పూర్తి ధ్యాస ఈ అభ్యాసం. ఇప్పటినుండి చేయండి. అర్థమైందా? ప్రశ్న కూడా తెలుసు, సమయం కూడా తెలుసు కనుక అన్నింటిలో పాస్ అవ్వాలి. మొదటే ప్రశ్న తెలిసింది కనుక తయారవ్వాలి. తర్వాత పాస్ అయిపోతారు. మీరందరూ పాస్ అయ్యేవారే కదా!

ఈ సీజన్‌లో బాప్‌దాదా ప్రతి ఒక్కరితో కలుసుకునే యొక్క విశాల ఖజానా తెరిచి ఉంచారు. ముందుముందు ఏమౌతుందో అది తర్వాత చెప్తాను. ఇప్పుడు విశాల ఖజానా నుంచి ఏది కావాలంటే అది తీసుకోండి. డ్రామా యొక్క దృశ్యాలు సదా మారుతూ ఉంటాయి, కానీ ఈ సీజన్‌లో భారతీయులకి, విదేశీయులకి, విశేష వరదానం అయిత లభించింది కదా! బాప్‌దాదా ఏదైతే ప్రతిజ్ఞ చేసారో అదైతే నిలుపుకుంటారు. ఈ సీజన్ యొక్క ఫలం తినండి. ఫలం ఏమిటంటే – కలయిక, వరదానం. అందరు సీజన్ యొక్క ఫలం తినడానికి వచ్చారు కదా! బాప్‌దాదా కూడా పిల్లలని చూసి సంతోషిస్తున్నారు. అయినప్పటికీ సాకార సృష్టిలో అన్నీ చూడాలి. ఇప్పుడు ఆనందంతో ఉండండి తర్వాత సీజన్ అంతిమ సమయంలో మిగిలినవి చెప్తాను.

భలే సేవాస్థానాలు వేరు వేరుగా ఉన్నా కానీ సేవాలక్ష్యం ఒక్కటే! ఉత్సాహ ఉల్లాసాలు ఒక్కటే అందువలన బాప్‌దాదా అన్ని స్థానాలకి విశేష గొప్పతనం ఇస్తున్నారు. ఒక స్థానం గొప్పది, రెండవది తక్కువ ఇలా కాదు. పిల్లలు ఏ స్థానాలకి వెళ్ళినా ఏదో ఒక ఫలితం తప్పకుండా వస్తుంది కానీ కొన్ని తొందరగా వస్తాయి. కొన్ని సమయానికి వస్తాయి. కానీ అన్ని స్థానాలు విశేషమైనవి. ఎంత మంచి,మంచి రత్నాలు వచ్చారు. మేము సాధారణమైనవారము అని భావించకండి. అందరు విశేషమైన వారే! ఒకవేళ మనలో ఏ విశేషత లేకపోతే బాబా దగ్గరికి చేరుకోలేము. విశేషత అందరిలో ఉంది కానీ కొందరు విశేషతను సేవలో ఉపయోగిస్తున్నారు, కొందరు సేవలో ఉపయోగించడానికి ఇప్పుడు తయారవుతున్నారు. కానీ అందరు విశేషాత్మలే! అందరూ మహారథీ, మహావీరులే! ఒక్కొక్కరి మహిమ ప్రారంభిస్తే చాలా పెద్దమాల తయారవుతుంది. శక్తులని చూస్తే ప్రతి ఒక శక్తి మహాన్ ఆత్మగా, విశ్వకళ్యాణకారి ఆత్మగా కనిపిస్తుంది. ఇలా ఉన్నారా లేక మీ, మీ స్థానాలకే కళ్యాణకారిగా ఉన్నారా?


Created by Universal Document Converter

# అమృతవేళ - శ్రేష్ఠ ప్రాప్తుల యొక్క వేళ...... 19-3-86

యు.కె.గ్రూప్‌తో బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు ఆత్మిక తోటమాలి తన యొక్క ఆత్మిక గులాబీ పూల తోటని చూస్తున్నారు. ఈ ఆత్మిక గులాబీతోట ఇప్పుడు ఈ సంగమయుగంలోనే బాబా ద్వారానే తయారవుతుంది. బాప్‌దాదా ప్రతి ఒక్క గులాబి పువ్వు యొక్క ఆత్మీయత యొక్క సువాసన మరియు ఆత్మీయతతో వికసించియున్న పుష్పాల యొక్క వెలుగు చూస్తున్నారు. అందరూ సువాసన కలిగినవారే కానీ కొందరి సువాసన సదా ఉంటుంది, కొందరి సువాసన కొద్ది సమయానికే ఉంటుంది. కొన్ని గులాబీలు సదా వికసించి ఉంటున్నాయి మరియు కొన్ని అప్పుడప్పుడు వికసిస్తున్నాయి అప్పుడప్పుడు కొద్దిగా ఎండ లేక వాతావరణం వలన వాడిపోతున్నాయి కూడా కానీ అందరూ ఆత్మిక తోటమాలి తోటలో ఆత్మిక గులాబీలు. కొంతమంది ఆత్మిక గులాబీలలో జ్ఞానం యొక్క సువాసన విశేషంగా ఉంది, కొందరిలో స్మృతి యొక్క సువాసన విశేషంగా ఉంది, కొందరిలో ధారణ యొక్క సువాసన, కొందరిలో సేవ యొక్క సువాసన విశేషంగా ఉంది. కొంతమంది సర్వ సువాసనలతో సంపన్నంగా కూడా ఉన్నారు. తోటలో అన్నింటికంటే మొదట దేని వైపు దృష్టి వెళ్తుంది? సువాసన ఉన్నది ఆకర్షిస్తుంది. దానివైపే మొదట అందరి దృష్టి వెళ్తుంది. కనుక ఆత్మిక తోటమాలి ఆత్మిక గులాబీ పుష్పాలను చూస్తున్నారు. కానీ నెంబర్‌వారీగా ఉన్నారు. ప్రేమ అందరిపైన ఉంది. ఎందుకంటే ప్రతి ఒక్క గులాబి పువ్వుకి తోటమాలి పట్ల చాలా ప్రేమ ఉంది. యజమానికి పుష్పాలపై ప్రేమ ఉంది మరియు పుష్పాలకు యజమానిపై ప్రేమ ఉంది. కానీ ఆత్మిక సువాసన, సదా సువాసనతో ఉన్న ఆత్మిక గులాబీలనే షోకేస్‌లో పెడతారు. సదా వికసించి ఉండాలి. ఎప్పుడూ వాడిపోకూడదు. రోజు అమృతవేళ బాప్‌దాదా స్నేహం మరియు శక్తి యొక్క విశేషపాలన ద్వారా ఆత్మిక గులాబీ పుష్పాలను కలుసుకుంటారు.

అమృతవేళ విశేషంగా ప్రభుపాలన యొక్క వేళ. అమృతవేళ విశేషంగా పరమాత్మ కలయిక యొక్క వేళ. ఆత్మిక సంభాషణ చేసే వేళ. అమృతవేళ భోళానాథుడు (అమాయకుడు) అయిన బాబా యొక్క వరదానాల ఖజానా నుండి సహజంగా వరదానం పొందే వేళ. మనస్సుకి కావలసిన ఫలం పొందే మహిమ ఈ అమృతవేళ సమయానికే ఉంది. శ్రమ లేకుండా తెరచి ఉన్న ఖజానా పొందే వేళ. ఈ స్వర్ణిమ సమయాన్ని అనుభవంతో తెలుసుకున్నారు కదా! ఈ శ్రేష్ట సుఖాన్ని ,ప్రాప్తులను అనుభవీ ఆత్మలే తెలుసుకుంటారు.బాప్‌దాదా కూడా ఆత్మిక గులాబీలను చూసి సంతోషిస్తున్నారు. బాప్‌దాదా కూడా ఓహో నా ఆత్మిక గులాబీలు అంటున్నారు. మీరు ఓహో ఓహో పాట పాడుతున్నారు. బాప్‌దాదా కూడా ఇదే పాట పాడుతున్నారు. అర్థమైందా!

మురళీలు చాలా విన్నారు. వినీ వినీ సంపన్నం అయిపోయారు. ఇప్పుడు మహాదాని అయ్యి పంచి పెట్టే ప్లాన్ తయారు చేసుకుంటున్నారా? ఈ ఉత్సాహం చాలా మంచిది. ఈరోజు యు.కె. వారు అంటే సదా ఓ.కే.గా ఉండే వారి గ్రూప్. డబల్ విదేశీయుల ఒక్క మాట విని బాప్‌దాదా సదా నవ్వుతూ ఉంటారు.ఆ మాట ఏమిటి? ధన్యవాదాలు. ధన్యవాదాలు చెప్తూ బాబాని జ్ఞాపకం చేస్తారు. ఎందుకంటే మొదట ధన్యవాదాలు హృదయంతో బాబాకే చెప్తారు. ఎవరికైనా ధన్యావాదాలు చెప్తే మొదట బాబా జ్ఞాపకం వస్తారు కదా! బ్రాహ్మణ జీవితంలో మొదటి ధన్యవాదాలు

Created by Universal Document Converter

బాబాకే చెప్తారు. లేస్తూ, కూర్చుంటూ అనేకసార్లు ధన్యవాదాలు చెప్తున్నారు కదా! ఇది కూడా బాబాని జ్ఞాపకం చేయటానికి ఒక విధి. యు.కె. వారు రకరకాల హద్దుల యొక్క శక్తుల వారిని కలపటానికి నిమిత్తం అయ్యారు.అనేక రకాల జ్ఞానం యొక్క శక్తులు ఉన్నాయి. రకరకాల శక్తుల వారిని, రకరకాల వర్ణాల వారిని, రకరకాల ధర్మాల వారిని, భాషల వారిని, అందరినీ కలిపి ఒకే బ్రాహ్మణ వర్ణంలోకి తీసుకుని రావాలి. ఒకే బ్రాహ్మణ ధర్మంలోకి, భాషలోకి తీసుకుని రావాలి. బ్రాహ్మణుల భాష కూడా వేరు. కొత్తవారు అర్థం చేసుకోలేరు. వీరు ఏమీ మాట్లాడుకుంటున్నారు అనుకుంటారు. బ్రాహ్మణుల భాష, డిక్షనరీ వేరు. యు.కె. వారు అందరినీ ఒకటి చేయడంలో బిజీగా ఉంటున్నారు కదా? సంఖ్య కూడా మంచిగా ఉంది, స్నేహం కూడా మంచిగా ఉంది. ప్రతీ స్థానం యొక్క విశేషత ఎవరిది వారిది. కానీ ఈరోజు యు.కె. వారిది వినిపిస్తున్నాను. వీరిలో యజ్ఞ స్నేహి, యజ్ఞ సహయోగి ఈ విశేషత మంచిగా కన్పిస్తుంది. ప్రతి అడుగులో యజ్ఞం అంటే మధువనం యొక్క లెక్క తీయటంలో మంచి నెంబర్ తీసుకున్నారు. డైరెక్ట్ మధువనం యొక్క స్మృతి ప్రత్యేకమైన లిఫ్ట్‌గా అవుతుంది. ప్రతి కార్యంలో, ప్రతి అడుగులో మధువనం అంటే బాబా స్మృతి, బాబా యొక్క చదువు, బాబా యొక్క బ్రహ్మభోజనం, బాబా యొక్క కలయిక ఉంటాయి. మధువనం స్వతహాగానే బాబా స్మృతి ఇప్పిస్తుంది. ఎక్కడ ఉంటున్నా మధువనం స్మృతి రావటం అంటే విశేషమైన స్నేహం, సహాయం లభిస్తుంది. ఎక్కే శ్రమ నుండి విడిపించబడతారు. సెకనులో స్విచ్ వేయగానే గమ్యం చేరుకుంటారు. బాప్‌దాదాకి ఏవిధమైన వజ్రాలు, రత్నాలు అవసరం లేదు. బాబాకి స్నేహం యొక్క చిన్న వస్తువే వజ్రాలు, రత్నాలు.అందువలనే సుదాముని అటుకులకి మహిమ ఉంది. దీని అర్థం ఇదే! స్నేహం యొక్క చిన్న వస్తువైన సూదిలో కూడా మధువనం స్మృతి వస్తుంది అని. అది కూడా చాలా పెద్ద అమూల్యరత్నం. స్నేహానికే విలువ ఉంది. వస్తువుకి కాదు.ఎవరు ఎంత ఇచ్చినా స్నేహం లేకపోతే అది జమ కాదు. స్నేహంతో కొద్దిగా జమ చేసినా అది కోటానుకోట్ల జమ అవుతుంది. కనుక బాబాకి స్నేహమంటే ఇష్టం. యు.కె. వారికి విశేషంగా యజ్ఞ స్నేహం, యజ్ఞ సహయోగం ఆది నుండి ఉంది. ఇదే సహజయోగం కూడా. సహయోగులు, సహజయోగులు. సహయోగం స్మృతిరావటం ద్వారా కూడా బాబా స్మృతే వస్తుంది కదా! కనుక సహయోగులు స్వతహాగా సహజయోగి అవుతారు. యోగం బాబాతో ఉంటుంది. మధువనం అంటే బాప్‌దాదా స్మృతి ఉంటుంది. సహయోగి అయ్యేవారు, సహజయోగి సర్టిఫికెట్టులో మంచి నెంబర్ తీసుకుంటారు. మనస్సు యొక్క సహయోగులు బాబాకి ప్రియమైనవారు. అందువలన దీనికి స్మృతిచిహ్నంగా దిల్‌వాడా మందిరం తయారుచేసారు. మనోభిరాముడైన బాబాకి మనస్సు యొక్క స్నేహం, మనస్సు యొక్క సహయోగులే ప్రియమైనవారు. చిన్న మనస్సు ఉన్న వారు చిన్న వ్యాపారం చేసి సంతోషపడతారు. విశాలహృదయం వారు విశాల వ్యాపారం చేస్తారు. విశాలహృదయం పునాది కనుక చాలా విస్తారం అవుతుంది. కొన్ని కొన్ని ప్రాంతాలలో వృక్షాన్ని చూస్తే ఆ వృక్షం యొక్క శాఖలు కూడా కాండంగా అయిపోతాయి. యు.కె. పునాదితో కాండం, శాఖలు వచ్చాయి. ఇప్పుడు ఆ శాఖలు కూడా కాండం అయ్యాయి. ఆ కాండం నుంచి కూడా శాఖలు వస్తున్నాయి. ఆస్ట్రేలియా, అమెరికా, యూరప్, ఆఫ్రికా శాఖలు వచ్చాయి. అవి ఇప్పుడు కాండం అయ్యాయి. ప్రతి ఒక్క కాండం యొక్క శాఖలు కూడా మంచిగా వృద్ధి అవుతున్నాయి. ఎందుకంటే స్నేహం, మరియు సహయోగం యొక్క నీటితో పునాది గట్టిగా ఉంది. అందువలన విస్తారం కూడా మంచిగా ఉంది మరియు ఫలం కూడా మంచిగా ఉంది. మంచిది.


Created by Universal Document Converter

# సుఖం, శాంతి మరియు సంతోషానికి ఆధారం - పవిత్రత...... 22-3-86

పతిత పావనుడైన శివబాబా తన యొక్క పవిత్రమైన, సంతోషమైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క నలువైపుల ఉన్న సర్వ పవిత్రమైన మరియు సంతోషవంతమైన పిల్లలను చూస్తున్నారు. ఇంత పెద్ద సంఘటిత రూపంలో ఈ విధమైన పవిత్రత మరియు సంతోషం అనే రెండు విశేషతలు కలవారు ఈ మొత్తం డ్రామాలో ఇంత పెద్ద సభ లేక ఇంత పెద్ద సంఖ్య ఉండరు. ఈరోజుల్లో ఎవరికైనా పవిత్రత, సంతోషం యొక్క బిరుదు ఇచ్చినా కూడా ప్రత్యక్షరూపంలో ఆ పవిత్రత, మహానత కనిపించడం లేదు. ఇంతమంది మహాన్ పవిత్ర ఆత్మల సంఘటన ఎక్కడైనా ఉంటుందా అని బాప్‌దాదా చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డలో ఇదే దృఢసంకల్పం ఉంది - కేవలం కర్మతోనే కాదు కానీ మనసా, వాచా, కర్మ మూడింటిలో పవిత్రంగా అవ్వాలి అని. ఇలా పవిత్రంగా అయ్యే శ్రేష్ఠ సంకల్పం ఇంకెక్కడ ఉండదు. అవినాశిగా ఉండదు మరియు సహజంగా ఉండదు. మీరందరు పవిత్రతను ధారణ చేయటం ఎంత సహజంగా భావిస్తున్నారు. ఎందుకంటే బాప్‌దాదా ద్వారా జ్ఞానం లభించింది మరియు జ్ఞానం యొక్క శక్తి ద్వారా ఆత్మ యొక్క అనాది మరియు ఆది స్వరూపమే పవిత్రత అని తెలుసుకున్నారు. ఆది,అనాది స్మృతి వచ్చింది కనుక స్మృతిని శక్తివంతంగా చేసుకుని సహజంగా అనుభవం చేసుకుంటున్నారు. మా యొక్క వాస్తవిక స్వరూపం పవిత్రత అని తెలుసుకున్నారు. ఈ సాంగత్యదోషం యొక్క స్వరూపం - అపవిత్రత. వాస్తవికతను సహజంగా సొంతం చేసుకోవటం సహజం అయిపోయింది కదా!

స్వధర్మం, స్వదేశం, స్వ పిత మరియు స్వస్వరూపం స్వకర్మ అన్నింటి జ్ఞానం లభించింది. జ్ఞాన శక్తితో కష్టం అతి సహజం అయిపోయింది. ఏ విషయాన్ని అయితే ఈరోజుల్లో మహాన్ ఆత్మ అనబడేవారు కూడా అసంభవం అని భావిస్తున్నారో, కష్టం అని భావిస్తున్నారో,అసహజం అని భావిస్తున్నారో ఆ పవిత్రతను పవిత్ర ఆత్మలైన మీరు అసంభవాన్ని ఎంత సహజంగా అనుభవం చేసుకున్నారు. పవిత్రతని మీ సొంతం చేసుకోవటం కష్టమా లేక సహజమా? మొత్తం విశ్వం ముందు ప్రతిజ్ఞ చేస్తున్నారు. పవిత్రత మా స్వ స్వరూపం అని. పవిత్రతా శక్తి కారణంగా ఎక్కడ పవిత్రత ఉంటుందో అక్కడ సుఖం, శాంతి స్వతహాగా ఉంటుంది. పవిత్రత పునాది. పవిత్రతని తల్లి అంటారు మరియు సుఖం, శాంతి పవిత్రతకు పిల్లలు. ఎక్కడ పవిత్రత ఉంటుందో అక్కడ సుఖం, శాంతి స్వతహాగానే ఉంటుంది. అందువలన సంతోషం కూడా ఉటుంది, ఎప్పుడు ఉదాసీనంగా కాకూడదు. సదా సంతోషంగా ఉండాలి. ఎక్కడ పవిత్రత ఉంటుందో అక్కడ సంతోషం తప్పకుండా ఉంటుంది. పవిత్రాత్మలకి గుర్తు సదా సంతోషం. బాప్‌దాదా ఎంతమంది నిశ్చయబుద్ధి పావనాత్మలు కూర్చున్నారు అని చూస్తున్నారు. ప్రపంచం వారు సుఖ, శాంతి వెనుక పరుగెడుతున్నారు. కానీ సుఖ, శాంతి యొక్క పునాదియే పవిత్రత. ఈ పునాదిని తెలుసుకోవటం లేదు. అందువలన పవిత్రత యొక్క పునాది గట్టిగా లేని కారణంగా అల్పకాలిక సుఖశాంతులు లభిస్తున్నాయి. కానీ అప్పుడప్పుడు ఉంటున్నాయి, అప్పుడప్పుడు ఉండటం లేదు. సదాకాలిక


Created by Universal Document Converter

సుఖం, శాంతి, ప్రాప్తి లేకుండా పవిత్రత అసంభవం. మీరు పునాదిని మీదిగా చేసుకున్నారు అందువలన సుఖ శాంతికి పరుగుపెట్టడం లేదు.సుఖం, శాంతి, పవిత్రాత్మల దగ్గరకి స్వతహాగానే వస్తుంది.ఎలా అయితే పిల్లలు తల్లి దగ్గరకు స్వతహాగానే వస్తారు కదా ఎంత వేరు చేసినా తల్లి దగ్గరకి తప్పకుండా దగ్గర వెళ్తారు. కనుక సుఖం, శాంతికి తల్లి పవిత్రత. ఎక్కడ పవిత్రత ఉంటుందో అక్కడ సుఖం, శాంతి, సంతోషం స్వతహాగానే వస్తాయి. కనుక ఏవిధంగా అయ్యారు? నిశ్చింత చక్రవర్తి. ఈ పాత ప్రపంచం యొక్క చక్రవర్తిగా కాదు కానీ నిశ్చింత చక్రవర్తులు. ఈ బ్రాహ్మణ పరివారం నిశ్చింత అంటే సుఖ ప్రపంచం. ఈ సుఖ ప్రపంచం యొక్క నిశ్చింత చక్రవర్తులుగా అయ్యారు. పవిత్ర ఆత్మలు కూడా! కిరీటం కూడా ఉంది మరియు సింహాసనం కూడా ఉంది. ఇక ఏమి లోపం? ఎంత గొప్ప కిరీటం! లైట్ కిరీటం పవిత్రతకి గుర్తు మరియు బాబా యొక్క హృదయ సింహాసనాధికారులు కనుక నిశ్చింత చక్రవర్తుల కిరీటం, సింహాసనం కూడా అతీతమైనవి. చక్రవర్తి కూడా అతీతం అయితే చక్రవర్తిత్వం కూడా అతీతమే!

ఈరోజుల్లో మనుష్యాత్మలు పరుగు పెట్టడం చూసి బాప్‌దాదాకి పిల్లలపై దయ వస్తుంది. ఎంత ప్రయత్నం చేస్తున్నారు. ప్రయత్నం అంటే పరుగెత్తి, చాలా శ్రమ చేస్తున్నారు. కానీ ప్రాప్తి ఏమిటి? సుఖం కూడాఉంటుంది కానీ సుఖంతో పాటు ఏదో ఒక దు:ఖం కూడా లభిస్తుంది. అల్పకాలిక సుఖంతో పాటు చింత, భయం రెండు ఉంటున్నాయి. ఎక్కడ చింత ఉంటుందో అక్కడ శాంతి ఉండదు. ఎక్కడ భయం ఉంటుందో అక్కడ శాంతి ఉండదు. సుఖంతో పాటు దు:ఖం, అశాంతి కారణాలు కూడా ఉన్నాయి మరియు మీ అందరికీ దు:ఖం యొక్క కారణం మరియు నివారణ లభించింది. ఇప్పుడు మీరు సమస్యలకి సమాధానం చెప్పే సమాధాన స్వరూపంగా అయ్యారు కదా! సమస్యలు మీతో ఆడుకోవడానికి ఆట బొమ్మలయ్యి వస్తాయి. ఆట ఆడుకోవడానికి వస్తాయి. భయ పెట్టడానికి కాదు. భయపడేవారు కాదు కదా! ఎక్కడ సర్వశక్తుల ఖజానా జన్మసిద్ధాధికారం అయ్యిందో అక్కడ లోపం ఏమి ఉంది? నిండుగా
ఉన్నారు కదా! మాష్టర్ సర్వశక్తివాన్ ముందు సమస్య ఏమి కాదు. ఏనుగు పాదం కింద ఒకవేళ చీమ వస్తే కనిపిస్తుందా! ఈ సమస్యలు కూడా మహారథీల ముందు చీమతో సమానం. ఆట అని భావించడం ద్వారా సంతోషం ఉంటుంది. ఎంత పెద్ద విషయం అయినా చిన్నది అయిపోతుంది. ఈరోజుల్లో పిల్లలకు బుద్ధితో ఏ ఆటలు ఆడిస్తున్నారు?. పిల్లల చేత లెక్కలు చేయిస్తే విసిగిపోతారు, కానీ ఆట రూపంలో చేయిస్తే సంతోషం ఉంటుంది. మీ అందరికీ కూడా సమస్య చీమతో సమానం కదా! ఎక్కడ పవిత్ర, సుఖం, శాంతి యొక్క శక్తి ఉంటుందో అక్కడ కలలో కూడా దు:ఖం, అశాంతి యొక్క అల రాదు. శక్తిశాలి ఆత్మల ముందు దు:ఖం అశాంతికి రావడానికి ధైర్యం ఉండదు. పవిత్ర ఆత్మలు సదా సంతోషంలో ఉండే ఆత్మలు. ఇది సదా స్మృతిలో ఉంచుకోండి. అనేక రకాల అలజడుల నుంచి, భ్రమించడం నుండి, దుఖం, అశాంతి యొక్క జాలం నుంచి విడిపించుకొని వచ్చారు. ఎందుకంటే కేవలం ఒక దు:ఖమే కాదు. కానీ ఆ ఒక దు:ఖం కూడా వంశంతో వస్తుంది. ఆ జాలం నుంచి తొలగి వచ్చారు. ఈ విధంగా మిమ్మల్ని మీరు భాగ్యవంతులుగా భావిస్తున్నారా?

ఈరోజు ఆస్ట్రేలియా వారు కూర్చున్నారు. ఆస్ట్రేలియా వారికి బాప్‌దాదా సదా తపస్సు మరియు మహాదాని యొక్క విశేషతను వర్ణన చేస్తున్నారు. సదా సేవా సంలగ్నత యొక్క తపస్య

Created by Universal Document Converter

అనేకాత్మలకు మరియు మీ తపస్వీ ఆత్మలకు ఫలం ఇస్తుంది. భూమి ప్రకారం విధి మరియు వృద్ధి రెండింటిని చూసి బాప్‌దాదా ఎగ్రస్ట్రాగా సంతోషిస్తున్నారు. త్యాగ భావన, సేవకి అందరి కంటే చాలా త్వరగా వస్తారు అందువలనే ఇన్ని సేవాకేంద్రాలు తెరిచారు. ఎలా అయితే మనకి భాగ్యం లభించిందో అలాగే అందరికీ భాగ్యం లభించాలి. ధృడసంకల్పం చేయటమే తపస్య.కనుక త్యాగం మరియు తపస్య యొక్క విధితో వృద్ధిని పొందుతున్నారు. సేవాభావం అనేక హద్దు భవాలను సమాప్తి చేస్తుంది. ఈ త్యాగం మరియు తపస్సే సఫలతకు ఆధారం అయ్యింది.అర్ధమైందా! సంఘటనా శక్తి ఉండాలి. ఒకరు చెప్పారంటే రెండవవారు చేయాలి. ఒకరు చెప్పారంటే రెండవవారు ఇది అవ్వదు అని అనకూడదు. దీనిలో సంఘటన తెగిపోతుంది. ఒకరు చెప్పారంటే రెండవవారు ఉత్సాహంతో సహయోగి అయ్యి ప్రత్యక్షంలోకి తీసుకురావాలి ఇదే సంఘటనాశక్తి. పాండవులు కూడా సంఘటనగా ఉండాలి. ఎప్పుడు నీవు, నేను అని అనకూడదు. బాబా,బాబా అంటే అన్ని విషయాలు సమాప్తి అయిపోతాయి. నేను, నీవు, నాది, నీది వీటిలోనే గొడవలు వస్తాయి. బాబాని ఎదురుగా పెట్టుకుంటే ఏ సమస్య రాదు మరియు నిర్విఘ్న ఆత్మలు తీవ్ర పురుషార్ధంతో ఎగిరేకళను అనుభవం చేసుకుంటారు. చాలా సమయం యొక్క నిర్విఘ్నస్థితి గట్టి స్థితిని తయారుచేస్తుంది. మాటి,మాటికి విఘ్నాలకు వశమయ్యే వారి పునాది కచ్చాగా అయిపోతుంది కానీ చాలా సమయం నుండి నిర్విఘ్నంగా ఉండే ఆత్మలు పునాది గట్టిగా ఉన్న కారణంగా స్వయం కూడా శక్తిశాలిగా ఉంటారు మరియు ఇతరులను కూడా శక్తిశాలిగా తయారుచేస్తారు. ఏదైనా తెగిపోయిన వస్తువుని మరలా అతకడం ద్వారా అది బలహీనంగా అయిపోతుంది. చాలా సమయం యొక్క శక్తిశాలి ఆత్మ, నిర్విఘ్న ఆత్మ అంతిమంలో కూడా నిర్విఘ్నంగా అయ్యి పాస్ విత్ ఆనర్‌గా అవుతుంది లేదా మొదటి డివిజన్‌లోకి వస్తుంది. సదా ఇదే లక్ష్యం పెట్టుకోండి - చాలా సమయం యొక్క నిర్విఘ్న స్థితి యొక్క అనుభవం తప్పకుండా చేసుకోవాలి అని. విఘ్నం వచ్చింది, తొలగిపోయింది కదా, ఏమీ పర్వాలేదు అని అనుకోకండి కానీ మాటి మాటికి విఘ్నం రావటం మరియు దానిని తొలగించుకోవటం దీనిలో సమయం వ్యర్ధం అయిపోతుంది,శక్తి వ్యర్ధం అయిపోతుంది. ఆ సమయాన్ని మరియు శక్తిని సేవలో ఉపయోగిస్తే ఒకటికి కోట్లు జమ అవుతుంది అందువలనే చాలా సమయం యొక్క నిర్విఘ్న ఆత్మలే విఘ్న వినాశకుడి రూపంలో పూజింపబడతారు. విఘ్న వినాశకులు అనే బిరుదు పూజ్యాత్మలదే. నేను విఘ్న వినాశక పూజ్యాత్మను ఈ స్మృతితో సదా నిర్విఘ్నంగా అయ్యి ఎగిరేకళ ద్వారా ఎగురుతూ ఉండండి మరియు ఎగిరింప చేస్తూ ఉండండి. అర్ధమైందా! మీ విఘ్నాలనైతే వినాశనం చేసుకున్నారు కానీ ఇప్పుడు ఇతరుల కొరకు విఘ్న వినాశకులుగా అవ్వాలి. చూడండి, మీకు నిమిత్త ఆత్మ కూడా అటువంటి వారే ఉన్నారు. (నిర్మల డాక్టర్) ఆది నుండి ఏ విఘ్నం రాలేదు, సదా అతీతంగా మరియు ప్రియంగా ఉన్నారు. కొద్దిగా కఠినత్వం ఉంది. ఇది కూడా అవసరమే. ఆవిధమైన కఠిన టీచర్ లేకపోతే ఇంత వృద్ధి అవ్వదు. దీని అవసరం కూడా ఉంటుంది. అనారోగ్యానికి కఠినమైన మందు కూడా అవసరం అవుతుంది కదా! డ్రామానుసారం నిమిత్త ఆత్మల సాంగత్యం కూడా అంటుకుంటుంది. ఆమె స్వయం రావటంతోనే సేవకి నిమిత్తం అయ్యారు, ఆస్ట్రేలియాకు రావటంతోనే సేవాకేంద్రం తెరిచే సేవలో నిమగ్నమయ్యారు. ఈ త్యాగ భావన యొక్క తరంగాలతో మొత్తం ఆస్ట్రేలియా మరియు సంపర్కంలో ఉండే స్థానాలు కూడా ఆ రూపంతోనే వృద్ధి అవుతున్నాయి. తపస్య మరియు త్యాగం ఎవరిలో

Created by Universal Document Converter

ఉంటాయో వారే శ్రేష్టాత్మ. అందరు తీవ్రపురుషార్ధులే కానీ పురుషార్థిగా ఉన్నప్పటికీ కూడా విశేషతలు ప్రభావితం చేస్తాయి. అందరు సంపన్నంగా అవుతున్నారు కదా! సంపన్నం అయిపోయారు అనే సర్టిఫికెట్ ఎవ్వరికి లభించలేదు కానీ సంపన్నతకు సమీపంగా చేరుకుంటున్నారు. దీనిలో నెంబర్‌వారీగా ఉన్నారు. కొంతమంది చాలా సమీపంగా చేరుకున్నారు, కొంతమంది నెంబర్‌వారీగా ముందు,వెనుక ఉన్నారు. ఆస్ట్రేలియా వారు అదృష్టవంతులు. త్యాగం యొక్క బీజమైన భాగ్యాన్ని పొందుతున్నారు. శక్తిసేన కూడా బాప్‌దాదాకి చాలా ఇష్టం ఎందుకంటే ధైర్యం ఉన్నవారు. ఎక్కడ ధైర్యం ఉంటుందోఅక్కడ బాప్‌దాదా సహాయం సదా వెంట ఉంటుంది. సదా సంతుష్టంగా ఉండేవారు కదా! సంతుష్టత సఫలతకు ఆధారం. మీరందరు సంతుష్ట ఆత్మలు కనుక సఫలత మీ యొక్క జన్మసిద్ధ అధికారం. అర్ధమైందా! ఎవరైతే సమీపంగా మరియు ప్రియంగా ఉంటారో వారిని తమ వారిగా భావించి అందరు సదా వారి వెనుకే ఉంటారు కానీ ఆస్ట్రేలియా వారిపై ఎగ్స్ట్రా చర్చ జరుగుతుంది. మంచిది.

## హోలీ యొక్క రహస్యం ...... 25-3-86

ఉన్నతోన్నతమైన బాప్‌దాదా తన యొక్క పవిత్రమైన, సంతోషమైన హంసలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా స్వరాజ్యాధికారి అలౌకిక రాజ్యసభ చూస్తున్నారు. ప్రతీ ఒక్క శ్రేష్ట ఆత్మపై లైట్‌కిరీటం మెరుస్తూ చూస్తున్నారు. ఈ రాజ్యసభయే పవిత్ర సభ. ప్రతి ఒక్క ఉన్నతమైన పావన పూజ్య ఆత్మలు కేవలం ఈ ఒక్క జన్మ కొరకే పావనం అంటే పవిత్రంగా కాలేదు కానీ పావనం అంటే పవిత్రంగా అయ్యే రేఖ అనేక జన్మల యొక్క పెద్ద రేఖ. కల్పమంతటిలో ఇతరాత్మలు కూడా పావనంగా, పవిత్రంగా అవుతాయి. పావన ఆత్మలు ధర్మపిత రూపంలో ధర్మస్థాపన చేయడానికి నిమిత్తమౌతారు. వెనువెంట గొప్ప ఆత్మలు కూడా పావనంగా అవుతారు కానీ వారు పావనంగా అవ్వడంలో మరియు మీ పావన ఆత్మలలో తేడా ఉంటుంది. మీరు పావనంగా అయ్యే సాధనం చాలా సహజం, ఏ శ్రమ లేదు. ఎందుకంటే బాబా ద్వారా మీకు సుఖం, శాంతి పవిత్రత యొక్క వారసత్వం సహజంగా లభిస్తుంది. ఈ స్మృతి ద్వారా సహజంగా మరియు స్వతహాగానే అవినాశి అవుతారు. ప్రపంచం వారు పావనంగా అవుతారు కానీ శ్రమతో అవుతారు మరియు వారు 21 జన్మలు వారసత్వ రూపంలో పవిత్రత పొందలేరు. ఈరోజు ప్రాపంచిక లెక్క ప్రకారం హోలీ.వారు హోలీ జరుపుకుంటున్నారు, మీరు స్వయమే పరమాత్మ రంగులో ఉండే పవిత్ర ఆత్మలుగా అవుతున్నారు. జరుపుకోవటం అంటే కొద్ది సమయమే కానీ తయారవ్వటం అంటే జీవితం అంతా ఉంటుంది. వారు హోలీ రోజు జరుపుకుంటారు మీరు పవిత్ర జీవితాన్ని తయారు చేసుకుంటున్నారు. ఈ సంగమయుగం పవిత్ర జీవితం యొక్క యుగం. రంగుతో రంగరించబడటం అంటే అవినాశి రంగు అంటుకోవటం. ఇది తొలగించుకోవలసిన పని లేదు. సదాకాలికంగా బాబా సమానంగా అయిపోయారు. సంగమయుగంలో నిరాకార బాబా సమానంగా కర్మాతీత నిరాకార స్థితిని అనుభవం చేసుకుంటున్నారు మరియు 21 జన్మలు బ్రహ్మాబాబా


Created by Universal Document Converter

సమానంగా సర్వగుణ సంపన్నంగా, సంపూర్ణ నిర్వికారి, శ్రేష్ఠ జీవితాన్ని అనుభవం చేసుకుంటున్నారు. కనుక మీ హోలీ సాంగత్యం యొక్క రంగులో బాబా సమానంగా అవ్వటం. సమానంగా అయ్యేంత పక్కా రంగు అంటించుకున్నారా. ఇలాంటి హోలీ ప్రపంచంలో ఎవరైనా ఆడుకుంటారా? బాబా సమానంగా అయ్యే హోలీ ఆడుకునేటందుకు వస్తున్నారు. రకరకాల రంగులు బాబా ద్వారా ప్రతీ ఆత్మపై అవినాశిగా వేయబడుతున్నాయి. జ్ఞానం యొక్క రంగు, స్మృతి యొక్క రంగు, అనేక శక్తుల యొక్క రంగు, గుణాల యొక్క రంగు, శ్రేష్ఠ దృష్టి, శ్రేష్ఠ వృత్తి, శ్రేష్ఠ భావన, శ్రేష్ఠ కామన యొక్క రంగు స్వతహాగా సహజంగా వేసుకుంటున్నారు. ఆ ఆత్మిక రంగు ఎంత సహజంగా వేసుకుంటున్నారు. పవిత్రంగా అయ్యారు అంటే హోలీగా అయిపోయినట్లే. వారు హోలీ జరుపుకుంటారు. ఏవిధమైన గుణమో ఆవిధమైన రూపం తయారవుతుంది. ఆ సమయంలో వారికి ఎవరైనా ఫోటో తీస్తే ఎలా అనిపిస్తుంది? వారు హోలీ జరుపుకుని ఏవిధంగా అవుతున్నారు మరియు మీరు హోలీ జరుపుకుని ఫరిస్తా నుండి దేవతగా అవుతున్నారు. ఇవన్నీ మీ స్మృతిచిహ్నాలే కానీ వారికి ఆధ్యాత్మిక శక్తి లేనికారణంగా ఆధ్యాత్మిక రూపంలో జరుపుకోవటం లేదు. బాహర్ముఖీగా ఉన్న కారణంగా బాహ్య రూపంగానే జరుపుకుంటున్నారు. మీరు యదార్ధ రూపం ద్వారా మంగళ కలయిక జరుపుకోవాలి.

హోలీ యొక్క విశేషత - కాల్చటం, జరుపుకోవటం మరియు మంగళ కలయిక జరుపుకోవటం. ఈ మూడు విశేషతలతో స్మృతిచిహ్నం తయారయ్యింది. ఎందుకంటే మీరందరు పవిత్రంగా అవ్వడానికి ముందుగా పాత సంస్కారాలు, పాత స్మృతులు అన్నీ యోగాగ్నిలో అంటించారు. అప్పుడే బాబా సాంగత్యం యొక్క రంగుతో హోలీ జరుపుకున్నారు అంటే బాబా సమానంగా అయ్యే సాంగత్యం యొక్క రంగు అంటించుకుంటున్నారు. ఎప్పుడైతే ప్రతి ఆత్మకు బాబా సాంగత్యం యొక్క రంగు అంటుకుంటుందో అప్పుడు విశ్వంలోని సర్వాత్మలు పరమాత్మ పరివారంగా అయిపోతారు. పరమాత్మ పరివారం అయిన కారణంగా ప్రతీ ఆత్మ పట్ల శుభ భావన స్వతహా సంస్కారంగా అయిపోతుంది. అందువలన సదా ఒకరికొకరు మంగళ కలయిక జరుపుకుంటారు. శత్రువులు అయినా, ఆసురీ సంస్కారాల వారు అయినా కానీ ఈ మంగళ కలయిక ద్వారా వారికి కూడా పరమాత్మ యొక్క రంగు యొక్క తుంపర తప్పకుండా వేస్తున్నారు. ఎవరైనా మీ దగ్గరకి వస్తే ఏమి చేస్తారు? మీరు బాబా యొక్క పిల్లలు. ఈ ప్రేమ యొక్క కలయిక, శుభ భావన యొక్క కలయిక ఆ ఆత్మలకి కూడా పాత విషయాలను మరిపింపచేస్తుంది. వారు కూడా ఉత్సాహంలోకి వస్తారు. అందువలన ఉత్సవ రూపంలో స్మృతిచిహ్నం తయారయ్యింది. బాబాతో హోలీ జరుపుకోవటం అంటే అవినాశి ఆత్మిక రంగులో బాబా సమానంగా అవ్వటం. వారు ఉదాసీనంగా ఉంటారు. అందువలన సంతోషం కోసం ఈ రోజు పెట్టారు మరియు మీరు సదా సంతోషంలో నాట్యం చేస్తూ, పాడుతూ ఆనందంలో ఉంటున్నారు. ఏమయ్యింది? ఎందుకు అయ్యింది? ఎలా అయ్యింది? అని ఎక్కువగా అయోమయంలో ఉండే వారు ఆనందంగా ఉండలేరు. మీరు త్రికాలదర్శి అయిపోయారు కనుక ఎందుకు, ఏమిటి, ఎలా అనే సంకల్పాలు రాకూడదు. ఎందుకంటే మూడు కాలాలు తెలుసుకుంటున్నారు. ఎందుకు జరిగింది? ముందుకి వెళ్ళడానికి పరిక్ష వచ్చింది అని మీకు తెలుసు. ఎందుకు జరిగింది? క్రొత్తదేమీ కాదు. ఎలా అయ్యింది? మాయ మరింత గట్టిగా చేయడానికి వచ్చింది మరియు వెళ్ళిపోయింది. త్రికాలదర్శి స్థితిలో


Created by Universal Document Converter

ఉండేవారు వీటిలో అయోమయం అవ్వరు. ప్రశ్నతో పాటు వెనువెంటనే జవాబు మొదటే వచ్చేస్తుంది. ఎందుకంటే త్రికాలదర్శీలు. పేరు త్రికాలదర్శి కానీ వర్తమానం లో ఎందుకు అయ్యింది? ఏవిధంగా అయ్యింది? దీనిని తెలుసుకోలేకపోతున్నారు అంటే వారిని త్రికాలదర్శి అని ఎలా అంటారు! అనేకసార్లు విజయీ అయ్యారు మరియు అవుతారు కూడా. భూతకాలం మరియు భవిష్యత్తు కూడా తెలుసుకుంటున్నారు మేమే బ్రాహ్మణుల నుండి ఫరిస్తా, ఫరిస్తా నుండి దేవతగా అయ్యేవారము అని. ఈరోజు మరియు రేపటి విషయం తెలుసుకోవటం ద్వారా ప్రశ్న సమాప్తి అయ్యి బిందువు వస్తుంది.

హోలీ అంటే అర్థం – జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఇలా బిందువు పెట్టడం వస్తుంది కదా? హోలీ అంటే కాలుస్తారు కూడా. రంగుని రంగరించుకోవటం కూడా హోలీ మరియు బిందువు పెట్టడం కూడా హోలీ. మంగళ కలయిక జరుపుకోవటం కూడా హోలీ. నాలుగు రకాలుగా హోలీ జరుపుకోవటం వస్తుంది కదా! ఒక రకం తక్కువైనా ప్రకాశ కిరీటం నిలబడదు. పడిపోతూ ఉంటుంది. కిరీటం బిగువుగా లేకపోతే పడిపోతూ ఉంటుంది కదా! నాలుగు రకాలుగా హోలీ జరుపుకోవటంలో పాస్ అయ్యారా? బాబా సమానంగా అవ్వటం అంటే బాబా సంపన్నుడు మరియు సంపూర్ణుడు కూడా. ఈ శాతం యొక్క స్థితి ఎప్పటి వరకు ఉంటుంది? స్నేహం ఉంటే స్నేహి సమానంగా అవ్వటంలో కష్టం ఉండదు. సదా బాబాపై స్నేహం ఉంటే బాబా సమానంగా ఎందుకు కాలేరు? సహజమే కదా!

ఈవిధంగా సదా పవిత్రంగా మరియు సంతోషంగా ఉండే పవిత్ర హంసలకు, ఉన్నతోన్నత మైన బాబా సమానంగా అయ్యే పవిత్రంగా అయ్యే అవినాశి శుభాకాంక్షలు ఇస్తున్నారు. సదా బాబా సమానంగా అయ్యి సదా పవిత్ర యుగంలో సంతోషంగా ఉండే శుభాకాంక్షలు ఇస్తున్నారు. సదా పవిత్ర హంసలై జ్ఞాన రత్నాలతో సంపన్నంగా ఉండే శుభాకాంక్షలు ఇస్తున్నారు. సదా సర్వ రంగులలో లీనమై ఉంటూ పూజ్యాత్మగా అయ్యే శుభాకాంక్షలు ఇస్తున్నారు. శుభాకాంక్షలు కూడా మరియు సదా ప్రియస్మృతులు మరియు సదా యజమాని పిల్లలకు సేవాధారి బాబా యొక్క నమస్తే. ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సదా స్నేహి అవ్వండి ...... 27-3-86

సర్వస్నేహి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు స్నేహసాగరుడైన బాబా తన యొక్క స్నేహి పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఈ ఆత్మిక స్నేహం ప్రతి బిడ్డను సహజయోగిగా చేస్తుంది. ఈ స్నేహం పాత ప్రపంచాన్ని అంతటినీ సహజంగా మరిపింప చేసే సాధనం. ఈ స్నేహం ప్రతీ ఆత్మని బాబా వారిగా చేయటంలో ఒక శక్తిశాలి సాధనం. స్నేహం బ్రాహ్మణ జీవితం యొక్క పునాది.స్నేహం శక్తిశాలి జీవితాన్ని తయారుచేసుకోవడానికి, పాలనకి ఆధారం. స్నేహం. బాబా దగ్గరకి చేరుకున్న శ్రేష్ఠ ఆత్మలందరు స్నేహం ఆధారంగానే చేరుకున్నారు. స్నేహమనే రెక్కలతో ఎగురుకుంటూ మధువననివాసి అవుతున్నారు. బాప్‌దాదా స్నేహి పిల్లలందరినీ చూస్తున్నారు; అందరూ స్నేహి పిల్లలే కానీ తేడా


Created by Universal Document Converter

ఏమిటి? నెంబరువారీగా ఎందుకు అవుతున్నారు? కారణం ఏమిటి? అందరు స్నేహిలే కానీ కొందరు సదా స్నేహి మరియు కొందరు స్నేహి మరియు మూడవవారు సమయప్రమాణంగా స్నేహం నిలుపుకునేవారు. బాప్‌దాదా మూడు రకాలైన స్నేహి ఆత్మలను చూస్తున్నారు.

సదా స్నేహిగా ఉన్నవారు లవలీనంగా ఉన్న కారణంగా శ్రమ మరియు కష్టం నుండి దూరంగా ఉన్నతంగా ఉంటారు. శ్రమ చేయవలసిన అవసరం లేదు, కష్టం అనుభవమవ్వదు ఎందుకంటే సదా స్నేహిగా ఉన్న కారణంగా వారి ముందు ప్రకృతి మరియు మాయ రెండు ఇప్పటి నుండే దాసి అవుతాయి అంటే సదా స్నేహి ఆత్మ యజమానిగా అవుతుంది కనుక ప్రకృతి, మాయ స్వతహాగానే దాసి అవుతాయి. స్నేహి ఆత్మ యొక్క సమయం, సంకల్పం తమ వైపు ఉపయోగించుకోవడానికి ప్రకృతికి మరియు మాయకి ధైర్యం ఉండదు. సదా స్నేహి ఆత్మలు ప్రతి సంకల్పం, ప్రతి సమయం బాబా స్మృతి మరియు సేవ పట్ల ఉపయోగిస్తారు. అందువలన ప్రకృతి మరియు మాయ కూడా తెలుసుకుంటుంది. ఈ స్నేహి పిల్లలు సంకల్పంలో కూడా ఎప్పుడు మాకు ఆధీనం అవ్వరు అని. సర్వ శక్తులకు అధికారి ఆత్మలు. సదా స్నేహి ఆత్మ యొక్క స్థితికే మహిమ ఉంది- ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు, బాబాయే ప్రపంచం అని.

రెండవ నెంబర్ - స్నేహి ఆత్మలే, స్నేహంలో ఉంటారు కానీ సదా ఉండని కారణంగా అప్పుడప్పుడు మనస్సు యొక్క సంకల్పం ద్వారా అక్కడక్కడ వేరే వైపుకి స్నేహం వెళ్ళిపోతుంది. చాలా కొద్దిగా మధ్యమధ్యలో స్వయాన్ని పరివర్తన చేసుకుంటున్న కారణంగా అప్పుడప్పుడు శ్రమ, అప్పుడప్పుడు కష్టం యొక్క అనుభవం చేసుకుంటారు. కానీ చాలా కొంచెం అనుభవం చేసుకుంటారు. ఎప్పుడైనా ప్రకృతి లేదా మాయ యొక్క సూక్ష్మ యుద్ధం వచ్చిన సమయంలో స్నేహం కారణంగా స్మృతి త్వరగా వస్తుంది మరియు స్మృతి యొక్క శక్తి ద్వారా తమని తాము చాలా త్వరగా పరివర్తన చేసుకుంటారు కానీ కొద్ది సమయమే మరల కష్టంలోకి, శ్రమలోకి వెళ్ళిపోతారు. అప్పుడప్పుడు స్నేహం సాధారణం అయిపోతుంది. అప్పుడప్పుడు స్నేహంలో లీనమై ఉంటారు. స్థితిలో తేడా వస్తుంది కానీ ఎక్కువ సమయం లేదా సంకల్పం వ్యర్ధంగా వెళ్ళదు. అందువలన సదా స్నేహం లేని కారణంగా రెండవనెంబర్ అయిపోతున్నారు.

మూడవ నెంబరు వారు - సమయప్రమాణంగా స్నేహం నిలుపుకునేవారు. అటువంటి ఆత్మలు నిజమైన స్నేహం బాబా ద్వారా తప్ప మరెవ్వరి ద్వారా లభించదు మరియు ఈ ఆత్మిక స్నేహమే సదాకాలికంగా శ్రేష్టంగా తయారుచేసేది అని అర్ధం చేసుకుంటారు. జ్ఞానం అంటే తెలివి పూర్తిగా ఉంటుంది మరియు ఈ స్నేహి జీవితమే ప్రియంగా కూడా అనిపిస్తుంది కానీ కొంతమంది తమ దేహం యొక్క తగుల్పాటు యొక్క సంస్కారానికి, విశేషంగా పాత సంస్కారానికి, ఏదోక వస్తువు లేదా వ్యక్తికి లేదా వ్యర్ధసంకల్పాల యొక్క సంస్కారానికి వశమై అదుపులో పెట్టుకునే శక్తి లేని కారణంగా వ్యర్ధ సంకల్పాల బరువుతో ఉన్నారు. సంఘటనా శక్తి లోపంగా ఉన్న కారణంగా సంఘటనలో సఫలత రావటంలేదు. సంఘటన యొక్క పరిస్థితులు స్నేహాన్ని సమాప్తి చేసి తమవైపు ఆకర్షితం చేసుకుంటున్నాయి. మరియు కొంతమంది త్వరగా బలహీనం అయిపోతున్నారు. ఇప్పుడిప్పుడే మంచిగా ఎగురుతూ ఉంటారు ఇప్పుడిప్పుడే స్వయంతో స్వయం బలహీనం అయిపోతారు. ఈవిధంగా స్వయంతో స్వయం బలహీనం అయ్యే సంస్కారం కూడా సదా స్నేహిగా చేయదు. ఏదోక రకమైన సంస్కారాలు పరిస్థితి వైపు, ప్రకృతి వైపు ఆకర్షితం చేస్తున్నాయి మరియు

Created by Universal Document Converter

మరలా ఎప్పుడైతే అలజడిలోకి వస్తున్నారో అప్పుడు స్నేహం యొక్క అనుభవం కారణంగా, స్నేహి జీవితం ప్రియమైనది కనుక మరలా బాబా స్మృతి వస్తుంది. మరల ఇప్పటి నుండి బాబా స్నేహంలో లీనమైపోవాలి అని ప్రయత్నిస్తున్నారు. సమయప్రమాణంగా పరిస్థితి ప్రమాణంగా అలజడిలోకి వచ్చిన కారణంగా అప్పుడప్పుడు స్మృతి చేస్తారు, అప్పుడప్పుడు యుద్ధం చేస్తారు. యుద్ధ జీవితం ఎక్కువగా ఉంటుంది. స్నేహంలో లీనమయ్యే జీవితం ఆ జీవితంతో చూస్తే తక్కువగా ఉంటుంది. అందువలనే మూడవ నెంబర్ అయిపోతున్నారు. అయినప్పటికీ విశ్వంలో సర్వాత్మలలో మూడవనెంబరు కూడా చాలా శ్రేష్ఠమైనది. ఎందుకంటే బాబాని గ్రహించారు, బాబావారిగా అయ్యారు, బ్రాహ్మణపరివారానికి చెందిన వారు అయ్యారు. ఉన్నతోన్నత బ్రాహ్మణాత్మలు లేదా బ్రహ్మాకుమారీ కుమారులు అని అనబడుతున్నారు అందువలన ప్రపంచంలో వారితో పోలిస్తే వీరు కూడా శ్రేష్ఠాత్మలు కానీ సంపూర్ణత యొక్క లెక్క ప్రకారం వీరు మూడవనెంబరు. అందరూ స్నేహి ఆత్మలే కానీ నెంబరువారీ. నెంబర్‌వన్ సదా స్నేహిఆత్మలు సదా కమలపుష్ప సమానంగా అతీతంగా మరియు బాబాకి అతి ప్రియంగా ఉంటారు. స్నేహి ఆత్మలు అతీతమైనవారు మరియు ప్రియమైనవారే కానీ బాబా సమానంగా శక్తిశాలి, విజయీగా ఉండరు. లవలీనం అవ్వరు కానీ స్నేహిగా ఉంటారు. వారి విశేషమైన సూక్తి ఏమిటంటే – నీవాళ్ళమే, సదా నీతోనే ఉంటాము. సదా ఈ పాట పాడుతూ ఉంటారు. స్నేహం ఉంది కనుక 80 శాతం రక్షణగా ఉంటారు అయినప్పటికీ అప్పుడప్పుడు అనే మాట వస్తుంది. సదా అనే మాట రావటంలేదు మరియు మూడవనెంబరు ఆత్మలు మాటిమాటికి స్నేహం కారణంగా ప్రతిజ్ఞలు కూడా స్నేహంతో చేస్తూ ఉంటారు. ఇప్పటి నుండి ఇలా అవ్వాలి, ఇప్పటి నుండి ఇది చేస్తాం అని అంటారు. ఎందుకంటే తేడా తెలుసుకున్నారు, ప్రతిజ్ఞలు కూడా చేస్తారు, పురుషార్థం కూడా చేస్తారు కానీ ఏదో విశేష పాత సంస్కారం సంలగ్నతలో నిమగ్నం అవ్వనివ్వదు. విఘ్నం మగ్నస్థితి నుండి క్రిందకి తీసుకువచ్చేస్తుంది. అందువలన సదా అనే మాట రావటంలేదు. కానీ అప్పుడప్పుడు ఒకవిధంగా అప్పుడప్పుడు ఒక విధంగా ఉన్న కారణంగా ఏదోక విశేషమైన బలహీనత ఉండి పోతుంది. ఆవిధమైన ఆత్మలు బాప్‌దాదా ముందు చాలా మధురంగా ఆత్మిక సంభాషణ చేస్తారు, చాలా పోట్లాడతారు – సలహా నీదే కానీ నీవు మావైపు నుండి నీవే చేయి మరియు మేము పొందుతాము అని అంటారు. స్నేహంతో పోట్లాడుతూ నీవే నీవారిగా చేసుకున్నావు కనుక నీవే తెలుసుకో అని అంటారు. బాబా అంటున్నారు, బాబా అయితే అన్నీ తెలుసుకుంటారు కానీ పిల్లలు సరిగ్గా అంగీకరించాలి కదా అని. బాబాకి పిల్లలపై దయ వస్తుంది. అందరూ బ్రాహ్మణ పిల్లలే కదా అని నిమిత్తమైన ఆత్మల ద్వారా విశేషమైన శక్తిని ఇస్తున్నారు. కానీ కొందరు శక్తిని తీసుకుని మారుతున్నారు మరియు కొంతమంది శక్తి లభిస్తున్నా తమ సంస్కారాలలో లీనమైపోయిన కారణంగా శక్తిని ధారణ చేయటం లేదు. ఎవరికైనా బలమైన పదార్థం తినిపించినా కానీ వారు తినకపోతే ఏమి చేస్తారు?

బాబా విశేషమైన శక్తినిస్తున్నారు మరియు కొంతమంది శక్తిశాలిగా అవుతూ మూడవనెంబరు నుండి రెండవ నెంబరులోకి కూడా వస్తున్నారు కానీ కొంతమంది చాలా నిర్లక్ష్యంగా ఉంటున్న కారణంగా ఎంత తీసుకోవాలో అంత తీసుకోవటం లేదు. మూడు రకాల స్నేహి పిల్లలు ఉన్నారు. అందరి బిరుదు–స్నేహీ పిల్లలే కానీ నెంబరువారీగా ఉన్నారు.


Created by Universal Document Converter

ఈరోజు జర్మనీ వారి టర్న్. ఈ గ్రూప్ వారు అందరు మొదటి నెంబర్ కదా! మొదటి నెంబర్ సమీప రత్నాలు. ఎందుకంటే ఎవరైతే సమానంగా ఉంటారో వారే సమీపంగా ఉంటారు. భలే శరీరంతో ఎంత దూరంగా ఉన్నా కానీ మనస్సుతో ఎంత సమీపంగా ఉంటున్నారంటే మనస్సులోనే ఉంటున్నారు. స్వయం ఎవరైతే బాబా హృదయ సింహాసనంపై ఉంటారో వారి మనస్సులో బాబా తప్ప మరెవ్వరు ఉండరు. ఎందుకంటే బ్రాహ్మణ జీవితంలో బాబా మనస్సుతోనే వ్యాపారం చేసారు. మనస్సు ఇచ్చారు మరియు మనస్సు తీసుకున్నారు. మనస్సు యొక్క వ్యాపారం చేసారు కదా! మనస్సుతో బాబా వెంట ఉంటున్నారా! శరీరంతో అయితే అక్కడక్కడ ఉంటారు. అందరినీ ఇక్కడ ఉంచుకుంటే కూర్చోగలరా! సేవ కొరకు మధువనంలో ఉండేవారిని కూడా బయటికి పంపాల్సి ఉంటుంది లేకపోతే విశ్వసేవ ఎలా జరుగుతుంది! బాబాతో కూడా ప్రేమ ఉంది మరియు సేవతో కూడా ప్రేమ ఉంది. అందువలనే డ్రామానుసారం రకరకాలైన స్థానాలకు వెళ్ళిపోయారు మరియు అక్కడి సేవకి నిమిత్తమయ్యారు.ఇది కూడా డ్రామాలో పాత్ర, నిర్ణయమై ఉంది. మీ ఇరుగుపొరుగు వారి సేవకు కూడా నిమిత్తంగా అయ్యారు. జర్మనీ వారు సదా సంతోషంగా ఉండేవారు కదా! బాబా నుండి సదా వారసత్వం ఇంత సహజంగా లభిస్తుంటే సదా లభించే దానిని వదిలి కొద్దిగా మరియు అప్పుడప్పుడుఎందుకు తీసుకుంటున్నారు! దాత ఇస్తున్నప్పుడు తీసుకునేవారు తక్కువగా ఎందుకు తీసుకోవాలి? అందువలన సదా సంతోషం యొక్క ఊయలలో ఊగుతూ ఉండండి. సదా మాయాజీత్‌గా, ప్రకృతిజీత్‌గా, విజయీగా అయ్యి విజయీ నగాడాను విశ్వంలో గట్టిగా మ్రోగించండి.

ఈరోజుల్లో ఆత్మలు వినాశి సాధనాలలో మరియు ఆ నషాలో చాలా నిమగ్నమై ఉన్నారు మరియు దు:ఖం, అశాంతులతో అలసిపోయి చిన్న ధ్వనిని కూడా వినలేని మత్తు నిద్రలో నిద్రపోతున్నారు. నషాలో ఉన్నవారిని కదిలించాల్సి వస్తుంది. మత్తు నిద్రలో ఉన్నవారిని కూడా కుదిపి లేపాల్సి ఉంటుంది. హైంబర్గ్ వారు ఏం చేస్తున్నారు? మంచి శక్తిశాలి గ్రూప్. అందరికీ బాబాపై మరియు చదువుపై ప్రేమ మంచిగా ఉంది. ఎవరికి చదువుపై ప్రేమ ఉంటుందో వారు సదా శక్తిశాలిగా ఉంటారు. బాబా అంటే మురళీధరునిపై ప్రేమ ఉంది అంటే మురళీపై ప్రేమ ఉన్నట్లు. మురళీపై ప్రేమ లేదు అంటే మురళీధరునిపై కూడా ప్రేమ లేనట్లే.నాకు బాబా అంటే చాలా ఇష్టం కానీ చదువు కోసం సమయం లేదు అని అంటే అది బాబా అంగీకరించరు. ఎక్కడ సంలగ్నత ఉంటుందో అక్కడ ఏ విఘ్నం నిలబడలేదు. స్వతహాగానే సమాప్తి అయిపోతుంది. చదువుపై, మురళీపై ప్రేమ ఉన్నవారు విఘ్నాలను సహజంగా దాటుతారు.ఎగిరేకళ ద్వారా స్వయం ఉన్నతంగా అయిపోతారు. విఘ్నం క్రిందే ఉండిపోతుంది. ఎగిరేకళలో ఉండేవారికి పర్వతం కూడా ఒక రాడుతో సమానం. చదువుపై ప్రేమ ఉన్నవారికి ఏ సాకులు ఉండవు. ప్రేమ కష్టాన్ని సహజం చేస్తుంది. మురళీతో అంటే చదువుతో ప్రేమ మరియు పరివారంతో ప్రేమ కోటగా అవుతుంది. కోటలో ఉండేవారు రక్షణగా ఉంటారు. ఈ గ్రూప్ వారిని ఈ రెండు విశేషతలు ముందుకు తీసుకువెళ్తున్నాయి.చదువుపై మరియు పరివారంపై ప్రేమ కారణంగా ప్రేమ యొక్క ప్రభావంతో ఒకరినొకరిని సమీపంగా చేస్తుంది మరియు ఈ గ్రూప్ వారికి నిమిత్తఆత్మ (పుష్పాల్) కూడా ప్రేమ ఉన్నవారు లభించారు. స్నేహమనేది భాషను కూడా చూడదు.స్నేహ భాష అన్ని భాషల కంటే శ్రేష్టమైనది. అందరు వారిని జ్ఞాపకం చేసుకుంటారు. బాప్‌దాదాకి కూడా జ్ఞాపకం



Created by Universal Document Converter

ఉంటారు. మంచి ప్రత్యక్ష ఋజువు చూస్తున్నారు. సేవ కూడా వృద్ధి అవుతుంది. ఎంత వృద్ధి చేస్తూ ఉంటారో అంతగా మహాన్ పుణ్యాత్మగా అయ్యే ఫలం, సర్వుల ఆశీర్వాదాలు ప్రాప్తిస్తూ ఉంటాయి. పుణ్యాత్మయే పూజ్యాత్మగా అవుతుంది. ఇప్పుడు పుణ్యాత్మగా కాకపోతే భవిష్యత్తులో పూజ్యాత్మగా అవ్వరు. పుణ్యాత్మగా అవ్వటం కూడా అవసరం.మంచిది.

## డబుల్ విదేశీ పిల్లలతో బాప్‌దాదా యొక్క ఆత్మిక సంభాషణ.....29-3-86

సదా స్నేహి, సహయోగి పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా నలువైపుల డబల్ విదేశీ పిల్లలను, వతనంలో ప్రత్యక్షం చేసి పిల్లలందరి యొక్క విశేషతలు చూస్తున్నారు. ఎందుకంటే అందరు విశేషాత్మలే! కనుకనే బాబా వారిగా అయ్యారు అంటే శ్రేష్టభాగ్యవాన్ అయ్యారు. అందరూ విశేషమైనవారే అయినప్పటికీ నెంబర్‌వారీ అని ఉంటారు. ఈరోజు బాప్‌దాదా విశేషంగా డబుల్ విదేశీ పిల్లలను చూస్తున్నారు. కొద్ది సమయంలో నలువైపుల రకరకాలైన ఆచార,వ్యవహారాలు లేదా రకరకాలైన విలువలలో ఉన్నా కానీ ఒకే మతం వారిగా అయ్యారు. బాప్‌దాదా విశేషంగా రెండు విశేషతలు చాలా మందిలో చూస్తున్నారు.
1. స్నేహం యొక్క సంబంధంలో చాలా తొందరగా బంధింపబడ్డారు. స్నేహం యొక్క సంబంధం ఈశ్వరీయ పరివారం అవ్వటంలో, బాబా వారిగా అవ్వటంలో మంచి సహయోగం ఇచ్చింది. కనుక ఒకటి- స్నేహం లోకి వచ్చే విశేషత,రెండు - స్నేహం కారణంగా పరివర్తన శక్తిని సహజంగా ప్రత్యక్షంలోకి తీసుకువచ్చారు. స్వపరివర్తన మరియు వెనువెంట చుట్టుప్రక్కల వారిని పరివర్తన చేయటంలో మంచి సంలగ్నతతో ముందుకి వెళ్తున్నారు. స్నేహం యొక్క శక్తి మరియు పరివర్తనాశక్తి ఈ రెండు విశేషతలు ధైర్యంతో ధారణ చేసి మంచి ఋజువు చూపిస్తున్నారు.

ఈరోజు వతనంలో బాప్‌దాదాలు పరస్పరం పిల్లల యొక్క విశేషతల గురించి ఆత్మిక సంభాషణ చేసుకుంటున్నారు. ఇప్పుడు ఈ సంవత్సరం అవ్యక్తుడిని వ్యక్తంలో కలుసుకునే సీజన్ అనండి లేక కలయిక మేళా అనండి అది సమాప్తి అయిపోతుంది. కనుక బాప్‌దాదా అందరి ఫలితం చూస్తున్నారు. అవ్యక్త రూపం ద్వారా అవ్యక్త కలయిక సదా జరుగుతుంది మరియు సదా ఉంటుంది. కానీ సాకార రూపం ద్వారా కలయిక కు సమయం నిర్ణయించవలసి ఉంటుంది మరియు దీనిలో సమయం యొక్క హద్దు ఉంటుంది. అవ్యక్త రూపం యొక్క కలయికలో హద్దు ఉండదు. ఎవరు ఎంత సమయం కావాలంటే అంత సమయం కలుసుకోవచ్చు. అవ్యక్తశక్తి యొక్క అనుభూతి చేసుకుని స్వయాన్ని, సేవను ముందుకి తీసుకువెళ్తున్నారు. అయినప్పటికీ నిర్ణయించిన సమయం అనుసరించి ఈ సంవత్సరం సీజన్ సమాప్తి అవుతుంది (చెప్పటమైతే ఇలానే చెప్తారు) కానీ సమాప్తం కాదు. సంపన్నం అవుతుంది. కలుసుకోవడం అంటే సమానంగా అవ్వటం. సమానంగా అయ్యారు కదా! సమాప్తి కాదు భలే, సీజన్ సమయమైతే సమాప్తి అవుతుంది కానీ స్వయం సమానంగా మరియు సంపన్నంగా అయ్యారా! అందువలన బాప్‌దాదా నలువైపుల ఉన్న డబల్ విదేశీ పిల్లలను వతనంలో చూసి సంతోషిస్తున్నారు. ఎందుకంటే సాకారంలో అయితే


Created by Universal Document Converter

కొందరు వస్తారు కొందరు రాలేదు కూడా! అందువలన తమ చిత్రం లేక పత్రం పంపిస్తున్నారు. కానీ అవ్యక్త రూపంలో బాప్‌దాదా నలువైపుల ఉన్న సంఘటనను సహజంగా ప్రత్యక్షం చేయగలరు. ఒకవేళ ఇక్కడికి అందరినీ పిలిస్తే ఉండటానికి సాధనాలు కావాలి. అవ్యక్త వతనంలో అయితే ఈ స్థూల సాధనాలు అవసరం లేదు. అక్కడైతే కేవలం డబల్ విదేశీయులే కాక మొత్తం భారతదేశ పిల్లలందరినీ కలిపిన బేహద్ అవ్యక్త వతనంగా అనిపిస్తుంది. అక్కడ ఎన్ని లక్షల మంది ఉన్నా కానీ చిన్న సంఘటనలా కనిపిస్తుంది ఈరోజు అయితే కేవలం వతనంలో డబల్ విదేశీయులనే ప్రత్యక్షం చేసాను.

బాప్‌దాదా చూస్తున్నారు - రకరకాల ఆచారవ్యవహారాలలో ఉన్నప్పటికీ కూడా ధృడ సంకల్పంతో మంచి ఉన్నతి చేసారు. ఎక్కువమంది ఉత్సాహ, ఉల్లాసాలలో నడుస్తున్నారు. కొందరు ఆట చూపించేవారిగా కూడా ఉంటున్నారు. కానీ ఫలితంలో చూస్తే ముందు సంవత్సరం వరకు ఎక్కువ అలజడి ఉండేది, కానీ ఈ సంవత్సరం కొంతమంది పిల్లలు మొదటి నుండే గట్టిగా ఉన్నారు. కొంతమంది బాప్‌దాదాకి ఆట చూపించే పిల్లలని కూడా చూసారు. అలజడి అయ్యే ఆట కూడా ఆడుతున్నారు కదా! ఆ సమయంలో వీడియో చూస్తే మీకు అది పూర్తిగా డ్రామా అనిపిస్తుంది. కానీ మొదటి కంటే తేడా వచ్చింది. ఇప్పుడు అనుభవీ అయ్యి గంభీరంగా కూడా అవుతున్నారు. చదువుపై ప్రేమ మరియు స్మృతిలో ఉండే ఉత్సాహం రకరకాల ఆచార,వ్యవహారాలను, విధి, విధానాలను కూడా సహజంగా మార్చేస్తుంది. భారతవాసీయులకు పరివర్తన అవ్వటం సహజం. దేవతల గురించి తెలుసు, శాస్త్రాల జ్ఞానం గురించి తెలుసు కనుక విధానాలు భారతయులకి క్రొత్త కాదు. అయినప్పటికీ మొత్తం నలువైపుల నిశ్చయబుద్ధి, స్థిరమైన, అచంచలమైన ఆత్మలని చూసారు. ఈ విధమైన నిశ్చయబుద్ధి ఆత్మలు ఇతరులని కూడా నిశ్చయబుద్ధిగా చేయటంలో ఉదాహరణగా అయ్యారు. కుటుంబంలో ఉంటూ కూడా శక్తిశాలి సంకల్పం ద్వారా దృష్టి, వృత్తిని పరివర్తన చేసుకుంటున్నారు. అటువటి విశేష రత్నాలను కూడా చూసారు. కొంతమంది పిల్లలు తమ విధానం ప్రకారం అల్పకాలిక సాధనాలలో, అల్పకాలిక సుఖాలలో నిమగ్నం అయ్యి ఉన్నా కానీ, రాత్రి - పగలు పరివర్తనలో మంచి తీవ్ర పురుషార్థుల వరుసలో నడుస్తున్నారు. ఎక్కువ తెలివిగా లేనప్పటికి మంచిగా అయితే ఉన్నారు.

మనస్సు ద్వారా త్యాగం చేసిన తర్వాత మరలా కళ్ళు వెళ్ళకూడదు, ఇటువంటి పిల్లలు కూడా ఉన్నారు. ఈరోజు మొత్తం ఫలితం చూస్తున్నారు. బ్రహ్మాబాబా కూడా పిల్లలందరినీ చూసి విశేషంగా సంతోషిస్తున్నారు. శక్తిశాలి ఆత్మలని చూసి బాప్‌దాదా నవ్వుతూ ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. బ్రహ్మ యొక్క రచన రెండు రకాలుగా మహిమ చేయబడుతుంది. 1. బ్రహ్మ నోటి ద్వారా బ్రాహ్మణులు వచ్చారు మరియు 2. బ్రహ్మ సంకల్పం ద్వారా సృష్టి రచించారు. బ్రహ్మాబాబా ఎంత సమయం నుండి శ్రేష్ఠ శక్తిశాలి సంకల్పం చేసారు! బాప్‌దాదాలు ఇద్దరు కానీ రచనని శివుని రచన అనరు. శివవంశీ అంటారు. కానీ శివకుమారులు, శివకుమారీలు అనరు. బ్రహ్మాకుమారీలు, కుమారులు అని అంటారు. బ్రహ్మ విశేష శ్రేష్టసంకల్పం ద్వారా ఆహ్వానం చేసారు అంటే రచన రచించారు. బ్రహ్మ యొక్క శక్తిశాలి సంకల్పం ద్వారా, ఆహ్వానం ద్వారా సాకారంలోకి చేరుకున్నారు. సంకల్పం యొక్క రచన కూడా తక్కువైనది కాదు. శక్తిశాలి సంకల్పం దూరంగా అనేక రకాలైన పరదాలో ఉన్న పిల్లలను పరివారంలోకి తీసుకువచ్చింది, శ్రేష్ఠ శక్తిశాలి


Created by Universal Document Converter

సంకల్పం ప్రేరణ ఇచ్చి సమీపంగా తీసుకువచ్చింది. అందువలనే ఈ శక్తిశాలీ సంకల్పం యొక్క రచన కూడా శక్తిశాలి. కొందరికి అనుభవం కూడా ఉంది- బుద్ధికి ఎవరో విశేషంగా ప్రేరణ ఇచ్చి సమీపంగా తీసుకువచ్చారు అని. బ్రహ్మ యొక్క శక్తిశాలి సంకల్పం కారణంగానే బ్రహ్మ యొక్క చిత్రం చూడగానే చైతన్యత అనుభవం అవుతుంది. చైతన్యం సంబంధం యొక్క అనుభవం ద్వారా ముందుకు వెళ్తున్నారు. బాప్‌దాదా రచనని చూసి సంతోషిస్తున్నారు. ఇప్పుడు ఇక ముందు ఇంకా శక్తిశాలి రచన యొక్క ప్రత్యక్ష ఋజువు చూపిస్తారు. డబుల్ విదేశీయులకు ఇప్పుడు సేవా సమయం యొక్క లెక్కతో చిన్నతనం యొక్క సమయం సమాప్తి అయిపోయింది. ఇప్పుడు అనుభవీ అయ్యి ఇతరులని కూడా అచంచలంగా, స్థిరంగా చేసి అనుభవం చేయించే సమయం. ఇప్పుడు ఆటలు ఆడుకునే సమయం సమాప్తి అయిపోయింది. ఇప్పుడు సదా సమర్థంగా అయ్యి నిర్బల ఆత్మలను సమర్థంగా చేస్తూ నడవండి. మీలో నిర్బల సంస్కారం ఉంటే ఇతరులని కూడా నిర్బలంగా చేస్తారు. సమయం తక్కువ మరియు ఎక్కువ రచన రావాలి. చాలా మంది తయారయ్యారు అని ఈ సంఖ్యతోనే సంతోషపడిపోకండి. ఇప్పుడు సంఖ్య పెంచాలి. కానీ, ఇప్పుడు మీరు ఇంత సమయం పాలన తీసుకున్నారు కానీ మీరు ఏ విధి తో పాలన తీసుకున్నారో అది పరివర్తన అయిపోతూ ఉంటుంది.

50 సం॥ల పాలన తీసుకున్న గోల్డెన్ జూబ్లీ వారికి మరియు సిల్వర్ జూబ్లీ వారికి తేడా ఉంది కదా! అదేవిధంగా వెనుక వచ్చే వారిలో కూడా తేడా ఉంటుంది. కొద్ది సమయంలో వారిని శక్తిశాలిగా చేయాలి. స్వయం వారికి శ్రేష్టభావన ఉంటుంది. కానీ కొద్ది సమయంలో ముందుకి వెళ్ళే ఆ పిల్లలకు మీ సంబంధ సంపర్కం యొక్క సహయోగం ఇవ్వాలి. దాని ద్వారా వారికి సహజంగా ముందుకి వెళ్ళే ఉత్సాహం మరియు ధైర్యం వస్తుంది. ఇప్పుడు ఈ సేవ చాలా జరుగనున్నది. కేవలం ఇప్పుడు మీ కొరకు శక్తులని జమ చేసుకునే సమయం కాదు. కానీ, మీతో పాటు అనేక ఆత్మలకి సహయోగం ఇవ్వాలి, అంతగా మీరు శక్తులను జమ చేసుకోవాలి. కేవలం సహయోగం తీసుకునే వారిగా కాదు. ఇచ్చేవారిగా అవ్వాలి. ఎవరికైతే జ్ఞానంలోకి వచ్చి 2 సం॥లు అయ్యిందో వారికి ఆ 2 సం॥లు కూడా తక్కువ కాదు. కొద్ది సమయంలో అన్నీ అనుభవం చేసుకోవాలి. వృక్షంలో చివర వచ్చేవారు కూడా తప్పకుండా నాలుగు స్థితులు దాటాలి అని చూపించారు కదా! 10-12 జన్మలైనా ఎన్ని జన్మలైనా నాలుగు స్థితులు దాటాలి. వెనుక వచ్చేవారు కూడా కొద్ది సమయంలో సర్వశక్తులు అనుభవం చేసుకోవాలి. విద్యార్థి జీవితం కూడా మరియు వెనువెంట సేవాధారిగా కూడా అనుభవం చేసుకోవాలి. సేవాధారి అంటే కేవలం కోర్సు చెప్పటం, ఉపన్యాసం చెప్పటం కాదు, సేవాధారి అంటే సదా ఉత్సాహ, ఉల్లాసాల యొక్క సహయోగం ఇవ్వాలి. శక్తిశాలిగా చేసే సహయోగం ఇవ్వాలి. కొద్ది సమయంలో అన్ని సబ్జక్టులు పాస్ అవ్వాలి. ఇంత తీవ్రగతితో చేస్తేనే చేరుకుంటారు కదా! అందువలన ఒకరికొకరి సహయోగిగా అవ్వాలి. ఒకరికొకరు యోగిగా కాదు, ఒకరితో ఒకరు యోగం జోడించడం ప్రారంభించకండి. సహయోగి ఆత్మ సదా సహయోగం ద్వారా బాబాకి సమీపంగా మరియు బాబా సమానంగా చేస్తుంది. మీ సమానంగా కాదు కానీ బాబా సమానంగా చేయాలి. మీలో ఏదైనా బలహీనత ఉంటే దానిని ఇక్కడే వదలి వెళ్ళాలి. విదేశానికి తీసుకు వెళ్ళకూడదు. శక్తిశాలి ఆత్మగా అయ్యి శక్తిశాలిగా చేయాలి. ఇదే విశేష దృఢ సంకల్పం సదా స్మృతిలో ఉండాలి.


Created by Universal Document Converter

నలువైపుల ఉన్న పిల్లలందరికీ విశేషంగా స్నేహ,సంపన్న ప్రియస్మృతులు ఇస్తున్నారు. సదా స్నేహి, సదా సహయోగి మరియు సదా శక్తిశాలిగా ఉండే శ్రేష్ట ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సర్వశక్తిసంపన్నంగా అయ్యే మరియు వరదానం పొందే సంవత్సరం .... 31-3-86

సర్వశక్తివంతుడు వరదాత అయిన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు సర్వఖజానాలకు యజమాని తన మాస్టర్ పిల్లలను చూస్తున్నారు. పిల్లల నుండి యాజమానులుగా ఎంత వరకు తయారయ్యారు? అనేది చూస్తున్నారు. ఈ సమయంలో ఎవరైతే శ్రేష్ట ఆత్మలు సర్వశక్తుల యొక్క ఖజానాలకు యజమాని అవుతారో ఆ సంస్కారం భవిష్యత్తులో కూడా విశ్వానికి యజమానిగా చేస్తుంది. కనుక ఏమి చూశారు? పిల్లలుగా అందరు అయ్యారు. బాబా మరియు నేను... ఈ సంలగ్నత పిల్లలు అందరిలో ఉంది. పిల్లల స్థితి యొక్క నషా అందరిలో ఉంది కానీ పిల్లల నుండి యజమాని అంటే బాబా సమాన సంపన్న స్థితి ఉండాలి. పిల్లవాని స్థితి మరియు యజమాని స్థితి, వీటిలో తేడా చూశారు. యజమాని స్థితి అంటే ప్రతీ అడుగు స్వతహాగానే స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల సంపన్న స్థితి ఉంటుంది. వీరినే మాస్టర్ అంటే పిల్లల నుండి యజమాని అని అంటారు. యజమాని స్థితి యొక్క విశేషత - ఎంత యజమాని స్థితి ఉంటుందో అంత విశ్వసేవాధారి సంస్కారం సదా ప్రత్యక్షరూపంలో ఉంటుంది. ఎంత యజమాని స్థితి యొక్క నషా ఉంటుందో అంత విశ్వసేవాధారి యొక్క నషా కూడా ఉంటుంది. రెండింటి సమానత ఉండాలి ఇదే బాబా సమానంగా యజమాని అవ్వటం. పిల్లలు మరియు యజమాని రెండు స్వరూపాలు కూడా సదా ప్రత్యక్ష కర్మలోకి వస్తున్నాయా లేక కేవలం జ్ఞానం వరకే ఉన్నారా?అని ఈ ఫలితం చూస్తున్నారు. కానీ జ్ఞానం మరియు ప్రత్యక్ష కర్మలో తేడా వస్తుంది. కొంతమంది పిల్లలు ఈ సమానతలో బాబా సమానంగా మంచిగా ప్రత్యక్షరూపంలో ఉన్నారు. కొంతమంది ఇప్పుడు కూడా పిల్లల స్థితిలో ఉంటున్నారు కానీ యజమాని స్థితి యొక్క ఆత్మిక నషాలో బాబా సమానంగా అయ్యే శక్తిశాలిస్థితిలో అప్పుడప్పుడు స్థితులవుతూ ఉన్నారు మరియు అప్పుడప్పుడు స్థితులవ్వటానికి చేసే ప్రయత్నంలో సమయం పోతుంది.

పిల్లలందరి శ్రేష్ట లక్ష్యం - బాబా సమానంగా అవ్వాల్సిందే. లక్ష్యం శక్తిశాలిగా ఉంది ఇప్పుడు ఆ లక్ష్యాన్ని సంకల్పం, మాట, కర్మ, సంబంధ సంప్రదింపుల్లోకి తీసుకురావాలి. దీనిలో తేడా వచ్చేస్తుంది. కొంతమంది పిల్లలు సంకల్పం వరకు సమాన స్థితిలో ఉంటున్నారు. కొంతమంది పిల్లలు సంకల్పంతో పాటు వాక్కు వరకు కూడా వస్తున్నారు. అప్పుడప్పుడు కర్మలోకి కూడా వస్తున్నారు కానీ ఎప్పుడైతే సంబంధ సంప్రదింపుల్లోకి వస్తున్నారో, సేవాసంబంధంలోకి వస్తున్నారో ఈ సంబంధం మరియు సంప్రదింపుల్లోకి రావటంలో శాతం అప్పుడప్పుడు తక్కువ అయిపోతుంది. బాబా సమానంగా అవ్వటం అంటే ఒకే సమయంలో సంకల్పం, మాట, కర్మ, సంబంధం అన్నింటిలో బాబా సమాన స్థితి ఉండాలి. కొంతమంది రెండింటిలో ఉంటున్నారు. కొంతమంది


Created by Universal Document Converter

మూడింటిలో ఉంటున్నారు కానీ నాలుగు స్థితులు ఏవైతే చెప్పారో దానిలో అప్పుడప్పుడు ఒకవిధంగా అప్పుడప్పుడు మరోవిధంగా ఉంటున్నారు. బాప్‌దాదా పిల్లల పట్ల సదా అతి స్నేహి. స్నేహం యొక్క స్వరూపం అంటే కేవలం అవ్యక్తుడిని వ్యక్త రూపంలో కలుసుకోవటం కాదు. కానీ స్నేహం యొక్క స్వరూపం ఏమిటంటే సమానంగా అవ్వటం. కొంతమంది పిల్లలు బాబా నిర్మోహి అని అనుకుంటున్నారు కానీ ఇది నిర్మోహి అవ్వటం కాదు, ఇది విశేష స్నేహ స్వరూపం.

బాప్‌దాదా ఇంతకు ముందే చెప్పారు - చాలా కాలం ప్రాప్తి యొక్క సమయం ఇప్పుడు చాలా తక్కువ ఉంది. అందువలన బాప్‌దాదా పిల్లలకు సదా చాలా కాలం విశేష ధృడత యొక్క తపస్సు ద్వారా స్వయం తపస్సు చేయటం అంటే గట్టిగా చేయటం, పరిపక్వం చేయటం. దాని కొరకు విశేష సమయం ఇస్తున్నారు. గోల్డెన్‌జూబ్లీలో అందరు బాబా సమానంగా అవుతాము, విఘ్నవినాశకులుగా అవుతాము, సమాధాన స్వరూపంగా అవుతాము అని ప్రతిజ్ఞలు చేశారు. ఈ ప్రతిజ్ఞలన్నీ బాబా దగ్గర చిత్రగుప్త రూపంలో లెక్కల ఖాతాలో రికార్డు అయిపోయాయి. ఈ రోజు కూడా కొంతమంది పిల్లలు ధృడ సంకల్పం చేశారు. సమర్పణ అవ్వటం అంటే స్వయాన్ని సర్వ ప్రాప్తులలో పరిపక్వం చేసుకోవటం. సమర్పణ యొక్క అర్ధమే సంకల్పం, మాట, కర్మ మరియు సంబంధం నాల్గింటిలో బాబా సమానంగా అవ్వటం. ఏదైతే ఉత్తరం వ్రాశారో ఆ ఉత్తరం లేదా సంకల్పం సూక్ష్మ వతనంలో బాప్‌దాదా దగ్గర సదాకాలిక రికార్డులో ఉంది. అందరి ఫైల్స్ వతనంలో ఉన్నాయి. ప్రతీ ఒక్కరి సంకల్పం అవినాశి అయ్యింది.

ఈ సంవత్సరం పిల్లల యొక్క ధృడ తపస్సు ద్వారా ప్రతి సంకల్పాన్ని అవినాశిగా చేసుకోవడానికి, స్వయం ద్వారా ధృడ అభ్యాసం ద్వారా ఆత్మిక సంభాషణ చేయడానికి, అనుభవం చేసుకోవడానికి మరియు అవతార స్వరూపం అయ్యి మరలా కర్మలోకి రావడానికి ఈ స్థితి సదాకాలికంగా మరియు గట్టిగా చేసుకోవడానికి బాప్‌దాదా ఈ సమయం ఇస్తున్నారు. వెనువెంట విశేష రూపంలో శుద్ధ సంకల్పాల జమాఖాతాను ఇంకా పెంచుకోవాలి. శుద్ధ సంకల్పశక్తి యొక్క విశేష అనుభవం అంతర్ముఖియై చేసుకోవటం ఇప్పుడు అవసరం. శుద్ధ సంకల్పాల శక్తి స్వతహాగా వ్యర్ధ సంకల్పాలను సమాప్తి చేసి ఇతరుల పట్ల కూడా శుభ భావన, శుభ కామన స్వరూపం ద్వారా పరివర్తన చేస్తుంది. ఇప్పుడు ఈ శుద్ధసంకల్పాల విశేషశక్తి యొక్క అనుభవం ఇప్పుడు వ్యర్ధ సంకల్పాలను సహజంగా పరివర్తన చేస్తుంది. కేవలం మీ యొక్క వ్యర్ధ సంకల్పాలనే కాదు, ఇతరుల పట్ల కూడా మీ శుద్ధసంకల్పం శుభభావన, శుభకామన స్వరూపంగా పరివర్తన అయిపోతుంది. ఇప్పుడు ఈ శుద్ధ సంకల్పాల యొక్క శక్తి యొక్క స్టాకుని స్వయం కోసం జమ చేసుకోవటం చాలా అవసరం. మురళి వినాలనే సంలగ్నత మంచిదే. మురళి అంటే ఖజానా. మురళి యొక్క ప్రతీ విషయాన్ని శక్తి రూపంలో జమ చేసుకోవటం అంటే శుద్ధ సంకల్ప శక్తిని పెంచుకోవటం. శక్తి రూపంలో ప్రతి సమయం కార్యంలో ఉపయోగించాలి. ఇప్పుడు ఈ విశేషత యొక్క విశేష ధ్యాస పెట్టాలి. శుద్ధ సంకల్పశక్తిని ఎంత అనుభవం చేసుకుంటారో అంత మనసాసేవ కూడా సహజంగా అనుభవం చేసుకుంటారు. మొదట స్వయం పట్ల శుద్ధ సంకల్పాల శక్తిని జమ చేసుకోవాలి మరియు వెనువెంట మీరందరు బాబాతో పాటు విశ్వకళ్యాణకారి, విశ్వపరివర్తక ఆత్మలు కనుక విశ్వం పట్ల కూడా ఈ శుద్ధ సంకల్ప శక్తి ద్వారా పరివర్తన చేసే కార్యం ఇప్పుడు మిగిలి ఉంది. ఎలాగైతే వర్తమాన సమయంలో బ్రహ్మాబాబా అవ్యక్తరూపధారి అయ్యి సంకల్పశక్తి


Created by Universal Document Converter

ద్వారా మనందరినీ పాలన చేస్తున్నారు. సేవావృద్ధికి సహయోగియై ముందుకి తీసుకువెళ్తున్నారు. ఈ విశేష సేవ శుద్ధసంకల్పశక్తి ద్వారా నడుస్తుంది కనుక బ్రహ్మాబాబా సమానంగా ఇప్పుడు ఈ విశేషత మీలో పెంచుకుని తపస్సు రూపంలో అభ్యాసం చేయాలి. తపస్సు అంటే ధృడతతో కూడిన అభ్యాసం చేయాలి. సాధారణ అభ్యాసాన్ని తపస్సు అనరు. ఇప్పుడు తపస్సు కోసం సమయం ఇస్తున్నారు. ఇప్పుడే ఎందుకు ఇస్తున్నారు? ఎందుకంటే ఈ సమయం మీకు చాలా కాలంలో జమ అవుతుంది. బాప్‌దాదా అందరికీ చాలా కాలం యొక్క ప్రాప్తిని ఇవ్వడానికి నిమిత్తమయ్యారు. బాప్‌దాదా పిల్లలందరినీ చాలా కాలం యొక్క రాజ్యభాగ్యాధికారిగా తయారుచేయాలనుకుంటున్నారు. చాలా కాలం యొక్క సమయం ఇప్పుడు చాలా తక్కువగా ఉంది. అందువలన ప్రతీ విషయం యొక్క అభ్యాసాన్ని తపస్సు రూపంలో చేయడానికి ఈ విశేష సమయం ఇస్తున్నారు. ఎందుకంటే ఎలాంటి సమయం వస్తుందంటే మీరందరు దాత, వరదాత అయ్యి కొద్దిసమయంలో అందరికీ ఇవ్వాలి. కనుక సర్వ ఖజానాలతో జమఖాతాను సంపన్నం చేసుకోవడానికి సమయం ఇస్తున్నారు.

రెండవ విషయం - విఘ్నవినాశకులుగా సమాధాన స్వరూపంగా అవుతాము అని ఏదైతేప్రతిజ్ఞ చేసారో స్వయం పట్ల మరియు విశ్వం పట్ల విఘ్నవినాశకులుగా అయ్యే విశేష ధృఢ సంకల్పం మరియు ధృఢ స్వరూపం రెండు ఉండాలి. కేవలం సంకల్పమే కాదు, స్వరూపంగా కూడా అవ్వాలి. ఈ సంవత్సరం బాప్‌దాదా ఎగ్స్ట్రా అవకాశం ఇస్తున్నారు. ఎవరు విఘ్నవినాశకులుగా అయ్యే భాగ్యం తీసుకోవాలనుకుంటున్నారో వారు ఈ సంవత్సరం తీసుకోవచ్చు. ఈ సంవత్సరానికి విశేష వరదానం ఉంది కానీ వరదానం తీసుకునేటందుకు విశేషంగా రెండు రకాలైన ధ్యాస పెట్టుకోవాలి. ఒకటి- సదా బాబా సమానంగా ఇచ్చేవారిగా అవ్వాలి, తీసుకునే భావన పెట్టుకోకూడదు. గౌరవం లభిస్తే, స్నేహం లభిస్తే అప్పుడు స్నేహిగా అవుతాను, గౌరవం ఇస్తే గౌరవం ఇస్తాను ఇలా ఉండకూడదు. దాత బిడ్డగా అయ్యి నేను ఇవ్వాలి. తీసుకునే భావన పెట్టుకోకూడదు. శ్రేష్టకర్మ చేస్తూ ఇతరుల నుండి లభించాలి అనే భావన పెట్టుకోకూడదు. శ్రేష్ట కర్మకు ఫలం శ్రేష్టంగానే ఉంటుంది. ఈ జ్ఞానం మీకు తెలుసు కానీ చేసే సమయంలో ఈ సంకల్పం పెట్టుకోకూడదు. వరదానం తీసుకునే పాత్రులుగా అయ్యేటందుకు ఒకటి - దాతగా ఉండాలి మరియు రెండవది- విఘ్నవినాశకులుగా అవ్వాలి. ఇముడ్చుకునే శక్తిని విశేషంగా ధ్యాసలో ఉంచుకోవాలి.సాగరుని పిల్లలు కనుక సాగరుని విశేషతయే - ఇముడ్చుకోవటం. ఎవరిలో ఇముడ్చుకునేశక్తి ఉంటుందో అదే శుభభావన కళ్యాణం యొక్క కామనను పూర్తి చేస్తుంది. అందువలన దాతగా అవ్వాలి మరియు ఇముడ్చుకునే శక్తి స్వరూపంతో సాగరునిగా అవ్వాలి. ఈ రెండు విశేషతలు సదా కర్మ వరకు తీసుకురావాలి. కొన్ని సార్లు, కొంతమంది పిల్లలు ఇది చేద్దాము అని ఆలోచించాను కానీ చేయటంలో మారిపోయింది అంటున్నారు. కనుక ఈ సంవత్సరం నాలుగు విషయాలలో ఒకే సమయంలో సమానత యొక్క విశేష అభ్యాసం చేయాలి. అర్థమైందా! ఒక విషయం ఏమిటంటే, ఖజానాలనుజమ చేసుకోవాలి మరియు దాతగా అయ్యి ఇచ్చే సంస్కారం స్వతహా రూపంలో ధారణ అయిపోవాలి దీని కొరకు సమయాన్ని ఇస్తున్నాను. మరియు విఘ్నవినాశకులుగా అవ్వాలి మరియు తయారుచేయాలి. దీనిలో సదాకాలికంగా స్వయం యొక్క నెంబర్ నిశ్చితం చేసుకునే అవకాశం ఇస్తున్నారు. ఏది ఏమైనా స్వయం తపస్సు చేయండి మరియు


Created by Universal Document Converter

ఎవరి విఘ్నాలనైనా సమాప్తి చేసుకోవటంలో సహయోగి అవ్వండి. ఎంత వంగాల్సి వచ్చినా ఇక్కడ వంగటం అంటే సదాకాలికంగా ఊయలలో ఊగటం. ఎలా అయితే శ్రీకృష్ణుడిని ఎంత ప్రేమతో ఊయలలో ఊపుతారు, అలాగే ఇప్పుడు బాబా పిల్లలలైన మిమ్మల్ని తన ఒడి అనే ఊయలలో ఊపుతారు మరియు భవిష్యత్తులో రత్నజడిత ఊయలలో ఊగుతారు మరియు భక్తిలో పూజ్యులుగా అయ్యి ఊయలలో ఊగుతారు. వంగి ఉండటం- తొలగిపోవటం ఇది మహానత. నేనే ఎందుకు వంగాలి, వారు ఎందుకు వంగరు అనుకోకండి, దీనిలో స్వయాన్ని తక్కువగా అనుకోకండి. ఈ వంగటమే మహానత. ఈ చనిపోవటం, చనిపోవటం కాదు, అవినాశి ప్రాప్తులతో జీవించటం అందువలనే సదా విఘ్నవినాశకులుగా అవ్వాలి మరియు తయారుచేయాలి. దీనిలో మొదటి డివిజన్‌లోకి వచ్చే అవకాశం ఎవరు కావాలంటే వారు తీసుకోవచ్చు. ఈ విశేష అవకాశం తీసుకునే సమయం యొక్క మహత్వం బాప్‌దాదా చెప్తున్నారు. సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని తపస్య చేయాలి.

మూడవ విషయం - ఇప్పుడుసమయానుసారం వాయుమండలంలో ఎంతగా అశాంతి మరియు అలజడి పెరుగుతుందో అంతగా బుద్ధి యొక్క లైన్ చాలా స్పష్టంగా ఉండాలి. సమయానుసారం టచ్చింగ్ మరియు క్యాచింగ్ (ప్రేరణా శక్తి మరియు గ్రహించే శక్తి) ఈ రెండు శక్తులు చాలా అవసరం. ఒకటి, బాప్‌దాదా యొక్క సలహాను బుద్ధి ద్వారా గ్రహించండి. ఒకవేళ లైన్ స్పష్టంగా లేకపోతే కనుక బాప్‌దాదా యొక్క సలహాతో పాటు మన్మతం కూడా కలిసిపోతుంది మరియు కల్తీ అయిపోయిన కారణంగా సమయానికి మోసపోతారు. ఎంతగా బుద్ధి స్పష్టంగా ఉంటుందో అంతగా బాబా యొక్క సలహాను స్పష్టంగా గ్రహించగలరు మరియు ఎంతగా బుద్ధి లైన్ స్పష్టంగా ఉంటుందో అంతగా స్వయం యొక్క ఉన్నతి పట్ల, సేవా వృద్ధి పట్ల మరియు సర్వాత్మలకు దాత అయ్యి ఇచ్చే శక్తులు సహజంగా పెరుగుతాయి మరియు ఈ సమయంలో ఈ ఆత్మకు సహజ సేవాసాధనం లేదా స్వ ఉన్నతికి ఈ సాధనం యదార్ధమైనది అని ప్రేరణ వస్తుంది. కనుక వర్తమాన సమయానుసారం ఈ రెండు శక్తులు చాలా అవసరం. వీటిని పెంచుకునేటందుకు ఏక్‌నామి (ఒకే బాబా యొక్క పేరు) మరియు ఎకానమి (పొదుపు) గా అవ్వాలి. ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు. ఇతరులతో తగుల్పాటు అనేది వేరే విషయం. తగుల్పాటు తప్పే కానీ ఇతరుల స్వభావం యొక్క ప్రభావం మీ స్థితిని అలజడిలోకి తీసుకువస్తుంది.ఇతరుల సంస్కారాలు బుద్ధిని సంఘర్షణలోకి తీసుకువచ్చేస్తాయి.ఆ సమయంలో బుద్ధిలో బాబా ఉంటారా లేక సంస్కారం ఉంటుందా? తగుల్పాటు రూపంలో బుద్ధిని ప్రభావితం చేసినా, సంఘర్షణ రూపంలో బుద్ధిని ప్రభావితం చేసినా కానీ బుద్ధి లైన్ సదా స్పష్టంగా ఉండాలి. ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు దీనినే ఏక్‌నామి అని అంటారు.మరి ఎకానమి అంటే పొదుపు ఏమిటి? కేవలం స్థూలధనం యొక్క పొదుపుని పొదుపు అని అనరు.అది కూడా అవసరమే కానీ సమయం కూడా ధనం, సంకల్పం కూడా ధనం, శక్తులు కూడా ధనం, వీటన్నింటిని పొదుపు చేయాలి. వ్యర్ధంగా పోగొట్టుకోకూడదు. పొదుపు చేసుకోవటం అంటే జమాఖాతాను పెంచుకోవటం. ఏక్‌నామి మరియు ఎకానమి యొక్క సంస్కారం ఉన్నవారు ఈ రెండు శక్తులను( టచ్చింగ్ మరియు క్యాచింగ్) అనుభవం చేసుకుంటారు మరియు ఈ అనుభవం వినాశన సమయంలో చేసుకోవటం కాదు, ఇప్పటి నుండి అభ్యాసం చేయాలి.సమయానికి ఈ అభ్యాసం ఉన్నప్పుడే అంతిమంలో శ్రేష్ఠ గతిని


Created by Universal Document Converter

మరియు మతిని పొందగలరు.ఇప్పుడు వినాశనం యొక్క సమయం కొద్దిగానే ఉందనుకోండి అంటే 10 సంవత్సరాలు ఉందనుకుందాం 10 సవంవత్సరాల తర్వాత ఈ పురుషార్థం చేయలేరు. ఎంత శ్రమ చేసినా చేయలేరు.బలహీనం అయిపోతారు. తర్వాత అంతిమంలో యుద్ధంలో చనిపోతారు. సఫలతలో కాదు.త్రేతాయుగీగా అవ్వకూడదు కదా! శ్రమలో మరియు బాణం వేయటంలో ఉండకూడదు. సదా ప్రేమలో, సంతోషంలో ఉండాలి అంటే మురళీధరులుగా ఉండాలి, సూర్యవంశీయులుగా అవ్వాలి. మురళి నాట్యం చేయిస్తుంది మరియు బాణపు పుల్లలు యుద్ధం చేయటంలో శ్రమ చేయిస్తాయి కనుక బాణపు పుల్లల వారిగా కాదు, మురళీధరులుగా అవ్వాలి కనుక మరలా ఎవరు కొద్దిగా ఎగ్స్ట్రా సమయం ఇవ్వండి అని నిందించకండి. అవకాశం ఇవ్వండి, కృప చూపిచండి అని అడిగినా ఇవన్నీ నడవవు అందువలనే మొదటే చెప్తున్నాను.వెనుక వచ్చినా, లేక ముందు వచ్చినా కానీ సమయానుసారం అందరు చివరి స్థితికి చేరుకునే సమయం. ఇలా తీవ్ర వేగంతో నడవాలి. అర్ధమైందా!

నాల్గవ విషయం - నలువైపుల దేశ, విదేశాలలో, విదేశాలలో కొన్ని చిన్న, చిన్న స్థానాలు కూడా ఉన్నాయి అవి ఇప్పటి సమయానుసారం సాధారణంగా ఉండచ్చు కానీ వాటిలో కూడా సంపన్న పిల్లలు ఉన్నారు. కొంతమంది ఎలా ఉన్నారంటే నిమిత్తంగా అయినవారు తమ దగ్గరికి కూడా రావాలని చాలా సమయం నుండి అశతో చూస్తున్నారు. కానీ ఆ ఆశ పూర్తి అవ్వటంలేదు. విశేషంగా మహారథి పిల్లలు ప్లాన్ తయారుచేసుకుని నలువైపుల ఎవరైతే ఆశాదీపంగా అయ్యి ఉన్నారో వారిని మేల్కొల్పడానికి వెళ్ళాలి. ఆ ఆశాదీపాలను మేల్కొల్పాలి అందువలనే బాప్‌దాదా విశేషంగా సమయం ఇస్తున్నారు.మహారథులందరు కలిసి రకరకాలైన ప్రాంతాలను పంచుకుని సమయం లేక ఏ గ్రామాలలో పిల్లల దగ్గరికి వెళ్ళలేకపోతున్నారో వారి ఆశ పూర్తి చేయాలి. ముఖ్య ప్రాంతాలకైతే ముఖ్యమైన ప్రోగ్రామ్‌ల సమయంలో వెళ్తున్నారు కానీ చిన్న, చిన్న స్థానాలలో వారు శక్తిననుసరించి చేసే ప్రోగ్రామే పెద్ద ప్రోగ్రామ్. వారి భావనయే పెద్ద ప్రోగ్రామ్. బాప్‌దాదా దగ్గర చాలా సమయం నుండి అలాంటి పిల్లల యొక్క కోరికల ఫైల్ ఉంది. ఈ ఫైల్ కూడా బాప్‌దాదా పూర్తి చేయాలనుకుంటున్నారు. మహారథి పిల్లలకు చక్రవర్తిగా అయ్యే విశేష అవకాశం ఇస్తున్నారు అలాగని అన్ని ప్రాంతాలకు దాదీయే వెళ్ళాలని కాదు. ఒక దాదీయే అన్ని వైపులకు వెళ్ళాలంటే 5 సంవత్సరాలు పట్టేస్తుంది అయితే 5 సంవత్సరాలు బాప్‌దాదా రారు, దీనికి అంగీకారమేనా? ఇక్కడ బాప్‌దాదా సీజన్ నడుస్తుంటే దాదీ చక్రం తిరుగుతూ ఉంటే ఇది కూడా బావుండదు అందువలన మహారథులు ప్రోగ్రామ్ తయారుచేసుకోవాలి. ఎక్కడికి ఎవరు వెళ్ళలేదో అక్కడికి వెళ్ళే ప్రోగ్రామ్ తయారుచేసుకోవాలి మరియు విశేషంగా ఈ సంవత్సరం ఎక్కడికి వెళ్ళినా ఒక రోజు బయటి సేవ, ఒక రోజు బ్రాహ్మణుల తపస్యా ప్రోగ్రామ్- ఈ రెండు ప్రోగ్రామ్స్ తప్పకుండా ఉండాలి. కేవలం ప్రోగ్రామ్‌కి వెళ్ళి పరుగు పెట్టుకుంటూ వచ్చేయటం కాదు. ఎంత వీలైతే అంత దానిలో విశేషంగా బ్రాహ్మణాత్మలకు రిఫ్రెష్‌మెంట్ ఉండాలి మరియు వెనువెంట దానిలో వి.ఐ.పిల సంపర్కం కూడా జరగాలి కానీ చిన్న ప్రోగ్రామ్ చాలు. మొదటే ఇలాంటి ప్రోగ్రామ్ తయారుచేసుకోండి, దాని ద్వారా బ్రాహ్మణాత్మలకు కూడా విశేషంగా ఉత్సాహ, ఉల్లాసాల శక్తి లభించాలి, నిర్విఘ్నంగా అయ్యే ధైర్యం, ఉల్లాసం నిండాలి. నలువైపుల చక్రం తిరిగే ప్రోగ్రామ్ కొరకు కూడా ఈ సమయం ఇస్తున్నాను. ఎందుకంటే సమయానుసారం పరిస్థితులు కూడా


Created by Universal Document Converter

మారుతున్నాయి మరియు మారుతూనే ఉంటాయి. అందువలన ఫైల్‌ని సమాప్తి చేయాలి. బాప్‌దాదా విశేషంగా ఏమి చూడాలనుకుంటున్నారో అది మరలా రివైజ్ చేస్తాను.

1.సదా స్వయాన్ని, సర్వులను సంతుష్టం చేసే సంతుష్టమణులుగా అవ్వాలి. 2.స్వయం యొక్క పురుషార్థం పట్ల,సేవ పట్ల మరియు సంఘటనలో ఒకరిపట్ల ఒకరు విశాలబుద్ధితో ఉండాలి. హద్దు బుద్ధిలోకి రాకూడదు. నేను ఇది కోరుకుంటున్నాను, ఇది నా ఆలోచన ఇలా అనటం విశాలత కాదు. చాలా మంది మరియు నిమిత్త ఆత్మలు పరిశీలించి చెప్తారో అదే విశాలబుద్ధి. ఎక్కడ చాలా మంది ఉంటారో అక్కడ నేను ఉండాలి అనుకోవాలి ఇదే సంఘటనా శక్తిని పెంచుకోవటం. నా ఆలోచన చాలా గొప్పది అని దీనిలో గొప్పతనాన్ని చూపించకండి. భలే అది ఎంత మంచిదైనా కానీ ఎక్కడ సంఘటన తెగిపోతుందో అక్కడ ఆ మంచి కూడా సాధారణం అయిపోతుంది. సంఘటనా శక్తిని పెంచుకునే విశాలత ఉండాలి. దీనిలో మీ ఆలోచన త్యాగం చేయాల్సి వచ్చినా ఆ త్యాగంలోనే భాగ్యం ఉంటుంది. ఇక్కడ సంఘటన నుండి వేరుగా ఉంటే అక్కడ విశ్వం యొక్క ఉన్నత కుటుంబంలోకి రాలేము అనే విషయాన్ని సదా స్మృతి ఉంచుకోండి. ఇప్పటి సంఘటన 21 జన్మలు సమీప సంబంధంలోకి తీసుకువస్తుంది అందువలన సంఘటనా శక్తిని పెంచుకోవటం- ఇది బ్రాహ్మణ జీవితం యొక్క మొదటి కార్యం.అందువలన దీనిలో విశాలబుద్ధిగా అవ్వండి, బేహద్‌గా అవ్వండి కేవలం మీ వైపే రాజ్యాన్ని ఆకర్షితం చేసుకోకండి. ఇతరులకు కూడా ఇస్తే మీకు వారు ఇస్తారు లేకపోతే వారు కూడా కొద్ది,కొద్దిగా ఇచ్చి తర్వాత మొత్తం లాగేసుకుంటారు. 3.మూడవ విషయం - ప్రసన్నత. సంతుష్టత మరియు విశాలత యొక్క ప్రత్యక్ష స్వరూపం - ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క ముఖంపై, మనస్సుపై ప్రసన్నత యొక్క గుర్తులు కనిపిస్తాయి. ప్రశ్నచిత్త్ కాదు, ప్రసన్నచిత్త్‌లుగా ఉండాలి. ముఖంలో సంకల్పం మరియు స్వరూపం యొక్క అవినాశి ప్రసన్నత ఉండాలి. సంతుష్టత, విశాలత మరియు ప్రసన్నత. ఇదే 18వ అధ్యాయం యొక్క సమాప్తి. అర్థమైందా! ఇప్పుడు ఈ ఫలితం యొక్క తపస్సు చేయండి. వీరు చేయటంలేదు, నేను ఎందుకు చేయాలి అని ఒకరికొకరు చూసుకోకూడదు. నేను చేసి చూపించాలి, నేను నిమిత్తంగా అయ్యి వాతావరణంలో తరంగాలు వ్యాపింపచేయాలి అని అనుకోవాలి. అర్థమైందా! అంటే దీని భావం బాబాకి స్నేహం లేదు అని కాదు, ఇంకా విశేష స్నేహం ఉంటుంది. విశేషంగా మరలా బాప్‌దాదా జనవరి 18కి వచ్చి మిగిలిన సగం ఫలితం చెప్తాను. సీజన్ అయిపోలేదు కానీ జనవరి 18కి వచ్చి మురళి చెప్తాను. జనవరి 18 మరియు జనవరి 21 ఈ రెండు తారీఖులు విశేషమైనవి. ఈ అవ్యక్త దినోత్సవం యొక్క స్మృతిచిహ్నం జరిపేటందుకు అవ్యక్త బాప్‌దాదా వస్తారు. కేవలం మురళి చెప్తాను, టోలీ (ప్రసాదం) ఇస్తాను. ఎందుకంటే సాకారవతనం కదా!హద్దు యొక్క ప్రపంచంలో ఉండటానికి, చేయటానికి కూడా హద్దు పెట్టుకోవాల్సి ఉంటుంది. ఎలా అయితే బాబా దేహ బంధనలోకి వస్తున్నారో అలాగే మీరు కూడా నియమాల బంధనలోకి రావల్సి ఉంటుంది. వతనంలో అందరు నిర్బంధునులే. బట్టీలు కూడా ఇక్కడ పెట్టండి లేదా అక్కడికి వెళ్ళి అయినా పెట్టండి. ఆ స్థానాన్ని అనుసరించి బాప్‌దాదా స్వతంత్రత ఇస్తున్నారు. దానిలో కూడా చాలా మంది రిఫ్రెష్ అవ్వాలి అటువంటి ప్రోగ్రామ్ తయారుచేయాలి. భలే మధువనం యొక్క వాతావరణం వేరు కానీ మహారథులు ఎక్కడికి వెళ్ళినా అక్కడ కూడా మధువనం యొక్క వాతావరణాన్ని తయారుచేస్తారు. అడవినే శుభంగా

Created by Universal Document Converter

తయారుచేయగలిగిన వారు సేవాకేంద్రాన్ని మధువనంగా చేయలేరా! మదువనానికి అవినాశి గొప్పతనం ఉంది అది ఎప్పుడు తక్కువ అవ్వదు. ఎందుకంటే ఇక్కడ మహానాత్మ మరియు పరమాత్మ యొక్క శక్తిశాలి తరంగాలు చాలా సమయం నుండి కణ,కణంలో నిండి ఉన్నాయి. కణ,కణంలో పరమాత్మ లేరు కానీ తరంగాలు నిండి ఉన్నాయి. మధువనం యొక్క గొప్పతనం ఇంకా పెరుగుతూ ఉంటుంది. ఎలా అయితే అమెరికాలో వైట్‌హౌస్ ప్రసిద్ధమైనదో అలాగే మధువనం కూడా విశ్వం యొక్క పీస్‌హౌస్ (శాంతికేంద్రం) గా ప్రసిద్ధం అవుతుంది. అందరి దృష్టి మధువనం వైపే వస్తుంది. వారు రాకపోయినా తప్పకుండా ధ్యాస వస్తుంది. ఆకర్షితం అవుతారు మరియు బుద్ధి ద్వారా అనుభవం చేసుకోవడానికి కూడా ప్రయత్నం చేస్తారు. ఆ సమయంలో ఈ శక్తులు పని చేస్తాయి. వారికి సంకల్పశక్తి యొక్క సహయోగం ఇవ్వండి. ఆ సంకల్ప శక్తి యొక్క విమానం ద్వారా మధువనానికి చేరుకోవాలి. పరస్పరం ఈ విమానం గురించి అడుగుతారు. శుభ, శ్రేష్ఠ సంకల్పాల శక్తిని ఎంతగా జమ చేసుకోవాలంటే ఆ శక్తి ద్వారా కొంతమందికి పరోపకారం చేయాలి. చాలా సమయం యొక్క వరదానం యొక్క పూర్తి లాభాన్ని పొందాలి.

ఇది అంతిమ అవకాశం కాదు, మొదటి అవకాశం. ఎవరైతే ఏ విషయానైనా స్వార్ధం లేకుండా మనస్సుతో త్యాగం చేస్తారోవారికి చాలాభాగ్యం తయారవుతుంది. స్వార్ధంతో చేసిన త్యాగానికి అంత భాగ్యం తయారవ్వదు. నిస్వార్ధ త్యాగానికి భాగ్యం చాలా ఎక్కువ ఉంటుంది. బాప్‌దాదా పిల్లలందరిని ఒకరికంటే ఒకరిని ముందు చూస్తారు, వారి నెంబర్ తెలిసినప్పటికీ కూడా నెంబర్‌వారీగా చూడరు. ఇప్పుడు అందరిని నెంబర్ వన్ అనే దృష్టితో చూస్తున్నారు. ఎందుకంటే ఇప్పుడు చివర వచ్చినా మొదటికి వెళ్ళే అవకాశం ఉంది. కానీ సమయం తక్కువగా ఉంది. బాప్‌దాదాకి అయితే పిల్లలందరి పట్ల ఇదే శ్రేష్ఠభావన మరియు శ్రేష్ఠకామన ఉంటుంది. సదా తీవ్రంగా వెళ్ళి మొదట రావాలనుకుంటారు. ఇప్పుడు ఇంకా ఈల మ్రోగలేదు అని చెప్పాను కదా! అందరు కుర్చీల కోసం పరుగుపెడుతున్నారు. ఈల మ్రోగినప్పుడు నెంబర్‌వారీ అని అంటారు. బాప్‌దాదా అందరికీ స్నేహ, సంపన్న స్వాగతం చెప్తున్నారు. మంచిది.

నలువైపుల ఉన్న స్నేహీ పిల్లలకు, సదా హృదయసింహాసనాధికారి పిల్లలకు, సదా సంతుష్టత యొక్క మెరుపు చూపించేవారికి, సదా ప్రసన్నత యొక్క వ్యక్తిత్వంలో ఉండే పిల్లలకు, సదా బేహద్ విశాల హృదయులకు, విశాల బద్ధిని ధారణ చేసే విశాల ఆత్మలకు బాప్‌దాదా యొక్క స్నేహ, సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# తపస్వీమూర్తి, త్యాగమూర్తి విధాతయే విశ్వరాజ్యాధికారి ...... 7-4-86

విశ్వరాజ్యభాగ్యాధికారి చేసే శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు ఆత్మికదీపం అయిన బాబా తన యొక్క ఆత్మిక దీపపుపురుగులను చూస్తున్నారు. ఆత్మిక దీపపు పురుగులు ఆత్మికదీపంతో కలుసుకోవటానికి నలువైపుల నుండి వచ్చారు. ఆత్మికదీపపు పురుగుల ప్రేమ ఆత్మికదీపానికి మరియు ఆత్మిక దీపపు పురుగులకే తెలుసు. బాప్‌దాదాకు తెలుసు. అందరినీ మనస్సు యొక్క స్నేహానికి ఆకర్షితం చేసి ఈ ఆత్మిక కలయికకు అందరినీ తీసుకువచ్చారని. ఈ అలౌకిక కలయిక ఆత్మిక పిల్లలు మరియు బాబాయే తెలుసుకుంటారు. ప్రపంచంలో వారికి ఈ కలయిక గుప్తము. ఒకవేళ మీరు ఆత్మిక కలయికకి వెళ్తున్నాము అంటే వారేమి అర్థం చేసుకుంటారు? ఈ కలయిక సదాకాలికంగా సంపన్నంగా చేసే కలయిక. ఈ పరమాత్మ కలయిక సర్వప్రాప్తిస్వరూపంగా చేసేది. బాప్‌దాదా పిల్లలందరి మనస్సు యొక్క ఉత్సాహ ఉల్లాసాలు చూస్తున్నారు. ప్రతి ఒక్కరి మనస్సులో స్నేహసాగరం యొక్క అలలు ప్రవహిస్తున్నాయి. ఇది బాప్‌దాదా కూడా చూస్తున్నారు. మరియు సంలగ్నత విఘ్నవినాశకులుగా చేసి మధువన నివాసీగా చేసింది ఇది కూడా బాప్‌దాదాకి తెలుసు.అందరి అన్ని విషయాలు స్నేహంలో సమాప్తి అయిపోయాయి. ఎవరెడీ యొక్క రిహార్సల్ చూపించారు. ఎవరెడీ అయిపోయారు కదా! ఈ మధురమైన డ్రామా యొక్క మధురమైన పాత్రను చూసి బాప్‌దాదా మరియు బ్రాహ్మణ పిల్లలు సంతోషిస్తున్నారు. స్నేహం వెనుక అన్ని విషయాలు సహజంగానే అనిపిస్తాయి మరియు ప్రియంగా కూడా అనిపిస్తాయి. ఏదైతే డ్రామా తయారయ్యిందో ఓహో డ్రామా! ఓహో!! ఎన్ని సార్లు ఈ విధంగా పరిగెత్తు కుంటూ వచ్చారు. ట్రైన్‌లో వచ్చారా లేక రెక్కలతో ఎగురుతూ వచ్చారా? ఎక్కడ హృదయం ఉంటుందో అక్కడ అసంభవం కూడా సంభవం అవుతుంది అని దీనినే అంటారు. స్నేహస్వరూపం అయితే చూపించారు. ఇప్పుడు ఇక ముందు ఏమి చేయాలి? ఇప్పటి వరకు ఏది జరిగిందో అది శ్రేష్టమైనది మరియు శ్రేష్టంగా ఉంటుంది.

ఇప్పుడు సమయప్రమాణంగా సర్వస్నేహీ, సర్వశ్రేష్ట పిల్లల నుండి బాప్‌దాదా విశేషంగా ఇంకా ఏమి కోరకుంటున్నారు? పూర్తి సీజన్‌లో సమయం అనుసరించి సైగ చేస్తున్నారు. ఇప్పుడు వాటిని ప్రత్యక్షతం రూపంలో చూసే సమయం వస్తుంది. స్నేహీ ఆత్మలు, సహయోగి ఆత్మలు కూడా. ఇప్పుడు మహా తపస్వీ ఆత్మలు అవ్వండి. మీ సంఘటిత రూపం యొక్క తపస్సు యొక్క ఆత్మిక జ్వాల ద్వారా సర్వ ఆత్మలకు దు:ఖం, అశాంతి నుండి ముక్తి చేసే మహాన్ కార్యం చేసే సమయం. ఒకవైపు రక్తపు నదులు ప్రవహించే ఆట పెరుగుతుంది. సర్వాత్మలు స్వయాన్ని ఒంటరిగా అనుభవం చేసుకుంటున్నారు. ఆ సమయంలో అందరికీ తోడు అనుభవం చేయించటానికి మహా తపస్వీ ఆత్మలైన మీరే నిమిత్తం. నలువైపుల ఈ తపస్వీ స్వరూపం ద్వారా ఆత్మలకు ఆత్మిక శాంతిని అనుభవం చేయించాలి. మొత్తం విశ్వంలో ఆత్మలందరు ప్రకృతి ద్వారా, వాతావరణం ద్వారా, మనుష్యాత్మల ద్వారా, తమ మనస్సు యొక్క బలహీనతల ద్వారా, తనువు ద్వారా అశాంతిగా ఉన్నారు. ఆవిధమైన ఆత్మలకు సుఖ,శాంతి యొక్క స్థితి ఒక సెకను అనుభవం చేయించిన మనస్సుతో మాటిమాటికీ ధన్యవాదాలు చెప్తారు. వర్తమాన సమయంలో సంఘటిత రూపం యొక్క జ్వాలాస్వరూపం అవసరం. ఇప్పుడు విధాత పిల్లలు అయిన మీరు విధాత స్వరూపంలో



Created by Universal Document Converter

స్థితులై ప్రతి సమయం ఇస్తూ వెళ్ళండి. అఖండ, మహాన్ దానం వేయండి. ఎందుకంటే రాయల్ బికారీలు చాలా మంది ఉన్నారు. కేవలం ధనం యొక్క బికారీలు బికారి కాదు కానీ మనస్సు యొక్క బికారీలు అనేక రకాలుగా ఉన్నారు. అప్రాప్తి ఆత్మలు ప్రాప్తి యొక్క బిందువు యొక్క చాలా దాహంతో ఉన్నారు. అందువలన ఇప్పుడు సంఘటనలో విధాత స్థితి యొక్క అల వ్యాపింపచేయండి. ఏ ఖజానా జమ చేసుకుంటున్నారో అది మాష్టర్ విధాత అయ్యి ఎంత ఇస్తూ ఉంటారో అంత నిండుతుంది. ఇప్పుడు ఎన్ని విన్నారు? ఇప్పుడు చేసే సమయం, తపస్వీమూర్తి అంటే తపస్య ద్వారా శాంతి,శక్తి కిరణాలు నలువైపుల వ్యాపిస్తున్నట్లు అనుభూతి చేసుకోవాలి. కేవలం స్వయంపట్ల స్మృతిస్వరూపం అయ్యి శక్తిసేనగా మిలనం (కలయిక) జరుపుకోవటం ఇది వేరే విషయం కానీ తపస్వీ స్వరూపం అంటే ఇతరులకి ఇచ్చే స్వరూపం. ఎలా అయితే సూర్యుడు విశ్వానికి వెలుగు మరియు అనేక వినాశీ ప్రాప్తులని అనుభవం చేయిస్తాడో అలాగే మహాన్ తపస్వీరూపం ద్వారా ప్రాప్తి కిరణాలను అనుభవం చేయించండి. దీని కొరకు మొదట జమాఖాతాను పెంచుకోండి. స్మృతి ద్వారా లేదా జ్ఞాన మననం ద్వారా స్వయాన్ని శ్రేష్టంగా చేసుకున్నాను, మాయాజీత్‌గా, విజయిగా అయ్యానని దీనిలో సంతోషపడటం కాదు. కానీ సర్వఖజానాలో మొత్తం రోజంతటిలో ఎంతమందికి విధాతగా అయ్యాను? అన్ని ఖజానాలను ప్రతి రోజూ కార్యంలో ఉపయోగిస్తున్నానా లేక కేవలం జమాఖాతా చూసి సంతోషిస్తున్నానా? ఇప్పుడు ఈ చార్ట్ పెట్టుకోండి. సంతోషం యొక్క ఖజానా, శాంతి ఖజానా, శక్తులు, గుణాలు, సహయోగం ఇచ్చే ఖజానా ఎంత పంచి పెట్టాను అంటే ఎంత పెంచుకున్నాను అని.దీని ద్వారా సాధారణ చార్ట్ ఏదైతే పెట్టుకుంటున్నారో అది స్వతహాగానే శ్రేష్టంగా అయిపోతుంది. ఇప్పుడు ఏ చార్ట్ పెట్టుకోవాలో అర్ధమయ్యిందా? ఈ తపస్వీస్వరూపం యొక్క చార్ట్ విశ్వకళ్యాణకారి అవ్వటం. కనుక ఎంత కళ్యాణం చేసారు లేక స్వకళ్యాణంలోనే సమయం అయిపోతుందా? స్వకళ్యాణం చేసుకునే సమయం చాలా గడిచిపోయింది. ఇప్పుడు విధాత అయ్యే సమయం వచ్చింది. అందువలన బాప్‌దాదా మరలా సమయం యొక్క సైగ చేస్తున్నారు. ఒకవేళ ఇప్పటి వరకు కూడా విధాత స్థితి అనుభవం చేసుకోకపోతే అనేక జన్మల విశ్వరాజ్యాధికారి అయ్యే కోటానుకోట్ల భాగ్యం పొందలేరు. ఎందుకు? విశ్వమహారాజు విశ్వానికి తల్లి, తండ్రి అంటే విధాతలు. ఇప్పుడు విధాత స్థితి యొక్క సంస్కారం అనేక జన్మల ప్రాప్తిని ఇప్పిస్తుంది. ఒకవేళ ఇప్పటి వరకు తీసుకునే సంస్కారం ఏ రూపంలో ఉన్నా పేరు, గౌరవం కావాలి లేక ఏ రూపంలో అయినా తీసుకునే సంస్కారం ఉంటే విధాతగా కాలేరు.

తపస్యా స్వరూపం అంటే తీసుకునే సంస్కారం యొక్క త్యాగమూర్తులు. ఈ హద్దులోని తీసుకునే సంస్కారం త్యాగమూర్తిగా,తపస్వీమూర్తిగా కానివ్వదు. అందువలన తపస్వీమూర్తి అంటే హద్దు ఇచ్ఛా మాత్రం అవిద్యారూపం. ఎవరికైతే తీసుకునే సంస్కారం ఉంటుందో వారు అల్పకాలికంగా తీసుకుంటారు. కానీ సదా కాలికంగా పోగొట్టుకుంటారు.అందువలనే బాప్‌దాదా మాటిమాటికీ ఈ విషయం గురించి సైగ చేస్తున్నారు. తపస్వీరూపంలో విశేషవిఘ్నరూపం ఈ అల్పకాలిక కోరిక. అందువలన ఇప్పుడు విశేషంగా తపస్య యొక్క అభ్యాసం చేయాలి. సమానంగా అయ్యే ఋజువు చూపించాలి. స్నేహం యొక్క ఋజువు చూపించారు ఇది సంతోషకరమైన విషయమే. కానీ ఇప్పుడు తపస్వీమూర్తిగా అయ్యే ఋజువు చూపించండి. అర్ధమైందా? రకరకాల


Created by Universal Document Converter

సంస్కారాలున్నా కూడా విధాత స్థితి యొక్క సంస్కారం అన్ని సంస్కారాలను అణిచేస్తుంది. కనుక ఇప్పుడు ఈ సంస్కారాన్ని ప్రత్యక్షం చేయండి. ఎలా అయితే పరిగెడుతూ మధువనం చేరుకున్నారో అలాగే తపస్వీస్థితి యొక్క గమ్యం వైపు పరుగెత్తండి. అందరు వచ్చారు, మంచిదే. ఇప్పుడే వినాశనం అన్నట్లు అందరూ పరుగెత్తి చేరుకున్నారు. ఏది చేసినా, ఏది జరిగినా అది బాబాకి ఇష్టమే ఎందుకంటే పిల్లలంటే ఇష్టం. ప్రతి ఒక్కరు మేము వెళ్ళిపోతున్నామని ఆలోచిస్తున్నారు కానీ ఇంకొకరు వస్తున్నారని ఆలోచించటంలేదు. ఇక్కడే సత్యమైన కుంభమేళా జరుగుతుంది. అందరు అంతిమ కలయిక జరుపుకోవటానికి వచ్చారు. ఇంతమంది వెళ్తే కలయిక ఎలా జరుగుతుందని ఆలోచించలేదు. ఈ తెలివి నుండి అతీతం అయిపోయారు. స్థానం చూడలేదు, రిజర్వేషన్ చూడలేదు. రిజర్వేషన్ దొరకటం లేదు అని ఇప్పుడు ఎప్పుడు ఈ సాకు చెప్పరు. డ్రామాలో ఇది కూడా రిహార్సల్ అయ్యింది. సంగమయుగంలో మీ రాజ్యం లేదు. స్వరాజ్యం ఉంది. కానీ ఈ భూమిపై మీ రాజ్యం లేదు. బాప్‌దాదాకి కూడా స్వ రథం లేదు. ఇతరుల శరీరం. అందువలన సమయప్రమాణంగా కొత్త విధి ప్రారంభం చేయటానికి ఈ సీజన్ అయిపోయింది. ఇక్కడ నీరు కోసం కూడా ఆలోచిస్తారు కానీ సత్యయుగంలో సెలయేరులలో స్నానం చేస్తారు. ఎంతమంది వచ్చినా బాప్‌దాదా స్నేహానికి బదులుగా స్నేహంతో అందరిని స్వాగతం చేస్తున్నారు.

ఇప్పుడు విశేషంగా చివరి పరీక్షకి ముందే తయారవ్వటానికి సమయం ఇస్తున్నారు. శెలవలు ఇస్తారు కదా! బాప్‌దాదా అనేక రహస్యాలతో ఈ విశేష సమయం ఇస్తున్నారు. కొన్ని రహస్యాలు గుప్తం, కానీ కొన్ని రహస్యాలు ప్రత్యక్షంగా కనిపిస్తాయి కానీ విశేషంగా ప్రతి ఒక్కరు బిందువు పెట్టాలి ఇదే ధ్యాస పెట్టుకోవాలి అంటే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించి జరిగిపోయిన దానికి బిందువు పెట్టాలి మరియు బిందు స్థితిలో స్థితులై రాజ్యాధికారి అయ్యి కార్యం చేయాలి. సర్వ ఖజానాల బిందువు, సర్వుపట్ల విధాత అయ్యి సింధువు అయ్యి అందరిని నిండుగా చేయాలి. బిందువు మరియు సింధువు. ఈ రెండు విశేషంగా స్మృతిలో ఉంచుకుని శ్రేష్ఠ సర్టిఫికెట్ తీసుకోవాలి. సదా శ్రేష్ఠ సంకల్పం యొక్క సఫలత ద్వారా ముందుకి వెళ్ళాలి. బిందువు అవ్వాలి, సింధువు అవ్వాలి. ఇదే పిల్లలందరికి వరదాత యొక్క వరదానం. వరదానం తీసుకోవటానికి పరుగు పెట్టారు కదా! ఈ వరదాత యొక్క వరదానాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి.

నలువైపుల ఉన్న సర్వ స్నేహీ, సహయోగి పిల్లలకు, సదా బాబా యొక్క ఆజ్ఞను పాలన చేసే ఆజ్ఞాకారి పిల్లలకు, సదా విశాలహృదయంతో అందరికీ సర్వఖజానాలు పంచేవారికి, మహాన్ పుణ్య ఆత్మలకు, సదా బాబా సమానంగా అయ్యే ఉత్సాహ ఉల్లాసాల ద్వారా ఎగిరేకళలో ఎగిరే పిల్లలకు విధాత, వరదాత సర్వఖజానాల సింధువు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# సత్యమైన సేవాధారి యొక్క గుర్తులు ..... 9-4-86

జ్ఞాన సూర్యుడు మరియు జ్ఞాన చంద్రుడు బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు జ్ఞాన సూర్యుడు, జ్ఞానచంద్రుడు తన యొక్క భూమి యొక్క నక్షత్ర మండలంలో అన్ని నక్షత్రాలను చూస్తున్నారు. నక్షత్రాలు అన్ని మెరుస్తూ తమ మెరుపు లేక వెలుగుని ఇస్తున్నాయి. రకరకాల నక్షత్రాలు. కొంతమంది విశేష జ్ఞాననక్షత్రాలు. కొంతమంది సహజయోగి నక్షత్రాలు. కొంతమంది గుణదానమూర్తి నక్షత్రాలు. కొంతమంది నిరంతర సేవాధారి నక్షత్రాలు, కొంతమంది సదా సంపన్న నక్షత్రాలు. అన్నింటికంటే శ్రేష్టమైనది - ప్రతి సెకను సఫలతా సితార. వెనువెంట కొందరు కేవలం ఆశా సితారలు కూడా. ఎక్కడ ఆశా సితారలు మరియు ఎక్కడ సఫలత సితారలు? రెండింటిలో చాలా తేడా ఉంది. కానీ రెండు సితారలు మరియు రకరకాల సితారలు విశ్వ ఆత్మలపై, ప్రకృతిపై తమ ప్రభావాన్ని వేస్తున్నాయి. సఫలత సితార నలువైపుల తన ఉత్సాహ, ఉల్లాసాల యొక్క ప్రభావం వేస్తుంది. ఆశా సితార స్వయం కూడా అప్పుడప్పుడు ప్రేమ, అప్పుడప్పుడు శ్రమ యొక్క ప్రభావంలో ఉన్న కారణంగా ఇతరులలో కూడా అప్పుడప్పుడు ప్రేమ, అప్పుడప్పుడు శ్రమ యొక్క ప్రభావం వస్తుంది. ముందుకు వెళ్ళే ఆశ పెట్టుకుని ముందుకి వెళ్తుంది. కనుక ప్రతీ ఒక్కరు నేను ఏ సితారను? అని మిమ్మల్ని మీరు అడగండి. అందరిలో జ్ఞానం, యోగం, గుణాల ధారణ మరియు సేవాభావం ఉంది కానీ అన్ని ఉంటూ కూడా కొందరిలో విశేషంగా జ్ఞానం యొక్క మెరుపు, కొందరిలో విశేషంగా యోగం యొక్క మెరుపు ఉంది మరియు కొంతమంది తమ గుణమూర్తి యొక్క మెరుపు ద్వారా విశేష ఆకర్షితం చేస్తున్నారు. నాలుగు ధారణలు ఉన్నప్పటికీ శాతంలో తేడా ఉంది. అందువలన రకరకాల సితారలు మెరుస్తూ కనిపిస్తున్నాయి. ఇది ఆత్మిక విచిత్ర నక్షత్రమండలం. మీ ఆత్మిక నక్షత్రాల ప్రభావం విశ్వం పై పడుతుంది. విశ్వం యొక్క స్థూలసితారల యొక్క ప్రభావం కూడా విశ్వంపై పడుతుంది. మీరు ఎంత శక్తిశాలి సితారగా అవుతారో అంత విశ్వాత్మలపై ప్రభావం పడుతుంది మరియు ముందు ముందు పడుతూనే ఉంటుంది. ఎంత ఘోరచీకటి ఉంటుందో అంత సితారల మెరుపు ఎక్కువ స్పష్టంగా కనిపిస్తుంది.అలాగే ఎంత అప్రాప్తి యొక్క అంధకారం పెరుగుతుందో అంత మీ ఆత్మిక సితారల మెరుపు విశేష ప్రభావాన్ని అనుభవం చేసుకుంటారు. అందరు మెరుస్తూ ఉండే భూమి యొక్క సితారలుగా, జ్యోతిర్బిందు రూపంలో, ప్రకాశమయ ఫరిస్తారూపంలో కనిపిస్తారు. ఎలాగైతే ఇప్పుడు ఆకాశ సితారల వెనుక తమ సమయం, శక్తి, ధనం ఉపయోగిస్తున్నారో, అలాగే ఆత్మిక సితారలని చూసి ఆశ్చర్యపోతారు. ఎలాగైతే ఆకాశ సితారలని చూస్తున్నారో అలాగే ఈ భూమండలంలో నలువైపుల ఫరిస్తా మెరుపు మరియు జ్యోతిర్మయ సితారల యొక్క మెరుపు చూస్తారు మరియు వీరు ఎవరు? మరియు ఎక్కడినుండి ఈ భూమిపైకి తమ చమత్కారం చూపించడానికి వచ్చారు అని అనుభవం చేసుకుంటారు. ఎలాగైతే స్థాపన ఆదిలో నలువైపుల బ్రహ్మ మరియు శ్రీకృష్ణుని సాక్షాత్కారం చేసుకునేవారు, ఈయన ఎవరు? ఇది ఏమిటి కనిపిస్తుంది? అది అర్థం చేసుకోవడానికి చాలా ధ్యాస వెళ్ళేది. అలాగే ఇప్పుడు అంతిమంలో నలువైపుల ఈ రెండు రూపాలు జ్యోతి మరియు ఫరిస్తా దానిలో బాప్‌దాదా మరియు పిల్లలు అందరి మెరుపు కనిపిస్తుంది మరియు అందరికీ దీనివైపు స్వతహాగానే ధ్యాస వస్తుంది. ఇప్పుడు ఈ దివ్యదృశ్యం


Created by Universal Document Converter

మీరు సంపన్నం అయ్యేంతవరకు ఆగి ఉంది. ఫరిస్తా స్థితి సహజంగా మరియు స్వతహాగా అనుభవం చేసుకోవాలి. అప్పుడే సాక్షాత్ ఫరిస్తా సాక్షాత్కారంలో కనిపిస్తుంది. ఈ సంవత్సరం ఫరిస్తా స్థితి కోసం విశేషంగా ఇచ్చారు. కొంతమంది పిల్లలు కేవలం స్మృతి యొక్క అభ్యాసం చేస్తాము లేక సేవ కూడా చేస్తాము లేక సేవ నుంచి ముక్తి అయ్యి తపస్యలోనే ఉంటాము అంటారు.బాప్‌దాదా సేవ యొక్క యథార్థ అర్థం వినిపిస్తున్నారు.

సేవాభావం అంటే సదా ప్రతి ఆత్మపట్ల శుభభావన, శ్రేష్ఠ కామన యొక్క భావం. సేవాభావం అంటే ప్రతి ఆత్మకు భావన ప్రమాణంగా ఫలం ఇవ్వాలి. హద్దు భావన కాదు కానీ శ్రేష్ఠభావన. సేవాధారులైన మీ పట్ల కొంతమంది ఆత్మిక స్నేహం యొక్క భావన పెట్టుకుంటారు, శక్తుల యొక్క సహయోగ భావన పెట్టుకుంటారు, సంతోషం యొక్క భావన పెట్టుకుంటారు, ఉత్సాహ, ఉల్లాసాల యొక్క భావన పెట్టుకుంటారు ఇలా రకరకాల భావనలకు ఫలం అంటే సహయోగం ద్వారా అనుభూతి చేయించాలి. దీనిని సేవాభావం అంటారు. కేవలం ఉపన్యాసం చెప్పి వచ్చాను,గ్రూప్‌గా భావించి వచ్చాను, కోర్సు పూర్తి చేసి వచ్చాను, సేవాకేంద్రం తెరచి వచ్చాను ఇది సేవాభావం కాదు. సేవ అంటే ఏ ఆత్మకైనా ప్రాప్తి యొక్క ఫలాన్ని అనుభవం చేయించాలి. ఆవిధమైన సేవలో తపస్య సదా వెంట ఉంటుంది.

తపస్య యొక్క అర్థం వినిపించాను-దృఢ సంకల్పం ద్వారా ఏ కార్యమైనా చేయాలి. ఎక్కడ యదార్థ సేవాభావం ఉంటుందో అక్కడ తపస్య భావం వేరుగా ఉండదు. త్యాగం, తపస్య, సేవ ఈ మూడింటి కంబైండ్ రూపమే సత్యమైన సేవ. ఏ సేవలో త్యాగం, తపస్య ఉండదో అది నామధారి సేవ మరియు నామధారి యొక్క సేవ యొక్క ఫలం అల్పకాలికంగా ఉంటుంది. అక్కడే సేవ చేయటం, అక్కడే అల్పకాలిక ఫల ప్రాప్తి పొందుతారు మరియు సమాప్తి అయిపోతుంది. అల్పకాలిక ప్రభావం యొక్క ఫలం అల్పకాలిక మహిమ. చాలా మంచి ఉపన్యాసం చెప్పారు, చాలా మంచిగా కోర్సు చెప్పారు, చాలా మంచిగా సేవ చేసారు అని అంటారు వారికి కూడా మహిమ వినే అల్పకాలిక ఫలం లభిస్తుంది కానీ అనుభూతి చేయించడం అంటే బాబాతో సంబంధం జోడించి శక్తిశాలిగా చేయటం ఇది సత్యమైన సేవ. సత్యమైన సేవలో త్యాగం, తపస్య లేకపోతే చేస్తే అది 50%-50% సేవ కాదు 25% ఫలితం పొందే సేవ.

సత్యమైన సేవాధారికి గుర్తు - త్యాగం అంటే నమ్రత. మరియు తపస్య అంటే ఒకే బాబా యొక్క నిశ్చయంలో, నషాలో దృఢత. దీనినే యదార్థ సేవ అంటారు. బాప్‌దాదా నిరంతరం సత్యమైన సేవాధారి అవ్వడానికి చెప్తారు. పేరుకి సేవ కానీ స్వయం అలజడి అయ్యి ఇతరులని కూడా అలజడి చేస్తారు ఆ సేవ నుంచి ముక్తి అవ్వడానికి బాప్‌దాదా చెప్తున్నారు. అటువంటి సేవ చేయకపోవటమే మంచిది. ఎందుకంటే సేవ యొక్క విశేష గుణం - సంతుష్టత. స్వయం ద్వారా, సంపర్కం ద్వారా ఎక్కడ సంతుష్టత ఉండదో ఆ సేవ స్వయానికి, ఇతరులకి ఫలం ఇవ్వదు. దానికంటే మొదట స్వయం సంతుష్టమణి అయ్యి తర్వాత సేవలోకి రావటం మంచిది. లేకపోతే తప్పకుండా సూక్ష్మ బరువు ఉంటుంది. ఆ అనేక రకాల బరువులు ఎగిరే కళలో విఘ్నం అవుతాయి. బరువు పెట్టుకోకూడదు, బరువు దించుకోవాలి. దీనికంటే ఏకాంతవాసి అవ్వటం మంచిదని భావిస్తున్నారు ఎందుకంటే ఏకాంతవాసి అవ్వటం ద్వారా స్వ పరివర్తనపై ధ్యాస వస్తుంది. బాప్‌దాదా తపస్య గురించి ఏదైతే చెప్తున్నారో అది కేవలం రాత్రి, పగలు కూర్చుని చేసే తపస్య గురించి


Created by Universal Document Converter

చెప్పటంలేదు. తపస్యలో కూర్చోవటం కూడా సేవయే. లైట్‌హౌస్, మైట్‌హౌస్ అయ్యి శాంతి,శక్తి యొక్క కిరణాల ద్వారా వాతావరణాన్ని తయారు చేయాలి. తపస్సుతో పాటు మనసాసేవ ఇమిడి వుంది. వేరుగా లేదు. లేకపోతే ఏమి తపస్య చేస్తారు? శ్రేష్టాత్మగా, బ్రాహ్మణాత్మగా అయితే అయిపోయారు. ఇప్పుడు తపస్య అంటే స్వయం సర్వశక్తుల ద్వారా సంపన్నం అయ్యి దృఢ స్థితి, దృఢ సంకల్పం ద్వారా విశ్వసేవ చేయాలి. కేవలం వాక్కు ద్వారా చేసే సేవ, సేవ కాదు. ఎలాగైతే సుఖం, శాంతి, పవిత్రతకి పరస్పర సంబంధం ఉందో అలా త్యాగం, తపస్య సేవకి సంబంధం ఉంది. బాప్‌దాదా తపస్వీరూపం అంటే శక్తిశాలీ సేవాధారి రూపాన్ని తయారు చేసుకునేటందుకు చెప్తున్నారు. తపస్వీరూపం యొక్క దృష్టి కూడా సేవ చేస్తుంది. వారి శాంత స్వరూప ముఖం కూడా సేవ చేస్తుంది.తపస్వీమూర్తులను దర్శించినా ప్రాప్తి యొక్క అనుభవం అవుతుంది.అందు వలనే ఈరోజులలో హఠంగా తపస్య చేసే తపస్వీల దర్శనం కోసం వారి వెనుక ఎంత గుంపు ఉంటుంది! మీ తపస్య ప్రభావం యొక్క స్మృతిచిహ్నం అంతిమం వరకు నడుస్తుంది. కనుక సేవాభావం అని దేనిని అంటారో అర్థమైందా? సేవాభావం అంటే సర్వుల బలహీనతలని ఇముడ్చుకునే భావన.ఎదుర్కొనే భావన కాదు, ఇముడ్చుకునే భావన. స్వయం సహించి ఇతరులకి శక్తి ఇచ్చే భావం. అందువలనే సహనశక్తి అని అంటారు. సహించాలి, శక్తి నింపుకోవాలి మరియు శక్తి నింపాలి. సహించాలి, చనిపోకూడదు. కొంతమంది మేము సహించి, సహించి చనిపోతాము అంటారు. మనమే చనిపోవాలా? అనుకుంటున్నారు కానీ ఇది చనిపోవటం కాదు. అందరి మనస్సులో స్నేహంతో జీవించడం. ఎలాంటి విరోధి అయినా రావణుడి కంటే తేజమైనా ఒకసారి కాదు 10 సార్లు సహించవలసి వచ్చినా ఆ సహనశక్తి యొక్క ఫలం అవినాశిగా, మధురంగా ఉంటుంది. వారు కూడా తప్పకుండా మారిపోతారు. కేవలం మేము చాలా సహిస్తున్నాము, వారు కూడా ఏదోకటి చేయాలి కదా అనే భావన ఉంచుకోకండి. అల్పకాలిక ఫలం యొక్క భావన ఉంచుకోకండి. దయా భావం పెట్టుకోండి. దీనినే సేవాభావం అంటారు. ఈ సంవత్సరం సత్యమైన సేవ యొక్క ఋజువు చూపించి సుపుత్రుల లిస్ట్‌లోకి వచ్చే స్వర్ణిమ అవకాశం ఇస్తున్నారు. ఈ సంవత్సరం చాలా మేళాలు చేసారు లేదా మంచి ప్రోగ్రామ్స్ చేసారు అనేది చూడరు, కానీ సంతుష్టమణి అయ్యి సంతుష్టత యొక్క సేవలో ముందు నెంబర్‌కి వెళ్ళాలి. విఘ్న వినాశక్ టైటిల్ ప్రోగ్రామ్‌లో బహుమతి తీసుకోవాలి. అర్థమైందా? దీనినే నష్టోమోహ స్మృతిస్వరూపం అంటారు. 18వ సంవత్సరం సమాప్తిలో సంపన్నంగా అయ్యే అధ్యాయం స్వరూపంలో చూపించండి. దీనినే బాబా సమానంగా అవ్వటం అంటారు.

సదా మెరుస్తూ ఉండే ఆత్మిక సితారలకు, సదా సంతుష్టత యొక్క అల వ్యాపింపచేసే సంతుష్టమణులకు, సదా ఒకే సమయంలో త్యాగం, తపస్య, సేవ యొక్క ప్రభావం వేసే ప్రభావశాలీ ఆత్మలకు, సదా సర్వ ఆత్మలకి ఆత్మిక భావన యొక్క ఆత్మిక ఫలం ఇచ్చే బీజ స్వరూప బాబా సమాన శ్రేష్ట పిల్లలకు బాప్‌దాదా యొక్క సంపన్నంగా అయ్యే ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# శ్రేష్ఠ అదృష్టం యొక్క చిత్రాన్ని తయారు చేసుకునే యుక్తి..... 11-4-86

అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు అదృష్టాన్ని తయారుచేసే బాప్‌దాదా పిల్లల యొక్క శ్రేష్ఠ అదృష్టం యొక్క చిత్రాన్ని చూస్తున్నారు. అందరు అదృష్టవంతులుగా అయ్యారు కానీ అందరి అదృష్ట చిత్రం యొక్క మెరుపు ఎవరిది వారిది, చిత్రాలను తయారుచేసేవారు చిత్రాలను తయారుచేస్తే, కొన్ని చిత్రాలు వేల రూపాయల విలువ ఉంటుంది. కొన్ని సాధారణంగా కూడా ఉంటాయి. ఇక్కడ బాప్‌దాదా ద్వారా లభించిన భాగ్యాన్ని, అదృష్టాన్ని చిత్రంలోకి తీసుకురావటం అంటే ప్రత్యక్ష జీవితంలోకి తీసుకురావాలి. దీనిలో తేడా వచ్చేస్తుంది. అదృష్టాన్ని తయారుచేసేవారు ఒకే సమయంలో మరియు ఒక్కరే అందరికీ అదృష్టం పంచారు కానీ అదృష్టాన్ని చిత్రంలోకి తీసుకువచ్చే ప్రతి ఆత్మ రకరకాలుగా ఉన్న కారణంగా తయారైన చిత్రంలో నెంబర్‌వారీగా కనిపిస్తున్నారు. ఏ చిత్రంలో అయిన విశేషత నయనాలు మరియు చిరునవ్వుకే ఉంటుంది. ఈ రెండు విశేషతల ద్వారానే చిత్రానికి విలువ ఉంటుంది. నయనాలు అంటే ఆత్మిక విశ్వ కళ్యాణి, దయా హృదయం, పరోపకారి దృష్టి. దృష్టిలో ఈ విశేషతలు ఉంటే భాగ్యం యొక్క చిత్రం శ్రేష్ఠంగా ఉంటుంది. ముఖ్య విషయం దృష్టి మరియు చిరునవ్వు, ముఖం యొక్క మెరుపు. ఇదే సదా సంతుష్టంగా ఉండడానికి సంతుష్టత మరియు ప్రసన్నత యొక్క మెరుపు. ఈ విశేషతల ద్వారా సదా ముఖంలో ఆత్మిక మెరుపు వస్తుంది. ఆత్మిక చిరునవ్వు అనుభవం అవుతుంది. ఈ రెండు విశేషతలు అదృష్ట చిత్రం యొక్క విలువని పెంచుతాయి. ఈరోజు ఇదే చూస్తున్నారు. అదృష్టం యొక్క రేఖ అందరు తయారు చేసుకున్నారు. ఆ చిత్రాన్ని తయారుచేసుకునే కలం బాబా అందరికీ ఇచ్చారు. ఆ కలం ఏమిటంటే - శ్రేష్టస్మృతి, శ్రేష్టకర్మల యొక్క జ్ఞానం, శ్రేష్టకర్మ మరియు శ్రేష్ఠ సంకల్పం అంటే స్మృతి. ఈ జ్ఞానం యొక్క కలం ద్వారా ప్రతీ ఆత్మ తన యొక్క అదృష్టం యొక్క రేఖని తయారు చేసుకుంటుంది మరియు చేసుకుంది కూడా! చిత్రం అయితే తయారయ్యింది. నయనాలు, ముఖం కూడా తయారయ్యింది. ఇప్పుడు ఇక లాస్ట్ టచ్చింగ్ - సంపూర్ణత, బాబా సమానంగా అయ్యేది ఉంది. డబల్‌విదేశీయులు చిత్రం తయారుచేయడంలో ఎక్కువ ఇష్టపడతారు కదా! బాప్‌దాదా కూడా ఈ రోజు అందరి యొక్క చిత్రం చూస్తున్నారు. ప్రతి ఒక్కరు మీ చిత్రం చూసుకుంటున్నారు కదా - చిత్రం ఎంత విలువైనదిగా అయ్యింది అని. సదా మీ ఆత్మిక చిత్రాన్ని చూస్తూ దానిలో సంపూర్ణత తీసుకురండి. విశ్వ ఆత్మలకంటే శ్రేష్ఠ భాగ్యవంతులు, కోట్లలో కొద్దిమంది. కొద్దిమందిలో కొద్దిమంది అమూల్యమైనవారు లేక శ్రేష్ఠ భాగ్యవానులే కానీ 1.శ్రేష్టమైన వారు 2. శ్రేష్టాతి శ్రేష్టమైనవారు. శ్రేష్టంగా అయ్యానా లేక శ్రేష్టాతిశ్రేష్టంగా అయ్యానా అని పరిశీలించుకోండి. అర్థమైందా!

ఇప్పుడు డబల్ విదేశీయులు పరుగు పెడతారు కదా! ముందు నెంబర్ తీసుకోవాలా లేక ముందు వారిని చూసి సంతోషపడతారా! చూసి సంతోష పడటం మంచిదే! కానీ స్వయం వెనుక ఉండి చూడకండి. వెనువెంట ఉంటూ ఇతరులని చూసి సంతోషిస్తూ నడవండి. స్వయం కూడా ముందుకి వెళ్ళండి మరియు వెనుక వారిని కూడా ముందుకి తీసుకువెళ్ళండి. దీనినే పరోపకారం అంటారు. పరోపకారి అయినవారి విశేషత - స్వార్థభావం నుంచి ముక్తిగా ఉంటారు. ప్రతి పరిస్థితిలో, ప్రతి కార్యంలో ప్రతి సహయోగి సంఘటనలో ఎంత నిస్వార్థ భావం ఉంటుందో


Created by Universal Document Converter

అంత పరోపకారి అవుతారు. స్వయం సదా నిండుగా అనుభవం చేసుకుంటారు. సదా ప్రాప్తి స్వరూపం యొక్క స్థితిలో ఉంటారు. అప్పుడే పరోపకారి యొక్క అంతిమ స్థితి అనుభవం చేసుకుంటారు మరియు చేయిస్తారు. బ్రహ్మాబాబాని చూసారు కదా, అంతిమ స్థితిలో కూడా ఉపరామ్ మరియు పరోపకారి ఈ విశేషత సదా కనిపించేది. స్వయం పట్ల ఏమి స్వీకరించలేదు. మహిమ, వస్తువులు స్వీకరించలేదు. ఉండే స్థానం స్వీకరించలేదు. స్థూలంగా, సూక్ష్మంగా కూడా పిల్లలని ముందు ఉంచేవారు. దీనినే పరోపకార స్థితి అంటారు. ఇదే సంపన్నత యొక్క సంపూర్ణతకి గుర్తు. అర్థమైందా?

మురళీలు చాలా విన్నారు. ఇప్పుడు మురళీధరులు అయ్యి నాట్యం చేస్తూ మరియు చేయిస్తూ ఉండాలి. మురళీ ద్వారా సర్పం యొక్క విషం కూడా సమాప్తి చేస్తున్నారు. ఎలాంటి మురళీధరులుగా అవ్వాలంటే, ఎవరు ఎంత కఠిన స్వభావ సంస్కారాలతో ఉన్నా వారిని కూడా వశం చేసి నాట్యం చేయించాలి. హర్షితంగా చేయాలి. ఇప్పుడు ఇలా యోగ్య మురళీధరులుగా ఎవరు అవుతారో ఈ ఫలితం చూస్తాను. మురళీతో కూడా ప్రేమ ఉంది, మురళీధరుడు అంటే ఇష్టమే. కానీ ప్రేమకి ఋజువు ఏమిటంటే, పిల్లల పట్ల మురళీధరుడికి ఏ శుభ ఆశ ఉందో అది ప్రత్యక్షంలోకి తీసుకురావాలి. ప్రేమకి గుర్తు ఏది చెప్పారో అది చేసి చూపించాలి. అటువంటి మాష్టర్ మురళీధరులు కదా! అవ్వాల్సిందే, ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అవుతారు. చేస్తాము అని ఇలా ఆలోచించకండి. చేయాల్సిందే! ప్రతి ఒక్కరు మేము చేయకపోతే ఇంకెవ్వరు చేస్తారు అని ఆలోచించండి. మనం చేయాల్సిందే, తయారవ్వాల్సిందే. కల్పపూర్వం చేసినంత చేయాలి. మొత్తం కల్పం విషయం ఇది. మొదటి డివిజన్‌లోకి రావాలి. ఈ దృఢత ధారణ చేయాలి. కొత్త విషయం చేస్తున్నారా ఏమిటి. ఎన్నోసార్లు జరిగిన విషయాన్ని రేఖపై రేఖ గీస్తున్నారు. డ్రామా రేఖ గీయబడిఉంది. కొత్త రేఖ గీయటంలేదు.కనుక స్పష్టంగా ఉంటుందా లేక లేదా అని అనుకోకండి. కల్పంపూర్వం తయారైన ప్రాప్తిని కేవలం తయారుచేస్తున్నారు. ఎందుకంటే కర్మఫలం యొక్క లెక్క - ఇక కొత్త విషయం ఏముంది? ఇది చాలా పాతది. జరిగే ఉంది, ఇది స్థిరమైన నిశ్చయం. దీనినే దృఢత అంటారు. దీనినే తపస్వీమూర్తి అంటారు. ప్రతి సంకల్పంలో దృఢత అంటే తపస్య.

బాప్‌దాదా ఉన్నతమైన సేవాధారి మరియు స్వర్ణిమ అతిథి కూడా! సేవాధారి కూడా అయ్యి కలుసుకుంటున్నారు మరియు అతిథి అయ్యి వస్తున్నారు. బాబా గోల్డెన్ గెస్ట్ (స్వర్ణిమ అతిథి).మెరుస్తూ ఉంటారు కదా! చాలా మంది అతిథులను చూసాము. కానీ గోల్డెన్ గెస్ట్‌ని చూడలేదు. చీఫ్‌గెస్ట్‌ని (ముఖ్య అతిథిని) పిలిస్తే వారు ధన్యవాదాలు చెప్తారు. బ్రహ్మాబాబా సేవాధారి అయ్యి సైగ ఇచ్చారు మరియు అతిథి అయ్యి అందరికీ శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎవరైతే సీజన్ మొత్తం సేవ చేసారో వారికి బాప్‌దాదా గోల్డెన్ గెస్ట్ రూపంలో శుభాకాంక్షలు ఇస్తున్నారు. అందరి కంటే మొదట ఎవరికి ఇస్తున్నారు? నిమిత్త దాదీలకు. బాప్‌దాదా నిర్విఘ్న సేవ యొక్క సమాప్తికి శుభాకాంక్షలు ఇస్తున్నారు.మధువనం నివాసీయులకు కూడా నిర్విఘ్నంగా, హర్షితంగా అతిధి సత్కారానికి విశేష శుభాకాంక్షలు ఇస్తున్నారు. భగవంతుడు, పిల్లలు కూడా అతిథి అయ్యి వచ్చారు. ఎవరి ఇంటికి భగవంతుడు అతిథి అయ్యి వచ్చారో ఆ ఆత్మలు ఎంత భాగ్యశాలీ ఆత్మలు! ఈ రథానికి కూడా శుభాకాంక్షలు! ఎందుకంటే ఈ పాత్ర అభినయించడం కూడా తక్కువ భాగ్యం కాదు. ఇన్ని శక్తులను, ఇంత సమయం ధారణ చేయటం ఇది కూడా విశేష పాత్ర లేదా విశేష


Created by Universal Document Converter

గుణం. కానీ ఈ ఇముద్చుకునే శక్తి యొక్క ఫలం మీ అందరికీ లభిస్తుంది. ఇముద్చుకునేశక్తి యొక్క విశేషత ద్వారా బాప్‌దాదా యొక్క శక్తులను నింపుకోవటం. ఇది కూడా విశేష పాత్ర. విశేషగుణం. సేవాధారుల సేవా పాత్ర కూడా నిరిఘ్నంగా ఉంది.దీనికి కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు మరియు కోటానుకోట్ల ధన్యవాదాలు. డబల్ విదేశీయులకి కూడా డబల్ ధన్యవాదాలు. ఎందుకంటే డబల్ విదేశీయులు మధువనర్ శోభని ఎంత అందంగా చేసారు. బ్రాహ్మణ పరివారం యొక్క శృంగారం - డబల్ విదేశీయులు బ్రాహ్మణ పరివారంలో దేశవాసీయులతో పాటు విదేశీయులు కూడా ఉన్నారు. పురుషార్థానికి కూడా శుభాకాంక్షలు మరియు పరివారం యొక్క శృంగారం అయినందుకు కూడా శుభాకాంక్షలు.మధువనానికి మరియు పరివారానికి కూడా శృంగారం అయినందుకు శుభాకాంక్షలు. మీరు మధువనం పరివారం యొక్క విశేష కానుక. అందువలన డబల్ విదేశీయులకి డబల్ శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎదురుగా కొద్దిమంది ఉన్నారు కానీ ఎక్కడ ఉన్నా కానీ నలువైపుల ఉన్న భారతవాసీ పిల్లలకు మరియు డబుల్ విదేశీ పిల్లలకు విశాల హృదయంతో శుభాకాంక్షలు ఇస్తున్నారు. అందరు మంచి పాత్ర అభినయించారు. ఇప్పుడు సమానంగా, సంపూర్ణంగా అయ్యే ఒక విషయం మిగిలి ఉంది. దాదీలు కూడా మంచి శ్రమ చేస్తున్నారు. బాప్‌దాదాల ఇద్దరి పాత్ర సాకారంలో అభినయిస్తున్నారు. అందువలన బాప్‌దాదా హృదయంతో, స్నేహంతో శుభాకాంక్షలు ఇస్తున్నారు. అందరు మంచిగా పాత్ర అభినయించారు. అందరు ఆల్‌రౌండ్ సేవాధారులు, చిన్న సాధారణ సేవ అయినా చాలా గొప్పది. ప్రతీ ఒక్కరు స్వయం కూడా జమ చేసుకున్నారు మరియు పుణ్యం కూడా చేసారు. దేశ,విదేశీ పిల్లలందరు గ్రహింపు అనే విశేషతతో శుభాకాంక్షలకు యోగ్యులుగా అయ్యారు. మహారథులందరు అందరు కలిసి సేవ యొక్క శ్రేష్ఠ సంకల్పం ప్రత్యక్షంలోకి తీసుకువచ్చారు మరియు తీసుకువస్తూనే ఉంటారు. సేవలో నిమిత్తమైనవారికి కూడా కష్టం ఇవ్వకూడదు. మన సోమరితనంతో ఎవరిని శ్రమ పెట్టకూడదు. మీ వస్తువులని సంభాళించుకోవటం ఇది కూడా జ్ఞానం. బ్రహ్మాబాబా ఏమి చెప్పేవారో స్మృతి ఉంది కదా? చిన్న రుమాలు పోగొట్టుకున్నా ఎప్పుడో అప్పుడు స్వయాన్ని కూడా పోగొట్టుకుంటారు అని. ప్రతి కర్మలో శ్రేష్టత మరియు సఫలత ఉండాలి. వారినే జ్ఞాన స్వరూపం అంటారు. శరీరం యొక్క జ్ఞానం, ఆత్మ జ్ఞానంకూడా ఉండాలి. రెండు జ్ఞానాలు ప్రతి కర్మలో కావాలి. శరీర జబ్బు యొక్క జ్ఞానం కూడా ఉండాలి. నా శరీరం ఏ విధితో మంచిగా నడుస్తుంది? ఆత్మ శక్తిశాలిగా ఉంటే చాలు శరీరం ఎలా ఉన్నా పర్వాలేదు ఇలా కాదు,అనుకోకూడదు. శరీరం మంచిగా లేకపోతే యోగం కూడా కుదరదు. శరీరం తనవైపు ఆకర్షితం చేస్తుంది. జ్ఞాన స్వరూపం అయిన వారిలో ఈ జ్ఞానం అంతా వస్తుంది. మంచిది.


Created by Universal Document Converter

# భూత, భవిష్య వర్తమానములను శ్రేష్ఠంగా తయారుచేసుకునే విధి.....31-12-86

ఈరోజు తాతముత్తాతలకే తాత (గ్రేట్ గ్రేట్ గ్రాండ్‌ఫాదర్) మరియు భగవంతుడైన తండ్రి (గాడ్‌ఫాదర్) తన అతి మధురమైన అతి ప్రియమైన పిల్లలకు మనస్సుతో ఆశీర్వాదాలనే శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాప్‌దాదాకి తెలుసు - ప్రతీ ఒక్క గారాభ బిడ్డ ఎంతో శ్రేష్టమైన మరియు మహాన్ ఆత్మ. ప్రతి బిడ్డ యొక్క మహానత మరియు పవిత్రత బాబా దగ్గరకు నెంబర్ ప్రకారం చేరుతుంది. ఈరోజు అందరూ విశేషంగా క్రొత్త సంవత్సరం జరుపుకునేటందుకు ఉత్సాహ ఉల్లాసాలతో వచ్చారు. ప్రాపంచిక మానవులు ఆరిపోయిన దీపాలను లేదా క్రొవ్వొత్తులను వెలిగించుకుని పండుగ జరుపుకుంటారు. వారు వెలిగించుకుని జరుపుకుంటారు కానీ బాప్‌దాదా వెలిగి ఉన్న లేదా లెక్కలేనన్ని దీపాలతో క్రొత్త సంవత్సరం జరుపుకుంటున్నారు. ఆరిపోయినవాటిని వెలిగించటం లేదు మరియు వెలిగించి మరలా ఆర్పటం లేదు. ఈవిధంగా లక్షల సంఖ్యలో వెలిగి ఉన్న ఆత్మిక జ్యోతుల సమూహంతో క్రొత్త సంవత్సరం జరుపుకోవటం బాబా మరియు మీరు తప్ప మరెవ్వరు జరుపుకోలేరు. వెలుగుతూ ఉన్న దీపాల సమూహం యొక్క దృశ్యం ఎంత సుందరంగా ఉంది! అందరి ఆత్మిక జ్యోతి ఒకే రకంగా వెలుగుతూ ఉంది. అందరి మనస్సులో - ఒకే బాబా; ఇదే సంలగ్నత ఆత్మిక జ్యోతిని వెలిగిస్తుంది. ఒకే ప్రపంచం, ఒకే సంకల్పం, ఏకీరస స్థితి - ఇదే జరుపుకోవటం.తయారయ్యి తయారు చేయటం అంటే ఇదే. వీడ్కోలు మరియు శుభాకాంక్షలు రెండింటి సంగమ సమయం ఇది, పాతవాటికి వీడ్కోలు క్రొత్తవాటికి శుభాకాంక్షలు. ఈ సంగమ సమయానికి అందరు చేరారు. అందువలన పాత సంకల్పాలు, పాత సంస్కారాల వీడ్కోలు కొరకు శుభాకాంక్షలు కూడా మరియు క్రొత్త ఉత్సాహ, ఉల్లాసాలతో ఎగిరేటందుకు కూడా శుభాకాంక్షలు.

ఇప్పుడు ఏదైతే వర్తమానమో అది కొద్ది సమయం తర్వాత భూతకాలం అయిపోతుంది. ఇప్పుడు నడిచే ఈ సంవత్సరం రాత్రి12గం॥ల తర్వాత భూతకాలం అయిపోతుంది. ఈ సమయాన్ని వర్తమానం అంటారు, రేపటి సమయాన్ని భవిష్యత్తు అంటారు. భూత,భవిష్య, వర్తమానాలు ఈ మూడింటి ఆట నడుస్తూ ఉంటుంది. ఈ మూడు మాటలను ఈ క్రొత్త సంవత్సరంలో క్రొత్త పద్ధతిలో ప్రయోగించాలి. భూతకాలాన్ని సదా పాస్‌విత్‌ఆనర్‌గా దాటాలి. జరిగిపోయిందేదో జరిగిపోయింది కానీ దానిని ఏవిధంగా దాటాలి? ఆ సమయం అయిపోయింది, ఆ దృశ్యం గడిచిపోయింది అని అంటారు కదా! జరిగిపోయిన దానిని జరిగిపోయినదిగా భావించారు కానీ జరిగిపోయినవి గుర్తు వచ్చినప్పుడు ఆహా ఆహా ఆహా అనుకునేలా శ్రేష్ఠ విధిపూర్వకంగా ఆ సమయాన్ని గడిపారా? మనస్ఫూర్తిగా ఆహా అనాలి. మీ జరిగిపోయిన కథ ద్వారా ఇతరాత్మలు పాఠం నేర్చుకునేటంతగా గతాన్ని గడిపారా? భక్తిమార్గంలో మీ కర్మ యొక్క పాటలు పాడుకుంటూ ఉంటారు. మీ కర్మలను పాటలుగా పాడుకుంటూ అనేకమంది ఇప్పుడు కూడా జీవిస్తున్నారు. ఈ క్రొత్త సంవత్సరంలో గత సంకల్పాలను లేదా సమయాన్ని ఈ పద్ధతిలో గడపాలి. అర్ధమైందా ఏమి చేయాలో! ఇప్పుడు వర్తమానానికి రండి. మీ వర్తమానం యొక్క ప్రతి ఘడియ లేదా సంకల్పం ద్వారా విశేషాత్మలైన మీ ద్వారా ఏదోక బహుమతి పొందాలి. అన్నింటికంటే ఎక్కువ


Created by Universal Document Converter

సంతోషం ఏ సమయంలో ఉంటుంది? ఎప్పుడైనా ఎవరి నుండి అయినా బహుమతి లభించినప్పుడు ఎటువంటి అశాంతిగా, దు:ఖిగా లేదా అలజడిగా ఉన్నా కానీ ఎవరైనా ప్రేమతో బహుమతి ఇస్తే ఆ సమయంలో సంతోషపు అల వస్తుంది. బహుమతిని అందరూ స్నేహానికి గుర్తుగా భావిస్తారు. బహుమతి ఇచ్చిన వస్తువుకి విలువ స్నేహం బట్టి ఉంటుంది కానీ వస్తువుని బట్టి కాదు. కనుక వర్తమానంలో ప్రతీ ఆత్మకి బహుమతి ఇచ్చే విధానం ద్వారా వృద్ధిని పొందుతూ ఉండాలి. అర్థమైందా! సహజమా లేక కష్టమా? ఖజానా నిండుగా ఉంది కదా లేదా బహుమతి ఇస్తూ ఇస్తూ ఖజానా తక్కువ అయిపోయిందా? జమ అయ్యి ఉంది కదా? కేవలం ఒక్క సెకను యొక్క స్నేహ దృష్టి, స్నేహపూర్వక సహయోగం, స్నేహ భావన, మధురమైన మాటల, మనస్సు యొక్క శ్రేష్ఠ సంకల్పం యొక్క తోడు .... ఇలాంటి బహుమతులు చాలా ఉన్నాయి. ఈరోజుల్లో పరస్పర బ్రాహ్మణాత్మలకి అయినా, మీ యొక్క సంబంధ సంప్రదింపులలోని ఆత్మలకైనా, అలజడి ఆత్మలకైనా అందరికీ ఈ బహుమతులు అవసరం. ఇంకే బహుమతులు కాదు. ఇంత స్టాకు ఉంది కదా! వర్తమానం యొక్క ప్రతీ ఘడియ దాత అయ్యి వర్తమానాన్ని గతంలోకి మార్చాలి, అప్పుడు అన్ని రకాల ఆత్మలు మీ కీర్తనలు పాడుతూ ఉంటారు.

భవిష్యత్తు ఏమి చేస్తారు? ఆఖరుకి భవిష్యత్తు ఏమిటి అని అందరు అడుగుతారు కదా! మీ ముఖకవళికల ద్వారా భవిష్యత్తుని ప్రత్యక్షం చేయండి. మీ ముఖకవళికలు భవిష్యత్తుని చూపించాలి. భవిష్యత్తు ఎలా ఉంటుందో, భవిష్య నయనాలు, భవిష్య చిరునవ్వు ఎలా ఉంటుందో, భవిష్య సంబంధాలు ఎలా ఉంటాయో, భవిష్య జీవితం ఎలా ఉంటుందో అన్నీ మీ ముఖకవళికలు సాక్షాత్కారం చేయించాలి. దృష్టి భవిష్య సృష్టిని స్పష్టం చేయాలి. ఏమి ఉంటుంది? ఈ ప్రశ్న సమాప్తి అయ్యి, ఇలా ఉంటుంది, ఈవిధంగా అవుతుందని రావాలి. దేవతగా అవ్వటమే భవిష్యత్తు. దేవతా సంస్కారాలు అంటే దాత సంస్కారాలు. ఎవరు చూసినా వారికి మీ కిరీటం, సింహాసనం అనుభవం అవ్వాలి. ఏ కిరీటం? సదా తేలికగా ఉండే ప్రకాశ కిరీటం మీ కర్మ ద్వారా, మాటల ద్వారా, ఆత్మిక నషా మరియు నిశ్చింత స్థితి యొక్క గుర్తులు అనుభవమవ్వాలి. సింహాసనాధికారికి గుర్తు - నిశ్చింత మరియు నషా. నిశ్చిత విజయం యొక్క నషా మరియు నిశ్చింతా స్థితి - ఇవే బాబా యొక్క హృదయసింహాసనాధికారికి గుర్తులు. ఎవరు వచ్చినా సింహాసనాధికారిగా, కిరీటధారిగా అనుభవం చేసుకోవాలి. మీ ముఖకవళికల ద్వారా భవిష్యత్తుని ప్రత్యక్షం చేయటం అంటే ఇదే. ఈవిధంగా క్రొత్త సంవత్సరం జరుపుకోవటం అంటే తయారవ్వటం. అర్థమైందా! క్రొత్త సంవత్సరంలో ఏమి చేయాలో అర్థమైందా? మాస్టర్ త్రిమూర్తి, మాస్టర్ త్రికాలదర్శి మరియు త్రిలోకనాథులుగా అవ్వాలి. ఇప్పుడు ఏమి చేయాలని అందరు ఇదే ఆలోచిస్తున్నారు. మీ ప్రతీ అడుగు ద్వారా స్మృతి ద్వారా అయినా, సేవ యొక్క ప్రతీ అడుగు ద్వారా అయినా ఈ మూడు విధుల ద్వారా సిద్ధిని పొందుతూ ఉండాలి.

క్రొత్త సంవత్సరం యొక్క ఉత్సాహ ఉల్లాసాలు చాలా ఉన్నాయి కదా! డబల్ విదేశీయులకి డబల్ సంతోషం ఉంది కదా! క్రొత్త సంవత్సరం జరుపుకోవడానికి ఎన్ని సాధనాలు వినియోగించారు. బయట ప్రపంచం వారివి వినాశి సాధనాలు మరియు అల్పకాలికంగా మనస్సుని ఆనందం చేసుకుంటారు. ఇప్పుడిప్పుడే వెలిగిస్తారు మరియు ఇప్పుడిప్పుడే ఆర్పేస్తారు. కానీ బాప్‌దాదా అవినాశి విధి ద్వారా అవినాశి సిద్ధిని పొందే పిల్లలతో జరుపుకుంటున్నారు. మీరు కూడా ఏమి


Created by Universal Document Converter

చేస్తారు? కేక్ కోస్తారు, క్రొవ్వొత్తి వెలిగిస్తారు, పాటలు పాడతారు, చప్పట్లు కొడతారు... భలే ఇవి కూడా చేయండి కానీ బాప్‌దాదా సదా అవినాశి పిల్లలకు అవినాశి శుభాకాంక్షలు ఇస్తున్నారు మరియు అవినాశిగా తయారుచేసే విధి చెప్తున్నారు. సాకార ప్రపంచంలో సాకారి సాధనాలతో జరుపుకోవటం చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. ఎందుకంటే ఇటువంటి సుందర పరివారం మరియు పరివారంలో అందరూ కిరీటధారులు, సింహాసనాధికారులు, ఒకే పరివారంలో ఇన్ని లక్షల మంది ఉన్నారు ఇలాంటి పరివారాన్ని కల్పమంతటిలో ఒకేసారి కలుస్తారు. అందువలన బాగా నాట్యం చేయండి. పాడండి, మిఠాయి తినండి, బాప్‌దాదా చూసి సంతోషిస్తారు ఎందుకంటే తినేది పిల్లలే బాప్‌దాదా అయితే తినరు కదా! బాప్‌దాదా అయితే పిల్లలను చూసి అనుభూతిని పొంది సంతోషిస్తారు. అందరి మనస్సుల్లో ఏ పాట మ్రోగుతుంది? సంతోషం యొక్క పాట మ్రోగుతుంది. సదా ఓహో ఓహో అనే పాట పాడండి. ఓహో బాబా! ఓహో నా అదృష్టం! ఓహో మధురమైన పరివారం! ఓహో సంగమయుగి శ్రేష్ట అమూల్య సమయం! ప్రతీ కర్మ ఓహో‌ఓహో. ఇలా ఓహో ఓహో అనే పాట పాడుతూ ఉండండి. ఈరోజు బాప్‌దాదా నవ్వుకుంటున్నారు - కొంతమంది పిల్లలు ఓహో అనే పాటకి బదులుగా మరోపాట పాడుతున్నారు. అది కూడా రెండు మాటల పాట, అది ఏమిటో తెలుసా? ఈ సంవత్సరం ఆ రెండు మాటల పాట పాడకూడదు. ఆ రెండు మాటలు - ఎందుకు (వై)? మరియు నేను (ఐ). బాప్‌దాదా పిల్లల టి.వి. చూస్తే చాలామంది పిల్లలు చాలాసార్లు ఓహో ఓహో అనడానికి బదులు ఎందుకు? ఎందుకు? అని అంటున్నారు. ఎందుకు అనడానికి బదులు ఓహో ఓహో అనాలి, నేను-నేను అనడానికి బదులు బాబా-బాబా అనాలి.

ఎవరు ఏవిధంగా ఉన్నా బాప్‌దాదాకి ప్రియమైనవారు కనుకనే అందరు మిలనానికి ప్రేమతో పరిగెడతారు. అమృతవేళ పిల్లలందరు ఇదే పాట పాడుతున్నారు - మధురమైన బాబా! ప్రియమైన బాబా అని, బాప్‌దాదా కూడా తిరిగి మధురమైన పిల్లలు, ప్రియమైన పిల్లలు అనే పాట పాడతారు. ఈ సంవత్సరం యొక్క పాఠం - అతీతం మరియు అతి ప్రియం. అయినా కానీ పిల్లల స్నేహం యొక్క ఆహ్వానం బాబాని కూడా అతీత ప్రపంచం నుండి ప్రియమైన ప్రపంచంలోకి తీసుకువస్తుంది. సాకార విధిలో సమయం సంఖ్య అన్నీ చూసుకోవలసి ఉంటుంది. కానీ ఆకారి విధిలో ఇవి చూడవలసిన అవసరం లేదు. ఆకారి కలయిక విధిలో బేహద్ పిల్లల యొక్క బేహద్ కలయిక యొక్క అనుభూతి చేయిస్తున్నారు. సాకార విధిలో హద్దులోకి రావలసి ఉంటుంది. పిల్లలకి కూడా కావలసినది ఏమిటి? మురళి మరియు దృష్టి. మురళి ద్వారా కూడా కలయిక జరుగుతుంది. వేరుగా మాట్లాడినా, అందరిలో ఉండి మాట్లాడినా అదే విషయం కదా! సంఘటనలో చెప్పేదే వేరుగా కలిసినప్పుడు కూడా చెప్పేది. అయినా కానీ చూడండి, మొదటి అవకాశం డబల్ విదేశీయులకి లభించింది. భారతవాసీయులు జనవరి 18 మిలనం కొరకు ఎదురుచూస్తున్నారు కానీ మీరు మొదటి అవకాశం తీసుకుంటున్నారు. 35-36 దేశాల నుండి వచ్చారు. ఇది కూడా 36 రకాల నైవేధ్యం అయిపోయింది. 36 రకాల గురించి మహిమ ఉంది కదా! 36 రకాలు అయిపోయాయి.

బాప్‌దాదా పిల్లలందరి సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాలు చూసి సంతోషిస్తున్నారు. అందరూ తనువు మనస్సు ధనం, సమయం అన్నీ స్నేహం మరియు ధైర్యంతో సేవలో ఉపయోగించారో


Created by Universal Document Converter

వారికి బాప్‌దాదా కోటానుకోట్ల శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ సమయంలో ఎదురుగా ఉన్నా లేదా ఆకారి రూపంలో ఎదురుగా ఉన్నా కానీ బాప్‌దాదా పిల్లలందరికీ సంలగ్నతతో సేవలో నిమగ్నమైనందుకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. సహయోగి అయ్యారు మరియు సహయోగిగా చేశారు కనుక సహయోగి అయిన దానికి మరియు సహయోగిగా చేసిన దానికి డబల్ శుభాకాంక్షలు. కొంతమంది పిల్లల సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాల సమాచారంతో పాటు క్రొత్త సంవత్సరం యొక్క ఉత్సాహ ఉల్లాసాల కార్డుల మాల బాప్‌దాదా కంఠహారంగా ఉంది. ఎవరైతే గ్రీటింగ్ కార్డు పంపించారో ఆ కార్డుకి బదులుగా బాప్‌దాదా ప్రేమ మరియు గౌరవం రెండూ ఇస్తున్నారు. సమాచారం విని సంతోషిస్తున్నారు. గుప్త రూపంలో సేవ చేసినా, ప్రత్యక్ష రూపంలో సేవ చేసినా బాబాని ప్రత్యక్షం చేసే సేవలో సదా సఫలత లభిస్తుంది. స్నేహంతో సేవ చేసిన దానికి ఫలితం - సహయోగి ఆత్మలు తయారవ్వటం మరియు బాబా యొక్క కార్యానికి సమీపంగా తీసుకురావటం - ఇదే సఫలతకి గుర్తు. ఈరోజు సహయోగి అయిన వారు రేపు యోగి అవుతారు. కనుక సహయోగిగా తయారుచేసే విశేష సేవ నలువైపుల చేశారు. అందువలన బాప్‌దాదా 'అవినాశి సఫలతా స్వరూప భవ!' అనే వరదానం ఇస్తున్నారు. ఎప్పుడైతే మీ ప్రజలు, సహయోగులు, సంబంధీకులు వృద్ధి అవుతారో ఆ వృద్ధిని అనుసరించి విధిని కూడా మార్చవలసి ఉంటుంది కదా! వృద్ధి చెందారు, సంతోషమే కదా! మంచిది.

సదా సర్వులకి స్నేహి, సదా సహయోగియై సహయోగిగా తయారు చేసేవారికి, సదా శుభాకాంక్షలు పొందే వారికి, సదా ప్రతి సెకను ప్రతీ సంకల్పాన్ని శ్రేష్ఠాతి శ్రేష్ఠంగా, మహిమా యోగ్యంగా చేసుకునేవారికి, సదా దాత అయ్యి సర్వులకి స్నేహం, సహయోగం ఇచ్చే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు సంగమయుగం యొక్క శుభరాత్రి మరియు శుభోదయం.


Created by Universal Document Converter